ప్రముఖ ఆన్‌లైన్ కోర్సుల సంస్థ
'ఎడెక్స్'తో రాష్ట్ర ప్రభుత్వ ఒప్పందం
గౌరవ ముఖ్యమంత్రి
శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో..
నేడే రాష్ట్ర ప్రభుత్వం మరియు
ప్రపంచ స్థాయి వర్సిటీ కోర్సులను
ఆన్‌లైన్‌లో అందించే ప్రముఖ ఈ-లెర్నింగ్
ప్లాట్‌ఫామ్ "ఎడెక్స్"ల మధ్య ఒప్పందం..

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM

ప్రముఖ ఆన్‌లైన్ కోర్సుల సంస్థ
'ఎడెక్స్'తో రాష్ట్ర ప్రభుత్వ ఒప్పందం
రాష్ట్రంలోని 12 లక్షల మందికి పైగా
విద్యార్థులు వరల్డ్ క్లాస్ వర్సిటీలు, ఇతర
విద్యాసంస్థలు అందించే 2,000+ ఎడెక్స్
ఆన్‌లైన్ కోర్సులను రెగ్యులర్ కోర్సులతో
పాటు ఉచితంగా చదువుకుని,
సర్టిఫికెట్లు పొందే పరిస్థితి..

శ్రీకాకుళం : fb.com/vaartha
Published from Srikakulam Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,
16-2-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 16 పేజీలు: 16 వెల: 6.50

పేద, మధ్య తరగతి విద్యార్థులు సైతం అంతర్జాతీయ వర్సిటీలు అందించే కోర్సులను ఉచితంగా చదివేందుకు వీలు కల్పిస్తూ, ఉన్నత విద్యారంగంలో మరో విప్లవాత్మక మార్పునకు శ్రీకారం చుట్టిన జగనన్న ప్రభుత్వం..



## ప్రముఖ ఆన్‌లైన్ కోర్సుల సంస్థ
# 'ఎడెక్స్'తో రాష్ట్ర ప్రభుత్వ ఒప్పందం

గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో..
నేడే రాష్ట్ర ప్రభుత్వం మరియు ప్రపంచ స్థాయి వర్సిటీ కోర్సులను ఆన్‌లైన్‌లో అందించే ప్రముఖ ఈ-లెర్నింగ్ ప్లాట్‌ఫామ్ "ఎడెక్స్"ల మధ్య ఒప్పందం..


టీచింగ్, లెర్నింగ్ కోసం కొత్త టెక్నాలజీ, బోధనా విధానాలను సంయుక్తంగా రూపొందించిన ఎడెక్స్, రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ..

### "ఎడెక్స్ ఒప్పందం" ముఖ్యాంశాలు

- మన రాష్ట్రంలోని 12 లక్షల మందికి పైగా విద్యార్థులు వరల్డ్ క్లాస్ వర్సిటీలు, ఇతర విద్యాసంస్థలు అందించే 2,000+ ఎడెక్స్ ఆన్‌లైన్ కోర్సులను రెగ్యులర్ కోర్సులతో పాటు ఉచితంగా చదువుకుని, సర్టిఫికెట్లు పొందే పరిస్థితి..
- ప్రపంచంలో అత్యున్నత స్థాయి విశ్వవిద్యాలయాలు, సంస్థలకు చెందిన అత్యుత్తమ అధ్యాపకులతో మన విద్యార్థులకు బోధన..
- హార్వర్డ్, ఎంఐటీ,ఎల్ఎస్ఈ, కొలంబియా సహా పలు అత్యుత్తమ వర్సిటీల నుంచి ఆ కోర్సు సర్టిఫికెట్లు, క్రెడిట్లు జారీ.. తద్వారా మన విద్యార్థులకు మంచి వేతనాలతో కూడిన జాతీయ మరియు అంతర్జాతీయ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు..

### "ఎడెక్స్ ఒప్పందం"తో ప్రయోజనాలు

- ప్రపంచంలో అనూహ్యంగా మారుతున్న శాస్త్ర, సాంకేతిక రంగాలతో పాటు సామాజిక, సాంఘిక శాస్త్రాలకు సంబంధించి వివిధ సబ్జెక్టులను మన విద్యార్థులు ఉచితంగా నేర్చుకునే అవకాశం..
- కోర్సుల్లో ఎక్కువ వర్టికల్స్ పెట్టడం ద్వారా విద్యార్థి తనకు కావాల్సిన వర్టికల్స్ చదువుకునే వీలు..
- విదేశాలకు వెళ్లి అక్కడి మేటి కాలేజీల్లో చదువుకోలేని ఎంతో మంది విద్యార్థులు హార్వర్డ్, ఎంఐటీ, కొలంబియా, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్, న్యూయార్క్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫైనాన్స్ , ఇంపీరియల్ కాలేజ్ ఆఫ్ లండన్ వంటి ప్రపంచ ప్రసిద్ధి చెందిన యూనివర్సిటీలు రూపొందించిన కోర్సులను సులభంగా నేర్చుకునే వెసులుబాటు.. ఆ యూనివర్సిటీ వారే ఆ సబ్జెక్టులకు ఆన్‌లైన్‌లో ఎగ్జామ్స్ నిర్వహించి సర్టిఫికెట్లు ఇస్తారు. ఆ క్రెడిట్స్ మన కరిక్యులమ్‌లో భాగమవుతాయి. తద్వారా మన పిల్లలు గ్లోబల్ స్టూడెంట్స్‌గా ఎదుగుతారు..
- ప్రొఫెషనల్, సాంప్రదాయ డిగ్రీ విద్యలో లోటుపాట్లను సరిచేసి స్కిల్ ఓరియెంటెడ్ కోర్సులను అందించడం ద్వారా నైపుణ్యం కలిగిన మానవ వనరుల అభివృద్ధి..
- విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు అవసరమైన శిక్షణ, అభ్యసనా నైపుణ్యాలను అందించడంలో ఎడెక్స్ సహకారం..




## ఉన్నత విద్యలో జగనన్న ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు..

- పేద విద్యార్థులు సైతం ఉన్నత విద్యను అభ్యసించేందుకు వీలు కల్పిస్తూ జగనన్న విద్యా దీవెన ద్వారా పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్.. జగనన్న వసతి దీవెన ద్వారా భోజన, వసతి సౌకర్యాలు, ప్రతి విద్యా సంవత్సరం మొదట్లోనే (జూన్/ జులై), చివరిలో ప్రతి ఏప్రిల్ లోనూ ఇస్తూ..
- జగనన్న విదేశీ విద్యా దీవెన ద్వారా క్యూఎస్/టైమ్స్ ర్యాంకింగ్స్‌లో 21 ఫ్యాకల్టీలలో టాప్ - 50 ర్యాంకుల్లో ఉన్న 320 కాలేజీల్లో సీట్లు పొందిన విద్యార్థులకు రూ. 1.25 కోట్ల వరకు ఆర్థిక సాయం..
- జాబ్ ఓరియెంటెడ్ కరిక్యులమ్‌తో నాలుగేళ్ల ఆనర్స్ కోర్సులు.. విద్యార్థులలో నైపుణ్యాలను పెంచి వారు వెంటనే ఉపాధి పొందేలా 30 శాతం నైపుణ్యాభివృద్ధి కోర్సులు..
- కరిక్యులమ్ లో భాగంగా సర్టిఫైడ్ ఆన్‌లైన్ వర్టికల్స్.. తద్వారా విద్యార్థులు తాము చదువుతున్న కోర్సులతో పాటు ఉద్యోగానికి అవసరమైన నైపుణ్యాలు ఆన్ లైన్ లో నేర్చుకునే వెసులుబాటు..
- కరిక్యులమ్ లో 10 నెలల కంపల్సరీ ఇంటర్న్‌షిప్ పెట్టడం ద్వారా విద్యార్థులను పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దడం..
- ఇప్పటికే 7 లక్షల మంది విద్యార్థులు 2 నెలల కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్ట్స్, 5.2 లక్షల మంది 2 నెలల షార్ట్ టర్మ్ ఇంటర్న్ షిప్ మరియు 2 లక్షల మంది 6 నెలల లాంగ్ టర్మ్ ఇంటర్న్ షిప్ పూర్తి చేయగా మరో 3 లక్షల మంది విద్యార్థులు లాంగ్ టర్మ్ ఇంటర్న్ షిప్ పూర్తి చేయనున్నారు.
- థియరీతో పాటు Industry oriented Courses చేయడం వల్ల 2018-19 విద్యా సంవత్సరంలో 37,000 ఉన్న ప్లేస్ మెంట్స్ ఇప్పుడు (2022-23లో) 1 లక్షకు పెరిగింది.
- నేషనల్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్, సెక్టార్ స్కిల్ కౌన్సిల్ లతో ఒప్పందం.. 50 బ్యాచిలర్ ఆఫ్ ఒకేషనల్ ప్రోగ్రామ్ లతోపాటు 159 సింగిల్ మేజర్ కోర్సులు..
- డిగ్రీ కోర్సులో 2వ సెమిస్టర్ నుంచి AI, IoT, మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్, సైబర్ ఫోరెన్సిక్స్, రియల్ ఎస్టేట్ మేనేజ్ మెంట్, కమర్షియల్ రియల్ ఎస్టేట్ అనాలసిస్ & ఇన్వెస్ట్ మెంట్స్, లాజిస్టిక్స్, రిస్క్ మేనేజ్ మెంట్, స్టాక్ ఎక్స్ఛేంజ్, ఫైనాన్షియల్ మార్కెట్ అనాలసిస్, వెల్త్ మేనేజ్‌మెంట్, ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ వంటి మైనర్ కోర్సులు ఆన్‌లైన్ వర్టికల్స్ ద్వారా అందుబాటులోకి..
- డిజిటల్ విద్యలో భాగంగా డిగ్రీలో కూడా బైలింగువల్ పాఠ్యపుస్తకాలు.. 400కు పైగా ద్విభాషా పాడ్ క్యాస్ట్ లు..
- రాష్ట్రంలోని 18 యూనివర్శిటీల్లో ఖాళీగా ఉన్న 3,295 పోస్టుల భర్తీకి మన జగనన్న ప్రభుత్వం సన్నాహాలు.. ఇప్పటికే కోర్టు కేసులు అధిగమించి, నియామక ప్రక్రియ ప్రారంభం..
- మన విద్యార్థులను గ్లోబల్ విద్యార్థులుగా తయారు చేసే క్రమంలో ప్రపంచ ప్రముఖ యూనివర్సిటీలైన స్టెయిన్ బీస్ - జర్మనీ, మెల్బోర్న్-ఆస్ట్రేలియా, కెంపెన్ - జర్మనీ, బ్లెకింగ్ - స్వీడన్, ఏషియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ- బ్యాంకాక్‌లతో అవగాహన ఒప్పందాలు..
- ఉన్నత విద్యలో నూతన సాంకేతిక పరిజ్ఞానం మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పూర్తి స్థాయి వినియోగానికి చర్యలు.. యూనివర్సిటీల్లో కంప్యూటర్ విజన్, ఇమేజ్ ప్రాసెసింగ్, మెటావర్స్ లెర్నింగ్ జోన్ ల ఏర్పాటు.. ఒక్కో జోన్ కు రూ.10 కోట్ల పెట్టుబడి.. ఇప్పటికే పద్మావతి మహిళా యూనివర్సిటీలో ప్రారంభం..
- యువతలో సామాజిక స్పృహ, సమాజం పట్ల బాధ్యత పెంపొందించటానికి Board for Community Development through Education (BCDE) ఏర్పాటు..
- రాష్ట్ర వ్యాప్తంగా 553 ఇంక్యుబేషన్ సెంటర్స్ ఏర్పాటు.. ఇప్పటి వరకు 10వేల మందికి పైగా నమోదు..
- 2019 నాటికి 257 ఉన్నత విద్యాసంస్థలు మాత్రమే NAAC గుర్తింపు పొందగా, ఈరోజు రాష్ట్రంలో NAAC గుర్తింపు పొందిన విద్యా సంస్థలు 437..

## ఎడెక్స్ తో ఒప్పందం - ఉన్నత విద్యలో "గేమ్ ఛేంజర్"

శ్రీ. బొత్స సత్యనారాయణ, విద్యా శాఖా మాత్యులు

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ.వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి గారి సమక్షంలో 16 ఫిబ్రవరి, 2024 ఉదయం 11 గంటలకు సీఎం క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం, ప్రముఖ ఆన్ లైన్ కోర్సుల సంస్థ ఎడెక్స్‌ల మధ్య ఒప్పందం.. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్లలో లైవ్ లో వీక్షించవచ్చు.

జారీ చేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



లబ్ధిదారులకు బటన్నొక్కి నగదు అందజేసిన సిఎం జగన్

# నా సేవా సైన్యం

>> కూడ ఎక్కడా లంచం తీసుకోకుండా, ఎక్కడా వివక్ష లేకుండా ప్రతి పేదవాడికి అందించాలనే ప్రభుత్వ అజెండాను త్రికరణశుద్ధిగా అమలు చేస్తున్న మన భావి లీడర్లు ఇవాళ నా తమ్ముళ్లు, చెల్లెమ్మలు రూపంలో నా దగ్గర కూర్చొని ఉన్నారన్నారు.

**వాలంటీర్లు నా సేవా సైన్యం:**

మీరుచేస్తున్నది ఉద్యోగాలు కాదని, మొట్టమొదట రోజు నేను చెప్పానని, రాబోయే రోజుల్లో మీరు భావిలీడర్లు కాబోతున్నారని, మొట్టమొదట రోజు నేను చెప్పానని అన్నారు. ఈ వ్యవస్థలో పాల్గొంటున్నందుకు ప్రతి ఒక్క నా చెల్లెమ్మ, నా తమ్ముడు నా వాళ్లు అని అన్నారు. మన ప్రభుత్వ విజయాన్ని కోరుకునే, ప్రతిపేదవాడి భవిష్యత్ కూడా మార్చాలని తపన పడే నా సేవాసైనికులు నా వాలంటర్లు అని అన్నారు.

58 నెలలు మనమంతా అలసిపోకుండా మీ దగ్గర నుంచి మొదలుపెడితే నా దగ్గర దాకా పేదలకు సేవ చేశామన్నారు.. ఇంకా 2నెలలు సేవ చేసేందుకు, పేదవాడి భవిష్యత్ మార్చేం దుకు యుద్ధానికి సిద్ధమా? అని అన్నారు.

2.60 లక్షల మనిసైన్యమని చెప్పటానికి గర్వపడుతున్నానని సిఎం అన్నారు. ఈ సైన్యంలో ఉన్న గుండెలు, తెలుగుదేశం పార్టీ మాదిరి, వారి జన్మభూమి కమిటీ సభ్యుల దోపిడీ గుండెలు కావని అన్నారు.. ఇవి సేవా హృదయాలని అన్నారు. ఈగుండెల్లో మానవత్వం ఉందన్నారు.. లంచాలు లేని, వివక్షత లేని వ్యవస్థ తీసుకురావాలన్న తపన ఈ గుండెకు ఉందన్నారు.

తెలుగుదేశం అధికారంలోకి వచ్చాక 2014 నుంచి 2019 మధ్య చంద్రబాబు పాయాంలో, తెలుగుదేశంపార్టీ పాలనలో వారి కార్యకర్తల జన్మభూమి కమిటీల పనితీరు- ప్రజలు టిడిపిని అధికారంలో నుంచి కిందకు దింపటానికి కారణమైతే, 2019లో మీ అన్న ఏర్పాటు చేసిన ఈసైన్యం (గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థలు అనుసంధానమై, పేదల ప్రతి అవసరంలోనూ వారికి వారధిగా, సహాయకులుగానూ మంచి ఏర్పాటు చేసుకున్న మన గ్రామ, వార్డు వాలంటీర్ల వ్యవస్థ 2019 తర్వాత జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ జరిగిన ప్రతి ఉప ఎన్నికలోనూ మీ బిడ్డ ప్రభుత్వం ఘనవిజయానికి మీరు కారకులయ్యారని, ఈ వ్యవస్థ కారణమైందని చెప్పటానికి గర్వపడుతున్నానని జగన్తెలిపారు. వరుసగా నాలుగో ఏడాది చేస్తున్న ఈ కార్యక్రమంలో ఇప్పటి వరకు ఇస్తున్న నగదు బహుమతిని 50శాతం పెంచామన్నారు. మీరంతా గత ప్రభుత్వ లంచాలు, వివక్ష వ్యవస్థను బద్దలుకొట్టి నిజాయితీని నిలబెట్టటున్న మీ విధానాన్ని, నా విధానాన్ని అజెండాగా తీసుకుని అడుగులు వేస్తూ త్రికరణశుద్ధితో 2019 కంటే ముందు మన ప్రభుత్వం రాకముందు ఎవరైనా లంచాలు లేని వ్యవస్థ సాధ్యమైనా? అంటే లేదు సాధ్యమే అని ఈవాలంటీర్లగా చేసి చూపించినందుకు ఈ బహు మతిని పెంచామన్నారు.

సేవా వజ్రాలకు రూ.45వేలు, సేవా రత్నాలుకు రూ.30వేలు, సేవామిత్రలకు రూ.15వేలు చొప్పున ఇస్తున్నామన్నారు. ఈ ఏడాది కూడా ప్రతి నియోజకవర్గం నుంచి 5గురు, చొప్పున 875 మంది వాలంటీర్లను సేవావజ్ర అవార్డు లతో సత్కరిస్తున్నామని అన్నారు. ప్రతి మండలం, ప్రతి మునిసిపాలిటీ పరిధి నుంచి కనీసం 5మంది , ప్రతికార్పొరేషన్ పరిధి నుంచి పది మందిచొప్పున 4150 మంది వాలంటీర్లకు సేవారత్న అవార్డులతో గౌరవిస్తున్నామన్నారు. ఏదాదిగా మంచి సేవలందించి 2,50,439 మంది నా వాలంటీర్ చెల్లెమ్మలు, తమ్ముళ్లకు సేవామిత్ర అవార్డులతో సన్మానిస్తున్నామని అన్నారు.

ఇలా 2,55,464 మంది వాలంటీర్లను అభినందిస్తూ, వారికి నగదు బహుమతిగా రూ.392 కోట్లను నా తమ్ముళ్లకు చెల్లెమ్మలకు ఇవ్వటానికి సంతోషపడుతున్నానని సిఎం తెలిపారు.

ఇదిలా ఉంటే చంద్రబాబు 6 శాప్లిక్మాత్రమే అంటున్నారని, మీ బిడ్డ చేస్తున్న ఈ మంచి కార్యక్రమాలతో కొన్ని కార్యక్రమాలు ఎవరికీ కూడా టచ్ చేయటానికి కూడా ధైర్యం సరి పోవట్లేదన్నారు.

అలాంటివాటిలో అవ్వాతాతలకు, వికలాంగు లకు, వితంతువులకు ఇచ్చే రూ.3వేల సామాజిక పెన్షన్ల కానీ, వ్యవసాయానికి పగటిపూట 9 గంటలపాటు ఇచ్చే ఉచిత విద్యుత్, ప్రతి పేదవాడికి సబ్సిడీ మీద బియ్యం ఇచ్చే కార్యక్రమం, ఆరోగ్యశ్రీ, ఆరోగ్య ఆసరా, 108,104 కార్యక్రమాలు, గోరుముద్ద, పూర్తి ఫీజు రీయింబర్స్మెంట్, విద్యాదీవెన, వసతి దీవెన, సంపూర్ణ పోషణం కింద బాలింతలు, గర్భిణీలు, 5ఏళ్లలోపు పిల్లలకు పౌష్టికాహారం ఇచ్చేకార్యక్రమం, ఇలా ఈ 8 పథకాలకు రూ.52,700 కోట్లు అవుతుందని, ఎవరైనా రద్దుచేయాలన్నా చెయ్యికూడా వెయ్యలేని పథకాలు ఇవి అని అన్నారు.

## చంద్రదేవ్ టిడిపికి రాజీనామా

>> విషయమని, అధికారం కోసం తాను ఆత్మాభిమానాన్ని చంపుకోలేనని ఆయన తన లేఖలో ఘాటు వ్యాఖ్యలు చేశారు. విధ్వంసకర శక్తులతో టిడిపి మైత్రీ బంధాన్ని కోరుకోవడం పట్ల, టిడిపి అనుసరిస్తున్న తీరు పట్ల తాను పూర్తిగా నిరాశ చెందానని లేఖలో పేర్కొన్నారు. తన ఐదు దశాబ్దాల రాజకీయ జీవితంలో తాను చూసిన అత్యంత దారుణమైన పరిస్థితి ఇదని కూడా ఆయన పేర్కొన్నారు. ఈ కారణంగా తాను టిడిపి ప్రాథమిక సభ్య త్వానికి తక్షణమే రాజీనామా చేస్తున్నానన్నారు.

## గిరిజన సంక్షేమ గురుకులాల సంస్థ కార్యదర్శిగా సదాభార్గవి

**విజయవాడ ఫిబ్రవరి 15 ప్రభాతవార్త ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకులాల సంస్థ కార్యదర్శిగా శ్రీమతి సదాభార్గవి బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల సాధారణ బదిలీల్లో భాగంగా గిరిజన గురుకులాల సంస్థ కార్యదర్శిగా నియమి తురాలైన శ్రీమతి సదాభార్గవి తాడేపల్లిలోని సంస్థ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరిం చారు. అనంతరం ప్రభుత్వ ప్రధన కార్యదర్శి కెఎస్ జవ హార్ రెడ్డి ఐఎఎస్ మరియు గిరి జనసంక్షేమ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కాంతి లాల్ దండే మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా సిఎం జగన్ లక్ష్యా లకు అనుగు ణంగా గిరిజన గురుకులా ల్లోని విద్యా ర్థులకు మెరుగైన సౌకర్యాలు అందించడంతో పాటు నాణ్యమైన విద్యా బోధన అందించేం దుకు కృషి చేస్తానని సదాభార్గవి పేర్కొ న్నారు.

### మేడారం జాతరకు 6 వేల టిఎస్ ఆర్టీసీ బస్సులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** తెలంగాణ కుంభమేళా మేడారం మహా జాతరకు టీఎస్ఆర్టీసీ అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఈనెల 21 నుంచి ప్రారంభమయ్యే మేడారం జాతరకు దాదాపు కోటిన్నర మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.105 కోట్లతో ఏర్పాట్లు చేస్తోంది.


**నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్**
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
జోనల్ కార్యాలయం : # 3-6-666 బర్కాలె ఛాంబర్స్, స్ట్రీట్ నెం. 10, హిమాయత్‌నగర్, హైదరాబాద్-500029, తెలంగాణ రాష్ట్రం, ఫోన్: 040-29701389, మొబైల్: 8885002445, 9177377174

**టెండర్ ఆహ్వానిస్తూ ప్రకటన (ఇ-టెండర్)**
హ్యాండ్లింగ్ మరియు ట్రాన్స్‌పోర్టేషన్ కాంట్రాక్టర్ల నియామకం

M/s నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ (NFL), ఒక ప్రధానమైన CPSU, NFL ఎరువులకు రెగ్యులర్ హ్యాండ్లింగ్ మరియు రవాణా కాంట్రాక్టర్ నియామకానికి ఈ క్రింద పేర్కొన్న రేక్ పాయింట్‌ల వద్ద 2 సంవత్సరాల కాలానికి ఉద్దేశ్యం కలిగి ఉంది. ప్రతి రేక్ పాయింట్‌కోసం టెండర్ వివరాలు వెబ్‌సైట్ www.nationalfertilizers.com మరియు URL : https://gem.gov.in/ నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.

| రాష్ట్రం | రేక్ పాయింట్‌లు | చివరి తేది |
|---|---|---|
| ఆంధ్ర ప్రదేశ్ | కడప మరియు నంద్యాల, | 08.03.2024 |
| | రెడ్డిపాలెం మరియు తాడేపల్లిగూడెం | 16.03.2024 |
| తెలంగాణ | DPWM Logistics-Hyd. Rkpt (Erst-తిమ్మాపూర్ Rkpt) | 08.03.2024 |
| | సనత్‌నగర్ న్యూ గూడ్స్ మరియు నిజామాబాద్ | 16.03.2024 |

ఇ-టెండర్లు మాత్రమే అంగీకరించబడతాయి. ఈ టెండర్‌కు సంబంధించి ఏదైనా సవరణ/చేర్పులు పై వెబ్‌సైట్‌లలో మాత్రమే ప్రదర్శించబడతాయి. జోనల్ మేనేజర్




శ్రీహరికోటలోని రెండవ ప్రయోగ వేదికపై నింగికి గురిపెట్టిన జిఎస్ఎల్వి ఎఫ్14

## రేపు షార్ నుంచి జిఎస్ఎల్వి ఎఫ్14 రాకెట్ ప్రయోగం

### అంతరిక్షంలోకి ప్రవేశించనున్న ఇన్శాట్ 3డిఎస్ ఉపగ్రహం

**శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** ఉపగ్రహాల ద్వారా సమాచార వ్యవస్థను మరింత బలోపేతం చేసుకునేందుకు ఇన్శాట్ 3డిఎస్ శాటిలైట్ను ఇస్రో ప్రయోగిస్తోంది. భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోట నుంచి శనివారం సాయంత్రం 5.35 గంటలకు జిఎస్ఎల్వి ఎఫ్14 రాకెట్ ద్వారా ఈ ఉపగ్రహాన్ని ప్రయోగిస్తున్నారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ఆధ్వర్యంలో రాకెట్ ప్రయోగ ఏర్పాట్లు జరుగుతున్నాయి. జియో సింక్రనస్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (జిఎస్ఎల్వి) సిరీస్లో ఇది 16వ ప్రయోగం. పూర్తి స్వదేశీ క్రయోజనిక్ ఇంజన్తో ఈ రాకెట్ను రూపొందించారు. భారత్ బరువైన ఉపగ్రహాలను అంతరిక్షంలోకి ప్రయోగించేటప్పుడు జిఎస్ఎల్వి రాకెట్ల అవసరమైంది. ఈ తరహా ప్రయోగాలకు ఎన్నో అవరోధాలు ఏర్పడినప్పటికీ ఎప్పటికప్పుడు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకుంటూ జిఎస్ఎల్వి రాకెట్లను ఇస్రో పూర్తి స్థాయిలో నిర్మిస్తోంది. ఆ విధంగా స్వదేశీ పరిజ్ఞానంతో 10వ సారి క్రయో దశను ఏర్పాటు చేసుకొని ప్రస్తుతం సమాచార రంగంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి ఈ తరహా రాకెట్ల అవసరమైంది. శనివారం ప్రయోగించే ఇన్శాట్ 3డిఎస్ ఉపగ్రహం కూడా అటువంటి ప్రయోజ నాత్మకమైనదే. మూడు దశలతో నిర్మించిన ఈ రాకెట్ 19 నిమిషాలలోనే నిర్ణీత అంతరిక్ష కక్ష్యకు చేరేలా శాస్త్రవేత్తలు ప్రణాళికలు రూపొం దించారు. 167 కిలోమీటర్లు, 173 కిలోమీటర్ల పెరిజి, 33,540 కిలోమీటర్లు, 40,781 కిలోమీటర్ల అపోజిల మధ్య వృత్తాకార కక్ష్యలో ఈ ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టనున్నారు.

**నేటి నుంచే కౌంట్డౌన్**

జిఎస్ఎల్వి ఎఫ్14 రాకెట్ ప్రయోగానికి శుక్ర వారం మధ్యాహ్నం 2.05 గం. నుంచి షార్లో కౌంట్డౌన్ ప్రారంభించనున్నారు. కౌంట్డౌన్ ప్రక్రియ పూర్తయిన తర్వాత రాకెట్ నింగికి ఎగురుతుంది. గురువారం శ్రీహరికోటలో కీలక సమావేశాలు నిర్వహించారు. ఇప్పటికే లాంచ్ రిహార్సల్స్ను విజయవంతంగా పూర్తి చేసుకున్న కారణంగా ప్రస్తుతం నిర్దేశించిన సమయానికి రాకెట్ ప్రయోగం ఉంటుందని ఆశిస్తున్నారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ షార్ను చేరుకొని ప్రయోగ సన్నాహాలు చేస్తున్నారు.

# నలుగురి నామినేషన్

>> కల్లో అనూహ్యంగా బదిలోకి దిగి. తమ అభ్యర్థిని గెలిపించుకుంది తెలుగుదేశం పార్టీ దింతో రాజ్యసభ ఎన్నికల పోటీ విషయంలో టిడిపి ఎలాంటి స్టెప్ తీసుకుంటుంది అనే చర్చ జోరుగా సాగింది. వైఎస్సార్సీ రెబల్ ఎమ్మెల్యే లతో పాటు సీట్లు దక్కని సిట్టింగులు మరికొం దరు ఎమ్మెల్యేలు వైఎస్సార్సీపై అసంతృప్తితో ఉన్నారని. ఇది క్యాష్ చేసుకోవడానికి టిడిపి తన అభ్యర్థిని పోటీకి దింపుతుందనే ప్రచారం సాగింది. కానీ బలం లేకపోవడంతో బరిలో దిగ కూడదని నిర్ణయించుకుంది టిడిపి సీనియర్ల సమావేశంలో స్వయంగా చంద్రబాబు నాయుడే ఈ విషయన్ని ప్రకటించారు. ఇక రేసు నుంచి టిడిపి తప్పుకోవడంతో మూడు సీట్లు వైఎస్సార్సీ ఖాతాలోకి వెళ్లడం ఖాయమైపోనట్లు అయిందను కుంటుండగా స్వతంత్ర అభ్యర్థి రంగంలోకి వచ్చారు..,ఇక ఈ మూడు స్థానాలు వైకాంగ్రెస్ పార్టీకి దక్కితే రాజ్యసభలో ఆ పార్టీ ఎంపీల సంఖ్య 11కు చేరుతుంది. టిడిపికి గత 41 ఏళ్లలో ఎన్నడులేని రీతిలో రాజ్యసభలో ప్రాతినిధ్యం లేకుండా పోతుంది.

## సీటు ఉంటుందా, ఊడుతుందా?

>> వెంకట వేణుగోపాల్ (చంటినాయన)ను ఈ సారి ఎన్నికల బరిలోకి దించాలని భావిస్తున్న నూజివీడు ఎమ్మెల్యే మేకా ప్రతాప్ అప్పారావు కూడా బుధవారం సిఎంఓకు వెళ్లి సిఎం కార్యదర్శి ధనుంజయరెడ్డి ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిలతో మాట్లాడి నట్లు సమాచారం. పర్చూరులోనే కొనసాగాలని ఇటీవల తనను కలిసినప్పుడు ఆమంచి కృష్ణమోహన్కు సిఎం స్పష్టం చేశారు. చీరాం వెళ్లేందుకే మొగ్గు చూపుతున్న ఆమంచి సిఎం చెప్పడంతో పర్చూరులో కొనసాగుతున్నారు. అయితే అందుకోసం ఆయన సిఎంఒ మద్దతు కోరుతున్నారు. అందులో భాగంగా బుధవారం సీఎంఓకు వెళ్లి నియోజకవర్గ పనులపై చర్చించారు. రేపల్లెలో తనను తిరిగి సమన్వయకర్తగా నియమించాలని కోరుతున్న ఎంపీ మోపిదేవి వెంకటరమణ, తనకు ఏదో ఒక చోట టికెట్ ఇవ్వాలని కోరుతున్న కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన యాదవ్ కూడా సీఎంఓకు వచ్చి వెళ్లారు. నెల్లూరు ఎంపీ నెల్లూరు గ్రామీణ అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్సార్సీ సమన్వయకర్త ఆదాల ప్రభాకర్ రెడ్డి ముఖ్యమంత్రి జగన్తో భేటీ అయ్యారు. మరో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డితోపాటు ఆదాల కూడా పార్టీ మారబోతున్నారనే ప్రచారం విస్తృతంగా జరుగుతున్న నేపథ్యంలో ఆయన సిఎంను కలవడం ప్రాధాన్యం సంతరించుకుంది. నియోజకవర్గాల పార్టీ సమన్వయకర్తల మార్పుచేర్పుల నేపథ్యంలో పలువురు నేతలు బుధవారం సీఎం క్యాంపు కార్యాలయానికి వచ్చారు. వీరిలో కొందరు ముఖ్యమంత్రిని మరికొందరు ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ఇంకొందరు సిఎం కార్యదర్శి ధనుంజయరెడ్డిని కలిసి వెళ్లారు.

## సింహం నోట యువకుడు బలి



>> ఆహారాన్ని వేసే ప్రాంతం నుండి బోనులోకి దూకేశాడు. అప్పటికే మద్యంమత్తులో ఉన్నట్లు గుర్తించిన అక్కడే ఉన్న సందర్శకులకు తానో సింహబలుడు అనేలా సింహం వద్దకు వెళ్లి సెల్ఫీతీసుకునేందుకు తొడ కొట్టాడు. బోనులో ఉన్న మగసింహం దొంగలపూర్ యువకుడిపై దాడిచేసింది. ఒంటిపై ఉన్న దుస్తులను చింపేసి మెడపై దాడిచేసి నోటకరిచింది. ఉన్నఫళంగా ప్రాణాలు కోల్పోయాడు. తోటి సందర్శకులు ఈ విషయాన్ని వెంటనే జూ సిబ్బందికి తెలిపారు. జూ అధికారులు సింహాల ఎన్క్లోజర్ వద్దకు చేరుకున్నారు. దాడిచేసిన మగసింహాన్ని బోనులో బంధించారు. మృతదేహాన్ని అక్కడ నుండి బయటకు తరలించారు. సాధారణంగా తిరుపతి జూలో సందర్శకులను ఎవరినీ ఎన్క్లోజర్స్లోపలకు అనుమతించారు. చుట్టూ భారీ ఇనుపకంచె వేశారు. అయితే సరదాగా సెల్ఫీకోసం దూకిని యువకుడు సింహానికి బలవడంతో అక్కడ అందరూ భయంతో పరుగులు తీశారు. తీవ్ర విషాదం నెలకొంది. తిరుపతి జూలోని సింహాల ఎన్క్లోజర్స్లో సుందరి, కుమార్, దొంగలపూర్ అనే మూడు సింహాలు సందర్శకుల కోసం ఉంచారు. ఈ సింహాల్లో దొంగలపూర్ మగసింహం వద్దకు బోనులోపలకు గుర్జార్ రావడంతో ఒక్కసారిగా దాడిచేసి చంపితినింది. ఈసంఘటనపై తిరుపతి అలిపిరి పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా జూలో సిబ్బంది కూడా ఉదయం 8గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు జంతువుల ఎన్క్లోజర్స్ వద్ద రక్షణగా ఉంటారు. ఈ సంఘటనతో తిరుపతి జూ అధికారులు మరింత అప్రమత్తమయ్యారు. వెంటనే జూలోపల ఉన్న సందర్శకులను బయటకు పంపారు.

# రాజ్యాంగ విరుద్ధం..

>> ప్రామిసరీ నోట్ లాంటివి. ఇవి స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో లభ్యం అవుతాయి. వ్యక్తులు, కంపెనీలు వీటిని కొనుగోలు చేయవచ్చు. అలా కొనుగోలు చేసిన వాటిని నచ్చిన రాజకీయ పార్టీలకు విరాళంగా ఇవ్వొచ్చు. రాజకీయ పార్టీలు తమకు వచ్చిన బాండ్లను నగదుగా మార్చుకొని పార్టీ కార్యక్రమాల కోసం వినియోగించుకుంటాయి. రాజకీయ పార్టీల విరాళాల విషయంలో పారదర్శకత తీసుకురావాలనే ఉద్దేశంతో కేంద్రంలోని అధికార బిజెపి ప్రభుత్వం 2018లో ఈ ఎన్నికల బాండ్ల పథకాన్ని అమల్లోకి తీసుకొచ్చింది. అంతేకాకుండా రాజకీయ పార్టీలు తాము స్వీకరించిన విరాళాల గురించి బహిర్గతం చేయాల్సిన అవసరం లేదని కేంద్ర ప్రభుత్వం ఆర్థిక చట్టం-2017లో సవరణలు చేసింది. దాంతో ఎన్నికల బాండ్ల విధానంలో పారదర్శకత లోపించిందని విమర్శలు వెల్లువెత్తాయి. అవేమీ లక్ష్యపెట్టని ఎన్డీయే ప్రభుత్వం అప్పటినుంచి బాండ్లరూపంలో విరాళాలను స్వీకరిస్తోంది. అలాగే వివిధ రాజకీయ పార్టీలకు కూడా ఈ విరాళాలు బాండ్లరూపంలోనే అందుతున్నాయి. దేశంలో అత్యధికవిరాళాలు అధికారంలోని బిజెపికి తర్వాత కాంగ్రెస్ పార్టీ, ఆతర్వాత డిఎంకె ప్రాంతీయ పార్టీకి అందుతున్నాయి. సార్వత్రిక ఎన్నికలకు ముందు మళ్లీ బాండ్లను విడుదలచేసే ప్రమాదం ఉన్నందున ఈ పథకంపై తక్షణమే ఒకనిర్ణయం ప్రకటించాలని పిటిషనర్లు ఈ పథకాన్ని పిటిషనర్లు సవాల్ చేసారు. సహజంగా పార్టీలు తమకు వస్తున్న విరాళాలను ఆడిట్నివేదికల రూపంలో ఎన్నికల సంఘానికినివేదిస్తుంటాయి. సాలీనా వీటినిర్వహణ తప్పనిసరి లేనిపక్షంలో గుర్తింపును కూడా రద్దుచేసే అవకాశం లేకపోలేదు.

### వారం - వర్జ్యం

తేది : 16-02-2024, శుక్రవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, శుక్లపక్షం
సప్తమి ఉ.8.55, భరణి ఉ.8.46
వ.రా.8.46-10.22,దు.ఉ.9.02-9.48
2) మ.12.53-1.39, ధనిష్ట కార్తె
శుభసమయం ఉ.9.40-10.20
రాహుకాలం-ఉ.10.30-12.00 వరకు

### వార్తాఫలం

**మేషం :** వృత్తి,ఉద్యోగ వ్యాపారాల పరంగా సందర్భోచితమైన నిర్ణయాలు తీసుకుని లాభపడతారు

**వృషభం :** సంతాన పురోభివృద్ధి బాగుంటుంది. మంచి సమాచారం అందుకుంటారు.

**మిథునం :** శ్రమకు అదృష్టం తోడవుతుంది. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి.

**కర్కాటకం :** కుటుంబ వాతావరణం ఉత్సాహ పూరితంగా ఉంటుంది. వస్తు కొనుగోలు.

**సింహం :** ఉన్నత స్థాయి వ్యక్తులతో స్నేహాలు మరింత బలపరచుకునే యత్నాలు చేస్తారు.

**కన్య :** నేర్పుగా వ్యవహరించి సానుకూల ఫలితాలు సాధిస్తారు. దేవాలయ సందర్శనం చేసుకుంటారు.

**తుల :** కార్యాలయంలో అధికారుల మెప్పు పొందుతారు. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**వృశ్చికం :** భవిష్యత్తు బంగారు బాటగా కనబడుతుంది. మానసిక ప్రశాంతత పొందుతారు.

**ధనుస్సు :** వ్యాపార లావాదేవీలు బాగుంటాయి. పొదుపు పథకాలు ముందడుగులో ఉంటాయి.

**మకరం :** ఓర్పు సహనం అధికంగా కలిగి ఉంటారు. సంతాన పురోగతి బాగుంటుంది.

**కుంభం :** నూతన వ్యక్తులతో పరిచయాలు దీర్ఘకాలిక మిత్రత్వానికి దారి తీస్తాయి.

**మీనం :** శ్రమకు తగిన ప్రతిఫలాలను అందుకుంటారు. ఆర్థికంగా బాగుంటుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:15/02/24

DAY - SINGAM SERIES Dr No:226
1st Prize Rs.100000/- 669172
2nd Prize Rs.7000/- 91987
3rd Prize Rs.3500/-
01890 03282 22416 29995 30640
49683 54876 56272 63948 76101
4th Prize Rs.200/-
0688 0780 1780 3437 3480 5203 5284
6215 6414 8684
5th Prize Rs.100/-
0200 0942 1176 1202 2605 2648 8085
8105 8462 8751
6th Prize Rs.50/-
0181 1796 3432 4803 5664 7436 8916
0188 1808 3472 4886 5883 7688 8924
0279 2049 3474 4978 5967 7703 8932
0302 2082 3496 4988 5992 7945 9036
0432 2166 3550 5048 6050 7982 9119
0490 2405 3625 5055 6337 8092 9214
0564 2490 3886 5064 6416 8464 9565
0582 2536 3936 5086 6582 8465 9686
0674 2601 4048 5143 6649 8468 9755
0954 2941 4390 5245 6673 8520 9998
1066 3014 4427 5328 7141 8548
1264 3053 4466 5399 7168 8585
1269 3068 4491 5430 7247 8683
1363 3360 4544 5514 7258 8766
1400 3380 4748 5608 7333 8839

DAY - KUIL SERIES Dr No:226
1st Prize Rs.100000/- 721584
2nd Prize Rs.7000/- 27642
3rd Prize Rs.3500/-
17559 21079 34055 45082 56785
65670 65732 78479 98502 99246
4th Prize Rs.200/-
1372 2803 2898 3308 4318 5798 5949
8338 8542 9083
5th Prize Rs.100/-
0448 0627 2245 3839 3971 4932 6087
6266 7135 8528
6th Prize Rs.50/-
0080 2091 3504 5057 6248 7166 9121
0408 2261 3749 5094 6249 7247 9254
0545 2263 3764 5108 6255 7296 9286
0812 2287 3777 5128 6275 7298 9418
1061 2332 3796 5190 6283 7325 9598
1167 2336 3909 5202 6450 7677 9607
1235 2416 4041 5289 6460 7690 9646
1280 2514 4497 5368 6546 8001 9653
1500 2556 4531 5390 6657 8114 9768
1507 2623 4610 5417 6698 8195 9825
1690 2888 4620 5562 6772 8506
1806 2963 4668 5684 6786 8583
1839 3240 4713 5704 6896 8632
1842 3316 4859 6122 6990 8934
1947 3486 4987 6184 7018 9046

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:15/02/24

DAY - ROSA SERIES Dr No:226
1st Prize Rs.100000/- 342640
2nd Prize Rs.7000/- 81464
3rd Prize Rs.3500/-
01352 02594 02706 03287 04712
39401 61100 64356 81626 91399
4th Prize Rs.200/-
0303 0637 1911 4002 4220 8512 9447
9586 9615 9717
5th Prize Rs.100/-
1016 2367 2635 2973 3181 4791 5003
5199 8505 8821
6th Prize Rs.50/-
0152 1968 4066 5359 6704 7689 9181
0236 2076 4222 5421 6814 7974 9259
0631 2126 4346 5435 6905 7992 9297
0929 2287 4385 5519 6967 8000 9493
0941 2392 4409 5575 6989 8044 9507
1170 2613 4422 5653 7010 8059 9578
1255 2666 4450 5692 7022 8143 9619
1315 2668 4788 5785 7156 8417 9726
1400 2863 4845 5891 7161 8534 9896
1427 2864 4860 5975 7260 8620 9909
1497 2895 4915 6087 7317 8630
1658 3394 4930 6139 7440 8699
1739 3734 5021 6624 7530 8819
1793 3773 5113 6655 7592 9068
1798 3890 5285 6702 7647 9078

DAY - DEAR SERIES Dr No:226
1st Prize Rs.100000/- 882351
2nd Prize Rs.7000/- 22538
3rd Prize Rs.3500/-
18198 23459 31872 32796 58137
67363 67884 77142 81469 97001
4th Prize Rs.200/-
0501 1132 6134 7461 7824 7969 9089
9165 9872 9998
5th Prize Rs.100/-
1577 3145 3758 4091 4599 6166 7855
7886 8511 9699
6th Prize Rs.50/-
0079 1490 2821 3984 4988 7064 9010
0222 1545 2830 4027 5280 7145 9030
0459 1578 2879 4149 5466 7260 9133
0505 1585 2893 4226 5647 7649 9297
0642 1614 3023 4358 5652 7678 9359
0866 1687 3137 4411 5776 7680 9382
0879 1863 3140 4476 5973 7764 9383
0964 1927 3222 4478 6269 7848 9407
1148 1960 3272 4541 6529 7857 9589
1165 2352 3453 4578 6580 7970 9625
1204 2390 3490 4664 6587 8223
1222 2391 3558 4733 6720 8442
1268 2405 3703 4779 6962 8577
1317 2638 3949 4783 7022 8639
1418 2768 3958 4864 7032 8831

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:15/02/24

DAY - THANGAM SERIES Dr No:226
1st Prize Rs.100000/- 447849
2nd Prize Rs.7000/- 34744
3rd Prize Rs.3500/-
10887 21749 31260 36417 50448
53815 54451 57603 93442 97321
4th Prize Rs.200/-
0418 1018 1107 3191 3590 4676 7665
7959 8993 9914
5th Prize Rs.100/-
0639 1743 1904 2502 3797 4877 4925
5980 7150 8814
6th Prize Rs.50/-
0018 1976 3440 5213 6763 8252 9474
0163 2240 3688 5413 6854 8258 9513
0217 2286 3802 5459 6897 8260 9547
0328 2399 3818 5478 6975 8486 9572
0893 2497 3884 5515 6987 8640 9661
0986 2555 3937 5518 7176 8673 9840
1040 2603 4052 5529 7330 8980 9888
1060 2681 4079 5554 7394 8986 9931
1070 2784 4139 5632 7420 9007 9965
1112 2803 4191 5729 7434 9118 9983
1148 2961 4324 5922 7570 9135
1291 2998 4374 6134 7601 9214
1337 3065 4622 6318 7773 9350
1706 3237 4798 6493 7803 9382
1846 3305 4888 6585 7836 9464

DAY - VAIRAM SERIES Dr No:85
1st Prize Rs.50000/- 583543
2nd Prize Rs.7000/- 41925
3rd Prize Rs.3500/-
01476 11819 30251 38304 83617
85380 86676 90569 93381 93658
4th Prize Rs.200/-
0809 0853 1130 2167 2727 2825 4124
7302 7621 8470
5th Prize Rs.100/-
0492 0902 1577 1651 2134 2663 3830
5072 9132 9895
6th Prize Rs.50/-
0066 1608 3085 4844 6404 7939 9480
0266 1781 3236 5101 6484 8064 9641
0282 1937 3334 5327 6511 8313 9651
0319 2169 3392 5414 6592 8406 9710
0421 2170 3747 5422 6597 8462 9730
0503 2321 3945 5463 6621 8491 9746
0742 2324 4105 5556 6705 8511 9826
1045 2407 4148 5666 6892 8672 9906
1194 2425 4307 5737 6952 8824 9912
1243 2445 4324 5874 6967 8848 9982
1293 2520 4343 6009 6992 8903
1403 2657 4434 6112 7678 8935
1454 2899 4474 6188 7747 8972
1526 2964 4582 6208 7875 8974
1556 2999 4589 6217 7878 9173

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:15/02/24

DAY - NALLANERAM SERIES Dr No:226
1st Prize Rs.50000/- 118397
2nd Prize Rs.7000/- 28411
3rd Prize Rs.3500/-
20816 35628 39191 66073 68505
69343 69554 75745 80926 82906
4th Prize Rs.200/-
2127 2579 2804 3244 4685 4762 5937
6116 8264 8382
5th Prize Rs.100/-
0463 0681 0862 1192 2825 3003 5301
6459 7746 8735
6th Prize Rs.50/-
0000 2871 4182 5473 6370 7723 9380
0367 2896 4183 5500 6385 7945 9437
0405 2920 4202 5503 6419 8006 9444
0798 3144 4776 5550 6571 8015 9657
1152 3194 4904 5616 6635 8052 9712
1171 3389 4951 5619 6735 8094 9719
1295 3487 4959 5791 6742 8125 9757
1585 3597 4978 5941 6820 8148 9812
1712 3644 5017 6037 7075 8194 9872
1865 3778 5022 6050 7084 8280 9887
1966 3796 5170 6108 7162 8374
2142 3830 5181 6141 7305 8514
2401 3892 5201 6143 7399 8765
2746 4028 5459 6180 7425 9118
2767 4059 5465 6233 7602 9247

DAY - MANI SERIES Dr No:85
1st Prize Rs.50000/- 237599
2nd Prize Rs.7000/- 85853
3rd Prize Rs.3500/-
02734 07696 17862 28977 30503
41530 78066 82170 82307 86700
4th Prize Rs.200/-
0181 1312 1370 3408 3532 4850 5087
5893 7452 7900
5th Prize Rs.100/-
1925 2644 3509 3908 3962 4916 6112
7591 8449 9144
6th Prize Rs.50/-
0030 1803 3167 4159 6003 8077 9416
0161 1820 3240 4280 6122 8212 9438
0214 1832 3256 4495 6154 8402 9497
0271 1941 3269 4556 6437 8473 9617
0282 1973 3363 4930 6438 8562 9715
0336 2029 3398 4998 6539 8599 9739
0397 2325 3440 5079 6728 8647 9879
0750 2646 3457 5108 6909 8689 9926
1173 2714 3505 5161 7188 8692 9968
1234 2729 3535 5172 7449 8834 9990
1296 2738 3630 5237 7519 8841
1450 2889 3716 5307 7550 8947
1524 2965 3928 5407 7642 9025
1638 3133 3998 5617 7698 9162
1787 3153 4089 5677 7727 9192

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:15/02/24

DAY - KUMARAN SERIES Dr No:226
1st Prize Rs.50000/- 926620
2nd Prize Rs.7000/- 52423
3rd Prize Rs.3500/-
09595 27652 30907 36689 38082
51469 60684 73452 75254 89429
4th Prize Rs.200/-
0814 1653 3288 4579 5716 7283 7679
8349 8625 9871
5th Prize Rs.100/-
0960 1535 3114 3623 4169 4685 7364
8314 8424 9643
6th Prize Rs.50/-
0058 1728 3945 5514 6264 7594 9040
0237 1765 4006 5568 6374 7701 9111
0491 1829 4309 5634 6382 7978 9139
0522 1922 4778 5723 6550 8052 9192
0556 2209 4913 5732 6665 8127 9417
0635 2703 4982 5805 6752 8234 9441
0746 2713 5078 5848 6786 8325 9533
0799 2881 5127 5979 6799 8428 9631
0808 2998 5197 5992 6819 8433 9722
0884 3146 5202 6131 6864 8639 9986
0952 3252 5266 6156 7161 8786
1048 3537 5270 6165 7389 8861
1085 3578 5428 6202 7522 8906
1140 3674 5430 6214 7533 8908
1274 3887 5473 6226 7565 8941

DAY - VISHNU SERIES Dr No:226
1st Prize Rs.50000/- 452494
2nd Prize Rs.7000/- 72265
3rd Prize Rs.3500/-
10900 42492 42604 49994 54258
54711 80916 86711 91184 97926
4th Prize Rs.200/-
0873 1083 4025 4602 4810 8479 8726
9073 9748 9971
5th Prize Rs.100/-
1342 1629 2178 3060 6347 6450 8189
8212 9569 9840
6th Prize Rs.50/-
0148 1689 2567 4270 5602 7209 9135
0265 1764 2685 4307 5613 7225 9309
0425 1815 2904 4308 5677 7346 9345
0439 1926 2914 4553 5723 7468 9379
0500 1932 2921 4567 5951 7487 9456
0533 1966 2930 4635 6189 7494 9673
0535 2019 3174 4789 6493 7550 9703
0778 2056 3287 4834 6614 8083 9791
0797 2073 3347 4898 6814 8356 9933
0806 2248 3638 4911 6914 8754 9987
1123 2272 3703 5108 6920 8838
1204 2334 3724 5176 6986 9023
1349 2388 3950 5237 7145 9045
1497 2472 4023 5474 7176 9129
1566 2497 4202 5476 7183 9130

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:15/02/24


SWARNALAXMI SERIES Dr No:226
1st Prize Rs.50000/- 351490
2nd Prize Rs.7000/- 84978
3rd Prize Rs.3500/-
16617 27806 38712 49433 49920
51887 62523 73361 84173 95371
4th Prize Rs.200/-
0563 1731 1757 2125 4194 6074 7317
7681 7812 8839
5th Prize Rs.100/-
0396 0523 0903 1173 3045 5008 6304
6876 8736 9187
6th Prize Rs.50/-
0013 1449 3374 5023 5938 7176 8992
0128 1509 3403 5055 6031 7510 8997
0165 1510 3530 5111 6202 7538 9211
0178 1823 3545 5123 6214 7637 9337
0180 1910 3765 5248 6226 7677 9343
0423 1969 3784 5287 6350 7891 9387
0456 2274 3963 5507 6378 7899 9564
0539 2319 4082 5578 6587 7970 9829
0590 2476 4104 5616 6648 8105 9996
0660 2531 4338 5620 6676 8119 9998
0809 2569 4476 5683 6810 8233
0897 2969 4869 5694 6845 8472
0938 3118 4908 5795 6929 8686
1135 3154 4952 5799 6998 8885
1381 3157 4980 5813 7151 8906

DAY - LION SERIES Dr No:85
1st Prize Rs.50000/- 126956
2nd Prize Rs.7000/- 59222
3rd Prize Rs.3500/-
15377 26337 37442 48345 48908
59412 61823 72335 83688 94372
4th Prize Rs.200/-
1196 1285 1913 2169 3027 6704 7309
8342 8830 9951
5th Prize Rs.100/-
0102 2085 2188 2817 3075 4105 5180
5981 7439 9375
6th Prize Rs.50/-
0235 1090 3138 4913 6700 7939 8916
0270 1200 3207 4959 6779 7966 9233
0386 1232 3310 5066 6797 7989 9299
0415 1360 3700 5119 6824 8064 9345
0476 1693 3727 5193 6901 8132 9407
0498 1888 3770 5695 6902 8243 9449
0537 2368 3922 5807 6954 8297 9453
0605 2453 4241 5811 7209 8308 9502
0757 2508 4243 6101 7271 8375 9528
0769 2646 4323 6160 7273 8557 9677
0803 2702 4384 6277 7290 8558
0879 2738 4459 6495 7504 8663
0934 2858 4551 6527 7554 8686
0975 2997 4686 6563 7744 8730
1013 3098 4856 6664 7878 8792

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam Vijayawada, Hyderabad, , Rajahmundry, Guntur, Kadapa, Nizamabad, Ongole, Warangal, Tirupathi,Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
16-2-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 16 పేజీలు: 16 వెల: 6.50

అజిత్ పవార్‌దే నిజమైన ఎన్సీపీ: స్పీకర్
ఢిల్లీ హైకోర్టుకు బాంబు బెదిరింపులు
5లో




## 'ఎన్నికల బాండ్లు' రాజ్యాంగ విరుద్ధం..

### మార్చినెలాఖరుకల్లా తీసుకున్న మొత్తాలు తిరిగి ఇచ్చేయాలి

### ఎన్నికల సంఘం మొత్తం వివరాలు వెల్లడించాలి: సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:** రాజకీయ పార్టీలకు నిధులు సమకూర్చేందుకు తీసుకొచ్చిన ఎన్నికల బాండ్ల చెల్లుబాటుపై సుప్రీంకోర్టు గురువారం సంచలన తీర్పు వెలువరించింది. ఈ పథకం రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేసింది. ఎన్నికల బాండ్ల జారీని భారతీయ స్టేట్‌బ్యాంకు తక్షణమే నిలిపివేయాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. ఈ మేరకు సిజెఐ డి.వై చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల ధర్మాసనం ఏకగ్రీవ తీర్పునిచ్చింది. ఎటువంటి వివరాలు తెలియని ఎన్నికల బాండ్లను స్వీకరించడం అంటే సమాచారహక్కును ఉల్లంఘించడమేనని ధర్మాసనం తెలిపింది. నల్లధనాన్ని అరికట్టేందుకు ఇదొక్కటే మార్గం కాదని, ఆ కారణంతో సహా చట్టాన్ని ఉల్లంఘించడం సమంజసం కాదని అభిప్రాయపడింది. విరాళాలు ఇచ్చిన పేర్లు రహస్యంగా ఉంచడం తగదని, ఇది ఆదాయపు పన్ను చట్టాన్ని కూడా ఉల్లంఘించినట్లు అవుతుందని అవుతుందని ధర్మాసనం తెలిపింది. సంస్థల నుంచి అపరిమిత రాజకీయ విరాళాలను అనుమతించే 'కంపెనీలచట్టం'లో చేసిన సవరణలు ఏకపక్షంగా, రాజ్యాంగ విరుద్ధంగా ఉన్నాయని, కంపెనీలు ఇచ్చే విరాళాలు పూర్తిగా క్విడ్ ప్రోకో ప్రయోజనాలకు అనుకూలంగా ఉండడంతో పారదర్శకత లోపించిందని, అందువల్ల ఎన్నికల బాండ్ల ద్వారా వచ్చే విరాళాలను తప్పనిసరిగా బహిర్గతం చేయాల్సిందేనని స్పష్టం చేసింది.

2019 ఏప్రిల్ 12 నుంచి ఇప్పటి వరకు రాజకీయ పార్టీలకు వచ్చిన ఎన్నికల బాండ్ల వివరాలను మార్చి 6వ తేదీలోగా కేంద్ర ఎన్నికల సంఘానికి సమర్పించాలని స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాకు సుప్రీం ఆదేశాలు జారీచేసింది. మార్చి 13లోగా ఆ వివరాలను వెబ్‌సైట్‌లో ప్రచురించాలని ఇసిని ఆదేశించింది. రాజకీయ పార్టీలకు అందే నిధుల్లో పారదర్శకత తీసుకువచ్చే ప్రయత్నాల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని 2018 జనవరి 2న అమల్లోకి తెచ్చింది. ఈ పథకాన్ని సవాల్ చేస్తూ ఎడిఆర్, కాంగ్రెస్ నాయకురాలు జయా ఠాకుర్, సిపిఎం, మరో పిటిషనర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. 2024 సార్వత్రిక ఎన్నికల కోసం ఎన్నికల బాండ్లను విజ్ఞప్తిని సుప్రీంకోర్టు పరిగణనలోకి తీసుకుంది. ఈ క్రమంలోనే గతేడాది అక్టోబరులో విచారణ జరిపిన న్యాయస్థానం అప్పుడు రిజర్వుచేసిన తీర్పును తాజాగా గురువారం వెలువరించింది. ఎన్నికల బాండ్లు ఒక >>2

# వలంటీర్లు నా సేవా సైన్యం



గురువారం గుంటూరుజిల్లా ఫిరంగిపురంలో వలంటీర్ల అభినందన కార్యక్రమంలో చెక్కు అందజేస్తున్న సిఎం జగన్

### ప్రజల చెంతకు సంక్షేమాన్ని చేరవేసే వారధులు
### ప్రతిగ్రామంలో స్కూళ్లు, ఆసుపత్రులు మారాయి
### గడపగడపకు వెళ్లి పెన్షన్ ఇస్తున్న వ్యవస్థ మనదే
### చంద్రబాబు పాలన విషవృక్షం, మన పాలన కల్పవృక్షం
### రాష్ట్రవ్యాప్తంగా 7రోజులపాటు పురస్కార వేడుకలు
### వలంటీర్లకు అభినందన కార్యక్రమంలో సిఎం జగన్

**గుంటూరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వంపై నమ్మకంతో ప్రజాసంక్షేమ పథకాలైన నవరత్నాల పథకాలను పరిపాలనా సంస్కరణలను ప్రజలకు చేరవేసే బాధ్యత తీసుకున్న యువసైన్యమే వాలంటీర్ల వ్యవస్థ అని సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలతో దోచుకున్నారని సిఎం మండిపడ్డారు. జన్మభూమి కమిటీ, సచివాలయ వ్యవస్థ మధ్య చాలా తేడా ఉందన్నారు. పేదలకు సేవచేయటానికి మన వ్యవస్థలు పుట్టాయన్నారు. మన వ్యవస్థల ద్వారా అన్నిగ్రామాల్లో పాఠశాలలు ఆసుపత్రులు మారాయని పేర్కొన్నారు. ఇంటింటి ఆరోగ్యాన్ని దృష్టిలోపెట్టుకుని 'సురక్ష' పథకాన్ని ప్రవేశ పెట్టటం జరిగిందని సిఎం పేర్కొన్నారు. గురువారం గుంటూరుజిల్లా ఫిరంగిపురంలో 'వాలంటీర్ల అభినందన సభ'లో సిఎం ప్రసంగించారు. గత ప్రభుత్వంలో ప్రతిపథకానికి లంచం ఇవ్వాల్సిందే అని చెబుతూ, గత ప్రతి పనికి కార్యాలయం చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. వాలంటీర్లు సూర్యుడు ఉదయించే ముందే ఇంటి తలుపు తట్టి పెన్షన్ అందిస్తున్నారని అన్నారు.

కులం, మతం, ప్రాంతం చూడకుండా అర్హతే ప్రామాణికంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని చెప్పారు. చంద్రబాబు పాలనలో 39 లక్షల మందికి మాత్రమే పెన్షన్ వచ్చేదని, గడపగడపకు వెళ్లి పెన్షన్ ఇస్తున్న వ్యవస్థ ఎక్కడా లేదన్నారు. ఈ ఐదేళ్ల పాలనలో ఏరకంగా పేదవాడి భవిష్యత్ మార్చాలని తపన, తాపత్రయపడుతూ అడుగులు వేశామో, ఏ రకంగా ఒక విప్లవాన్ని తీసుకొచ్చామో; అనే విషయాలు ఇవాళ జ్ఞాపకం చేసుకుంటున్నామని అన్నారు. వాలంటీర్ల సైన్యం ప్రతి పేద ఇంట వారి బతుకులు మారాలని, ఆ పేదవాడి ఇంట్లోనుంచి బయటకు రాబోయేతరం.. ఆ పేదరికం సంకెళ్లు తెంచుకోవాలన్న తపన, తాపత్రయంతో మనంతీసుకొస్తున్న విప్లవాత్మక పథకాలన్నీ, ఒక్క రూపాయి >>2

# సీటు ఉంటుందా, ఊడుతుందా?

### • వైఎస్సార్సీ నేతల్లో టెన్షన్ టెన్షన్ • సిఎం జగన్‌తో పలువురు నేతల చర్చలు



**విజయవాడ ఫిబ్రవరి 15 ప్రభాతవార్త ప్రతినిధి :** ఎపిలో వైఎస్సార్సీ నేతలల్లో టెన్షన్‌తో కూడిన వాతావరణం నెలకుంది. ఎవ్వరి సీటు ఉంటుందో, ఊడుతుందో తెలియని వాతావరణ వైకాంగ్రెస్ ఎంపీల్లో ఉంది.ఒక ప్రభుత్వ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటునే సిఎం జగన్ పార్టీలో మార్పులు చేస్తున్నారు.గతంలో ఆరు విడుతలో అభ్యర్దుల మార్పు వ్యవహారంలో కొందరు ఇతర పార్టీల వైపుకు మరలినా, ఎక్కువ భాగం తిరిగి పార్టీలో కొనసాగడానికి సిద్ధమవుతున్నారు.ఆ దిశలో వారిని జగప్ బుజ్జగించగలుగుతున్నారు. నిన్నంతా దాదాపుగా ఇదే వ్యవహారంలో సిఎం జగన్ గడిపారు.ఈ రోజు ఆయన ప్రభుత్వ కార్యక్రమాలకు ఇతర ప్రాంతాలకు వెళ్లారు.అయినప్పటికి పార్టీ అంశాలపై కొంత కసరత్తు చేసిన వెళ్లినట్లు సమాచారం.ఈ క్రమంలో ఆలూరు నియోజవకర్గ సమన్వయకర్త విరూపాక్షి అక్కడ టికెట్ రేసులో ఉన్న కప్పట్రాళ్ల బొజ్జమ్మతో ముఖ్యమంత్రి జగన్ వేర్వేరుగా సమావేశమయ్యారు. నియోజకవర్గంలో సమన్వయంతో పనిచేసుకోవాలని వారిద్దరికీ చెప్పినట్లు తెలిసింది. తిరిగి అధికారంలోకొస్తే తగిన గుర్తింపునిస్తామని బొజ్జమ్మకు సిఎం హామీ ఇచ్చినట్లు సమాచారం. తర్వాత విరూపాక్షితో మాట్లాడిన సిఎం నియోజకవర్గంలో బొజ్జమ్మ ఆమె వర్గం మీకు సహకరిస్తారు. కలిసి పనిచేసి పార్టీని గెలిపించుకురండి అని చెప్పినట్లు తెలిసింది. నియోజవకర్గంలో తాగునీటి సమస్య గురించి విరూపాక్షి చెప్పగా. పరిష్కారానికి చర్యలు తీసుకుందామని సిఎం హామీ ఇచ్చారు మంగళగిరి నియోజకవర్గంలో పరిస్థితిపై సోమవారం ముఖ్యమంత్రి జగన్‌తో కలిసి మాట్లాడిన ఆ నియోజకవర్గ వైఎస్సార్సీ సమన్వయకర్త గంజి చిరంజీవి మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు మంగళవారం సీఎం క్యాంపు కార్యాలయానికి వచ్చి సజ్జల గుంటూరు జిల్లా పార్టీ సమన్వయకర్త విజయసాయిరెడ్డితో చర్చించారు. నియోజకవర్గ పార్టీ నేతలు వేర్వేరు గ్రూపులుగా విడిపోవడంతో వారి మధ్య సమన్వయం చేసి పార్టీని బలోపేతం చేయాలనే దిశగా ఈ చర్చలు జరిగాయి. మంగళగిరి నియోజకవర్గ పార్టీ సమన్వయకర్తను మారుస్తారు విస్తృత ప్రచారం సాగుతున్న నేపథ్యంలో నేతలంతా వరుసగా మూడు రోజుల నుంచి సీఎంవో చుట్టూ తిరుగుతుండటం ప్రాధాన్యం సంతరించుకుంది. తన కుమారుడు మేకా >>2



## సింహం నోట యువకుడు బలి

### తిరుపతి ఎస్వీజూలో ఊహించని విషాదం

**తిరుపతి,ఫిబ్రవరి 15ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్‌క్లోజర్‌లో ఉన్న సింహంతో సెల్ఫీ తీసుకోవడానికి మొండిధైర్యంతో దూకిన ఓ యువకుడు చివరకు సింహం దాడితో బలయ్యాడు. నిబంధనలకు విరుద్దంగా ఎన్‌క్లోజర్‌లోకి దూకడంతో ఈ విషాద సంఘటన గురువారం మధ్యాహ్నం తిరుపతి శ్రీవేంకటేశ్వర జంతు ప్రదర్శనశాలలో చోటు చేసుకుంది. సింహాల ఎన్‌క్లోజర్ బయట మాత్రమే సందర్శకులకు అనుమతి ఉంది. నిత్యం సందర్శకుల సందడితో ఉండే ఎస్వీజూలో సింహాల ఎన్‌క్లోజర్స్ లోపలకు ఎవరికీ అనుమతి లేదు.ఈ నిబంధనలను ఉల్లంఘించి రాజస్థాన్‌కు చెందిన సందర్శకుడు ప్రహ్లాద్ గుర్జార్ (38) గురువారం మధ్యాహ్నం సింహాలకు >>2

# 3 రాజ్యసభ సీట్లకు నలుగురి నామినేషన్

**విజయవాడ ఫిబ్రవరి 15 ప్రభాతవార్త ప్రతినిధి :** రాజ్యసభ ఎన్నికల్లో నామినేషన్ల స్వీకరణ నేటితో ముగిసింది.ఆంధ్రప్రదేశ్‌లోని మూడు స్థానాలకు ఎన్నికలు జరగాల్సి ఉంది. నలుగురు అభ్యర్దులు నామినేషన్లు వేసారు. రాజ్యసభ ఎన్నికలు ఏకగ్రీవం కానున్నాయని భావించారు.అయితే చివరి క్షణాల్లో ఒకరు స్వతంత్ర అభ్యర్దిగా నామినేషన్‌ను దాఖలు చేసారు.మూడు సీట్లకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి ముగ్గురు నామినేషన్ల దాఖలు చేశారు. వీరు రెండు సెట్ల నామినేషన్ల దాఖలు చేశారు వైఎస్సార్సీ రాజ్యసభ అభ్యర్థులు వైవీ సుబ్బారెడ్డి, మేడా రఘునాథ్ రెడ్డి గొల్ల బాబురావు రంగంలో ఉండగా నామినేషన్లు చివరి రోజున రాజ్యసభ రేసుకు దూరంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ నిర్ణయించింది. ఈ సారి రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేయడం లేదని నేతలకు క్లారిటీ ఇచ్చారు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు. దీంతో వైఎస్సార్సీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అవకాశాలు ఉన్నాయని భావించారు.

అయితే నామినేషన్ల గడువు ముగిసే సమయానికి నెల్లూరు చెందిన పెమసాని ప్రభాకర నాయుడు ఇండిపెండెంట్‌గా రాజ్యపభకు పోటీ చేసేందుకు నామినేషన్ వేసినట్లు ప్రకటించారు. ఎన్నికల అధికారి అధికారికంగా ఈ అంశం దృవీకరించలేదు.ఈ సాయంత్రంతో ఎన్నికల అధికారి ఈ విషయాన్ని దృవీకరించారు. పెమసాని ప్రభాకరనాయుడుతో పాటు నలుగురు అభ్యర్దులు రంగంలో ఉన్నట్లు రేపు నామినేషన్లు పరిశీలన జరుగుతుంది.దీని తరువాత అభ్యర్దుల తమ ఏకగ్రీవంగా ఎంపికవుతారనే విశ్వాసంతో వైకాంగ్రెస్ పార్టీ ఉంది.వారి గెలుపు ఏకగ్రీవమేనని ఈ విషయం లాంఛనంగా జరుగుతుందనివారంటున్నారు.ఎమ్మెల్సీ ఎన్ని >>2

## మాజీమంత్రి కిశోర్ చంద్రదేవ్ టిడిపికి రాజీనామా



**కురుపాం (పార్వతీపురం మన్యం జిల్లా) ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** కేంద్ర మాజీ మంత్రి వైరిచర్ల కిశోర్ చంద్రదేవ్ తెలుగుదేశం పార్టీకి, ఆ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి గురువారం రాజీనామా చేశారు. ఈమేరకు తన రాజీనామాను పార్టీ అధ్యక్షుడు, మాజీముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు పంపించారు. ఎన్డీఏ కూటమిలో చేరేందుకు టిడిపి ప్రయత్నిస్తున్న నేపథ్యంలో తాను ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని ఆయన లేఖలో పేర్కొన్నారు. విధ్వంసకర శక్తులతో చేతులు కలపడం సహించరాని >>2



16-2pg4f.qxd:16-2pg4f.qxd 1/1/02 6:22 AM Page 1



వార్త

అంతరాయాలు కలుగుతున్న కొద్దీ సంకల్పాన్ని దృఢతరం చేసుకుంటూ పోవాలి.

- శ్రీ రమణ మహర్షి

# క్విడ్‌ప్రోకో ఎన్నికల బాండ్లకు చెల్లుచీటీ...!

రాజకీయ పార్టీలకు విరాళాలుగా వస్తున్న ఎన్నికల బాండ్లచెల్లుబాటుపై సుప్రీంకోర్టు సంచలన నిర్ణయం ప్రకటించి ఇప్పటికయినా పార్టీల్లో పారదర్శకతను పెంపొందించుకోవాలని హితవు చెప్పింది. ఈ బాండ్లు రాజ్యాంగ విరుద్ధమని ఐదుగురు న్యాయమూర్తుల విస్తృత ధర్మాసనం తేల్చి చెప్పింది. రాజ్యాంగంలోని 19(1) అధికరణం ప్రకారం సమాచార హక్కుచట్టానికి కూడా ఇవి విఘాతం కలిగిస్తున్నాయని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ ఆధ్వర్యంలోని రాజ్యాంగధర్మాసనం వివరించింది. స్వాతంత్ర్యానంతరం రాజకీయ పార్టీలు తమ మనుగడ కోసం, ఆర్థిక పరిపుష్టికోసం, ఎన్నికల వ్యయాలు, ప్రచారం ఇతరత్రా వాటికోసం విరాళాలు సేకరిస్తూ వస్తున్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా పారిశ్రామిక రంగంనుంచి ఈనిధులు ఎక్కువగా అందు తున్నాయి. కార్పొరేట్లు, ప్రభుత్వనుంచి ఎక్కువప్రోత్సా హ కాలు ఆశించేవారే స్వతహాగా ఎక్కువ విరాళాల రూపంలో అందిస్తారన్నది జగమెరిగిన సత్యమే. తద్వారా వారి సొంతప్రయోజనాలు, పారిశ్రామికప్రయోజనాలను కూడా నెరవేర్చుకునేందుకు ఎక్కువ సౌలభ్యం ఏర్పడు తుందనేది ప్రజాస్వామ్య వాదుల వాదన. సుదీర్ఘకాలంగా నడుస్తున్న ఈతతంగానికి ఎన్నికల బాండ్లు కొంత పారదర్శకతను తెచ్చినా ఎంతమాత్రం సరిపోదని నేటి సుప్రీం కోర్టు తీర్పు తేటతెల్లంచేసింది. ఎంతమొత్తం విరాళాలచ్చినా ఇప్పటివరకూ అత్యంత గోప్యంగా నడిచేది. ఇకపై పూర్తి పారదర్శకత ఉండాలనికూడా హితవు పలికింది. వాస్తవానికి ప్రజాస్వామ్య సంస్కరణల వేదిక ఎడిఆర్ ఇతర పౌరహక్కులసంఘాలు దాఖలుచేసిన ఈ పిటిషన్లపై విచారణను గత ఏడాది నవంబరులోనే పూర్తిచేసి తీర్పును రిజర్వుచేసింది. గురువారం ఐదుగురు సభ్యుల ధర్మాసనం ఏకగ్రీవంగా ఈ బాండ్లురాజ్యాంగ వ్యతిరేకమని స్పష్టంచేసింది. ఒకవిధంగా ఈ బాండ్ల సేకరణ అనేది ప్రాథమిక హక్కుల ఉల్లంఘనకిందకే వస్తుందని నల్లధనం నిర్మూలనకు ఎలక్టోరల్ బాండ్లు ఒక్కటే మార్గం కాదని వెల్లడిస్తూనే రాజకీయ పార్టీలకు విరాళాలు ఇవ్వడం అనేది క్విడ్‌ప్రోకోకు దారితీస్తుందని సర్వోన్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. విరాళాలు అందచేసిన వారి వివరాలు రహస్యంగా ఉంచడం సమంజసం కాదని రాజకీయ పార్టీలకు ఎవరెవరు విరాళాలు ఇస్తున్నారో తెలియాల్సి న ఆవశ్యకతను కూడా ధర్మాసనం తేల్చిచెప్పింది. ఈపథకాన్ని వెంటనే నిలిపివేయాలని, ఎన్నికల బాండ్లరూపంలో సేకరించిన విరాళాలను మొత్తం తిరిగి ఇచ్చివేయాలనికూడా రాజకీయ పార్టీలకు ఝలక్ ఇచ్చింది. ఎన్నికల కమిషన్లు, సెబీలు ఎలక్టోరల్ బాండ్ల వివరాలను వెబ్‌సైట్‌లో ఉంచాలని వచ్చే నెలాఖరునాటికి ఈ బాండ్ల పూర్తి వివరాలను వెల్లడించాలని ఆదేశించింది. అంతేకాకుండా ఈ బాండ్లరూపంలో ఇస్తున్న విరాళాల మొత్తానికి ఆదాయపు పన్ను చట్టం కూడా ఉల్లంఘించినట్లవుతుందని, సంస్థలనుంచి అపరిమిత రాజకీయ విరాళాలను అనుమతించేకంపెనీల చట్టంలోచేసిన సవరణలు ఏకపక్షంగా రాజ్యాంగ విరుద్ధంగా ఉన్నాయని కేంద్రాన్ని తప్పుపట్టింది. కంపెనీలు ఇచ్చే విరాళాలు పూర్తిగా క్విడ్ ప్రోకో ప్రయోజనాలకు అనుకూలంగా ఉండటం పారదర్శకత లోపించిందని అందువల్ల ఎన్నికల బాండ్లవల్ల వచ్చిన రాబడులను అన్ని పార్టీలు కూడా స్పష్టంచేయాల్సి న అవసరం ఉందని వివరించింది. అంతేకాకుండా 2019 ఏప్రిల్ 12నుంచి వచ్చిన ఎన్నికల బాండ్ల వివరాలను కేంద్ర ఎన్నికల సంఘానికి అందించాలని భారతీయ స్టేట్ బ్యాంకును సైతం ఆదేశించింది. సార్వత్రిక ఎన్నికలకు బాండ్లసేకరణకుముందే ఈపథకంపై సమగ్ర విచారణ అవసరమని న్యాయవాది ప్రశాంత్‌భూషణ్‌చేసిన విజ్ఞప్తిని సుప్రీంకోర్టుపరిగణనలోకి తీసుకుంది. ఈ క్రమంలోనే గత ఏడాది అక్టోబరులోనే విచారణజరిపిన న్యాయస్థానం తీర్పును తాజాగా వెలువరించింది. మొత్తంగా రాజకీయ పార్టీలకు 16,500 కోట్లరూపాయలు విరాళాలు అంటే ఎన్నికల బాండ్లరూపంలో అందాయి. విరాళాల్లో అత్యధిక భాగం ఈపార్టీకే వచ్చాయి. 30విడతలుగా భారతీయ స్టేట్‌బ్యాంకు 28 వేల ఎన్నికల బాండ్లు విక్రయించింది. మొత్తం 16,518 కోట్లు వీటి విలువని తేల్చింది. ఒక్క బిజెపికే 6565 కోట్లు వస్తే కాంగ్రెస్ పార్టీకి 1122, టిఎంసి 1093, బిజెపికి 773కోట్లు, డిఎంకెకు 617 కోట్లు బాండ్ల రూపంలో అందాయి.మిగిలిన అన్నింటికి కూడా 500 కోట్లలోపే విరాళాలరూపంలో వచ్చాయి. గతంలో ఎవరు ఎంతమొత్తం విరాళాలు ఇచ్చారన్నది కూడా ఎంతోకొంత బయటకు తెలిసేది. ఈ ఎన్నికలబాండ్లు ఒకవిధంగా ప్రామిసరీ నోటు లాంటివి. ఎస్‌బిఐలో మాత్రమే ఇవి లభిస్తాయి. వ్యక్తులు,సంస్థలు, ట్రస్టులు, రాజకీయ పార్టీలు వీటిని కొనుగోలుచేసుకో వచ్చు. పార్టీలు తమకు బాండ్లరూపంలో వచ్చిన విరాళాలను ఎన్నికల ఖర్చులు, పార్టీప్రచారానికి వినియోగించుకుంటుంటాయి. అయితే కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం మరింత పారదర్శకత కోసమని ఎన్నికల బాండ్లపథకం అమలుకు తెచ్చింది. అయితే ఆర్థికచట్టాన్ని మాత్రం వివరాలు, విరాళాలు బహిర్గతం చేయాల్సి న అవసరం లేదని సవరణలు చేసింది. దీనితో పారదర్శకత లోపించిందన్న విమర్శలు వెల్లువెత్తినా ఎన్డీయేప్రభుత్వం వాటిని లక్ష్యపెట్ట లేదు. ప్రజాసామ్య సంస్కరణల వేదికతోపాటు కాంగ్రెస్ నేత జయాఠాకూర్ సిపిఎం, మరొక పిటిషనర్‌సుప్రీం కోర్టులో దాఖలుచేసిన వ్యాజ్యం సుదీర్ఘ విచారణ తర్వాత పార్టీలకు చెంపపెట్టు లాంటి తీర్పును వెలువరించిందనే చెప్పాలి. పృటికయినా రాజకీయ పార్టీలకు వేలకోట్ల రూపంలో ఇచ్చే విరాళాలను పారదర్శకంగా స్వీకరిస్తే కొంతవరకూ పార్టీల్లో ఉన్న లోపాయికారీ తనాన్ని నిర్మూ లించవచ్చు. ఏది ఏమైనా లోక్‌సభ ఎన్నికలకుముందు సుప్రీం వెలువరించిన తీర్పుతో రాజకీయ పార్టీలకు పెద్ద షాక్ అనే చెప్పాలి.

విజయమే అంతిమ లక్ష్యంకాదు, అపజయం మరణమూ కాదు. రెండింటి కంటే ముఖ్యమైనది ధైర్యం.



డబ్ల్యు.ఎమర్సన్

శత్రువుని గెలవడం కన్నా, శత్రుత్వాన్ని నిర్మూలించడం క్షేమదాయకం.



స్వామి వివేకానంద

# వ్యూహ ప్రతివ్యూహాలలో పార్టీలు తలమునకలు

**రాజస్థాన్, గుజరాత్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ వంటి బిజెపిపాలిత రాష్ట్రాలలో అక్కడి ప్రభుత్వాలు కొనసాగిస్తున్న సంక్షేమపథకాలు ప్రజల మన్ననలను పొందుతున్న విషయాన్ని పలువురు ప్రస్తావిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నవేళ కూటములు తమతమ వ్యూహాలకు పదునుపెడుతూ ప్రత్యర్థి ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ ముందుకు పోతున్నాయి. అభివృద్ధి, రామమందిర నిర్మాణం, 370 ఆర్టికల్ రద్దు, దేశ భద్రత వంటి అంశాలతో విమర్శలు, ప్రతి విమర్శల మధ్య ఎన్నికల రణరంగంలో తుదకు ఎవరి జెండా ఎగురుతుందో, ఎవరి జెండా అమలవుతుందో తెలియాలంటే మరికొంత కాలం ఆగక తప్పదు**

భాస్కర్ యాలకంటి

ఏకపార్టీ పాలన నుండి సంకీర్ణ శకం ఆరంభం అయ్యాక ఏర్పడ్డ ప్రభుత్వాలు కుప్పకూలుతుండడంతో దాని నివారణ కోసం ఎన్నికలకు ముందే భారత ఎన్నికల యవనిక మీద కూటములు కట్టే సరికొత్త సంప్రదాయానికి శ్రీకారం చుట్టబడింది. అందులో భాగంగానే ఇప్పటికీ సరికొత్త రాజకీయ కూటములు ఏర్పడుతూనే ఉన్నాయి. భావసారూప్యత గల పార్టీల రాజకీయ పునరేకీకరణలో భాగంగా ఆర్నెళ్ల కిందట ఆర్భాటంగా ఆవిర్భవించిన ఇండియా కూటమి ఇప్పుడు మెల్లగా బీటలు వారుతున్నది. ఇరవైఆరు ప్రతిపక్ష పార్టీలతో గత జులై నెలలో పాత యూపిఏ తన పేరు మార్చుకొని ఇండియా కూటమిగా పురుడుపోసుకుంది. ప్రారంభంలో ఈ కూటమి బాగా విస్తరించి ఎన్డీయేను ఎదుర్కొనే ధీటైన శక్తిగా జాతీయ మీడియా దృష్టిని సైతం ఆకర్షించింది. 2019 ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ 422 స్థానాల్లో పోటీచేసింది. అయితే రానున్న 2024ఎన్నికల్లోమాత్రం కూటమిలోని మిత్రులకు దాదాపు 300 సీట్లు ఇవ్వవలసి వస్తుందని, కొన్ని ముఖ్యస్థానాలను సైతం త్యాగం చేయవలసి ఉంటుందని పార్టీ శ్రేణులకు ముందు నుంచే కాంగ్రెస్ ఉద్బోధిస్తూ వస్తున్నది. ఇదిలా వుండగా ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు మాత్రం కాంగ్రెస్‌కు శరాఘాతంగా మారాయని చెప్పవచ్చు. కనీసం మూడు రాష్ట్రాలలో సత్తా చట్టాలని ఆశపడ్డ కాంగ్రెస్‌కు నిరాశే మిగిలింది. కేవలం తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే అధికారంలోకి రాగలిగింది. దీంతో ఇండియా కూటమిలో లుకలుకలు మొదలయ్యాయి. కూటమిలోని కొన్నిపార్టీలు కాంగ్రెస్‌ను బాహాటంగా విమర్శించటమే కాకుండా ఖాతరు కూడా చేయడంలేదు. కూటమిలో విభేదాలు తారాస్థాయికి చేరడంతో కొన్నిపార్టీలు కూటమికి అంటీముట్టనట్లుగా వ్యవహరిస్తుండగా మరికొన్ని పార్టీలు వేరే దారి వెతుక్కుంటున్నాయి.అందుకు విరుద్ధంగా ఎన్డీయే కూటమి మాత్రం తాను బలంగా లేని రాష్ట్రాలలో కొత్త పొత్తులకు తెరలేపుతున్నది. ప్రత్యర్థులకు సైతం అర్థం కాని కొత్త వ్యూహాలకు పదును పెడుతోంది. ఇండియా కూటమిలోని పార్టీలను సైతం తనవైపు తిప్పుకోవడానికి ప్రయత్నం చేస్తున్నది. ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీతో, ఉత్తరప్రదేశ్‌లో ఆరెల్డీతో కొత్త పొత్తుల దిశగా సంకేతాలు వెలువడుతుండడం చూస్తుంటే రోజురోజుకు ఎన్డీయే మరింత బలపడే అవకాశాలు కనబడుతున్నాయి. కర్ణాటకలో అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత జెడిఎస్‌తో పొత్తు కుదరడంతో ఎన్డీయే కూటమి బలంగా కనబడుతుంది. తమిళనాడులో అన్నామలై నేతృత్వంలో బిజెపి రోజురోజుకు బలపడుతోంది. ఇటీవల మాజీ ఎమ్మెల్యేలు,ఎంపిలు, బిజెపిలో చేరడం ఆ పార్టీలో కొత్త ఆశలు రేకెత్తిస్తున్నాయి. దక్షిణాదిన బలహీనంగా ఉన్నపార్టీకి ఇది కొంత ఊపిరిపోసినట్టు అయింది. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల్లో గతంతో పోలిస్తే ఈసారి ఎక్కువ సంఖ్యలో సీట్లు, ఓట్లు, పొందడంతో కనీసం పది లోక్‌సభ సీట్లపై కన్నేసింది.ఉత్తరప్రదేశ్‌లో ప్రతిపక్ష



పార్టీలతో పొత్తు కుదిరితే తప్ప ఇండియా కూటమి బతికి బట్టకట్టే పరిస్థితి లేదని విశ్లేషకులు అంటున్నారు. ఉత్తరనప్రదేశ్ విషయానికొస్తే లా అండ్ ఆర్డర్ నియంత్రణతోపాటు అభివృద్ధి మంత్రం జపిస్తుండడంతో యోగి ఆదిత్యనాథ్ తిరుగులేని నాయకుడిగా విజయపరంపర కొనసాగిస్తున్నా డు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో రామమందిర నిర్మాణంతో ఉత్తరప్రదేశ్ కేంద్ర బిందువుగా మారింది.అత్యధిక స్థానాలను తిరిగి కైవసం చేసుకోవడం ద్వారా ఢిల్లీ పీఠంపై ముచ్చటగా మూడోసారి పాగా వేయాలని బిజెపి సన్నాహాలు చేస్తుండగా కాంగ్రెస్, సమాజ్ వాదిపార్టీలు దాన్ని నియంత్రించేందుకు తెరవెనుక మంత్రాంగం జరుపుతూనే ఉన్నాయి. దేశంలోని అన్నిశక్తులు ఏకమై మోడీని గద్దెదించాలని గర్జించే మమతా బెనర్జీమాత్రం బెంగాల్‌లో ఎవ్వరితో కలవనంటోంది. మోడీని ఎదుర్కోవడంతోపాటు కమ్యూనిస్టులతో అంటకాగుతున్న కాంగ్రెస్‌ను సైతం ఖతం పటిస్తానని బెంగాల్ దీదీ శపథం చేస్తున్నది. ఒడిశా విషయానికి వస్తే ప్రతిపక్షం ఎవరనేది నిర్ణయించుకోవాల్సి న పరిస్థితి ఉంది. చాలా ఏళ్లుగా అధికారం కోసం ఎదురుచూస్తున్న బిజెపికి ఇప్పటికీ నిరాశే మిగిలింది. నవీన్ పట్నాయక్ రూపంలో బలమైన ప్రజల మద్దతు గల నాయకుడు ఉన్నంతవరకు ఇతర పార్టీలకు అధికారం కాస్త కష్టమేనని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఇక బీహార్‌లో కాంగ్రెస్, ఆర్జేడి, సిపిఐ కూటమిని దెబ్బతీసి నితీష్‌కుమార్, బిజెపితో చేతులు కలిపాడు. నితీష్‌ఆఫర్‌ను బిజెపి స్వాగతించడం వెనుక భవిష్యత్తు రాజకీయ కోణం దాగిఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో బీహార్‌లో ఏ ఒక్కపార్టీ ఒంటరిగా అధికారాన్ని చేపట్టే స్థాయిలో లేదన్నది నగ్నసత్యం. ఓట్ల బదలీకాకుండా అధికారం రాదని, పొత్తుల ద్వారా మాత్రమే అధికారాన్ని కైవసం చేసుకోవచ్చని గ్రహించిన బిజెపి నితీష్‌తో దోస్తీకి సిద్ధపడింది. లోక్‌సభ ఎనికలలో కీలకమైన స్థానాలను జెడియు మైత్రితో కైవసం చేసుకోవడంతోపాటు ప్రజల ఆదరాభిమానాలను చూరగొంటున్నఆర్జేడి నాయకుడు తేజస్వి యాదవ్ దూకుడుకు కళ్లెం వేయడం అనివార్యమని బిజెపి గ్రహించింది. బీహార్‌లో కాంగ్రెస్‌పార్టీ ప్రభావం కొంతే అయినప్పటికీ ఓట్ల బదలీ మాత్రం కీలకం కావడంతో అది ఎవరి కొంప ముంచుతుందోనని అన్ని పార్టీలు లోలోపలే బెంబేలెత్తుతున్నాయని రాజకీయ పండితులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్నఎన్డీయే కూటమి ఇటీవల ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్‌లో ఎలాంటి ప్రత్యేక ప్రజాకర్షక పథకాలు ప్రకటించలేదు. ఎన్నికలవేళ అయినప్పటికీ ప్రజాకర్షణకు ప్రాధాన్యత నివ్వకపోవడం సాహసోపేత నిర్ణయమని, అది రానున్న ఎన్నికల్లో విజయం సాధిస్తామనే అధికార పార్టీ, దీమాని, దృఢ సంకల్పాన్ని, ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబిస్తుందని విమర్శకులు సైతం అంటున్నారు. అలాగని పూర్తిస్థాయిలో బిజెపి పథకాలకు వ్యతిరేకం కాదు. రాజస్థాన్, గుజరాత్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ వంటి బిజెపిపాలిత రాష్ట్రాలలో అక్కడి ప్రభుత్వాలు కొనసాగిస్తున్న సంక్షేమపథకాలు ప్రజల మన్ననలను పొందుతున్న విషయాన్ని పలువురు ప్రస్తావిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నవేళ కూటములు తమతమ వ్యూహాలకు పదునుపెడుతూ ప్రత్యర్థి ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ ముందుకు పోతున్నాయి. అభివృద్ధి, రామమందిర నిర్మాణం, 370 ఆర్టికల్ రద్దు, దేశ భద్రత వంటి అంశాలతో విమర్శలు, ప్రతి విమర్శల మధ్య ఎన్నికల రణరంగంలో తుదకు ఎవరి జెండా ఎగురుతుందో, ఎవరి జెండా అమలవుతుందో తెలియా లంటే మరికొంత

# వాతావరణ ప్రతికూల మార్పులను అధిగమించలేమా?

డా.బుర్ర మధుసూదన్ రెడ్డి

గత కొన్ని దశాబ్దాలుగా విశ్వమానవాళి సాధించిన బహుముఖీన వికాసంతోపాటు భూగోళంపై వాతావరణ ప్రతికూల మార్పులు చోటు చేసుకుంటూనే ఉన్నాయి. మానవ అభివృద్ధితోపాటు అపరిమితంగా కార్బన్‌ఉద్గారాలు పెరగడం, భూతాపం పడడం, సముద్ర మట్టం పెరగడం, ఆహార ఉత్పత్తులు ప్రభావితం కావడం, నీటి వనరులు తరగడం, హరిత కవర్ పడిపోవడంలాంటి అనారోగ్యకర మార్పులు జరుగుతూనే ఉన్నాయి. ప్రమాదకరమైన వాతావరణ మార్పులను అధిగమించడం అంతసులభమేమీకాదు. ఈ మార్పులకు కారణమైన వారికి ఆ విషయాలు ఏమీతెలియదు. తెలిసినా వాటిని కట్టడి చేయడానికి ఎలాంటి ప్రయత్నాలు చేయడంలేదు. వాతావరణ ప్రతికూల మార్పులకు కారణం పౌరులైతే వాటిని నిలువరించడం ప్రభుత్వ కర్తవ్యంగా భావించబడుతున్నది. 'తాగిన వాడే తాళ్లపన్ను కట్టాలి' మార్పులకు కారణమైనవారే వాటికి సమాధానం చెప్పాలి అనే కనీస బాధ్యత మరచిపోతున్నాం. వాతావరణ మార్పులను కట్టడిచేయడం ఒక సంక్లిష్టసమస్య. వీటిని అధిగమించడానికి సాధారణ వ్యక్తులు,వ్యవస్థలు,సంస్థలు, పౌర సమాజం, పారిశ్రామికవేత్తలు, ప్రభుత్వాలు చేయి చేయి కలిపి నిలువవలసిందే. భారతంలాంటి పేదదేశంలోని విభిన్న జాతులు, మతాలు, అభిప్రాయాలు, ఆచారాలు పాటించే మానవ సమాజం ఏకంకావడం అసాధ్యంగానే తోస్తున్నది.ప్రతి ఒక్కరు తమతమ పరిధిలో వాతావరణ మార్పుల దిశగా సానుకూల ఆలోచనలు చేస్తూ, ఆచరణయోగ్యమైన చర్యలు చేపట్టాలి. పర్యావరణం, పౌరసమాజం, ప్రభుత్వం ఏకమైతేనే రాబోయే వాతావరణ విపత్తులను అధిగమించవచ్చు. కార్పొరేట్ వ్యవస్థలు సామాజిక బాధ్యతగా వాతావరణ ప్రతికూల మార్పులకు విరుగుడు వెతకాల్సి ందే. వ్యక్తులు నెలకొల్పే కార్పొరేట్ వ్యవస్థలు స్వలాభం ఆశిస్తూ వాతావరణ ప్రతికూల మార్పులకు కారణం కావడం, ప్రభుత్వ అవినీతి వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకొని విచ్చలవిడిగా వ్యవహరించడం అనాదిగా జరుగుతూనే ఉన్నది.వాతావరణ మార్పులకు సంబంధించిన ప్రభుత్వ చట్టాలకు అవినీతి చెదలు పట్టి కాగితాలకే పరిమితమైపోతున్నాయి. కార్పొరేట్ దిగ్గజాలు పర్యావరణ విచ్ఛిన్నానికి కారణం అవుతూ,స్వచ్ఛందంగా వాటి విరుగుడుకు ఆలోచించడం లేదు. ప్రభుత్వ చొరవతో ప్రవేశపెట్టిన కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధులను ఏవిధంగా వినియోగిస్తున్నారో పర్యవేక్షించే పటిష్ట యంత్రాంగాలులేవు. ఉన్నా కాసుల కక్కుర్తితో కళ్లు మూసుకుంటున్నాయి. ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు ప్రభుత్వాలను నడిపిస్తున్నారు.వ్యవసాయరంగంలో విచక్షణారహితంగా రసాయన ఎరువులు, క్రిమిసంహారక మందులు వాడడంతో కలుషిత, విషపూరిత ఆహార ధాన్యాలు ఉత్పత్తి అవుతూనే నేల నిస్సారమై ఎడారీకరణకు దారి తీస్తున్నది. పరిశ్రమలు విడుదల చేసే కాలుష్యాలతో నేల, నీరు, గాలి,విషతుల్యం అవుతున్నది.సాధారణ పౌరుడి నుంచి ప్రభుత్వ ప్రభుత్వేతర వ్యవస్థల వరకు విచ్చలవిడిగా శిలాజ ఇంధనాలను వినియోగించడంలో కార్బన్ ఉద్గారాలు పెరిగిపోతున్నాయి. పర్యావరణహిత 'ప్రత్యామ్నాయ తరగని సాంప్రదాయేతర ఇంధనాల' వినియోగాలను ఆశ్రయించాల్సి న సమయం ఆసన్నమైంది. విద్యుత్ వాహనాలను ప్రవేశపెడుతూనే శిలాజ ఇంధన వినియోగ వాహనాల వాడకాన్ని క్రమంగా, వేగంగా తగ్గించాల్సి ందే.రైతులు 'పంట మార్పిడి' పద్ధతులను ఆచరిస్తూ నేల సత్తువను పెంచడానికి ప్రయత్నించాలి. అడవుల నరికివేతను తక్షణమే యుద్ధప్రాతిపదికన ఆపివేస్తూ,అటవీ వైశాల్యాలను, సామాజిక అటవీ సంపదలను పెంచి పోషించాలి. జీవ వైవిధ్యాన్ని విచ్ఛిన్నంచేస్తున్న మనిషి 'తన గోతిని తానే తవ్వుకుంటున్నాడు' తను కూర్చున్న చెట్టు కొమ్మను తానే నరుక్కుంటున్నాడు మానవుడు.రాబోయే తరానికి జరుగబోయే ప్రమాదాలను ఊహించలేకపోతున్నాడు. సామాన్య జనాల్లో పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన పెంచడం, రాజకీయ వ్యవస్థలపై ఒత్తిడి పెంచడం, ప్రజారవాణా వ్యవస్థలను అందుబాటులోకి తేవడం, శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గించడం, కూరగాయల వినియోగాన్ని పెంచడం, స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించడం, ఆహారాన్ని వృథా చేయకపోవడం, పర్యావరణహిత దుస్తులు వాడడం, పచ్చదనాన్ని పెంచడం, పోషించడం, భూగోళ పరిరక్షణ దిశగా సుస్థిరాభివృద్ధికి పెట్టుబడులు పెంచడం, కార్బన్ ఉద్గారాలను తగ్గించడం, తరగని ఇంధనాల వినియోగాన్ని పెంచడం, కార్చిచ్చులను నియంత్రించడం,ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించడం,నీటిని పొదుపుగా వాడడం, విద్యుత్ వినియోగాన్ని తగ్గించడడం లాంటి అనేకచర్యలు వాతావరణ ప్రతికూల మార్పులను కట్టడిచేస్తాయి.ఏక కణంతో ప్రారంభమైన ప్రాణి జీవితం చివరికి మట్టిలో కలిసి 'లైఫ్ సైకిల్'ను పూర్తిచేస్తూ నేల నాణ్యతను స్థిరీకరించాల్సి ందే. పర్యావరణంలోని మానవహిత సూక్ష్మజీవులను కాపాడవలసిందే. వ్యక్తులు, కుటుంబాలు, పల్లెలు, పట్టణాలు, పౌర సమాజాలు, వ్యాపారులు, కార్పొరేట్లు, ప్రభుత్వ యంత్రాంగాలు ఏకతాటిపై నిలబడి వాతావరణ ప్రతికూల మార్పులకు వ్యతిరేకంగా చర్యలు చేపట్టవలసిందే.పర్యావరణ విధ్వంసం మానవాళి మనుగడకే విధ్వంసమని కళ్లుతెరవాల్సి ందే.దీపంఉండగానే ఇల్లు చక్కదిద్దుకోనప్పుడు సమీప భవిష్యత్తులో అణువిధ్వంసంతో కాని లేదా వాతావరణ ప్రతికూల మార్పుల సంక్షోభాలతో కాని విశ్వమానవాళి,సమస్త జీవకోటి, నేల నీరు,గాలి నాశనం కావలసిందే. ప్రపంచ మానవాళి నివాసమైన భూమాతను కాపాడుకుంటూ 'ధరణితో దోస్తీ' చేయడానికి కార్యోన్ముఖులు కావలసిందే.

# కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

ఎస్.బాల్‌రాజ్

ప్రపంచవ్యాప్తంగా భూస్వామ్య, పెట్టుబడిదారి, కార్పొరేట్ శక్తులు బలపడుతూ పేద ప్రజల, కార్మికులపై మహిళా ఉద్యోగుల, రైతు కూలీలపై ప్రత్యక్ష ఆర్థిక విధానాలతో దాడులు కొనసాగిస్తూ ధనవంతులు,కోటీశ్వరులు మరింత వేగంగా ఆర్థిక అభివృద్ధి చెందుతుంటే, మరోపక్క ప్రపంచంలోని అన్ని ఖండాలలో, దేశాలలో కార్మికులు, రైతులు, రైతుకూలీలు, ఉపాధి హామీ కార్మికులు, వ్యవసాయ కార్మికులు, సామాన్య మధ్యతరగతి ప్రజలు రోజురోజుకు పేదలు మరింత పేదలుగా అవుతున్నారంటే కారణం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ ఆర్థిక విధానాలే కారణం. ఐరోపా దేశాలలో పెరుగుతున్న ఆర్థిక మాంద్యం,పెరుగుతున్న ధరలు కారణంగా ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక,కర్షక, పేద మధ్యతరగతి ప్రజలపై వ్యతిరేక విధానాలతో ఉవ్వెత్తున ఎగిసి పడుతున్న నిరసనలు, ప్రదర్శనలు, ఆందోళనలు జరుపుతూ ఐరోపాదేశాలలో ప్రభుత్వాలను కట్టడిచేస్తూ ప్రభుత్వాలను ఊపిరి తీసుకోకుండా చేస్తున్న చర్యలు నేడు ప్రపంచ కార్మిక, కర్షక, ప్రజలకు మేలుకొలుపుగా భావించాలి. వారు చేస్తున్న పోరాటం భారతదేశ కార్మిక, కర్షక లోకానికి మార్గదర్శి కావాలి.ఐరోపా ఖండంలోని ఫ్రాన్స్,జర్మనీ, పోలాండ్, రుమేనియా, గ్రీస్, ఇటలీ, యునైటెడ్ కింగ్‌డమ్, బెల్జియం, బ్రసెల్స్,నెదర్లాండ్స్ తదితర దేశాలలో కార్మికులు, కర్షకులు, పేద మధ్యతరగతి ప్రజలు తమ డిమాండ్ల సాధనకు రోడ్లపైకి వచ్చి పోరాటాలు, ఉద్యమాలు,ఆందోళనలు, సమ్మెలు నిర్వహిస్తూ నిరసన ధర్నాలు కొనసాగిస్తూ ప్రభుత్వాలు, కార్పొరేట్ పెట్టుబడిదారులకు సబ్సిడీలు, రాయితీలు ఘనంగా ఇస్తూ కార్మికుల కర్షకులకు ఇచ్చే సబ్సిడీలకు కోతను ఆపాలని, అదేవిధంగా పన్ను రాయితీ ఇవ్వాలని ఐరోపా కార్మికులు, కర్షకులు డిమాండ్ చేస్తున్నారు. అదే విధంగా ఆర్థిక మాంద్యం ఫలితంగా కార్మికుల, కర్షకులు సామాన్య పేద, మధ్యతరగతి ప్రజలపై పన్నుల భారం పెరిగి జీవన విధానం అస్తవ్యస్తం అయింది.దానికితోడు రష్యా, ఉక్రెయిన్ యుద్ధం వలన కార్మికులకు చెల్లించే పెన్షన్‌లో భారీగా కోతలు విధిస్తుంటే, ఇక పెన్షన్ పెంచాల్సి న అవసరం ఉన్నదని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. ఆందోళనలు ఉధృతం చేస్తున్నారు. వ్యవసాయదారులపై ఇబ్బడిముబ్బడిగా పెరుగుతున్న ఎరువులు,విత్తనాలు, క్రిమిసంహారక మందుల ధరలకు తట్టుకోలేక చితికిపోయిన రైతుల బతుకులపై పెరుగుతున్న ఆర్థికభారం, తగ్గుతున్న ఆదాయం, రైతుల ఆందోళనలకు మరింత తెగింపు వచ్చింది. పలు ఐరోపా దేశాలలో రైతు వ్యతిరేక విధానాలను అమలుచేస్తూ మరిఇంత ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. దానికితోడు ప్రభుత్వాలు ఆర్థిక సంక్షోభాన్ని అధిగమించేందుకు ఆయా దేశాల ప్రభుత్వాలు కార్మికుల రైతులపై ఆర్థికభారాన్ని మోపుతున్నారు. మరో



పక్క రైతుల పంటలను దెబ్బతీసే రీతిలో ప్రతికూల వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. జర్మనీ, ఇతర దేశాలలో ప్రభుత్వాలు రైతులకు డీజిల్ సబ్సిడీలు క్రమంగా తగ్గిస్తూ వ్యవసాయ పరికరాలు, ట్రాక్టర్లపై పన్నులను భారీగా పెంచుతూ మినహాయింపులను రద్దు చేసింది. దీంతో రైతులపై ఆర్థిక భారం పెరిగింది. దీనికి ఆగ్రహం చెందిన రైతులు, తమ ట్రాక్టర్లతో ఒకేసారి హారన్ కొడుతూ నిరసన, నినాదాలు చేస్తూ బెర్లిన్‌లో ప్రవేశించారు. ఫ్రెంచ్ రైతులు తమ ట్రాక్టర్లతో అనేకచోట్ల హైవేలను దిగ్బంధం చేశారు. పెరుగుతున్న ధరలు, ద్రవ్యోల్బణం, దిగజారుతున్న పనిచేసే పరిస్థితులను వ్యతిరేకిస్తూ వేతనాలపెంపు కోరుతూ పోరాడుతున్నారు. మనదేశంలోని రైతులకు వ్యతిరేకంగా బిజెపి ఎన్డీయే ప్రభుత్వాలు మూడు రైతువ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి పంటకు మద్దతుధర, ఎరువులు, విత్తనాలు, రైతులకు సబ్సిడీలను పెంచకుండా ప్రభుత్వ విధానాన్ని వ్యతిరేకిస్తూ భారతదేశ రైతులు దేశ రాజధానిని ముట్టడించి, రోడ్లపై వంటవార్పు చేసుకొని 13నెలల నిరంతరాయంగా పోరాటాలు, ఉద్యమాలు,ధర్నాలు, నిరసన ప్రదర్శనలు ఎర్రకోటపై జాతీయ జెండా ఎగురవేసి భారత ప్రభుత్వానికి సవాలు విసురుతూ ఢిల్లీ నగర వీధులలో ట్రాక్టర్లతో భారీ ర్యాలీలు తీయడంతో దిగివచ్చిన రైతు వ్యతిరేక చట్టాలను అమలు చేయమని కేంద్ర ప్రభుత్వం తరపున స్వయాన మోడీగారే రైతులకు హామీ ఇచ్చి నేటివరకు నోటిఫికేషన్ ఇవ్వలేదు. దేశంలో 200 రైతు సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న ఢిల్లీ చలో మార్చ్'ను అడ్డుకునే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేస్తున్నది. కేంద్ర ప్రభుత్వం రైతులకిచ్చిన వాగ్దానాన్ని అమలు చేయకపోగా ఢిల్లీ ప్రధాన రోడ్లను మూసేశారు. 144వ సెక్షన్ పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఐదువేల పారామిలటరీ పోలీసులతో ఎంతకైనా తెగించేలా పోలీసులకు కేంద్ర ప్రభుత్వం ఆదేశించడం అప్రజాస్వామికం. భారతదేశ కార్మికులు స్వాతంత్ర్యానికిపూర్వం తర్వాత నాటి బ్రిటిష్ ప్రభుత్వం భారతదేశ ప్రభుత్వాలపై పోరాటాలు, ఉద్యమాలు చేసి 44 కార్మిక చట్టాలను, కార్మికులకు ప్రయోజనం కలిగించే వేలాది సెక్షన్‌లతో కార్మికుల హక్కులను కాపాడింది. కేంద్రంలోని ప్రస్తుత ప్రభుత్వం వచ్చిన పది సంవత్సరాలలో 44 చట్టాల్లోని 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, నాలుగు కోడ్‌లు తీసుకొచ్చి పెట్టుబడిదారులకు, కార్పొరేట్ శక్తులకు మేలుచేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల, ఉద్యోగులసమస్యలైన షెడ్యూల్డ్ ఎంప్లాయ్‌మెంట్‌లలో కనీస వేతనాల జి.ఓ.లను వెంటనే సవరించి వేతనాలనుపెంచాలి. 2021లో తెచ్చిన ఐదు కనీస వేతనాల జి.ఓ.లను గెజిట్ చేసి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలను పెంచి అమలు చేయాలి.ప్రభుత్వరంగసంస్థల ప్రైవేటీకరణ ఆపాలి. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసివారిని పర్మినెంట్ చేయాలి. సంవత్సరానికి 200రోజుల పనిదినా లతో ఉపాధి హామీకల్పించాలి. రోజుకు రూ.600కూలిని నిర్ణయించాలి.అంగన్‌వాడీ,మధ్యాహ్నభోజనం స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా నియమించాలి. వారికి కనీస వేతనం 26 వేలు చెల్లించాలి.పెట్రోల్,డీజిల్, నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించి జిఎస్టీని తొలగించాలి.పాత పెన్షన్ విధానాన్నే అమలు చేయాలి.ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం

## ప్రజావాక్కు



### ఇన్ని ఖాళీలుంటే ఎలా?

తెలంగాణరాష్ట్రంలో విద్యావ్యవస్థఅగమ్యగోచరంగాఉంది. రాష్ట్రంలో మొత్తం 612మండలాలుంటే కేవలం 17 మండలాలకుమాత్రమే పూర్తిస్థాయి ఎంఈవోలున్నారు. అంటే 97శాతంమండలాలకు ఇంచార్జీ ఎంఈవోలే దిక్కు. విద్యా హక్కు చట్టం 2009ప్రకారం పిల్లలకు ప్రాథమిక, ప్రాథమికోన్నతస్థాయి విద్యను ప్రాథమిక హక్కుగా రాజ్యాంగం గుర్తించింది. ఇంతటి ప్రాముఖ్యం గల పోస్టులకు గత ఇరవై ఏళ్ల నుంచి భర్తీ చేయడం లేదు. ఎంఈఒ పోస్టు ఖాళీ అయితే హైస్కూల్ హెడ్‌మాస్టర్‌కు ఇంచార్జీ ఇచ్చి ప్రభుత్వం చేతులు దులుపుకొంటుంది తప్ప వీటిని ఏవిధంగా పూర్తిస్థాయిలో భర్తీచేయాలో ఆలోచించడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో పేద పిల్లలకు నాణ్యమైన విద్య ఎలా అందుతుంది.

-శాగ శ్రీనివాస్, చిన్నపెండ్యాల, జనగామ జిల్లా

### సలహాలు, సూచనలు పాటించాలి

రాజ్యసభకు అధికరణ 80ప్రకారంగా కళలు,సాహిత్యం, సాంస్కృతిక క్రీడారంగాలకుచెందిన పన్నెండుమందిని రాష్ట్రపతి నామినేట్ చేసే అవకాశం ఉన్నా దానిని పూర్తిస్థాయిలో వినియోగించడం లేదు. కుల గణన ప్రజాస్వామ్యం గురించి విస్తృతంగా చర్చజరుగుతున్న సమయంలోరామ్‌జెట్ మలాని లాంటి న్యాయకోవిదులు ఎవరిని రాజ్యసభలో నామినేట్ చేయడం లేదు. ప్రస్తుత తరుణంలో విదేశాంగ విధాన నిపుణులను అలాగే ప్రపంచ సరఫరా గొలుసులు తెగిన సందర్భంలో ఆర్థిక పరిణామాలపై విస్తృతంగా చర్చ చేసి తగు సలహాలు సూచనల పాటించాలి.

-భారత అవినాష్, జనగామ

### మోడీ ట్రిక్స్

తనపాలనలో జరిగిన వైఫల్యాలను ఒకటి, రెండు మంచి పనులు చేసి కప్పిపుచ్చుకునే ప్రయత్నాన్ని ఎన్నికలు జరగబోయే ముందు ప్రతిసారీ చేస్తుంటారు. అంతా తనవల్లేనని తాను ప్రధానిగా ఉండటం వల్లనే సాధ్యపడిందని ప్రచారం చేసుకుంటుంటారు. మొదటిసారి కాంగ్రెస్ అవినీతి, కుంభకోణాలు, రెండోసారి పూల్వామా ఘటన, ఇక ఇప్పుడు అయోధ్యలో రాములవారి విగ్రహప్రతిష్ట. నలుగురు ప్రముఖులకి ఒకేసారి భారతరత్నతో తన మార్క్ రాజకీయాన్ని ప్రదర్శించారు.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

### రాజధానికి తరలిన రైతన్నలు

డిమాండ్ల సాధన కొరకు రైతన్నలు చలో ఢిల్లీ పేరుతో ఆందోళన బాటపట్టారు. పంటకు కనీసం మద్దతు ధర చెల్లించే చట్టం తీసుకురావడం, గత ఉద్యమ సమయంలో రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేయడం, ఆనాటి ఆందోళనల్లో మరణించిన వందలాది మంది అన్నదాతల కుటుంబ సభ్యులకు పరిహారం చెల్లించడం, వివాదాస్పద 2020 విద్యుత్ చట్టాన్ని రద్దు చేయడం, భూసేకరణ చట్టం 2013ను పునర్ వ్యవస్థీకరణ చేయడం రైతుల ప్రధాన డిమాండ్లు. ఈ డిమాండ్లల్లో కొన్ని గతంలో కేంద్రం రైతులతో జరిపిన చర్చల్లో ఆమోదించినవే కావడం. రైతన్నల ఆగ్రహానికి కారణం. ఆరు నెలలకు సరిపడా ఆహార ధాన్యాలు, నిత్యవసరాలు వెంట తీసుకొని రైతుల ప్రయాణం ఢిల్లీవైపునకు సాగడం ఉద్యమతీవ్రతను తెలియచేస్తుంది. ప్రధాని జోక్యం చేసుకొని రైతుల డిమాండ్లకు పరిష్కారం చూపి ఆందోళనను తక్షణమే విరమింప చేయించాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### స్కూల్ ఫీజుల భారం

తెలంగాణ రాష్ట్రంలోని కొన్ని ప్రైవేట్‌స్కూల్స్ యాజమాన్యం వారు ప్రతి సంవత్సరం వారి ఇష్టానుసారంగా స్కూల్ ఫీజులను పెంచుతున్నారు. ప్రస్తుతం మనదేశంలో విద్యావిధానం మొత్తం వ్యాపారంగా మారింది. దీనిపై ప్రభుత్వ నియంత్రణ అనేది లేదు. పిల్లల తల్లిదండ్రులు పనిచేసి సంపాదించే సంపాదన మొత్తం విద్యకే ఖర్చు చేయాల్సి వస్తోంది. దీనివల్ల దిగువ మధ్యతరగతి కుటుంబాలు ఆర్థికంగా చాలా నష్టపోతున్నారు.తీసుకుంటున్న ఫీజులకు అనుగుణంగానైనా అందరికీ నాణ్యమైన విద్యను అందించడం లేదు. విద్యార్థుల్లో మానసిక ధైర్యాన్ని,ఆత్మవిశ్వాసాన్ని పెంచేవిధంగా పాఠ్యాంశాలుండాలి.

-శ్రవణ్, హైదరాబాద్

### గురుకుల లెక్చరర్స్?

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకుల లెక్చరర్స్ పోస్టుల ఫలితాలను కూడా విడుదల చేయాలి. పిజిటి ఫలితాలను విడుదల చేసింది. టిజిటి ఫలితాలను కూడా వెంటనే విడుదల చేయాలి. పోస్టు గ్రాడ్యుయేషన్, పిహెచ్‌డి, బి.ఎడ్ విద్యార్హత కలిగిన వారు లెక్చరర్ ఫలితాల కోసం ఎదురుచూస్తున్నారు. పిజిటి సెలెక్ట్ అయినవారు తిరిగిలెక్చరర్ పోస్టుకుకూడా సెలెక్ట్ అయ్యే అవకాశం ఉంది. కనుక లెక్చరర్ పోస్టులను కూడా విడుదల చేయాలి.బిఎడ్ పూర్తిచేశారు.పి.హెచ్‌డిలు కూడా పూర్తి చేశారు.

-రాపాక రవీందర్, జనగామ

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

16-2pg5.qxd:16-2pg5.qxd 1/1/02 7:36 AM Page 1





# లోక్‌సభ ఎన్నికల ముందు ఇండియా కూటమికి మరో దెబ్బ

## ఎన్నికల్లో ఫరూక్ పార్టీ ఒంటరి పోటీకే నిర్ణయం

**శ్రీనగర్,ఫిబ్రవరి 15:** ప్రతిపక్ష ఇండియ కూటమికి మరో ఎదురు దెబ్బ తగిలింది. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఒంటరిగా బరిలోకి దిగనున్నట్లు జమ్మూకశ్మీర్‌కు చెందిన నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ ప్రకటించింది. పార్లమెంట్ ఎన్నికల్లో ఇతర రాజకీయ పార్టీలతో పొత్తు లేకుండా నేషనల్ కాన్ఫరెన్స్ స్వతహాగా పోటీ చేస్తుందని ఆ పార్టీ అధినేత ఫారుక్ అబ్దుల్లా వెల్లడించారు. సీట్ల భాగస్వామ్యానికి సంబంధించినంత వరకు, నేషనల్ కాన్ఫరెన్స్ తన సొంత బలంలో ఎన్నికల్లో పోటీ చేస్తుందని నేను స్పష్టం చేస్తున్నా. దీని గురించి రెండు అభిప్రాయాలు లేవు. ఇకపై దీనిపై ఎలాంటి ప్రశ్నలు లేవు అని పేర్కొన్నారు. కాగా మూడు సార్లు జమ్మకాశ్మీర్ ముఖ్యమంత్రిగా పనిచేసిన ఫారుక్ అబ్దుల్లా ఇండియా కూటమిలో బలమైనపార్టీగా ఉంది.

ప్రతిపక్ష కూటమి అన్ని సమావేశాలకు హాజరయ్యారు. అయితే తన అనూహ్య నిర్ణయం వెనక కారణాలు అబ్దుల్లా వెల్లడించలేదు. సార్వత్రిక ఎన్నికల్లో కేంద్రంలోని బిజెపిని గద్దె దించడమే లక్ష్యంగా ఏర్పడిన ప్రతిపక్ష ఇండియా కూటమి నుంచి ఒక్కొక్క పార్టీ తప్పుకుంటున్నాయి. ఈ కూటమి ఏర్పాటుకు కీలకంగా వ్యవహరించిన జెడిఎ చీఫ్, బీహార్ సిఎం నితీష్ యూటర్న్ తీసుకున్నారు. మహాకూటమి ప్రభుత్వం నుంచి తప్పుకున్న ఆయన, ఎన్డీయే మద్దతుతో తొమ్మిదోసారి బీహార్ సిఎంగా ప్రమాణం చేసి కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేశారు.

మరోవైపు ఢిల్లీ, పంజాబ్‌లో ఒంటరిపోటీ చేస్తామని ఆప్ చీఫ్, ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ తెలిపారు. అలాగే టిఎంసి అధినేత్రి బెంగాల్ సిఎం మమతా బెనర్జీకూడా తమ రాష్ట్రంలో కాంగ్రెస్‌తో పొత్తు వుండబోదని ఇప్పటికే స్పష్టం చేశారు. గత నెలలో అబ్దులా ఇండియా కూటమి సీట్ల షేరింగ్ ఏర్పాటుపై ఏకాభిప్రాయం లేకపోవ డంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఒక ఒప్పందా నికి రావాల్సిన ఆవశ్యకత నొక్కిచెప్పారు. దేశాన్నిరక్షించాలంటే, ముందుగా విభేధాలను మరిచిపోయి దేశం గురించి ఆలోచించాలని పేర్కొన్నారు.

ఇదిలా ఉండగా.. జమ్మూ కాశ్మీర్ క్రికెట్ అసోసియేషన్‌లో జరిగిన ఆర్థిక అవకతవకలకు సంబంధించిన ఇటీవలే కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అబ్దుల్లాకు సమన్లు జారీ చేసింది. అయితే ఆయన వీటిని దాటవేశారు.

# 22వరకూ మాజీ సిఎం సోరెన్‌కు జ్యుడిషియల్ కస్టడీ

**రాంచి,ఫిబ్రవరి 15:** మనీలాండరింగ్ నిరోధక చట్టం కిందకేసులు విచారించే కోర్టు జార్ఖండ్ మాజీ సిఎం హేమంత్‌సోరెన్‌కు జ్యుడిషియల్ కస్టడీ విధించింది. భూకుంభకోణంలో భారీ ఎత్తున అవినీతి జరిగిందని, ఇందుకు అనుగుణంగానే వారికి అనేకముడుపులు ముట్టాయని, వాటిని ఇతర మార్గాలకు మళ్లించారన్న అభియోగాలపై ఇడి మాజీ సిఎం హేమంత్ సోరెన్‌పై కేసులునమోదుచేసిన సంగతి తెలిసిందే. చివరకు ఆయన్ను అదుపులోకి తీసుకున్న ఇడి అధికారులు కోర్టుకు హాజరుపరిచారు. విచారణకు సహకరించడంలేదని మరింతగా వివరాలు రాబట్టాల్సిన అవసరం ఉందని ఇడి కోర్టుకు నివేదించింది. జార్ఖండ్‌ముక్తిమోర్చా ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్‌గా హేమంత్ సోరెన్ కొనసాగుతున్న సంగతికూడా తెలిసిందే. కాంగ్రెస్, జెఎంఎం సంయుక్త కూటమిగా ఏర్పడి జార్ఖండ్‌లోప్రభుత్వం ఏర్పాటుచేసింది. సోరెన్‌ను ఇడి అధికారులు జనవరి 31వ తేదీ అరెస్టు చేసారు. అప్పటినుంచి ఇడి కస్టడీలోనే ఉన్న సోరెన్‌ను అధికారులు కోర్టుకు హాజరుపరిచారు. ఈనెల 22వ తేదీవరకూ సోరెన్‌ను జ్యుడిషియల్ కస్టడీకి పంపిస్తున్నట్లు న్యాయమూర్తి ఆదేశాలు జారీచేసారు. ఈసందర్భంగా అడ్వకేట్ జనరల్ రాజీవ్‌రంజన్ మాట్లాడుతూ తాము బెయిల్ పిటిషన్ దాఖలుచేస్తామని చెప్పారు. సోరెన్‌ను బిర్సా ముండా సెంట్రల్‌జైలుకు తరలించారు. గతనెల 31వ తేదీనుంచి ఇడి కస్టడీలో ఉన్న సోరెన్‌ను చివరకు జ్యుడిషియల్ కస్టడీకి పంపించారు. ముందు ఐదురోజులు మాత్రమే అనుమతించారు. ఆ తర్వాత మరో ఏడురోజుల పాటు పొడిగించారు.

# 'నోట్ల కంటే ఓట్లకే శక్తి ఎక్కువని రుజువైంది'

## సుప్రీం తీర్పుపై కాంగ్రెస్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:** రాజకీయ పార్టీలకు నిధులు సమకూర్చేందుకు తీసుకొచ్చిన ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధమంటూ సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పుపై కాంగ్రెస్ పార్టీ హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా కేంద్రం, ఈసీ తీరుపై విమర్శలు గుప్పించింది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దీనిపై స్పందిస్తూ, 'ఎన్నికల బాండ్లను మోడీ ప్రభుత్వం కమీషన్లకు మాధ్యమంగా మార్చేసింది. గురువారం ఇది కోర్టులో రుజువైంది' అని దుయ్యబట్టారు. 'మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన ఎన్నికల బాండ్ల పథకం, పార్లమెంట్ ఆమోదించిన రెండు చట్టాలను, రాజ్యాంగాన్ని ఉల్లంఘించిందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. నోట్ల కంటే ఓట్లకే శక్తి ఎక్కువ అనే వాస్తవాన్ని ఈ తీర్పు బలపర్చింది. దీన్ని మేం స్వాగతిస్తున్నాం' అని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ 'ఎక్స్'లో రాసుకొచ్చారు. చందాలిచ్చే దాతలకు ప్రత్యేక అధికారాలు కల్పిస్తున్న మోడీ ప్రభుత్వం అన్నదాతలకు పదే పదే అన్యాయం చేస్తోందని ఆయన దుయ్యబట్టారు. వివిప్యాట్ల సమస్యలపై రాజకీయ పార్టీలతో సమావేశమయ్యేందుకు ఇసి ప్రతిసారీ నిరాకరిస్తోందని, ఈ అంశాన్ని కూడా సుప్రీం కోర్టు పరిగణనలోకి తీసుకుంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

ఓటింగ్ ప్రక్రియ అంతా పారదర్శకంగా జరుగుతుంటే, రాజకీయ పార్టీలతో సమావేశమయ్యే విషయంలో ఎందుకింత మొండితనంగా వ్యవహరిస్తున్నారని ఇసిని ప్రశ్నించారు. ఎన్నికల బాండ్ల పథకం సమాచార హక్కు, ఆదాయపు పన్ను చట్టాలను ఉల్లంఘిస్తోందని సుప్రీంకోర్టు తన తీర్పులో పేర్కొంది. ఈ విరాళాలు క్విడ్ ప్రోకోకు దారితీయొచ్చని అనుమానం వ్యక్తం చేసింది. ఈ పథకం రాజ్యాంగ విరుద్ధమని, వెంటనే ఎన్నికల బాండ్ల జారీని ఎస్‌బిఐ నిలిపివేయాలని ఆదేశించింది.

# మరో భారీ నౌకను ధ్వంసం చేసిన ఉక్రెయిన్ సముద్ర డ్రోన్!

**మాస్కో, ఫిబ్రవరి 15:** రష్యాకు చెందిన భారీ ల్యాండింగ్ నౌక 'సీజర్ కునికోవ్'ను ధ్వంసం చేసినట్లు ఉక్రెయిన్ ఇంటెలిజెన్స్ డైరెక్టరేట్ ప్రకటించింది. ఈ దాడి క్రిమియా జలాల్లో జరిగినట్లు వెల్లడించింది. ఈ మేరకు ఒక విడియోను విడుదల చేసింది. ఈ నౌకపై మాగురా-వీ5 శ్రేణి సముద్ర డ్రోన్లతో స్పెషల్ ఫోర్స్‌లోని యూనిట్-13 దాడి చేసినట్లు తెలిపింది. దీంతో ఈ నౌక మునిగిపోవడం మొదలుపెట్టింది.

ఇక్కడ రష్యా దళాలు సహాయ కార్యక్రమాల కోసం హెలికాప్టర్లను కూడా ఉపయోగించినట్లు కొన్ని కథనాలు చెబుతున్నాయి. ప్రాణనష్టం వివరాలు తెలియరాలేదు. మాస్కో మాత్రం ఈ ఘటనలపై మౌనం వహిస్తోంది. దీనిపై ప్రశ్నకు క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ మాట్లాడుతూ, ఈ విషయాన్ని రక్షణ శాఖలోని వారిని అడగాలన్నారు.

సీజర్ కునికోవ్‌ను రష్యా ప్రాజెక్ట్ 775 కింద తయారు చేసింది. ఇది 87 మంది సిబ్బందిని తీసుకెళ్లగలదు. సిరియా, జార్జియా, ఉక్రెయిన్ యుద్ధాల్లో ఇది కీలక పాత్ర పోషించింది. ఇటీవల కాలంలో రష్యాకు చెందిన చాలా ముఖ్య నౌకలు నల్ల సముద్రంలో ఉక్రెయిన్ దెబ్బకు మునిగిపోయాయి. ఒక దశలో రష్యా నల్ల సముద్ర దళంలోని నౌకలను నోవోరోస్యాక్ పోర్టు తరలించాల్సి వచ్చింది.

ఫిబ్రవరి నెలలోనే ఉక్రెయిన్ రెండు నౌకలను ముంచినట్లైంది. 1వ తేదీన జరిపిన దాడిలో ఒక మిసైల్ బోటును ధ్వంసం చేసింది. అప్పుడు కూడా మాగురా వినియోగించింది. గతంలో జెట్‌స్కీలుగా వాడిన వాటితో ఉక్రెయిన్ ఈ సముద్ర డ్రోన్లను అభివృద్ధి చేసింది. వీటిని రిమోట్ కంట్రోల్ సాయంతో విడిగా లేదా గుంపుగా కూడా వినియోగించవచ్చు. నాటో కూటమి రక్షణ మంత్రుల సమావేశానికి ముందు సెక్రటరీ జనరల్ జేన్స్ స్టోలెన్‌బెర్గ్ మాట్లాడుతూ, రష్యా నల్లసముద్ర దళం భారీగా దెబ్బతినడంతో ఉక్రెయిన్ ధాన్యం ఎగుమతుల కారిడార్ సాధ్యమైందని పేర్కొన్నారు.

# అజిత్‌పవార్‌దే నిజమైన ఎన్సీపీ!



## మహారాష్ట్ర స్పీకర్ రాహుల్ నర్వేకర్ ఉత్తర్వులు

**ముంబయి, ఫిబ్రవరి 15:** ఎన్సీపీనుంచి చీలిక వర్గం ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయలేమని, వారంతా కూడా పార్టీ అభిమతానికిఅనుగుణంగా నడుచుకున్నారని, కొత్తప్రభుత్వం ఏర్పాటుకోసం బిజెపితోను, శివసేనతోను కలిసి పనిచేసారని ఈతరుణంలో వారిపై అనర్హత వేటు వేయలేమని మహారాష్ట్ర స్పీకర్ రాహుల్ నర్వేకర్ స్పష్టం చేసారు. శరద్‌పవార్ స్థాపించిన ఎన్సీపీనుంచి ఆయన సమీపబంధువు అజిత్‌పవార్ నాయకత్వంలో 41 మంది ఎమ్మెల్యేలు శివసేన షిండే ప్రభుత్వానికి మద్దతునిచ్చిన సంగతి తెలిసిందే. అందులోభాగంగానే అజిత్‌కు డిప్యూటి సిఎం పదవిని ఇచ్చారు. ఇదే తరహాలోనే శివసేననుంచి ఒక వర్గం బ్రేక్ అయి షిండేనాయకత్వంలో బిజెపికి మద్దతివ్వడంద్వారా అప్పట్లో మహాకూటమి ప్రభుత్వాన్ని కూలదోసి కొత్తప్రభుత్వం ఏర్పాటయింది. తదనంతరం ఎన్సీపీలో కూడా చీలికను తెచ్చి అజిత్‌ఫవాం "నేతత్వంలో 41 మంది ఎమ్మెల్యేలు షిండేబిజెపి ప్రభుత్వానికి మద్దతుపలికారు. వీరంతా ప్రత్యేక కూటమిగా మద్దతిచ్చారని ప్రభుత్వం ఏర్పాటులో సహకరించారని స్పీకర్ అభిప్రాయపడ్డారు. కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయించినట్లుగానే తాముసైతం అజిత్‌పవార్ ఆధ్వర్యంలోని ఎన్సీపీనే నిజమైన రాజకీయ పార్టీగా గుర్తిస్తున్నట్లు వెల్లడించారు. అజిత్‌పవార్‌కు శాసనసభలో 41 మంది ఎమ్మెల్యేలతో మద్దతిస్తున్నారన్నది నిర్వివాదాంశమని అందువల్ల వారిపై అనర్హత వేటు వేయాలన్న అన్ని పిటిషన్లను తిరస్కరిస్తున్నట్లు నర్వేకర్ చెప్పారు. సుప్రీంకోర్టు సైతం గతనెలలో నర్వేకర్‌కు సూచనలిస్తూ ఈనెల 15వ తేదీలోపు అనర్హత పిటిషన్లపై నిర్ణయాలను ప్రకటించాలని సూచించింది. చీలికకు ముందు ఎన్సీపీకి మొత్తం 53 మంది ఎమ్మెల్యేలున్నారు. ఆ తర్వాత 41 మంది అజిత్‌ఫవార్‌వైపు మళ్లారు. కేవలం 12 మంది మాత్రమే శరద్‌పవార్‌వైపు ఉన్నారు. గత వారంలోనే ఎన్నికల సంఘం అజిత్‌పవార్ వర్గాన్నే అసలైన ఎన్సీపీగా గుర్తిస్తున్నామని, పార్టీ గుర్తు, పార్టీపేరు గోడగడియారం గుర్తును అజిత్‌వర్గానికే కేటాయించామని వెల్లడించింది. అంతేకాకుండా పార్టీకి కొత్తపేరు, కొత్త గుర్తును అందచేయాలని కోరడంతో కొత్తపార్టీని నేషనలిస్టు కాంగ్రెస్‌పార్టీ శరచ్చంద పవార్‌గా సూచించింది.

అయితే కేంద్ర ఎన్నికల సంఘం సంఖ్యాపరమైన బలం ఆధారంగానే నిర్ణయాన్ని ప్రకటించిందని, ఇపుడు నర్వేకర్‌కూడా అదేవిధంగా వ్యవహరించారని అజిత్‌వర్గం ఆరోపిస్తోంది. ఈ చర్యలను పవార్ వర్గం ప్రజాసామ్యాన్ని హత్యచేసినట్లుగా ఉందని వ్యాఖ్యానించింది. ప్రస్తుతం ఎన్నికల సంఘం ఉత్తర్వులపై ఎన్సీపీ శరద్‌పవార్‌వర్గం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ప్రస్తుత స్పీకర్ నిర్ణయం కూడాసేన వర్సెస్ సేన అన్నట్లుగానే ఉంది. ఏక్‌నాథ్‌షిండేవర్గాన్నే నిజమైన శివసేనగా గుర్తించారు. ఉద్ధవ్‌థాకరే వర్గానికి కొత్తపేరు కొత్త గుర్తును కేటాయించింది.

# చేతిలో చేయి వేసుకుని అనంత లోకాలకు..

## డచ్ మాజీ ప్రధాని దంపతుల కారుణ్య మరణం



**డచ్, ఫిబ్రవరి 15:** నెదర్లాండ్స్ మాజీ ప్రధాని డ్రైస్ వాన్ అగ్ట్(93) ఆయన భార్య యూజినీ (93) కారుణ్య మరణంతో లోకాన్ని విడిచారు. దీర్ఘకాలంగా వేధిస్తున్న అనారోగ్య సమస్యల కారణంగానే వీరు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు డ్రైస్ స్థాపించిన మానవ హక్కుల సంస్థ 'ది రైట్స్ ఫోరమ్' వెల్లడించింది. డ్రైస్ వాన్ 2019లో బ్రెయిన్ హేమరేజ్ బారినపడ్డారు. చికిత్స తీసుకున్నా దాని నుంచి పూర్తిగా కోలుకోలేకపోయారు. యూజినీ కూడా అనారోగ్యానికి గురయ్యారు. దీతో కారుణ్య మరణానికి సిద్ధమయ్యారు. ఒకరి చేతిని మరొకరు పట్టుకుని, కళ్లలోకి చూసుకుంటూ స్వస్థలమైన నిజ్మెజన్‌లో 70యేళ్ల తమ దాంపత్య జీవితానికి ముగింపు పలికారు. 1977 నుంచి 1982 వరకు డ్రైస్ ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. క్రిస్టియన్ డెమెక్రటిక్ అప్పీల్ పార్టీ నుంచి వచ్చిన తొలి ప్రధాని. ఇదిలా ఉండగా, నెదర్లాండ్‌లో కారుణ్య మరణం 2002లో చట్టబద్ధమైంది. ఆరు షరతులతో దీన్ని అమలు చేశారు. కారుణ్య మరణం కావాలనుకునేవారు అందుకు తగ్గ కారణాలు చూపించాల్సి ఉంటుంది. భరించలేని బాధలు, అనారోగ్య సమస్యల నుంచి ఉపశమనం పొందలేకపోవడం వంటివి ఇందులో ఉంటాయి. అనుమతి పొందిన వారికి వైద్యులు విషపు ఇంజెక్షన్‌ను ఇస్తారు. చట్టమైన తర్వాత నుంచి నెదర్లాండ్స్‌లో కారుణ్య మరణాల సంఖ్య పెరిగినట్లు ప్రభుత్వ ప్రతినిధి ఒకరు వెల్లడించారు. 2021లో 16 జంటలు ఏకకాలంలో ప్రాణాలు కోల్పోగా, 2022లో ఆ సంఖ్య 29కి చేరింది.



# కేన్సర్‌కి రష్యా వ్యాక్సిన్లు..

## టీకా తయారీ కీలకదశలో ఉన్నదన్న పుతిన్!

**మాస్కో, ఫిబ్రవరి 15:** కేన్సర్‌కి రష్యా శాస్త్రవేత్తలు వ్యాక్సిన్ తయారు చేస్తున్నట్లు దేశాధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తెలిపారు. ప్రస్తుతం టీకా తయారీ కీలక దశలో ఉందని, త్వరలో దీన్ని అందుబాటులోకి తీసుకొస్తామని వెల్లడించారు. మాస్కోలో భవిష్యత్తు టెక్నాలజీపై నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. 'కేన్సర్ వ్యాక్సిన్, రోగనిరోధక శక్తిని పెంచే కొత్త మందు తయారీకి అతి చేరువలో ఉన్నాం. రాబోయే రోజుల్లో వీటిని చికిత్సల్లో ఉపయోగిస్తారని ఆశిస్తున్నాం' అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాక్సిన్ ఏ విధమైన కేన్సర్లను నయం చేస్తుందనే విషయాన్ని మాత్రం ఆయన వెల్లడించలేదు. ఇప్పటికే పలు దేశాలు వివిధ రకాల కేన్సర్లను టీకాలను తయారు చేస్తున్నాయి. బ్రిటన్ ప్రభుత్వం జర్మనీకి చెందిన బయోఎన్‌టెక్ అనే సంస్థతో కేన్సర్ వ్యాక్సిన్ కోసం ఒప్పందం చేసుకుంది. 2030 నాటికి పది వేల మంది రోగులకు దీన్ని ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం పలు రకాల కేన్సర్లకు కారణమయ్యే హ్యూమన్ పాపిలోమా వైరల్ కట్టడికి, కాలేయ కేన్సర్‌కు కారణమయ్యే హైపటైటిస్-బి నివారణకు అవసరమయ్యే ఆరు వ్యాక్సిన్లకు అనుమతులు లభించాయి. భారత వైద్య పరిశోధన మండలి గణాంకాల ప్రకారం దేశంలో 2026 నాటికి 20 లక్షల మంది దీని బారిన పడే అవకాశం ఉందని అంచనా. భారత్‌లో 2019లోనే 12 లక్షల కేన్సర్ కేసులు నమోదుకాగా, 9.3లక్షల మంది మరణించారని లాన్సెట్ జర్నల్ పేర్కొంది. రష్యా వాక్సిన్ అందుబాటులోకి వస్తే, భారత్‌లో ఎంతో మందికి ఉపయోగకరంగా ఉంటుంది.

# వజ్రాల వ్యాపారికి బిజెపి రాజ్యసభ సభ్యత్వం!



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:** బిజెపి రాజ్యసభ అభ్యర్థుల రెండో జాబితాను విడుదల చేసింది. అయితే గుజరాత్ నుంచి జెపి నడ్డా, గోవింద్ భాయ్ డోలాకియా, మయాంక్‌భాయ్ నాయక్, శ్వంత్ సిన్హ్ జలంసింహా పర్మార్‌లను ఎంపిక చేసింది. అయితే ప్రస్తుతం గోవింద్ భాయ్ డోలాకియా ఎవరు? ఆయనను బిజెపి ఇంత ప్రాధాన్యం ఇవ్వటం ఏంటి?అని చర్చ జరుగుతోంది. రాజ్యసభ అభ్యర్థిగా ఆయన పేరును ప్రకటించిన అనంతరం గోవింద్ భాయ్ డోలాకియా మీడియాతో మాట్లాడారు. వ్యవసాయ కుటుంబంలో పుట్టిన నా ప్రయాణం వ్యాపారవేత్తగా సాగటం ఆనందం. కొన్ని గంటల ముందు నేను రాజ్యసభ అభ్యర్థిగా ఎంపిక అయినట్లు తెలిసింది. అయితే నా పేరును ఫైనల్ చేసేముందు బిజెపి అధిష్టానం ఆలోచించి ఉండాల్సిందని అన్నారు. గుజరాత్‌లోని సూరత్‌లో శ్రీరామకృష్ణా ఎక్స్‌పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి సంస్థకు గోవింద్ భాయ్ డోలాకియా వ్యవస్థాపకుడు, చైర్మన్. ఇది సూరత్ కేంద్రంగా ఉన్న వజ్రాల తయారీ కంపెనీ. 1970లో ఈ వజ్రాల కంపెనీని ఆయన ప్రారంభించారు. లింక్డ్‌ఇన్ ఫ్రొఫైల్ ప్రకారం ఆయన కంపెనీలో అయిదువేల మంది ఉద్యోగులు ఉన్నారు. కంపెనీ మొత్తం ఆదాయం ప్రస్తుతానికి 1.8 బిలియన్ డాలర్లు ఉన్నట్లు సమాచారం. ఇక ఆయన ఒక ప్రముఖ ప్రజావక్త. సామాజికసేవకుడు. దేశంలో పేరుమోసిన పలు విద్యాసంస్థలు, విశ్వవిద్యాలయాల్లో వక్తగా వ్యవహరించారు. 2011లో అయోధ్యలోని రామ మందిరం నిర్మాణం కోసం రూ.11 కోట్ల భారీ మొత్తాన్ని విరాళంగా ప్రకటించారు.

2014లో తన దాతృత్వం ద్వారా ఎస్‌ఆర్‌కె నాలెడ్జ్ ఫౌండేషన్‌ని స్థాపించారు. ఆమ్రేలికి చెందిన గోవింద్ భాయ్ డోలాకియా వజ్రాల వ్యాపార రంగంలో మొదట ఒక కార్మికుడిగా తన ప్రయాణం ప్రారంభించారు. తర్వాత అంచెలంచెలుగా వజ్రాల వ్యాపారిగా ఎదిగారు. ఇక తన కంపెనీలో పనిచేసే ఉద్యోగులకు దీపావళి సందర్భంగా బహుమతులు ఇస్తూ ఉద్యోగుల్లో మంచిపేరు సంపాదించుకున్నారు. గతంలో తన కంపెనీలో పనిచేసే 300 మంది ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులను గోవింద్ భాయ్ డోలాకియా సుమారు రూ.90 లక్షల ఖర్చుతో ఒక ప్రత్యేక ఎసి రైలు బుక్‌చేసి మరీ 10 రోజులుపాటు ఉత్తరాఖండ్ పర్యటన తీసుకెళ్లి వార్తల్లో నిలిచారు. ఆ కంపెనీలో పనిచేసే ఉద్యోగులంతా కాకాజీ అని ఆప్యాయంగా పిలుచుకుంటారు.

# సందేశ్‌కాలి లైంగిక వేధింపుల ఘటనపై దర్యాప్తునకు కమిటీ

## కేంద్రం కీలక నిర్ణయం




**కలకత్తా,ఫిబ్రవరి 15:** దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టించిన పశ్చిమ బెంగాల్‌లోని సందేశ్‌ఖలీ లైంగిక వేధింపుల ఘటనపై కేంద్ర ప్రభుత్వం స్పందించింది. మహిళపై లైంగిక వేధింపులు, హింసకు సంబంధించిన ఆరోపణలపై దర్యాప్తు చేసేందుకు ఆరుగురు సభ్యులతో కూడిన ప్యానెల్‌ను ఏర్పాటు చేసింది. ఈ కమిటీకి కేంద్ర మంత్రి అన్నపూర్ణదేవి నేతృత్వం వహించనున్నారు. విచారణ, దర్యాప్తు అనంతరం పూర్తి వివరాలతో కూడిన నివేదిక బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డాకు అందించనుంది. ప్రతిమా భౌమిక్, సునీతాదుగ్గల్, కవితా పటీదార్, సంగీత యాదవ్, బ్రిజ్‌లాల్ మిగతాసభ్యులుగా ఉన్నారు. పశ్చిమ బెంగాల్‌లో మహిళల వేధింపులు నిత్య కృత్యంగా మారాయని, రాష్ట్రంలో శాంతిభద్రతలు కుప్పకూలాయని జెపి నడ్డా ఆరోపించారు. ఉత్తర 24పరగణాలజిల్లా బసిర్‌హత్ సబ్‌డివిజన్‌లోని సందేశ్‌ఖలీలో సుకాంత్ మంజుదార్ నేతృత్వంలో బిజెపి కార్యకర్తలు చేపట్టిన నిరసనలు ఉద్రిక్తంగా మారాయి. పోలీసులు, నిరసనకారులు మధ్య జరిగిన ఘర్షణలో మజుందార్‌కు గాయాలయ్యాయి. ఉద్రిక్త పరిస్థితుల నడుమ సందేశ్‌ఖలీతో సహా చుట్టపక్కల గ్రామాల్లో సెక్షన్ 144ను అమలు చేసింది. సుందర్‌బన్ చిన్నద్వీపం సందేశ్‌ఖలీ,బంగ్లాదేశ్ సరిహద్దుకు అతి సమీపంలో ఉంటుంది. ఇప్పుడు ఆప్రాంతం చర్చనీయాంశంగా మారింది. మహిళలపై లైంగిక వేధింపులు, దాడులు తీవ్రమయ్యాయంటూ స్థానిక మహిళల ఆరోపిస్తున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారడం కలకలం రేపింది. స్థానికంగా ఉండే టిఎంసి నేత నచ్చిన వారిని పార్టీ ఆఫీసుకు తీసుకెళ్తారని,రాత్రంతా అక్కడే ఉంచి, ఉదయం ఇంటికిపంపిస్తారని ఓ మహిళ ఏడుస్తూ చెప్పేదృశ్యాలు ప్రకంపనలు సృష్టించాయి. ఈ ఆరోపణలు ఎక్కువగా వినిపిస్తున్న పేరు షేక్ షాజహాన్. ఆయన స్థానిక జిల్లాపరిషత్ సభ్యుడు. అత్యాచారాలు, లైంగిక దాడులు,తమ భూమలను లాగేసుకున్నారని ఆయనపై ఆరోపణలున్నాయి. తాజా పరిణామాలతో వెస్ట్ బెంగాల్‌లో రాజకీయ దుమారం చెలరేగింది. సిఎం మమతా బెనర్జీ మౌనంగా ఉండటం సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మమతా బెనర్జీ పాలనలో మహిళలకు భద్రత కరువైందని బిజెపి సభ్యులు ఆరోపిస్తున్నారు.

# ఢిల్లీ హైకోర్టుకు బాంబు బెదరింపులు..

## అప్రమత్తమైన పోలీసులు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 15:** ఢిల్లీ హైకోర్టు వచ్చిన బాంబు బెదిరింపులు కలకం రేపాయి. గుర్తు తెలియని వ్యక్తులు ఢిల్లీ హైకోర్టుకు బాంబు బెదిరింపులను ఈ మెయిల్ ద్వారా పంపారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు హైకోర్టుకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాటు చేశారు. ఢిల్లీ హైకోర్టులో భారీ బాంబు పేలుడు స్తంభిస్తుందని కోర్టు రిజిస్ట్రార్ జనరల్ ఈ మెయిల్ వచ్చింది. ఫిబ్రవరి 15న హైకోర్టులో బాంబు పేల్చుతాం. ఈ పేలుడు ఢీల్లీలోనే అది పెద్దది కానుంది. ఎంత మంది భద్రతా బలగాలైన పెట్టుకోండి. అందరినీ పేల్చివేస్తాం అని గుర్తు తెలియని దుండగులు ఈమెయిల్‌లో బెదిరింపులుకు పాల్పడ్డారు. ఇదే రోజుల మరోవైపు బీహార్ డీజీపీకి వాట్సప్ ఆడియో క్లిప్ ద్వారా బాంబు బెదిరింపులు రావడం గమనార్హం. అయితే ఈ ఘటనలో నిందితుడిని కర్ణాటకలో పట్టుకున్నామని పోలీసులు తెలిపారు. అక్కడి నుంచి అతన్ని విచారణ కోసం పట్నా తరలించారు.

# మహువా మొయిత్రాకు ఇడి సమన్లు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:** లోక్‌సభ బహిష్కృత ఎంపి, టిఎంసి నాయకురాలు మహువా మొయిత్రాపై ఇడి దృష్టిసారించింది. విదేశీ కరెన్సీ చట్టం ఉల్లంఘించారన్న అభియోగాలపై ఇడి అధికారులు ఆమెకు సమన్లు జారీచేసారు. సోమవారం ఇడి కార్యాలయంలో హాజరు కావాలని ఇడి ఆదేశాలు జారీచేసింది. గత ఏడాది డిసెంబరులోనే తృణమూల్ కాంగ్రెస్ నాయకురాలు, లోక్‌సభ ఎంపిగా బహిష్కరణకు గురయ్యారు. నైతికనియమావళి కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా ఆమెపై చర్యలుచేపట్టారు. లోక్‌సభలోప్రశ్నలు వేసేందుకు సొమ్ములు అన్న అభియోగాలపై ఎథిక్స్ కమిటీ ఆమెను విచారించింది. అయితే ఆమె తన బష్కిరణను సవాల్‌చేస్తూ సుప్రీంకోర్టులో అప్పీలుచేసింది. ప్రస్తుతం ఈ పిటిషన్ పెండింగ్‌లో ఉంది. ప్రశ్నలు వేసినందుకుగాను మహువామొయిత్రా రెండుకోట్లవరకూ నగదు, విలాసవంతమైన బహుమతులు స్వీకరించారని, వ్యాపారి దర్శన్ హీరానందానినుంచి ప్రశ్నలు వేసినందుకు ఈ సొమ్ములు గుంజారని ఆమెపై ఫిర్యాదులు వచ్చాయి. నరేంద్రమోడీ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేవిధంగా ఈప్రశ్నలు ఉన్నాయని అప్పట్లో మహువాపై ఆరోపణలు గుప్పించారు. అంతేకాకుండా ఒక ఎంపిగా పార్లమెంటరీ వెబ్‌సైట్‌తో తనకు ఉన్న ఈమెయిల్ ఐడి లింకులను వ్యాపారి హీరానందానికి ఇచ్చారని, దీనివల్ల హీరానందాని నేరుగాప్రశ్నలు పోస్టుచేసేందుకు వీలవుతున్నదని ఎథిక్స్‌కమిటీ నివేదిక ఇచ్చింది. అయితే ఈ లంచాల ఆరోపణలను మహువా మొయిత్రా తోసిపుచ్చారు. తాను తనసొంత వివరాలు మాత్రమే ఇచ్చానని, ఒకప్రజాప్రతినిధిగా ఇది తనకు అవసరమని ఆమె వాదించారు.

# ఎంపి పదవికి నటి మిమి చక్రవర్తి రాజీనామా

**కోల్‌కతా, ఫిబ్రవరి 15:** తృణమూల్ కాంగ్రెస్ పార్టీ నేత మిమి చక్రవర్తి.. ఎంపి పదవికి రాజీనామాచేశారు. తనరాజీనామా పత్రాన్ని టిఎంసి అధినేత్రి మమతా బెనర్జీకి అందజేశారు. కానీ ఆ రాజీనామాను దీదీ అమోదించలేదని తెలుస్తోంది. జాదవ్‌పూర్ నియోజకవర్గానికి చెందిన ఎంపి మిమిచక్రవర్తి.. స్థానిక టిఎంసి నేతల మధ్య సఖ్యతకుదరడంలేదు. అయితే ఆసమస్యలను తాను పరిష్కరించనున్నట్లు బెంగాల్ సిఎం వెల్లడించినట్లు తెలుస్తోంది. జాదవ్‌పూర్ కోసం కల కన్నానని, కానీ ఎన్నో అవరోధాలను ఎదుర్కోవాల్సి వస్తోందని, ఫిల్మ్ బ్యాక్‌గ్రౌండ్‌తో వచ్చినవ్యక్తిని కించపరచడం అలవాటైపోయిందని ఎంపి మిమి ఆరోపించారు. బెంగాల్ ఫిల్మ్‌స్టార్‌గా మిమికి మంచిగుర్తింపు ఉన్నది.

16-2pg6exHMNWJQE.qxd:16-2pg6exHMNWJQE.qxd 1/1/02 6:25 AM Page 1



# వైవి కామెంట్.. బొత్స సవరణ

## హైదరాబాద్ ఉమ్మడి రాజధాని వివాదం

**విజయనగరం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త ప్రతినిధి:** హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిగా కొనసాగించాలంటూ వైసీపీ సీనియర్ నాయకుడు, ఉత్తరాంధ్రా వైసీపీ వ్యవహారాలకు పెద్ద దిక్కుగా ఉన్న వైవీ సుబ్బారెడ్డి చేసిన కామెంట్ హాట్ టాపిక్‌గా మారింది. తెలుగు రాష్ట్రాల్లో సంచలనమైంది. రాజకీయ వర్గాలతో పాటు ప్రజల్లో కూడా తీవ్ర చర్చనీ యాంశమైంది. ప్రతిపక్షాల విమర్శలకు తావిచ్చింది. రాజకీయాల్లో సుదీర్ఘమైన అనుభవం ఉన్న వైవీ చేసిన ఈ కామెంట్ వెనుక అర్థం, అంతరార్థం ఏమై ఉంటుందని కూడా సర్వత్రా చర్చ జరుగుతోంది. జగన్ పాలిటిక్స్ గురించి, పాలిట్రిక్స్ గురించి బాగా తెలిసిన వైవీ ఈ కామెంట్ జగన్‌కి తెలియకుండా చేస్తారా అని కొందరు, తెలిసే చేసుంటారని ఇంకొందరు, దీని వెనుక ఏదో మర్మం ఉండే ఉంటుందని మరికొందరు బాహాటంగానే వ్యాఖ్యానిస్తున్నారు. ఇదంతా ఒక ఎత్తయితే వైవీ సుబ్బారెడ్డిని వెనకేసుకొస్తూ ఉత్తరాంధ్రాకే చెందిన మంత్రి బొత్స సత్యనారాయణ చేసిన సవరణ, ఇచ్చిన వివరణపై కూడా చర్చ జరుగుతోంది. వైవీ సుబ్బారెడ్డి చిన్న పిల్లాడేం కాదని, పెద్దల సభకెళుతున్న పెద్ద మనిషనే సెటైర్లు కూడా వినవస్తున్నాయి. అలాంటాయన ఇలాంటి కామెంట్ ఎలా చేస్తారని, ఎందుకు చేశారని, అది కూడా ఎన్నికల వేళ ఇలాంటివేంటనే ప్రశ్నలతో పాటు దీనికి మళ్ళీ బొత్స కౌంటర్ కామెంట్ ఎందుకనే అభిప్రాయం కూడా వినవస్తోంది. తాను చేసిన కామెంట్‌కి ఇచ్చే వివరణ ఏదో వైవీ సుబ్బారెడ్డే ఇవ్వాలి గానీ మధ్యలో బొత్స ఎందుకనే విమర్శలు లేకపోలేదు. తన కామెంట్స్‌ను మీడియా వక్రీకరించిందని వైవీ సుబ్బారెడ్డి తనకి చెప్పారంటూ బొత్స చేసిన వాఖ్య లపై కూడా ఆక్షేపణ వ్యక్తమవ ుతోంది. ఆ చెప్పేదేదో బొత్సకు బదులుగా తానే స్వ యంగా సుబ్బారెడ్డే చెబితే సరిపోయేదని, అలా ఎందుకు చేయలేక పోయారనేది జనం నుంచి వినవస్తున్న వాదన. పైగా ఎవరో ఒకరు లేదా ఇద్దరు లేదా ఒకటో రెండో సంస్థలో వక్రీకరించి ఉంటే వాటికి వివరణ ఇవ్వాల్సింది పోయి ఏకంగా గంపగుత్తగా మీడియా అంతటినీ కలగలిపి వక్రీకరణ అంటూ పెద్ద పదాలతో బొత్స చేసిన వ్యాఖ్యలు కూడా విమర్శలకు తావిచ్చాయి. కొసమెరుపు ఏంటంటే, ఈ తతంగాన్నంతా ఉటంకిస్తూ డైవర్షన్ పాలిటిక్స్‌లో ఇది కూడా ఒక భాగం



## వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్‌కు 130 స్థానాలు ఖాయం

### తిరుపతి రాజధాని అవుతుంది - మాజీ ఎంపి చింతామోహన్

**విజయవాడ,ఫిబ్రవరి15,ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిని ఏపీ రాజధాని కావాలని ప్రజలు కోరుకుంటున్నారని మాజీ ఎంపీ చింతామోహన్ వ్యాఖ్యానించారు. వచ్చే ఎన్నికల్లో ఏపీలో కాంగ్రెస్ 130 స్థానాల్లో గెలుస్తుందన్నారు. ఆయన గురువారం ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ సీమలో కరువు పోయి అభివృద్ధి జరగాలంటే తిరుపతి రాజధానిగానే మారితేనే సాధ్యం అవుతుందన్నారు. సీమకు నీళ్ళులేవు. రాళ్ళు మిగిలాయని ఆవేదన వ్యక్తం చేసారు. బ్రహ్మంగారు కాలజ్ఞానంలో తిరుపతి రాజధాని అవుతుందని రాసారు. అందుకోసం అందరు ఎదురు చూస్తున్నారన్నారు. తిరుపతి అందరికి ఆమోదయోగ్యమైన ప్రాంతం అన్నారు. భూములు, వనరులు, ఆహ్లాదకరమైన వాతావరణం అన్ని ఉన్నాయని వెల్లడించారు. మూడు రాజధానులు అని చెప్పిర వైకాంగ్రెస్‌పార్టీ, మళ్ళీ హైదరాబాద్ ఉమ్మడి రాజధాని అనటం ఏంటీ? అని చింతామోహన్ నిలదీసారరు. స్వార్థ ఆర్థిక ప్రయోజనాల కోసం హైదరాబాద్‌ను విడిచిన చంద్రబాబు తుళ్ళూరు వచ్చారన్నారు. భూముల కోసం వైకాంగ్రెస్ పార్టీ విశాఖపట్టణం వెళ్ళిందని ఆరోపించారు. తిరుపతి రాజధాని చేయాలని అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ చెప్పినా. సంజీవయ్య కర్నూలుకి పంపించారన్నారు. ఆ తరువాత రాజధాని హైదరాబాద్‌హ వెళ్ళిందన్నారు. తుళ్ళూరు నుంచి విశాఖ వెళ్ళిన రాజధాని ఇప్పుడు గాల్లో ఉందని ఎద్దేవా చేసారు. రాష్ట్ర రాజకీయాలు భ్రష్టు పట్టాయన్నారు. పాకిస్తాన్ కంటే ఘోరంగా ఏపీ పాలిటిక్స్ మారాయని ఆరోపించారు. మళ్ళీ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కావాలని అన్ని వర్గాలు కోరుతున్నాయన్నారు. వైఎస్ జగన్ పరిస్థితి అధ్వాన్నంగా తయారైందన్నారు. జగన్‌కు ఈ ఎన్నికల్లో 10సీట్లు లోపు వస్తాయని జోస్యం చెప్పారు. అమిత్‌షాను అర్ధరాత్రి చంద్రబాబు కలవటమేమిటన్నారు.

## హైకోర్ట్ ఉత్తర్వులతో 'రాజధాని ఫైల్స్' ప్రదర్శన నిలిపివేత

**విజయవాడ ఫిబ్రవరి 15 ప్రభాతవార్త ప్రతినిధి :**ఏపీలో ఎన్నికల వేళ అమరావతి రాజధాని అంశంపై తెరకెక్కిన రాజధాని ఫైల్స్ చిత్రానికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఈ మూవీ విడుదల నిలిపేయాలని కోరుతూ వైసీపీ నేత లేళ్ల అప్పిరెడ్డి దాఖలు చేసిన పిటిషన్ పై విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం తాత్కాలిక స్టే ఉత్తర్వులు జారీ చేసింది. రాజధాని ఫైల్స్ మూవీని శుక్రవారం వరకు విడుదల చేయొద్దని ఏపీ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. సినిమాకు సంబంధించి పూర్తి రికార్డులను అందించాలని ఆదేశాలు జారీ చేసింది. అయితే పలు చోట్ల అప్పటికే సినిమాను ధియేటర్లలో ప్రదర్శిస్తుండడంతో హైకోర్టు ఆదేశాల మేరకు షోను నిలిపివేయడం ఇప్పుడు రచ్చకు కారణమైంది. ఒంగోలులోని గోపీ ధియేటర్‌లో ప్రదర్శిస్తున్న రాజధాని ఫైల్స్ సినిమాను పోలీసులు అడ్డుకున్నారు. సినిమా ప్రదర్శనపై హైకోర్టు స్టే ఇచ్చిందని యాజమాన్యానికి తెలిపిన పోలీసులు సినిమాను ఆపేశారు. ఉదయం 11.30 నిమిషాలకు ఫస్ట్ షోకు వచ్చిన ప్రేక్షకులు మధనయలో సినిమాను నిలిపివేయడంపై థియేటర్ యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే హైకోర్టు శుక్రవారం వరకు స్టే ఇవ్వడంతో సినిమా ప్రదర్శనను పోలీసులు నిలిపివేశారని సహకరించాలని ప్రేక్షకులను కోరారు.

సినిమా ప్రదర్శనను అడ్డుకోవడం అన్యాయమంటూ సినిమా చూసేందుకు వచ్చిన పలువురు నినాదాలు చేశారు. విజయవాడలోని ఓ మాల్‌లో రాజధాని ఫైల్స్ సినిమాను యాజమాన్యం నిలిపివేసింది. హైకోర్టు స్టే ఇవ్వడంతో యాజమాన్యం సినిమాను మధ్యలోనే నిలిపివేయడంపై థియేటర్ సిబ్బందితో ప్రేక్షకులు వాగ్వివాదానికి దిగారు. పోలీసులు పరిస్థితిని అదుపు చేసారు.

# తిరుమల సమాచారం

## నేడు రథసప్తమి - ఆర్జిత సేవలు రద్దు



**తిరుమల,ఫిబ్రవరి 15ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో సూర్యజయంతి(రథసప్తమి) వేడుకలను నేటి ఉదయం నుండి రాత్రి వరకు టిటిడి అంగరంగ వైభవంగా నిర్వహిస్తోంది. ఉదయం 5.30గంటల నుండి రాత్రి 9గంటల వరకు ఒక్కరోజే ఏడువాహనాలపై ఏడుకొండలదేవుడు భక్తులకు దర్శనమిస్తాడు. తిరుమల ఆలయంలో జరిగే అన్ని ఆర్జితసేవలు, ప్రత్యేక ప్రవేశ దర్శనాలతోబాటు సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు కూడా టిటిడి రద్దుచేసింది. దర్శన స్లాట్లను పాటించని భక్తులకు వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్ ద్వారా అనుమతించి దర్శనం కల్పించనున్నారు. ఉదయం నుండి రాత్రి వరకు మాఢవీధుల్లో వాహనసేవలు వీక్షించే భక్తులకు ఎండకు ఇబ్బందులు కలగకుండా మాఢవీధుల్లో అవసరమైన ప్రాంతాల్లో షెడ్లు ఏర్పాటు చేశారు. కూల్‌పెయింటింగ్ వేశారు. ఆకట్టుకునేలా రంగవల్లులు తీర్చిదిద్దారు. గ్యాలరీల్లో వేచివున్న భక్తులకు నిరంతరాయంగా సాంబారు అన్నం, పెరుగుఅన్నం, పులిహోర, పొంగలి అన్నప్రసాదాలు, మజ్జిగ, టీ, కాఫీ, పాలు పంపిణీచేసేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఉదయం 5.30గంటలకు తొలివాహనంగా సూర్యప్రభవాహనం మొదలై ఉదయం 8గంటల వరకు మాఢవీధుల్లో ఊరేగనుంది. ఉదయం 9గంటల నుండి 10గంటల వరకు చిన్నశేషవాహనం, ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు గరుడవాహనం, మధ్యాహ్నం 1నుండి 2గంటల వరకు హనుమంతవాహనం, మధ్యాహ్నం 2గంటల నుండి 3గంటల వరకు చక్రస్నానమహోత్సవం, సాయంత్రం 4గంటల నుండి 5గంటల వరకు కల్పవృక్షవాహనం, సాయంత్రం 6గంటల నుండి 7గంటల వరకు సర్వభూపాల వాహనం, రాత్రి 8గంటల నుండి 9గంటల వరకు చంద్రప్రభవాహనసేవలు ఉంటాయి. ఫోటోలు: టిఎంఎల్ 1, టిఎంఎల్ 2

## అందరికీ శుభాలు కలగాలి - తిరుమలేశుని దర్శనంలో జార్ఖండ్ గవర్నర్ రాధాకృష్ణన్



**తిరుమల,ఫిబ్రవరి 15ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో జార్ఖండ్ ప్రజలతో బాటు తెలుగు ప్రజలందరికీ శుభాలు కలగాలని వేడుకున్నట్లు జార్ఖండ్ రాష్ట్ర గవర్నర్ సిపి రాధాకృష్ణన్ తెలిపారు. గురువారం సాయంత్రం కుటుంబంతో కలసి తిరుమలకు వచ్చిన ఆయన నైవేద్యవిరామ సమయంలో వేంకటేశ్వం స్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారి సేవలో లగడపాటి



**తిరుమల,ఫిబ్రవరి 15ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగు ప్రజలు సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు మాజీ ఎంపి లగడపాటి రాజగోపాల్ తెలిపారు. గురువారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో లగడపాటి దంపతులు ఆలయంలోనికి చేరుకున్నారు. మహద్వారం వద్ద ఆయనకు టిటిడి అధికారులు స్వాగతం పలికారు.

ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఆలయాల నిర్మాణంతో గ్రామాల్లో వెల్లివిరుస్తున్న ఆనందం:శ్రీవాణి ట్రస్ట్



**తిరుమల,ఫిబ్రవరి 15ప్రభాత వార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ లోని కొన్ని జిల్లాల్లో శ్రీవాణి ట్రస్ట్ నిధులతో నిర్మించిన ఆలయాలతో గ్రామాల్లో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఆలయాల నిర్మాణానికి సంబంధించి సామాజిక తనిఖీల్లో ప్రజలు కూడా తమ అభిప్రాయం తెలిపారని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి పేర్కొన్నారు. టిటిడి శ్రీవాణి ట్రస్ట్‌ద్వారా సమరసత సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల మత్స్యకార, గిరిజన, వెనుకబడిన తరగతుల ప్రజలు ఉన్న ప్రాంతాల్లో 320 ఆలయాల నిర్మాణం పూర్తయిందన్నారు. శ్రీవాణి ట్రస్ట్ నిధులతో నిర్మించిన ఆలయాల సామాజిక తనిఖీలనంతరం గురువారం సాయంత్రం టిటిడి పరిపాలన భవనంలో టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, ఎఫ్ఎసిఎఒ బాలాజీ, డిఎల్ఒ జస్టిస్ వీరాజు, సిఎఒ శేషశైలేంద్ర, ధార్మిక ప్రాజెక్టుల ప్రోగ్రామ్ అధికారి రాజగోపాల్‌తో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సమావేశమయ్యారు. గ్రామాల్లో ఆలయాల నిర్మాణంతో క్రమం తప్పకుండా ప్రజలు ఆలయాలకు వెళ్ళి పూజలు, భజనలు, ఉత్సవాలు నిర్వహిస్తూ హిందూ ధర్మప్రచారానికి తోడ్పడుతున్నారని తెలిపారన్నారు. ఆయా గ్రామాల్లో ఆలయాలు నిర్మించిన తరువాత దివ్యానుభూతి కలిగిందని గ్రామస్థులు తమ అభిప్రాయాలను తెలియజేశారన్నారు. ఆయా ప్రాంతాల్లో మత మార్పిడులు దాదాపుగా ఆగిపోయాయని స్పష్టమైందన్నారు. ఆలయాల నిర్మాణం ద్వారా మత్స్యకార, గిరిజన, వెనుకబడిన ప్రాంతాల్లో హిందూ ధర్మప్రచారం చేయడం టిటిడి చరిత్రలో ఒకమైలురాయిగా నిలుస్తుందన్నారు.

## మరో రెండు రోజుల్లో ముగుస్తున్న టెట్ 2024 దరఖాస్తుల ప్రక్రియ

**విజయవాడ,ఫిబ్రవరి15,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ స్టేట్ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్(ఏపీటెట్-2004) నోటిఫికేషన్‌ను అనుసరించి మరో రెండు రోజుల్లోనే ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ముగుస్తుంది. ఉపాధ్యాయ నియామక పరీక్షల్లో టెట్‌కుఁ 20శాతం వెయిటేజీ ఉంటుంది. రెండు పేపర్ల టెట్ పరీక్ష ఉంటుంది. 1-5 తరగతుల బోధించే ఉపాధ్యాయులకు పేపర్-1(ఎ,బీ), 6-8 తరగతుల బోధించే ఉపాధ్యాయులకు ఏపీటెట్-2024 నోటిఫికేషన్ విడుదలైంది. ఇప్పటికే దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైంది. మరో రెండు రోజుల్లో ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ముగియనుంది. ఉపాధ్యాయ నియామక పరీక్షల్లో టెట్‌కు 20శాతం వెయిటేజీ ఉంటుంది. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు పేపర్‌ను బట్టి ఇంటర్మీడియట్, బ్యాచిలర్స్ డిగ్రీ, మాస్టర్ డిగ్రీతో పాటు తప్పనిసరిగా డీఈడీ/బీఈడీ/ లాంగ్వేజ్ పండిట్ కోర్సుల్లో ఉత్తీర్ణత పొంది ఉండాలి. 2023-24 విద్యాసంవత్సరం చివరి ఏడాది చదివే అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. పరీక్షల కోసం రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 185 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్రం వెలుపల హైదరాబాద్, చెన్నయి, బెంగుళూరు. బరంపురంల్లో 22 సెంటర్లు ఏర్పాటు చేస్తున్నారు. ఆసక్తి కలిగిన వారు ఈ నెల18లోపు దరఖాస్తుకు అవకాశం ఉంది. పరీక్ష రుసుం కింద ప్రతి ఒక్కరు రూ.750లు చెల్లించాల్సి వుంది.

## గన్నవరం ఎయిర్‌పోర్టులో చక్కర్లు కొట్టిన విమానాలు

**విజయవాడ ఫిబ్రవరి 15 ప్రభాతవార్త ప్రతినిధి :**గన్నవరం విమానాశ్రయంలో పొగమంచు కారణంగా విమానాల ల్యాండింగ్‌కు ఇబ్బందులు ఎదురయ్యాయి. గురువారం ఉదయం ఎయిర్‌పోర్టు పరిసరాల్లో దట్టంగా పొగమంచు కమ్మేయడంతో ల్యాండ్ చేయడం సాధ్యం కాలేదు. దీంతో హైదరాబాద్ చైన్నై నుంచి గన్నవరం వచ్చిన రెండు విమానాలు గాలిలోనే చక్కర్లు కొట్లాయి. పరిస్థితి అలాగే కొనసాగడంతో హైదరాబాద్ ఇండిగో సర్వీసును తిరిగి వెనక్కి పంపించారు. కాసేపటి తర్వాత మంచు ప్రభావం తగ్గడంలో చైన్నై నుంచి వచ్చిన విమానాన్ని ల్యాండ్ చేసేందుకు ఎంయిర్‌పోర్ట్ అధికారులు అనుమతి ఇచ్చారు.

## శివయ్య అనుబంధ ఆలయాల్లో కుంభాభిషేకం ధార్మికతను పెంపొందించుటకు చర్యలు



**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 15 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న ఐదు ఆలయాలను మరమ్మత్తులు పూర్తి చేసి గురువారం కుంబాభిషేకాలు నిర్వహించారు. గత రెండేళ్ళుగా పురాతనమైన ఆలయాలకు కొత్త శోభను కల్పించారు. ప్రస్తుత ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు చైర్మెన్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత ఆలయాభివృద్ధితో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో ఉన్న అనుబంధ ఆలయాలకు కొత్త శోభను కల్పించుటకు చర్యలు తీసుకున్నారు. ఈ నేపధ్యంలో గురువారం అన్నపూర్ణ సమేత శ్రీ నీలకంఠేశ్వర స్వామి, వేయిలింగాల కోనలో వెలసిన మార్కండేయ స్వామి ఆలయం, ఇటిసి కేంద్రంలోని శ్రీ కాశీవిశ్వనాధుని ఆలయం, దుర్గమ్మకొండ దిగువన వెలసిన దుర్గామల్లేశ్వరస్వామి ఆలయాలు శిధిలావస్థలో ఉండగా వాటిని మరమ్మత్తులు చేయించారు. వాటికి గురువారం మహాకుంబాభిషేకం నిర్వహించారు.

**అనుబంధ ఆలయాల అభివృద్ధికి చర్యలు: ఎమ్మెల్యే**

శ్రీకాళహస్తీశ్వరాయ ధర్మకర్తల మండలి చైర్మెన్‌గా అంజూరు తారక శ్రీనివాసులు జవాబుదారి తనంతో పని చేసి ధార్మికతతో పార్టీకి మంచిపేరు తెచ్చారని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు. గురువారం ఆయన పలు ఆలయాల కుంబాబిషేకాలలో ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వరాలయ అనుబంధ ఆలయాలతో పాటు టిటిడి నుంచి సుమారు 150 శ్రీరామ మందిరాలకు ఒక్కొక్క మందిరానికి రూ.10లక్షల రూపాయల నిధులు సాధించి అభివృద్ధి చేసామన్నారు. అంతేకాక ముచ్చివోలు గ్రామంలో అభివృద్ధికి ప్రభుత్వం నుంచి కోటి రూపాయలు నిధులు సాదించి ఆలయాభివృద్ధి చేసామని మధుసూధనరెడ్డి వివరించారు. అంతేకాక శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఏడాదిలో రెండు సార్లు నిర్వహించే కైలాసగిరి ప్రదక్షిణను దేశ వ్యాప్తంగా ఫేమస్ చేయటానికి రూ.23కోట్లు వెచ్చించి చక్కటి రోడ్డు, చుట్టు హరితంగా అభివృద్ధి చేసామన్నారు. భక్తుల సౌకర్యార్థం లోబావిలో 125గదుల సత్రాలను పూర్తి చేసి ప్రారంభించామన్నారు. అక్కడకు సుమారు రూ.4కోట్లు నిధులతో సిమెంటు రోడ్డును నిర్మించామనామన్నారు.

**దేవుడిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసాం: చైర్మెన్**

శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్‌గా బాధ్యతలు చేపట్టడం తనకు దేవుడిచ్చిన అవకాశం అని చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వివరించారు. తమ జన్మను సార్థకం చేసేటట్లు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. నదీ హారతులు నిర్వహించామన్నారు. అంతేకాక పట్టణంలోని అన్ని అనుబంధ ఆలయాలతో పాటు గంగమ్మ ఆలయాన్ని రూ.40లక్షలతో చేపట్టామన్నారు. ఇక ప్రసన్న వరదరాజస్వామి ఆలయాన్ని రూ.7కోట్లతో పునర్నిర్మాణం చేపట్టా మన్నారు. నేడు ఐదు దేవాల యాలకు కుంబాభిషేకం జరిపించామని వివరించారు. గురువారం కార్యక్రమాల్లో కలశ స్థాపన, హోమ పూజలు, ప్రధాన కలశాల ఉద్వాసన గావించి కుంబాభిషేకం జరిపించారు. అంతేకాక ఆలయంలోని మూల విరాట్టులకు పూజలు నిర్వహించారు. ధర్మకర్తల మండలి చైర్మెన్‌తో పాటు ఎంఎల్‌ఏ మధుసూధనరెడ్డి, ఇఒ కె.యస్ రామా రావు, స్థానాచార్యులు డాక్టర్ స్వామి నాథన్ గురుకుల్, సభ్యులు మున్నా రాయల్, బుల్లెట్ శ్యాం, రమాప్రభ, కొండూరు సునీత, లక్ష్మీ, పసల సుమతి, ప్రత్యేకాహ్వానితులు చింతామణి పాండు, శ్రీదేవి, ప్రధానార్చకులు, పౌరోహితులు ఇఇ ఎఇఒ, సూపరింటెండెంట్ పాల్గొన్నారు.

## పాత ఇఒకు వీడ్కోలు:కొత్త ఇఒకు స్వాగతం

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 15 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయ కార్యనిర్వహణాధికారిగా పని చేసిన కె.యస్.రామారావు స్థానంలో కొత్త ఇఒగా నాగేశ్వరరావును ప్రభుత్వం నియమించింది. అయితే కొన్ని కారణాలతో బాధ్యతలు అప్పగింత, బాధ్యతలు తీసుకోవటంలో ఆలస్యం అయ్యింది. ఈ నేపధ్యంలో గత నెల 28న కడప డిఆర్‌ఓగా పని చేస్తున్న నాగేశ్వరరావును నియమించారు. ఇక్కడ ఫుల్ అడిషనల్ ఇన్‌చార్జిగా పని చేస్తున్న కె.యస్.రామారావును విజయవాడ దుర్గామల్లేశ్వరాలయం ఇఒగా పూర్తి బాధ్యతలు అప్పగించారు. ఇక్కడ ఇన్‌చార్జిగా పని చేస్తున్న కె.యస్.రామారావు తండ్రి మృతి చెందటంతో కొత్త ఇఒ నాగేశ్వరరావు రావటం ఆలస్యం అయ్యింది. ఈ నేపధ్యంలో గురువారం కొత్త ఇఒ నాగేశ్వరరావు బాధ్యతలను స్వీకరించారు. కొత్త ఇఒ నాగేశ్వరరావు మొదట స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. వారికి ప్రత్యేక ఆశీర్వచనాలను అందించారు. ఈ నేపధ్యంలో ఇఒ ఛాంబర్‌లో ఇక్కడ పని చేసిన ఇఒ కె.యస్.రామారావు బాధ్యతలను నాగేశ్వరరావుకు అప్పగించారు.

**శివయ్య సన్నిధిలో పని చేయటం అదృష్టం: రామారావు** శ్రీకాళహస్తీశ్వరాలయ కార్యనిర్వహణాధికారిగా స్వల్ప కాలం పని చేసిన కె.యస్.రామారావు విలేకరులతో మాట్లాడుతూ మూడు నెలల పాటు పని చేసానన్నారు. తాము పని చేసిన సమయంలో ఆలయంలో పలు సంస్కరణలు చేపట్టామన్నారు. శ్రీకాళహస్తీశ్వరుని సేవ చేయాలన్నది తన చిరకాల వాంఛ అన్నారు. ఇక్కడే అవకాశం వస్తుందని భావించానన్నారు. కానీ భగవంతుడు దుర్గామల్లేశ్వరస్వామి ఆలయంలో అవకాశం కల్పించారన్నారు. అంతేకాక శ్రీకాళహస్తీశ్వరాలయ ఇన్‌చార్జిగా అవకాశం కల్పించారన్నారు. శ్రీకాళహస్తి ఆర్‌డిఓగా ఏడాది పాటు పని చేసానన్నారు. ఆర్‌డిఓగా ఇఒగా తనకు మీడియా, స్థానిక రాజకీయ నాయకులు ఎంతో సహాకరించారన్నారు. ఇక తాను ఇన్‌చార్జిగా ఉంటూ వారంలో కొన్ని రోజులు మాత్రమే పని చేసినా ఇక్కడి అధికారులు, సిబ్బంది సహాకారం వర్ణించనలవి కానిదన్నారు. ఇక ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్యాత్మిక వాది. ఆయన పురాతన ఆలయాల అభివృద్ధికి చూపిన శ్రద్ద ఆయన కు సహాకరించిన శాసనసభ్యుడు బియ్యపు మదుసూదనరెడ్డిల చొరవ అభినందనీయం. శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించిన అంశాలకు సంబంధించి ఆలయ మిరాసి దారులు, అర్చకులు, ముఖ్యంగా శ్రీకాళహస్తి పరిరక్షణ సమితి ఎన్నో అంశాలకు సంబంధించి వివరించారన్నారు. శ్రీకాళహస్తీశ్వరుని మీద పుస్తకం తేవటంలో శాసనసభ్యుడు మధుసూధనరెడ్డి ముందుకు రావటం పాఠకులకు శివయ్య సమాచారం అందించగల్గినామన్నారు. ఇక్కడి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సంబంధించిన పనులు చకచకా సాగుతున్నాయని ఎవరికి వారు శివయ్య పండగను తమ సొంతింటి పండగగా పనులు చేయాలన్నారు. సకాలంలో పనులు పూర్తి చేయాలని రామారావు సూచించారు.

**కొత్త ఇఓగా నాగేశ్వరరావు బాధ్యతలు స్వీకరణ:** శ్రీకాళహస్తీశ్వరాలయ కొత్త ఇఓగా నాగేశ్వరరావు గురువారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో పని చేయటం తన పూర్వజన్మ సుకృతమన్నారు. అంతేకాక తాను బాధ్యతలు స్వీకరించిన వెంటనే శివయ్య పండగ 'మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు రావటం'తో తన జన్మ ధన్యమని భావిస్తున్నానన్నారు. తన ముందు శివయ్యతిరునాళ్ళను గతంలో కన్నా భిన్నంగా నిర్వహించాలని భావిస్తున్నట్లు నాగేశ్వరరావు వివరించారు. అందుకు ప్రతి ఒక్కరు సహాకరించాలన్నారు. ఇక్కడి ఆచార వ్యవహారాలు, సంప్రదాయాలకు అనుగుణంగా భక్తుల మనోభావాలకు అనుగుణంగా కార్యక్రమాలను చేపడతామని కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ఇఒ వివరించారు. ఏ అధికారికి అయినా మంచి పేరు రావాలంటే సిబ్బంది జవాబుదారి తనంతో పని చేసినపుడు సాధ్యమౌతుందన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు శివరాత్రి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయటానికి సహాకరించాలని కోరారు.



బాధ్యతలు స్వీకరించిన కొత్త ఇఓ నాగేశ్వరరావు

## రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ నోటిఫికేషన్‌పై హైకోర్టులో వ్యాజ్యం దాఖలు

**విజయవాడ ఫిబ్రవరి 15 ప్రభాతవార్త ప్రతినిధి :** ఎస్ జి టి టీచర్ పోస్టులకు బిఈడి అభ్యర్థులను కూడా అనుమతించడం సుప్రీంకోర్టు నిబంధనలకు వ్యతిరేకమన్న పిటిషనర్. బీఈడీ అభ్యర్థులను అనుమతించడం వలన పది లక్షల మంది డిఎడ్ అభ్యర్థులు తీవ్రంగా నష్టపోతున్నారన్న పిటిషనర్ దేశ అత్యున్నత న్యాయస్థానం మరియు ఎన్నిటి ఈ నిబంధనలుకు పూర్తిగా వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ రాష్ట్ర ప్రభుత్వం ఖాళీల ప్రక్రియ చేపటిందన్న పిటిషనర్ తప్పులతడకగా నోటిఫికేషన్ విడుదల చేసి లక్షలాదిమంది జీవితాలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆడుకుంటుందన్న పిటిషనర్ ప్రకాశం జిల్లాకు చెందిన బొల్లా సురేష్ పిటిషన్ దాఖలు పిటిషనర్ పై అత్యవసర విచారణ చేపట్టాని అంటూ హైకోర్టు రిజిస్ట్రార్ ని కోరనున్న పిటిషనర్ తరపు న్యాయవాది జడ శ్రవణ్ కుమార్ ఈ పిటిషన్ పై రేపు వాదనలు జరిగే అవకాశం.

కేవలం రోజుల వ్యవధిలో పరీక్షలకు సన్నద్ధం కావాలి అంటూ రాజకీయ ప్రయోజనాలతో ఈ నోటిఫికేషన్ విడుదల చేశారని పిటిషనర్ కోర్టుకు వివరించారు.

## బ్రిటన్ ప్రధాని కుటుంబ సభ్యులను ఆశీర్వదించిన పీఠాధిపతి

### ఇన్ఫోసిస్ ఛైర్మన్ దంపతులతో ప్రత్యేక సమావేశం

**మంత్రాలయం,ఫిబ్రవరి 15 ,ప్రభాతవార్త:**కర్ణాటక రాష్ట్ర రాజధాని నగరమైన బెంగళూరులోని నంజన్ గూడలో ఉన్న శ్రీ రాఘవేంద్రస్వామి మఠాన్ని బ్రిటన్ ప్రధాని అయిన రిషి సునక్ భార్య అక్షతసునక్, వారి పిల్లలు గురువారం దర్శించు కున్నారు. అదేవిధంగా ఇన్ఫోసిస్ ఫౌండర్ నారాయణమూర్తి ,ఛైర్మెన్ సుధా నారాయణ మూర్తిలు వీరితో పాటు శ్రీమఠాన్ని దర్శించుకొని స్వామివారి అనుగ్రహం పొందారు. పీఠాధిపతి వీరితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం వీరిని ఫల, పుష్ప, మంత్రాక్షితలతో పీఠాధిపతి ఆశీర్వదించారు.



బ్రిటన్ ప్రధాని కుటుంబ సభ్యులను ఆశీర్వదిస్తున్న పీఠాధిపతి

## మృతుని కుటుంబానికి నారా భువనేశ్వరి సాయం



**హిందూపురం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త** టిడిపి అధినేత నారా చం ద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి నిజం గెలవాలి పేరుతో నిర్వహిస్తున్న పర్యటన గురువారం హిందూపురంలో జరిగింది. ఉదయం హిందూపురం పట్టణానికి చేరుకోగానే స్థానిక టిడిపి శ్రేణులు ఆమెకు ఘనస్వాగతం పలికారు. అనంతరం శ్రీకంఠపురం ప్రాంతానికి చేరు కున్నారు. చంద్రబాబును అరెస్ట్ చేసిన సమ యంలో స్థానిక ఉప్పర అంజనప్ప మనస్థాపం చెంది చనిపోయాడని ఆ కుటుంబానికి 3 లక్షల రూపాయల చెక్కును ఆమె అందచేశారు. ఈ సందర్బంగా కుటుంబసభ్యులతో కొద్దిసేపు యోగక్షేమాలను ఆమె అడిగి తెలుసుకున్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
26
శుక్రవారం, 16 ఫిబ్రవరి, 2024



# రాష్ట్రానికి పట్టుకొమ్మలు వాలంటీర్లే : మేయర్ గొలగాని హరివెంకటకుమారి



8లో


వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర రీజినల్ కో-ఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి రాజ్యసభ సభ్యునిగా నామినేషన్ వేసిన సందర్భంగా గురువారం విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన వికె పిసిపిఐఆర్ యుడిఏ చైర్మన్ చొక్కాకుల వెంకటరావు -విశాఖపట్నం, ప్రభాతవార్త

## దొంగ ఓట్లతో గెలుపొందాలని వైసీపీ ప్రయత్నం

ఆంధ్రా ఖజానా నుంచి సలహాదారుల పేరుతో రూ.150 కోట్లు కొట్టేశారు -మంత్రులు ఏ శాఖ మంత్రులో కూడా వారికి తెలియదు -రాష్ట్ర అభివృద్ధికోసం ప్రశ్నిస్తే గుడ్డుకథ చెప్పిన మంత్రి గుడివాడ -మహిళలు ఆలోచించాలి... మహిళలకు రక్షణకూడా కరువైంది : టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్


8లో

## దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కృషి

కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, డెయిరీ శాఖ మంత్రి పర్షోత్తం రూపాల -డీఎల్బీ గ్రౌండ్లో రూ. 2.25కోట్లతో 1589 దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ -భాగస్వామ్యమైన ఎంపీ జీవీఎల్ విభిన్న ప్రతిభావంతుల శాఖ ఎండీ జాయింట్ కలెక్టర్



8లో

## దక్షిణ అభివృద్ధి పనులను పూర్తి చేయండి..

### జీవీ ఎంసీ కమిషనర్ కోరిన ఎమ్మెల్యే వాసుపల్లి



విశాఖపట్నం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

తమ నియోజకవర్గంలో అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసికురావాలని జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మని దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్కుమార్ కోరారు. గురువారం ఆయన ఛాంబర్లో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వాసుపల్లి మాట్లాడుతూ సత్యనారాయణ స్వామి ఆలయ ఘాట్ రోడ్డపనులు త్వరితగతిన పూర్తి చేసి స్థానికులకు భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. అలాగే జగదాంబ జంక్షన్ నుంచి పాతపోస్టు ఆఫీస్ వరకు నిర్మాణం అవుతున్న 60అడుగుల రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తిచేయడం వలన అక్కడి మిగతా 8లో

## దాసుతల్లి రాజు కుటుంబ సభ్యులతో ఎంపీ ఎంవీవీ మధ్యాహ్న భోజనం


8లో

## ఏంటీ బది'లీల'లు

కెజిహెచ్లో నిబంధనలకు వ్యతిరేఖంగా ఆర్ఎంల బదిలీలు..
-సూపరింటెండెంట్ విధులను కలెక్టర్ ఎలా నియంత్రిస్తారంటున్న వైద్యులు..


8లో

విశాఖ పాస్పోర్ట్ కార్యాలయం..

## ఇక 5 జిల్లాలకే పరిమితం

విజయవాడకు 8 జిల్లాల సేవలు



8లో

27న కేంద్రమంత్రి రాజ్నాథ్ సింగ్

## సమావేశాన్ని విజయవంతం చేద్దాం

ఉత్తరాంధ్ర భాజపా నాయకులు


8లో

## నేను ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చోలేదు..!

సమావేశ మందిరంలో కూర్చున్నా..! -చంద్రబాబులా నేను కుర్చీ లాక్కునే రకం కాదు..! -టీడీపీ దద్దమ్మలు ఈ విషయాన్ని గుర్తించాలి -రాష్ట్ర పరిశ్రమ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ స్పష్టీకరణ


8లో

## ఎంపి ఎంవివి వల్ల ఎవరూ నష్టపోకండి

ఎంవివి వెంచర్లలో పాట్లు కొనేవాళ్ళు ఆలోచించుకోండి -రానున్న రోజుల్లో ఎంవివి కబ్జాలపైనే చట్టం పనిచేస్తుంది -సైట్లు, స్థలాలు నష్టపోయిన వారి జాబితా నా దగ్గర ఉంది -అత్యధిక ఓట్లతేడాతో ఓడిపోయే వ్యక్తి ఎంవివి -వీరి వల్లే పార్టీ నుంచి బయటికి వచ్చాను -జనసేన నగర అధ్యక్షుడు వంశీకృష్ణశ్రీనివాస్


8లో

## ఎన్నికల్లో అన్ని స్థానాల నుండి ప్రజాశాంతి పార్టీ పోటీ చేస్తుంది



జగదాంబ, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

రానున్న ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్లోని అన్ని స్థానాల నుండి ప్రజాశాంతి పార్టీ పోటీ చేస్తుందని, మోడీ వెనుక ఉన్న వారితో యుద్దానికి విశాఖ నుండి సిద్దం అని ప్రజాశాంతిపార్టీ అధ్యక్షుడు కె.ఎ.పాల్ పేర్కొన్నారు. శనివారం నగరంలోని పాల్ కన్వెన్షన్ హాల్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్మోహన్రెడ్డి ప్రజలకు నమ్మకద్రోహం చేయడమేకాకుండా చివరకు తన సొంత చెల్లిని, తల్లిని మోసం చేశారని ఆరోపించారు. ఆనాడు షర్మిలా పాదయాత్ర చేయకపోతే జగన్ అధికారంలోకి వచ్చేవారా అనిప్రశ్నించారు.న ఎంతో మంది సిఎంలను కలిశానని తనకు గౌరవం ఇవ్వని నేతలు జగన్, చంద్రబాబు అని అన్నారు. తెలంగాణ ముందు షర్మిలాను మిగతా 8లో

## పార్టీకి భారంగా మారుతున్న బొడ్డేడ

స్వలాభాలే తప్ప పార్టీ అభివృద్ధి శూన్యం -బరిలోకి దిగే అభ్యర్థులకు బెంగ తప్ప భరోసా లేదు


10లో

## మిలాన్ ఏర్పాట్లకు పరిశీలించిన పలు శాఖాల అధికారులు



11లో

## వాలంటీర్ల సేవలు ప్రజలకు ఎంతో ఉపయోగకరం

10లో

జిల్లా కలెక్టర్ రవిపట్నన్ శెట్టి

## హెచ్పిసిఎల్ సంస్థలో చోరీ... 9మంది నిందితుల అరెస్టు


9లో

## దక్షిణ అభివృద్ధికి కమిషనర్ త్వరితగతిన పూర్తి చేయండి..

7వ పేజీ తరువాయి..

చిరువ్యాపారులకు దుకాణదారుల ఇబ్బందులు తొలగుతాయన్నారు. అలాగే వాహన రాకపోకలు, స్థానియకులు ఎన్నో ఏళ్ళుగా ఉన్న కళ నెరవేరుతాయని వెల్లడించారు. అలాగే దక్షిణ నియోజకవర్గంలో ఉన్న పెండింగ్‌లో ఉన్న కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి అన్నారు. సీసీ రోడ్లు డ్రైన్లు స్మశాన వాటికలు అభివృద్ధితో పాటు వాటర్ సప్లై లైన్స్ క్లియర్ చేసి స్థానిక ప్రజలకు మేలు జరుగుతాయన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆశయాలు మేరకు సంక్షేమంతో పాటు అభివృద్ధి పరుగులు పెడుతున్నాయని చెప్పారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతలు అందివ్వడంమే వైసీపీ ప్రభుత్వ ధ్యేయమన్నారు.

## రాష్ట్రానికి పట్టుకొమ్మలు వాలంటీర్లే : మేయర్ గొలగాని హరివెంకటకుమారి

విశాఖపట్నం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

రాష్ట్రానికి పట్టుకొమ్మలు వాలంటీర్లేనని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి పేర్కొన్నారు. గురువారం ఆమె విఎంఆర్‌డి ఏ చిల్డ్రన్ హేరీనా థియేటర్లో జరిగిన వలంటీర్లు సేవా మిత్ర సేవారత్న సేవా వజ్ర పురస్కార కార్యక్రమానికి రాష్ట్ర ఐఈ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ భీమిలి శాసనసభ్యులు, ముత్తంశెట్టి శ్రీనివాసరావు నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి విశాఖ జిల్లా కలెక్టర్ ఏ మల్లికార్జున, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ అదనపు కమిషనర్ కె ఎస్ విశ్వనాథన్, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి డిప్యూటీ మేయర్లు జియ్యాని శ్రీధర్, కట్టుమూరి సతీష్ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు లతో కలిసి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రానిక పట్టుకోమ్మలు వాలంటీరేలనని, వారి సేవలలో ఆమోఘమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకం ప్రతి పేదవాడికి సేవా దృక్పథంతో ఎటువంటి లాభప్యాక్ష అందిస్తున్న వాలంటరీ వ్యవస్థకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆలోచన మేరకు రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థ ను ప్రవేశపెట్టి ప్రతి 50కుటుంబాలకు ఒక వాలంటరీని నియమించి వారి ద్వారా ప్రతి సంక్షేమ కార్యక్రమం అందించడం జరుగుతుందని తెలిపారు. కరోనా కాలంలో తమ ప్రాణాలకు సైతం తెగించి ప్రజలకు సేవ చేసిన ఘనత వాలంటీర్లదేన్నారు. ఎటువంటి లాభాపేక్ష లేకుండా సేవ చేస్తున్న వాలంటీర్లకు ప్రస్తుత ఇస్తున్న సేవ పుష్కర అవార్డును 50శాతం పెంచి ఇచ్చారని తెలిపారు రానున్న రోజులోల ఇంకా ఎంతో మంచి సేవ చేసి ప్రతి ఒక్కరూ మరల జగనన్న 2024లో ముఖ్యమంత్రి లయ్యేలా ప్రతి అవ్వకు ప్రతి తాతకు ప్రభుత్వ పథకాలు వివరించాలన్నారు. వాలంటీర్లు అంటే జగనన్న కు ప్రజా ప్రతినిధులకంటే ఎక్కువ అని వారిపై అమితమైన ప్రేమ ఉందని అందుకు ప్రజాప్రతినిధులకు లేని అధికారం వాలంటీర్లకు ఉందన్నారు త్వరలో వాలంటీర్ల కు ముఖ్యమంత్రి మరింత న్యాయం చేస్తారని తెలిపారు. లంచాలు లేని పాలన అందిస్తున్న వైయస్సార్ ప్రభుత్వానికి వారదులు వాలంటీర్లు కితాబ్ ఇచ్చారు. మిగిలిని పార్టీలు వాలంటీర్ వ్యవస్థ దండగని వారు అదికారంలోకి వస్తే మిమ్మల్ని తక్షణమే తొలగిస్తామని అలాంటి పార్టీలకు వాలంటీర్లే తగిన బుద్ధి చెప్పాలని మేయర్ తెలిపారు.

## దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కృషి

విశాఖపట్నం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవిరళకృషి చేస్తున్నాయని కేంద్ర మత్స్యపశుసంవర్ధక డెయిరీ శాఖ మంత్రి పర్షోత్తం రూపాల పేర్కొన్నారు. ఎ డి ఐ పి పథకం కింద గురువారం విశాఖలోని కైలాసపురం డీఎల్బీగ్రౌండులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో సామాజిక అధికారిత శిబిర్ పేరుతో నిర్వహించిన దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఎంపీ జీవీఎల్ నర్శింహరావు విభిన్న ప్రతిభావంతులు హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఎండీ కుమార్‌రాజా, జిల్లా జాయింట్ కలెక్టర్ కె మయూర్ అశోక్,ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి జిల్లాలోని దివ్యాంగులకు అందజేశారు. రూ. 2.25కోట్లతో 2,925 పరికరాలను ఆలింకో సంస్థ ఆధ్వర్యంలో తయారు చేయగా 1,589 మంది దివ్యాంగులు అధికారుల చేతుల మీదుగా గురువారం జరిగిన కార్యక్రమంలో అందుకున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజా ప్రతినిధులకు అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ విజన్, సున్నిత మనస్తత్వం కారణంగానే దివ్యాంగులకు ఇంత స్థాయిలో మంచి జరుగుతుందని అన్నారు. ప్రజల సుకాలు దుఖ్కాలు గురించి బాగా తెలిసిన వ్యక్తి రాజుగా ఉండటం మనందరి అదృష్టంగా పేర్కొన్నారు. పేదల కోసం చేసే మంచి పని ఏదైనా విస్తృత ప్రచారం కల్పించాలని ప్రసార మాధ్యమాలనుద్దేశించి అన్నారు.

### దివ్యాంగుల పట్ల గౌరవ మర్యాదలతో మెలగాలి-జీవీఎల్

అంగవైకల్యం అనేది కోరుకుంటే వచ్చింది కాదని, దురదృష్టాం వల్ల వచ్చిందని దివ్యాంగుల పట్ల మనమంతా గౌరవ మర్యాదలతో నడుచుకోవాలని రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నర్శింహారావు సూచించారు. దివ్యాంగులకు సంబంధించిన కార్యక్రమం విశాఖలో నిర్వహిస్తున్నామని చెప్పాగానే కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సానుకూలంగా స్పందించారని సహకారం అందించారని గుర్తు చేశారు. వారి ఆమెదంతో రాష్ట్ర జిల్లా యంత్రాంగం సమాయంతో దివ్యాంగుల సమస్యలు అవసరాలు తెలసుకున్నామని చెప్పారు. ఈ మేరకు 1,589మందికి రూ.2.25కోట్లతో 2,925 ఉపకరణాలను తయారు చేయించామని జీవీఎల్ వివరించారు. దివ్యాంగులు అనే పదం వచ్చిందని పేర్కొన్నారు. రెండు దఫాల భాజాపా పాలనలో సుమారు 45లక్షల మంది దివ్యాంగులకు ఉపకరణాలు అందించామని వచ్చే ఐదేళ్ళలో మరొక 50లక్షల మందికి పరికరాలు అందజేస్తామని జీవీఎల్ చెప్పారు. రైల్వేస్టేషన్లు, ఎయిర్‌పోర్టలలో చేపట్టే ప్రతి పనినీ దివ్యాంగులను దృష్టిలో ఉంచుకునే చేపడుతున్నామన్నారు. మ్యానుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సహాకారం మరవలేనిదని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో రూ. 25కోట్లతో 4వేల మందికి చేయూత ఎండీ కుమార్‌రాజా మాట్లాడుతూ దివ్యాంగుల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక మంచి నిర్ణయాలు తీసుకుందని దానిలో భాగంగానే రూ. 25కోట్లతో నాలుగు వేల మందికి వివిధ ఉపకరణాలు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకున్నామని విభిన్న ప్రతిభావంతులు హిజ్రాలు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఎండీ కుమార్‌రాజా వెల్లడించారు. దివ్యాంగుల విద్యార్థులకు ల్యాప్ ట్యాప్ మోటరైజ్డ్ త్రిచక్ర వాహనాలు అందజేస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటివరకు 1,750మంది దివ్యాంగ విద్యార్థులకు త్రిచక్రవాహనాలు అందించామని గుర్తు చేశారు.గుంటూరులో ఉన్న బ్రెయిలీ ప్రెంటింగ్ కేంద్ర సాయంతో అంధ విద్యార్థుల సహాయార్థం బ్రెయిలీ పాఠ్యపుస్తకాలు అందిస్తున్నామని వివరించారు. జిల్లాలోని దివ్యాంగులకు అవసరమైన 2,925పరికరాలను రూ. 2.25కోట్లు వెచ్చించి ఆలింకో సంస్థ సహకారంతో తయారు చేయించామని జాయింట్ కలెక్టర్ కె మయూర్ అశోక్ పేర్కొన్నారు. ఈసంస్థ సహకారంతో ఇప్పటికే విశాఖ, విజయనగరం జిల్లాల్లో 13కోట్ల ప్రత్యేక శిబిరాలు నిర్వహించామని వారి అవసరాలను గుర్తించి చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఉపకరణాలను అందజేస్తున్నామని చెప్పారు.2,925పరికరాలలో 282 మోటరైజ్డ్ సైకిళ్ళు 173 ట్రైసైకిళ్ళ 219ద్విచక్ర వాహనాలు ఉన్నాయని పేర్కొన్నారు. క్రట్చెస్ 657 , వినికిడి పరికరాలు 868, వాకింగ్ స్టిక్స్ 146, బ్రెయిలీ కిట్స్ 45, స్మార్ట్ ఫోన్లు 15సాధారణ సెల్‌ఫోన్లు 10. సీపీ చైర్స్ 40, లింబ్స్ ఇతర పరికరాలు 470వరకు ఉన్నాయని వివరించారు ఈకార్యక్రమంలో ఆలింకో సంస్థ డిప్యూటీ జనరల్ మేనేజర్ సంజయ్ సింఘ్, విభిన్న ప్రతిభావంతుల శాఖ విశాఖ జిల్లా ఏడీ మాధవి, విజయనగరం జిల్లా ఏడీ జగదీస్, ఇతర అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు, అధిక సంఖ్యలో దివ్యాంగులు పాల్గొన్నారు.

## దాసుతల్లి రాజు కుటుంబ సభ్యులతో ఎంపీ ఎంవీవీ మధ్యాహ్న భోజనం

విశాఖపట్నం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

విశాఖ తూర్పు నియోజకవర్గం స్థానిక జీవీఎంసీ 19వ వార్డు పెదజాలరిపేటలో విశాఖ పార్లమెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక మౌలిక సమస్యలు, సత్వర పరిష్కారం కోసం సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు చేపట్టాలని అధికారులకు తెలిపారు. అదేవిధంగా ఆయా ప్రాంతాలతో గ్రామ పెద్దలతో స్థానిక సమస్యలు గురించి మాట్లాడి పెద్ద దాసుతల్లి, రాజు కుటుంబ సభ్యులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. కార్యక్రమంలో 19వ వార్డు వైఎస్ఆర్సీపీ ఇన్చార్జ్ సురాడ వెంకటలక్ష్మి, దాస్, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు అక్ష శివగణేష్ వార్డు అధ్యక్షుడు వాడమోదుల గణేష్ మహిళలు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## 27న కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్

విశాఖపట్నం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ విశాఖ పార్లమెంట్ జిల్లా కార్యాలయంలో ఉత్తరాంధ్ర ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈసమావేశానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి ఎన్ మధుకర్, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే పి విష్ణుకుమార్ రాజు ఉపాధ్యక్షులు మాజీ ఎమ్ ఎల్సీ పివిఎన్ మాధవ్ బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతినేని సురేంద్రమోహన్ రెడ్డి పావని, బీజేపీ రాష్ట్ర కోశాధికారి ఎం నాగేంద్ర ఉత్తరాంధ్ర ఐదు జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఇన్చార్జిలు అసెంబ్లీ నియోజకవర్గాల కన్వీనర్లు కన్వీనర్లు మొదలగువారు పాల్గొన్నారు. ఈసందర్భంగా మధుకర్ జి మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో జరుగు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పర్యటనలో భాగంగా నిర్వహించే సమావేశాలను విజయవంతం చేయాలని తెలియజేయడం జరిగింది. పివిఎన్ మాధవ్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న క్లస్టర్ సమావేశాలలో భాగంగా ఉత్తరాంధ్ర ఐదు పార్లమెంట్ జిల్లా క్లస్టర్ సమావేశానికి ముఖ్యఅతిథిగా కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పర్యటనలో భాగంగా నిర్వహిస్తున్న భారతీయ జనతా పార్టీ కార్యకర్తల బహిరంగ సమావేశాలను విజయవంతం చేసేందుకు ఐదు పార్లమెంటుల్లో గల నియోజకవర్గాల కన్వీనర్లు మొదలగు ముఖ్య నాయకులు అందరూ కృషి చేయాలని తెలియజేసారు పోలింగ్ బూత్ కమిటీ సభ్యులను సమావేశాలకు సిద్ధం చేయాలని తెలియజేయడం జరిగింది.

## ఎన్నికల్లో అన్ని స్థానాల నుండి ప్రజాశాంతి పార్టీ పోటీ చేస్తుంది

7వ పేజీ తరువాయి..

పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేయవద్దని చెప్పినని గుర్తుచేశారు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్ కావాలా , నర్స అవ్వడ్డి చేసే తాను కావాలా ? అనేది తెలివిగల ప్రజలే ఆలోచించాలన్నారు.బొత్స ఝాన్సీ,జీవిఎల్ విశాఖ ఎంపిగా పోటీచేయవద్దని కోరుతున్నానన్నారుజగన్, చంద్రబాబు ఉన్నట్టు రూ.5లక్షల కోట్లు ఉన్నాయా లేదా, డిబేట్‌కు తాను సిద్ధంగా ఉన్నాన్నన్నారు. ఎన్టీఆర్ కమ్యూనిటీలో పుట్టాని, బ్రాహ్మణ కుటుంబంలో పుట్టిఉంటే భారతరత్న వచ్చేదని నుండి జగన్‌తో యుద్ధం ప్రకటిస్తున్నానని కెఏ పాల్ తెలిపారు.జనసేన నుండి టిక్కెట్లు రాని అభ్యర్థులు అంతా ప్రజాశాంతిపార్టీలో కలుస్తారని, తనను విశాఖ ఎంపిగా గెలిపించాలన్నారు. గెలిచిన 90 రోజుల్లో అభివృద్ధి ప్రారంభిస్తానని, 7నియోజకవర్గాల్లో7 మల్టీ స్పెషలిటీ హాస్పిటల్స్ కట్టిస్తానని హామి ఇచ్చారు. ఈ సమావేశంలో పలువురు ప్రజాశాంతి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేను ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చోలేదు..!

విశాఖపట్నం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

చంద్రబాబులా నేను కుర్చీలాక్కునే రకం కాదు సచివాలయం సమావేశం మందిరంలో కూర్చున్నాను. తాను ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చోలేదు అని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ స్పష్టం చేశారు. మంత్రి అమర్నాథ్ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కుర్చీలో కూర్చుని రివ్యూ చేశారంటూ మీడియాలో వస్తున్న కథనాలపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై గురువారం ఆయన వివరణ ఇస్తూ తనపై ఈ విమర్శలకు పాల్పడిన ధూళిపాళ్ల నరేంద్ర బహుశా చంద్రబాబునాయుడు ఉద్దేశించి మాట్లాడినట్టు కనిపిస్తోందని అన్నారు. ఎన్టీఆర్ నుంచి పార్టీని కూర్చునీ చంద్రబాబు లాక్కుని, అతనిపై చెప్పులు విసరించిన నైజం చంద్రబాబుదని అట్లాంటి దుర్మార్గమైన ఆలోచన తమ పార్టీలో ఎవరికీ లేదని స్పష్టం చేశారు సుమారు 5వేల కోట్ల రూపాయల విలువైన పరిశ్రమలకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు వర్చువల్ విధానంలో చేసేందుకు కార్యక్రమం సెక్రటేరియట్‌లో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వివిధ కార్యక్రమాలలో బిజీగా ఉన్నందువలన ఆ బాధ్యతను తనకు అప్పగించారని అమర్నాథ్ తెలియజేశారు. తాను సమావేశం మందిరంలో కూర్చున్నాను తప్ప ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చోలేదని వివరించారు. ఈ మాత్రం ఇంగిత జ్ఞానం లేని ధూళిపాళ్ల నరేంద్ర చంద్రబాబునాయుడుపై చేయాల్సిన విమర్శలను తనపై చేశారని అమర్నాథ్ అన్నారు. టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసినప్పుడు ధూళిపాళ్ల నరేంద్ర, చంద్రబాబునాయుడు కూర్చున్న కుర్చీలోనే కూర్చోలేదా? అని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు జైల్లో ఉన్నప్పుడు అసెంబ్లీకి వచ్చిన బాలకృష్ణ చంద్రబాబు నాయుడు కుర్చీలో కూర్చున్న విషయం ఈ దద్దమ్మ ధూళిపాళ్లకి తెలియలేదా? అని మంత్రి అమర్నాథ్ ప్రశ్నించారు. సుమారు 5వేల కోట్ల రూపాయలు విలువైన కంపెనీల ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలను, ఒక మంత్రితో చేయించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిది అని అటువంటి దైర్యం 14ఏళ్ళు రాష్ట్రాన్ని పాలించిన చంద్రబాబు నాయుడుకి ఎప్పుడైనా వచ్చిందా? అని ప్రశ్నించారు. జగన్మోహన్‌రెడ్డికి నాపై నమ్మకం ఉంది కాబట్టే నాతో ఆ కార్యక్రమం చేయించారని నేను జగన్మోహన్‌రెడ్డి సైనికుడిని ఆయన ఎక్కడ కూర్చోబెడితే అక్కడ కూర్చుంటాను అని స్పష్టం చేశారు.

### ఇవ్వని పథకాలు ఏన్నైనా ప్రకటించవచ్చు

ఇదిలా ఉండగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న పథకాల కన్నా మరిన్ని పథకాలు అధికంగా ఇస్తానని చంద్రబాబు నాయుడు ప్రకటించడం పట్ల విలేకరులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం చెబుతూ ఇవ్వని పథకాలను ఎన్నైనా ప్రకటించవచ్చని చంద్రబాబు అండ్ కో ఎన్ని చెప్పినా జనం నమ్మే పరిస్థితి లేదని జగన్మోహన్‌రెడ్డి క్రెడిబులిటీని చూసి ప్రజలు మళ్లీ ఆయనను ముఖ్యమంత్రి ని చేయడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు.జగన్మోహన్‌రెడ్డి నా భాధ్యత చూసుకుంటారు రానున్న ఎన్నికలలో మీకు సీటు ఎక్కడ ఇస్తారు? అని అడిగిన ప్రశ్నంకు మంత్రి అమర్నాథుని ప్రశ్నించగా దానిపై ఆయన సమాధానం చెబుతూ జగన్మోహన్‌రెడ్డి నా తలరాత రాస్తారు. తనకు ఏ భాధ్యతలు అప్పగించినా చేయడానికి సిద్ధంగా ఉన్నానని మరోసారి స్పష్టం చేశారు. ఉమ్మడి విశాఖ జిల్లాలలోని 15నియోజకవర్గాలలో పార్టీ అభ్యర్థులను గెలిపించడానికి తనకు డిప్యూటీ రీజనల్ కోఆర్డినేటర్ పదవిని ఇచ్చారని ఆ బాధ్యతలను పూర్తిస్థాయిలో నిర్వర్తిస్తానని స్పష్టం చేశారు. మంత్రిగా పనిచేస్తేనే రాజకీయాల్లో ఉన్నట్టా? పదవి లేకపోతే లేనట్టా? పార్టీ కోసం పనిచేయాల్సిన అవసరాన్ని జగన్మోహన్‌రెడ్డి గుర్తించే తనకి బాధ్యతలు అప్పగించారని స్పష్టం చేశారు. వాలంటీర్ల వ్యవస్థ అత్యంత పటిష్టమైనది దేశంలో ఎక్కడా లేనివిధంగా అత్యంత పటిష్టమైన వాలంటీరు వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రభుత్వం పథకాలను నేరుగా ప్రజలకు నేరుగా అందిస్తున్నఘనత సీఎం జగన్మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. కరోనా కాలంలో కూడా ప్రజలకు సేవలు అందించిన వాలంటీర్లకు ఇటువంటి ప్రోత్సాహకాలు అందించడం అవసరమని ఆయన అన్నారు. ప్రోత్సాహకాలు అనుకున్న వాలంటీర్లుకు మంత్రి అమర్నాథ్ శుభాభినందనలు తెలిపారు.

## ఎంపి ఎంవివి వల్ల ఎవరూ నష్టపోకండి

విశాఖపట్నం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

విశాఖలోని ప్రజలు సిత్తకార్తి కుక్కలమాదిరిగా ఉన్న ఇతర రాజకీయ నాయకుల మాటలు నమ్మవద్దని, వారు చెప్పే మాటలు నమ్మి ఎటువంటి భూములు కొనుగోలుచేయవద్దని, ఎందులోను పెట్టుబడులు పెట్టవద్దని జనసేన నగర అధ్యక్షుడు వంశీకృష్ణశ్రీనివాస్ నగర ప్రజలకు విజ్ఞప్తి చేసారు.నగరంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబుతో కలిసి మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధిక ఓట్ల తేడాతో ఓడిపోయేవ్యక్తి ప్రస్తుత ఎంపి ఎంవివి సత్యనారాయణ అని పవన్‌కళ్యాణ్, చంద్రబాబు నన్ను, వెలగపూడి అభిమానించే వాళ్లు ఎంవివికి ఓటు వేయకండని విజ్ఞప్తి చేసారు.ఎంవివి వెంచర్లలో ప్లాట్లు కొనేవాళ్ళు ఆలోచించుకోవాలన్నారు.మరి కొద్దిరోజుల్లో టిడిపి, జనసేన ప్రభుత్వం వస్తుందని, ఎంవివి దోచుకున్న సైట్లు,స్థలాలు లిస్ట్ అంతా బయటకు తీస్తానన్నారు. రానున్న రోజుల్లో ఎంవివి కబ్జాలపైనే చట్టం పనిచేస్తుందన్నారు.ఎంవివి, ఎయు విసి ప్రసాదరెడ్డిలు చేస్తున్న పనులను దృష్టిలో పెట్టుకునే నేను పార్టీ నుంచి బయటికి వచ్చానన్నారు.ఎంవివిని ఓడించడమే నాలక్ష్యంమన్నారు. నా గురించి మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా మాట్లాడమని ఎంవివిని హెచ్చరించారు.నా నోరు తెరిస్తే కనీసం ఇంట్లో నుంచి బయటికి రాలేవని, వ్యక్తిగతంగా వెళ్తే నీ చిత్ర బయటపెడతా, నీ భాధితుల లిస్టుమొత్తం నాదగ్గర ఉంది.నీ పతనం ప్రారంమయ్యిందని, ఏ దేవుడు నిన్ను రక్షించలేడన్నారు.నీలాగ ఎవరు ఆస్తులు దోచుకోవడం నాకు తెలియదని, నీ వెనుక చిల్లరగాళ్లు మాటలు వింటే రోడ్డు ఎక్కిపోతావ్, నేను నోరు తెరిస్తే బయటికి కూడా రాలేవు, నేను బతుకుతున్నది నా వ్యక్తిత్వం మీద క్యారెక్టర్ మీద.నా క్యారెక్టర్‌ని వ్యక్తిత్వాన్ని ప్రశ్నించే దమ్ము నీకుందా ఉంటే రా చాలెంజ్ చేస్తున్నానన్నారు.కార్పొరేషన్ ఎన్నికల్లో ఉద్దేశ్యపూర్వకంగా నామీద కుట్ర చేసారు. నన్ను కార్పొరేటర్‌గా పోటీ చేయించి మేయర్‌పదవి లేకుండా చేసారు.నన్ను ఇక్కడ తొక్కాలనే లక్ష్యంగా వాళ్ళు కుట్రలు పన్నారు. తూర్పు నియోజకవర్గంలో అన్ని వార్డులు మహిళలను రిజర్వేషన్ చేసారు.కొన్ని అయినా పురుషుల నుంచండి అని చెప్పాను, నీవు మేయర్ అవ్వాలికదా నీకెందుకని నా నోరు నెక్కారు.రిజర్వేషన్లు కూడా మార్పులు చేసిన వ్యక్తి ప్రసాదరెడ్డి రిజర్వేషన్లపై ఫైట్ చేసిన తిరిగి కార్పొరేటర్ అభ్యర్థులకు నాకు గొడవపెట్టారు. ఇలాంటి గేమ్స్ ఆడి వ్యక్తిగతంగా నన్నుకూడా డామేజ్ చేసారు.విసి దగ్గరుండి రిజర్వేషన్లు మార్పు చేసారు. దానికినేనే సాక్షినన్నారు.నేను చెప్పినా పట్టించుకోలేదు. నీకెందుకు నీకు మేయర్‌కదా అన్నారు. టిక్కెట్లు డిసైడ్‌చేసింది విసి యేనన్నారు. ఇటువంటి వారు వల్లే బయటికి వచ్చాను, మీరు భయపెడితే భయపడిపోను, అన్నింటికి తెగించి బయటికి వచ్చాను, ఒళ్ళు దగ్గరపెట్టుకుని రాజకీయం చేయండి ఇలాగే ఉంటే ఎలా చేయాలో నాకు తెల్సునని ఎంవివిని హెచ్చరించారు.

## ఏంటీ బది'లీల'లు

జ్ఞానాపురం ,ఫిబ్రవరి 15 , ప్రభాతవార్త

పేరుకే పెద్దాసుపత్రి .. ఆసుపత్రి పర్యవేక్షణ అంతంత మాత్రంగానే నడుస్తుంది. రోగులకు సేవలు అందించడంలో ఆసుపత్రి నిర్లక్ష్యవైఖరి చూపిస్తుందన్న ఆరోపణలు ఉన్నాయి. శానిటేషన్, ఉద్యోగుల విధులు, ఇతరత్రా సౌఖర్యాలపై పర్యవేక్షణ లోపం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. ఇదంతా కెజిహెచ్‌లో జరుగుతున్న లోపాలుగా రోగులు పేర్కొంటున్నారు. కెజిహెచ్ ఆసుపత్రి నిర్వహణ బాధ్యతలు సూపరంటెండెంట్‌తో పాటు సిఎస్‌ఆర్‌ఎంఒ, డిసిఎస్ ఆర్‌ఎంఒ, ముగ్గురు ఆర్‌ఎంఒలు పర్యవేక్షిస్తున్నారు. వీరంతా రోగుల సమస్యలు, శానిటేషన్, ఆసుపత్రి ప్రధాన బాధ్యతలు , సూపరంటెండెంట్ చెప్పిన పనులు, ప్రభుత్వం నుంచి వచ్చిన ఇతర పనులు పర్యవేక్షించాల్సి ఉంది. ఇటీవల ఇద్దరు ఆర్‌ఎంఒలను వారి విధుల నుంచి తప్పించారు. దీనితో ఆర్‌ఎంఒలు లేక ఆసుపత్రిలో రోగుల నుంచి పిర్యాదులు వస్తున్నాయి. ఇంతకీ ఇద్దరు ఆర్‌ఎంఒలను ఎందుకు తప్పించారని పరిశీలిస్తే ఆసుపత్రిలో మరో అదికారిణికి వీరికి మధ్య విబేదాలు పొసగినట్టు తెలుస్తుంది. దీనితో ఇంటిగుట్టు లంకకు చేదన్న చందంగా... అధికారిణి కొంతమందితో ఆర్‌ఎంఒలపై తప్పుడు పిర్యాదులు చేయించినట్టు ఆరోపణలు ఉన్నాయి. రోగులకు సేవలు అందించకుండా వైద్యులు ఒకరిపై మరొకరు పిర్యాదులు చేసుకుంటూ ఆసుపత్రి ప్రతిష్టకు భంగం కలిగిస్తున్నారు. పిర్యాదులపై నిజానిజాలను కలెక్టర్ కూడా పరిగణలోకి తీసుకోకుండా చర్యలకు ఉపక్రమించడం అనుమానస్పదంగానే ఉంది. ఆసుపత్రిలో సిఎస్‌ఆర్ ఎంఒ, డిసిఎస్‌ఆర్‌ఎంఒ, ముగ్గురు ఆర్‌ఎంఒలు ఉండాలి. వారిలో సిఎస్‌ఆర్‌ఎంఒ, డిసిఎస్ ఆర్‌ఎంఒల పోస్టులను ప్రభుత్వమే నేరుగా నియమించాల్సి ఉంది. ఆర్‌ఎంఒలను ప్రభుత్వం నియమించవచ్చు, లేదా ఆసుపత్రి సౌలభ్యం కోసం సూపరంటెండెంట్ నేరుగా నియమించవచ్చు. ఇలా నియమితులైన డాక్టర్ అరుణాదేవీ, డాక్టర్ జగదీష్‌లు ఆర్‌ఎంఒలుగా విదులు నిర్వహించేవారు. డాక్టర్ ఆరుణాదేవీ కాంట్రాక్ట్ పద్దతిలో పనిచేస్తున్నారని, డాక్టర్ జగదీష్ ఈ పోస్టుకు తగరని ఇద్దరిని తప్పించారు. వీరిని ఎందుకు బదిలీ చేశారని సూపరంటెండెంట్‌ను సంప్రదిస్తే ఆయన విచిత్రమైన సమాదానం ఇచ్చారు. కలెక్టర్ ఇద్దరు ఆర్‌ఎంఒలను తప్పించమన్నారు, ఆయన ఆదేశాల మేరకు వారిని బదిలీ చేసినట్టు ఆయన తెలిపారు. అయితే ఈ ఇద్దరు ఆర్‌ఎంఒలను అదికార పరిదిలోనే నియమించినట్టు ఆయన తెలిపారు. ఈ విషయం కలెక్టర్‌కు నివేదించారా అనే ప్రశ్నకు ఆయన కలెక్టర్ ఆదేశాలను అమలు చేసినట్టు తెలిపారు. సూపరంటెండెంట్ విధుల్లోకి కలెక్టర్ ఎలా చొరబడతారన్న ప్రశ్నకు సూపరంటెండెంట్ సమాదానం చెప్పకుండా దాటవేశారు. ఇంతకీ ఆర్‌ఎంఒలు చేసిన తప్పేంటి ... డిసిఎస్‌ఆర్‌ఎంఒకు ఆర్‌ఎంఒలంటే కిట్టడం లేదని తెలుస్తుంది. దీనితో ఆర్‌ఎంఒగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ అరుణదేవి కాంట్రాక్ట్ పద్దతిలో పనిచేస్తున్నట్టు, డాక్టర్ జగదీష్‌లు ఈ పోస్టులకు తగరని సిఎస్‌ఆర్‌ఎంఒ కొంతమందితో కలెక్టర్‌కు పిర్యాదు చేయించినట్టు తెలుస్తుంది. దీనిపై సూపరంటెండెంట్ కూడా కలెక్టర్‌కు సరైన సమాదానం చెప్పలేకపోయినట్టు తెలుస్తుంది. ఇంతకీ ఆర్‌ఎంఒలుగా పనిచేస్తున్న డాక్టర్ అరుణదేవీ అత్యంత ప్రమాదకరమైన క్యాజువాల్టీలో గత పదేళ్ళకు పైగా సిఎంఒ (చీఫ్ మెడికల్ ఆఫీసర్)గా విదులు నిర్వహించినట్టు తెలుస్తుంది. కెజిహెచ్‌లో అత్యంత అనుభవం ఉన్న వైద్యురాలిగా ఉన్న డాక్టర్ ఆరుణదేవీ ఆర్‌ఎంఒగా ఎందుకు పనికిరారనేది కలెక్టర్‌కే తెలియాలి. ఆర్‌ఎంఒలుగా ప్రభుత్వం నియమించకపోవడంతోనే సూపరంటెండెంట్ ఈ ఇద్దరు వైద్యులను ఆర్‌ఎంఒలుగా నియమించినట్టు తెలుస్తుంది. ఒకవేళ వైద్యులు కాంట్రాక్ట్ పద్దతిలో పనిచేస్తే వారికి వేతనాలు ఆసుపత్రి నుంచి వెళ్ళడం లేదా, ఆసుపత్రి రోగులకు వైద్యసేవలు అందించడం లేదా.. 12 సంవత్సరాలుగా పలు విబాగాల్లో విదులు నిర్వహిస్తున్న వైద్యులు ఎందుకు ఆర్‌ఎంఒలుగా పనికిరారని కలెక్టర్ ఎలా నిర్దారణకు వచ్చారన్న ప్రశ్నకు సమాదానం లేదు. ఈ పోస్టులో ఉన్న ఇద్దరు వైద్యులు కూడా నిబంధనల మేరకు సివిల్ అసిస్టెంట్ సర్జన్ హోదా కలిగిన అధికారులే. అయినప్పటికీ కాంట్రాక్ట్ అనే నెపంతో ఎలా తప్పిస్తారని పలువురు వైద్యులు ప్రశ్నిస్తున్నారు. పని చేయించుకోవాల్సిన సూపరంటెండెంట్ కూడా కలెక్టర్‌కు ఈ విషయం ఎందుకు తెలపలేదని వైద్యులు ప్రశ్నిస్తున్నారు. తెలిపినా రాజకీయ ఒత్తిళ్ళకు తలొగ్గారా అనేది ప్రశ్నార్దకంగా మారింది. కాంట్రాక్ట్ ఉద్యోగులు ఈ పని మాత్రమే చేయాలన్న నిబందనలు లేవు, ఆసుపత్రిలో రోగులకు సేవలు అందించాల్సిన బాధ్యత అందరి వైద్యులపై ఉంది. ఈ కోవలోనే కాంట్రాక్ట్ పద్దతిలో వైద్యులను పరిగణించాల్సి ఉండగా ఉన్నత స్థాయిలో ఉన్న కొంతమంది వైద్యులు ఆర్‌ఎంఒలను టార్గెట్ చేసి ఆసుపత్రిలో రోగులకు సేవలు అందకుండా చేస్తున్నట్టు తెలుస్తుంది. కాంట్రాక్ట్ పద్దతిలో వందలాది మంది పని చేస్తున్నారు, వారు ఉద్యోగంలో చేరిన పని మాత్రమే చేయాలంటే నిత్యం అనేక పనులు మిగిలిపోయే ప్రమాదాలు లేకపోలేదు. అందుకే సూపరంటెండెంట్ నేరుగా ఎంఆర్‌ఓలను నియమించే అదికారం ప్రభుత్వం కల్పించిందని పలువురు వైద్యులు చెబుతున్నారు. కొంతమంది వైద్యులు కాంట్రాక్ట్ అనే బూచిని చూపించి ఇటు కలెక్టర్‌ను. అటు సూపరంటెండెంట్‌ను తప్పుదోవ పట్టిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. దీనితో నిష్టాతులైన ఎంఆర్‌ఓలు లేక రోగులు, నర్సుల పనులు అటకెక్కుతున్నాయి. ఎంఆర్‌ఓలు లేకపోవడంతో డిసిఎస్‌ఎంఆర్‌ఒ సకాలంలో అందుబాటులో లేకపోవడంతో నర్సులు గంటల తరబడి మందులు, ఇతర వస్తువుల కోసం నిరీక్షిస్తున్నట్టు నర్సులు చెబుతున్నారు. రోగులకు మెరుగైన సేవలు అందించే దిశగా జిల్లా కలెక్టర్, సూపరంటెండెంట్‌లు విదులు నిర్వహించాల్సి ఉంది. ఎంఆర్‌ఓల బదిలీపై కలెక్టర్ పునరాలోచించి అవసరమైన ఆదేశాలు సూపరంటెండెంట్‌కు ఇవ్వాలని పలువురు వైద్యులు, రోగుల బందువులు కోరుతున్నారు.

## దొంగ ఓట్లతో గెలుపొందాలని....

విశాఖసిటీ, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

రానున్న సార్వత్రిక ఎన్నికలలో దొంగ ఓట్లుతో గెలుపొందాలని వైసీపీ ప్రయత్నిస్తూందని రాష్ట్ర ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలని జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ అన్నారు. గురువారం రాజాం నుండి శంఖారావం యాత్ర ప్రారంభమైంది రాజాం టీడీపీ ఇన్‌ఛార్జీ కొండ్రు మురళీ ఆధ్వర్యంలో సభా ప్రాంగణానికి భారీగా టీడీపీ-జనసేన కార్యకర్తలు చేరుకున్నారు. రాజాం సభ అనం తరం మధ్యాహ్నం చీపురుపల్లి, సాయంత్రం ఎచ్చెర్ల శంఖారావం సభలకు హాజరైయ్యారు అనంతరం రాత్రికి నెల్లిమర్లలో బస చేశారు. ముందుగా రాజాం శంఖారావం సభలో విజయనగరం పార్లమెంటు టీడీపీ అధ్యక్షులు కిమిడి నాగార్జున మాట్లాడుతూ నాలుగున్నరేళ్లుగా సైకో పాలనలో రాష్ట్ర ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని చెప్పారు. సంక్షేమం మాటున పెద్దఎత్తున అవినీతికి పాల్పడుతున్నారని రూ.10 ఇచ్చి వందరూపాయలు లాగేస్తూన్నారని ఆయన ఎద్దేవాచేశారు. కోండ్రు మురళీ మాట్లాడుతూ రాష్ట్రంలో సైకో సీఎం నేతృత్వంలో దుర్మార్గమైన పాలన కొనసాగుతుందని అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీలను అమలు చేయలేని అసమర్థుడు జగన్ అని దుయ్యబట్టారు. జనసేన సమన్వయకర్త వై.రాజు మాట్లాడుతూ పేదవాడికి కూడు,గూడు, గుడ్డ కల్పించాలన్న లక్ష్యంతో 1983లో ఎన్‌టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపిస్తే ఆయన మనవడు అరాచకపాలనపై గళమెత్తుతూ ప్రజలముందుకు వచ్చిరని చెప్పారు. నారా లోకేష్‌మాట్లాడుతూ ఎన్నికేసులు పెట్టిన ఎత్తిన జెండా దించకుండా కాపలా కాస్తున్న పసుపుసైన్యానికి పాదాభివందనాలు అని చెప్పారు. ఉత్తంంద్ర ఉద్యమాల గడ్డ మంచి చేసిన వారిని గుర్తించకుంటారని చెడు చేస్తే తాట తీస్తారని ఆయన తెలిపారు. విజయనగరం జిల్లాలోనే విజయం ఉందని ఇక్కడ నుంచి ఏ పని చేసినా విజయమే అని అన్నారు. ఉత్తరాంధ్రలో పైడితల్లి అమ్మవారు ఉన్నారని అల్లూరి సీతారామరాజు నడిచిన నేల ఈ ప్రాంతం అని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ 420 అని ఆయన పై 420 కేసులు 28 ఉన్నాయని ఆయనక్కా ఉన్న సలహాదారులు 840 సజ్జల రామకృష్ణరెడ్డి అని పనికిమాలిన వారని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ 3 స్థానాల్లో గెలిచిందని అప్పడు సజ్జల వీళ్లుఅసలు మా ఓటర్లే కాదని చెప్పడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. అనంతరం రాజాంలో యువనేతకు విన్నపాలు అందజేశారు. అనంతరం చీపురుపల్లి శంఖారావం సభలో ఇన్‌చార్జీ కిమిడి నాగార్జున మాట్లాడుతూ చీపురుపల్లి నియోజవర్గ కార్యకర్తలు ఎండనకా, వాననకా కష్టపడి పనిచేస్తూ పార్టీ జెండాను నిలబెడుతూ వస్తూన్నారని చెప్పారు. జనసేన సమన్వయకర్త శ్రీనివాసరావు మాట్లాడుతూ టీడీపీ జనసేన పొత్తులో వైసీపీ వారి గుండెల్లో రైళ్ల పరుగెడుతున్నాయని కూటమిని గెలిపించుకోవాల్సిన బాధ్యత యువత,మహిళలు, తోపాటు అన్ని వర్గాల ప్రజల పై ఉందని చెప్పారు. చీపురుపల్లి శంఖారావం సభలో టీడీపీ జాతీయ కార్యదర్శి నారాలోకేష్ మాట్లాడుతూ ఆనాడు తిరుపతి ఉప ఎన్నికలలో వైసీపీ గెలిచిందంటే దానికి కారణం వాళ్ల ఎక్కించిన దొంగోట్లు నాడేఅధికారులకు చెప్పా తప్పు చేస్తున్నారని అన్నారు. అనంతరం ఎచ్చెర్ల సభలో పాల్గొన్నారు, అక్కడ కళావెంకట్రావు మాట్లాడూ యువగళంలో సునామీ సృష్టించిందని నాయకుడు యువనేత లోకేష్ శంఖారావం ద్వారా మన ముందుకు వచ్చారని తెలియజేశారు. జనసేన ఇన్చార్జి విష్వక్సేన్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలల్లో టీడీపీ జనసేన పొత్తులో ప్రజల ముందుకు వెళ్లుతున్నామని తెలిపారు. అనంతరం నారా లోకేష్‌మాట్లాడి తరువాత అక్కడ వారి వద్ద నుండి వినతిపత్రాలు స్వీకరించారు.

## విశాఖ పాస్‌పోర్ట్ కార్యాలయం..

విశాఖపట్నం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

విశాఖలోని ప్రాంతీయ పాస్‌పోర్టు కార్యాలయం సేవలు ఇక పరిమితం కానున్నాయి. ఇకపై కేవలం 5జిల్లాల పరిధిలోనే ఈసేవలందనున్నాయి. విజయవాడలో తాజాగా మరో ఆర్పీవో కార్యాలయం ప్రారంభం కావడంతో ఏపీలో 8జిల్లాల పరిధిలోనే సేవలన్నీ అక్కడే అందనున్నాయి. ఈ మేరకు కేంద్రంలోని విదేశాంగ శాఖ నిర్ణయం తీసికోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా సేవలు విభజితమ య్యాయి. వాస్తవానికి ఉమ్మడి ఏపీలో తొలుత హైదరాబాద్‌లో అన్ని రకాల పాస్‌పోర్టు కార్యాలయం ప్రారంభిమయ్యాకి ఐఆర్‌ఎస్ అధికారుల్ని ఆర్పీవోగా వేసేవారు. టీసీఎస్ ఆధ్వర్యంలో పాస్‌పోర్టు సేవా కేంద్రాలు (పీఎస్కేలు) ప్రారంభమయ్యాక సేవలు మరింత సులభతరమయ్యాయి ఆఫ్‌లైన్ నుంచి ఆన్‌లైన్ కు సేవలు మారడం పోస్టాఫీసుల్లోనూ సేవలు లభించడంతో గ్రామీణ ప్రాంతాలకూ ఈసేవలు చేరువయ్యాయి. ఏపీలోని 13జిల్లాలు 26జిల్లాలుగా విభజితమైన సేవల్లో వేగం పెరిగింది.

### లోపాలుంటే విశాఖ రావాల్సిందే....

హైదరాబాద్ నుంచి ఏపీ విభజన అయ్యాక రాష్ట్రంలోని 13జిల్లాల వాసులూ విశాఖ వచ్చేశారు. ముఖ్యంగా ఆన్‌లైన్ సేవలు సులభతరమైనా సేవల్లో ఏవైనా లోపాలుంటే కచ్చితంగా విశాఖలో ఆర్పీవో కార్యాలయానికి రావాల్సిందే దీంతో రాష్ట్రంలో ఏమూలన ఉండే వ్యక్తులైనా ఇక్కడకు వచ్చేందుకు ఇబ్బందులు పడేవారు వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని విజయవాడలో గతంలో పీఎస్కే ప్రారంభించారు. ఇప్పుడు ఆర్పీవో కార్యాలయాన్ని కూడా ప్రారంభించారు. ఉమ్మడి ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు ఉభయ గోదావరి జిల్లాలకు విశాఖ కార్యాలయ పరిధిలో సేవలందేలా ఏపీలోని రాయలసీమ పల్నాడు, కోస్తాంధ్ర సేవల్ని ఇకనుంచీ విజయవాడ కేంద్రానికి అప్పగించేశారు. ఇప్పుడు 8జిల్లాల పరిధిలోనూ పాస్‌పోర్టు ప్రింటింగ్ ను విజయవాడ కేంద్రానికి అప్పగించేశారు. అదే విధంగా గతంలో కేవలం విశాఖ కార్యాలయంలోనే పాస్‌పోర్టు ప్రింట్ అయ్యేవి , కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పాస్‌పోర్టు సేవల్నీ విభజించారు విశాఖ పరిధిలో నిత్యం కనీసం 1300మంది పాస్‌పోర్టు కార్యాకలాపాలకు వస్తుంటారు. సేవల్లో లోపాల్ని సరిదిద్దుకునేందుకు మరికొంత మంది వస్తుంటారు ఈ నేపథ్యంలో విజయవాడలో ఆర్పీవో ప్రారంభం కావడంతో ఇకపై విశాఖలోని కార్యాలయంకేవలం శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ తూర్పు గోదావరి పశ్చిమ గోదావరి జిల్లా లపరిధికే పరిమితమైందని సిబ్బంది తెలిపారు. సేవలు మాత్రం యాధాతథమేనన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతో భావితరాలకు ఆరోగ్యం : జిల్లా డీపీఎం సిహెచ్ లచ్చన్న

కశింకోట,ఫిబ్రవరి 15, ప్రభాతవార్త



ప్రకృతి వ్యవసాయంతో భావితరాలకు ఆరోగ్యం అందివ్వాలని జిల్లా డీపీఎం సిహెచ్ లచ్చన్న అన్నారు. గురువారం మండలంలోని రామన్న పాలెం యూనిట్ బ్లూ విలేజ్ విసన్న పేట గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన ర్యాలి నిర్వహించారు. ముఖ్యఅతిదిగా పాల్గొన్న డీపీఎం లచ్చన్న మాట్లాడుతూ రైతులు రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలని కోరారు.సేంద్రియ పద్ధతుల్లో పంటలను సాగు చేయాలని అన్నారు. గ్రామంలోని ప్రకృతి వ్యవసాయ క్షేత్రంలో వ్యవసాయంలో ఐదు అంచెల పద్దతి,కషాయాల గురించి కూరగాయల సాగు,అంతర పంటలు,మిశ్రమ పంటల ఉపయోగాలు,రెయిన్‌వాటర్ హార్వెస్టింగ్ ట్యాంక్,మెడిసినల్ ప్లాంట్స్,కలుపు నివారణ పద్దతులు,మల్చింగ్ మొదలగు నేలను కాపాడే పూర్వపు పద్దతులను రైతులు,సందర్శకులకు ఆయన వివరించారు.గ్రామాల్లో సేంద్రియ ఎరువులు,ఘన,ద్రవ జీవామృతాలు,కషాయాల తయారీపై రైతులకు అవగాహన కల్పిస్తున్నాం.పంట వేసే ముందు రైతులే విత్తనశుద్ధి చేసుకునేల చైతన్యం కలిగించాం.ఈ ఏదాది ఉన్నతాధికారులు నిర్దేశించిన మేరకు లక్ష్యాలను చేరుకునేలా క్షేత్రస్థాయిలో పనులు చేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉరిటి మాణిక్యమ్మ,ఎన్.ఎఫ్.ఏ చిన్న,యూనిట్ ఇన్చార్జ్లు,ఐసిఆర్పిలు రైతులు లేబ్ ఫార్మర్స్, వి.ఓ.ఏ.లు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త ఫండ్ ఆఫర్ (ఎన్ఎఫ్ఓ) ను ప్రారంభించిన యూనియన్ మ్యూచువల్ ఫండ్

విశాఖపట్నం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

యూనియన్ మ్యూచవల్ ఫండ్‌కు ఇన్వెస్ట్ మెంట్ మేనేజర్ యూనియన్ ఆసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ వ్యాపార చక్రాల ఆధారిత పెట్టుబడి థీమ్‌ను అనుసరించి ఓపెన్ ఎండ్ ఈక్విటీ స్కీమ్ యూనియన్ బిజినెస్ సైకిల్ ఫండ్‌ను ప్రనారంబించినట్లు ప్రకటించింది ఈ పథకం ఎన్ఎఫ్ఓ 2024 ఫిబ్రవరి 13న ప్రారంభమవుతుంది.27తో ముగుస్తుంది.యూనియన్ ఏఎంసీలో ఈక్విటీకి కో-హెడ్స్ సంజయ్ బెంబాల్కర్ హార్దిక్ బోరా అనే ఇద్దరు సహ ఫండ్ మేనేజర్లు ఈ పథకాన్ని నిర్వహిస్తారు.ఆర్ధిక వ్యావస్థలో వ్యాపార చక్రం దశ ఆధారంగా ప్రముఖ రంగాలు,వెనుకబడిన రంగాల మధ్య క్రియాశీల దూకుడు కేటాయింపులను ఈ పథకం లక్ష్యంగా పెట్టుకుంది మార్కెట్ చక్రాలు తరచుగా స్థాల ఆర్థిక చక్రం,సెక్టోరల్ సైకిల్ కార్పొరేట్ సైకిల్,లిక్విడిటీ సైకిల్,మార్కెట్ సెంటిమెంట సైకిల్ వంటి అనేక పరస్పర చక్రల ఫలితంగా ఉంటాయి.ఈ చక్రీయత,వివిధ స్థాయిల తరచుదనం,వ్యాప్తితో ఉన్నప్పటికి పెట్టుబడి అవకాశాలకు దారితీసే రంగాలలో మెరుగైన పనితీరుకు లేదా పని తీరు తక్కువగా ఉండేందుకు దారి తీస్తాయని యూనియన్ ఏఎంసి చీఫ్ ఇన్విస్ట్‌మెంట్ ఆఫీసర్ హర్సద్ పట్వర్ధన్ తెలిపారు.

## ఆసమ్ న్యూ కార్ డెలివురీ సొల్యూషన్ ప్రారంభించిన టీకేఎం

విశాఖపట్నం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

కస్టమర్ ఫస్ట్ ఆప్రోచ్ పట్ల తమ నిబద్ధతకు అనుగుణంగా, విలువ ఆధారిత సేవల ద్వారా అద్భుతమైన కొనుగోలు అనుభవాన్ని కిర్లోస్కర్ మోటర్ ప్రైవేట్ లిమిటెడ్ ఈరోజు తమ ఆసమ్ న్యూ కార్ డెలివరి సోల్యూషన్ ను ప్రవేశపెట్టినట్ల ప్రకటించింది. టికెఎం అధీకృత డీలర్‌లు వారి విక్రయ ప్రక్రియలో భాగంగా దీనిని అమలు చేయబోతున్నారు. డీలర్ సిబ్బంది కొత్త కార్లను డెలివరీ చేసే ప్రదేశానికి డ్రైవింగ్ చేయడాన్ని తొలగించడం ద్వారా డెలివరీ టచ్‌పాయింట్‌ల వరకు వాహన లాజిస్టిక్ సేవలను విస్తరించడం కొత్త కార్యక్రమం లక్ష్యం టొయోటా డీలర్ల క్రొత్త వాహనాలను డీలర్ స్టాక్‌యార్డ్‌ల నుండి తమ విక్రయ కేంద్రాలకు ఫ్లాట్-బెడ్ ట్రక్కులో రవాణా చేయడానికి వీలు కల్పిస్తుంది. లాస్ట్ మైల్ లాజిస్టిక్స్ సవాళ్లను ఎదుర్కొంటున్న గ్రామీణ ,సమీ అర్బన్ ప్రదేశాలలో కూడా కొత్త వాహనాలను రోడ్డుపై నడపకుండానే డీలర్‌షిప్ ల తుది డెలివరీ అవుట్‌లెట్‌లకు కొత్త వాహనాలు చేరేలా ఇది నిర్ధారిస్తుంది.26రాష్ట్రాల నుంచి 130డీలర్‌షిప్‌లతో కస్టమర్ లు టయోటా డీలర్‌షిప్‌లలో ఈ విశ్వసనీయమైన ,సంతోషకరమైన కార్ కొనుగోలు అనుభవాన్ని పొందుతారు.ఈ విసయాన్ని సేల్స్ సర్వీస్ యూజ్డ్‌కార్ బిజినెస్ ఉపాధ్యక్షులు శబరి మనోహర్ అన్నారు.

# నారా లోకేష్ శంఖారావం సభలతో జగన్‌రెడ్డి గుండెల్లో రైళ్ళు....

## సభను విజయవంతం చేయాలి టీడీపీ ఇంచార్జి పీలా గోవిందసత్యనారాయణ, బుద్ధ నాగజగదీష్

అనకాపల్లి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త



స్థానిక టీడీపీ పార్టీ కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి పీలా గోవింద సత్యనారయణ అధ్యక్షతన జరిగిన పట్టణ తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్య అతిధులుగా బుద్ధ నాగ జగదీష్, టీడీపీ యువ నాయకులు దాడి రత్నాకర్ పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ బూత్ యూనిట్ క్లస్టర్ ఇంచార్జిలు, కుటుంబ సాధికార సారధులు కెఎస్ఎస్ లు వార్డు కమిటీ సభ్యులు, టీడీపీ సూపర్ సిక్స్ పధకాలను ప్రజలకు చేరవేయడంలో బూత్ యూనిట్ క్లస్టర్ ఇంచార్జిలు, లే ముఖ్య భూమిక పోషించాలి అని అనకాపల్లి పట్టణంలో జరిగే నారా లోకేష్ శంఖారావం సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ఉత్సాహంగా రాంకీ ఫౌండేషన్ ఉమ్మడి విశాఖ జిల్లాల జర్నలిస్టుల క్రికెట్ టోర్నమెంట్ పోటీలు



అగనంపూడి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

పరవాడ జర్నలిస్ట్ స్పోర్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాంకీ ఫౌండేషన్ సౌజన్యంతో విశాఖ ఫార్మా సిటీ క్రీడామైదానంలో రెండు రోజులపాటు నిర్వహించి తలపెట్టిన రాంకీ ఫౌండేషన్ జర్నలిస్టుల క్రికెట్ టోర్నమెంట్ గురువారం ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి విశాఖ ఫారా ్మసిటీ ఎండి డాక్టర పిపి లార్డ్ కృష్ణ ముఖ్య అతిధిగా పాల్గొని పోటీలు ప్రారంభించారు. ఈకార్యక్రమానికి ముందు పోటీల్లో పాల్గొనే క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం పోటీలను ఉద్దేశించ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదులుగా ఉంటూ నిత్యం సమస్యలపై పోరాటం చేసే జర్నలిస్టులు తమ ఆరోగ్య పరిరక్షణకు ఏదో ఒక క్రీడలను ఆడాలని పేర్కొన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి రామ్ కీ ఫౌండేషన్ కట్టుబడి ఉందన్నారు.ప్రతి సంవత్సరం జర్నలిస్టుల ఆరోగ్య పరిరక్షణ లో భాగంగా క్రికెట్ పోటీలను పరవాడ జర్నలిస్ట్ స్పోర్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తామన్నారు. గత ఏడాది సీనియర్ పాత్రికేయుడు కీర్తిశేషులు రొంగలి కారు నాయుడు పేరుతో ఉమ్మడి విశాఖ జిల్లా ల జర్నలిస్టులకు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించి విజయవ ంతం చేసింది. జర్నలిస్టులు క్రికెట్ టీములు క్రీడా స్ఫూర్తి తో క్రికెట్ ఆడాలని సూచించారు. అనంతరం ఎండి పి పి లాల్ కృష్ణ పోటీలను ప్రార ంభించారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులతో కొద్ది సేపు క్రికెట్ ఆడారు. కాగా మొదటి రోజు జరిగిన క్రీడా పోటీల్లో జిజేఎస్ గాజువాక ఏ టీము, విశాఖ వెబ్ టైగర్స్ విశాఖ వెబ్ వారియర్స్ విజయం సాధించారు. గాజువాక టీముకు చెందిన నరేష్, విశాఖ వెబ్ టైగర్స్కి చెందిన రాజేశ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులు దకి ్కంచుకున్నారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలిచిన క్రీడాకారులకు విశాఖ ఫార్మా సిటీ డీజీఎం గిరిదర్ భక్షి. రాంకీ ఫౌండేషన్ డిప్యూటీ హెడ్ డాక్టర్ శ్రీకాంత్ మెమెంటోలు అంద జేశారు. ఈకార్యక్రమంలో విశాఖ పారా ్మసిటీ లైజనింగ్ ఏజీఎం రాఘవరెడ్డి, రాంకీ ఫౌండేషన్ ప్రతి నిధులు రాజేశ్వరి, శ్రీనివాసరెడ్డి ఉమ్మడి విశాఖ జిల్లా కు చెందిన క్రీడాకారులు పరవాడ జర్నలిస్టు స్పోర్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు తదిదతరులు పాల్గొన్నారు

## రానున్న సార్వత్రిక ఎన్నికలు సందర్భంగా సెక్టార్ ఇంఛార్జి పోలీస్ అధికారులకు

# విధులు, నియమావళి అవగాహన పరీక్ష నిర్వహణ

## జిల్లా ఎస్పీ కె వి మురళీకృష్ణ

అనకాపల్లి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త



రానున్న సార్వత్రిక ఎన్నిక సందర ్భంగా అనకాపల్లి జిల్లాలో 158సెక్టర్లు గా విభజించి పోలీస్ అధికారులను కేటాయించారు. ఈ సెక్టర్ లలో సంబంధిత అధికారులు ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు సెక్టార్ పరిధిలోని గ్రామాల్లో పటి ష్ట చర్యలు చేపట్టేందుకు జిల్లా ఎస్పీ కె వి మురళీకృష్ణ ఆధ్వర్యంలో దఫదఫాలుగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి సెక్టార్ అధికారుల విధులు, బాధ్యతలు, తెలియజేయడం జరిగింది. దీనికి సంబంధించి సెక్టర్ పోలీస్ ఆఫీసర్లు ఎంతవరకు అవగాహన పెంపొందించుకున్నారనే విషయమై ఈ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు అనకాపల్లి జిల్లాలో హెడ్ కానిస్టేబుల్ ,ఎసైలు ఈ రాత పరీక్షలో పాల్గొన్నారు. ఈసందర ్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ముందస్తుగా సెక్టార్ పోలీస్ అదికారులకు తమ పరిధిలోని గ్రామాల్లో వారు తీసికోవాల్సి న చర్యలపై అవగాహన కలిగి ఉండడం ద్వారా ఎన్నికలు సజావుగా జరిగేందుకు దోహదడుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ బి విజయబాస్కర్,ఇన్స్పెక్టర్లు చంద్రశేఖర్, అప్పలనాయుడు, కుమారస్వామి, ఎసైలు నాగకార్తీక్, సావిత్రి,దివ్య,జిల్లాలోని సెక్టర్ ఇంచార్జి అధికారులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన



ఆరిలోవ, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

గీతం హాస్పటల్స్, ఎస్ఎన్ సేవా ట్రస్ట్ ద్వారా గీతం అధినేత భరత్ సౌజన్యంతో గురువారం స్థానిక 12వ వార్డు టీజేపీ పాయింట్ వద్ద ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు హాజరై వైద్యశిబిరా రాన్ని ప్రారంభించారు. గీతం హాస్పటల్స్ వైద్యనిపుణులచే ఉచితంగా టెస్టులు చేసి లక్ష రూపాయలు వరకు అన్ని వైద్య పరీక్షలు మరియు ఆపరేషన్లు కూడా ఉచితంగా చేస్తారని ఆయన తెలిపారు.ఈ వైద్యశిబిరంలో సుమారు 900 మందికి టెస్టులు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బుదుమూరి గోవింద్, ఒమ్మి సన్యాసిరావు, ఏడువాక సన్యాసిరావు, ఒమ్మి అప్పలరాజు, గాడి సత్యం, ఒమ్మి పోలరావు, బాదరు బాలరాజు, ముగడ రాజారావు తదితర ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్యశిబిరం...

జ్ఞానాపురం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త




ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. రెండు రోజులపాటు ఎస్ఎస్‌బి ఇండియా సురక్ష (ఎస్ఐఐబి) సంస్థ నిర్వహించిన వైద్య శిబిరంలో వందలాది మంది పాల్గొని వారి ఆరోగ్య పరిస్థితిని పరీక్షించుకున్నారు. ఈ శిబిరాన్ని కనకమహాలక్ష్మీ అమ్మవారి దేవాలయ మాజీ చైర్మన్ కొల్లి సింహాచలం ప్రారంభించారు. ఈ శిబిరాన్ని విజిబిలి సిఎస్ఆర్ మేనేజర్ (శ్రీలక్ష్మీ, వేదాంత గ్రూప్స్ కార్గో బెర్త్ ప్రైవేట్ లిమిటెడ్ (వి జిసిబి),ఎస్ఎస్‌బి ఇండియా సురక్ష సంస్థలు సంయుక్తంగా నిర్వహించినట్లు సురక్ష ప్రాజెక్టు మేనేజర్ వై.ఆశోకకుమార్ తెలిపారు. ఈ మెడికల్ క్యాంపులో సూపర్ స్పెషలిస్ట్ వైద్యులు, జనరల్ ఫిజీ షియన్,ఆర్తోపెడిక్,పల్మనాలజిస్ట్, డెర్మటాలజిస్టులతో లపాటు ఇతర వైద్య నిపుణులు పాల్గొని రోగులకు సేవలు అందించారు. రోగులకు ఉచితంగా మందులను అందించినట్టు అశోకకుమార్ తెలిపారు. అలాగే అనేక మందికి బిపి. షుగర్, టిబి వంటి రక్త పరీక్షలతో పాటు ఇసిజి నిర్వహించినట్లు ఆయన తెలిపారు.

# ప్రారంభ ధరలలో అందుబాటులోకి వచ్చిన రెడ్‌మి ఏ 3 ప్రీమియం ప్యాకేజీ

విశాఖపట్నం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

గ్లోబల్ టెక్నాలజీ బ్రాండ్ షావోమి ఏ సిరీస్‌లో తన తాజా స్మార్ట్‌ఫోన్ రెడ్‌మి ఏ 3 ఇప్పుడు భారతదేశంలో విడుదలైంది. రూ.6,999 ప్రారంభధరలో వచ్చిన రెడ్‌మీ ఏ 3 శక్తివంతమైన పని తీరుతో డిజైన్ ఔన్నత్యాన్ని మిళితం చేస్తూ వినియోగదారులకు ప్రీమియమ్ స్మార్ట్‌ఫోన్ అనుభవాన్ని అందిస్తోంది. గ్లాస్ ఫినిషింగ్, విలాసవంతమైన లెదర్ టెక్స్చర్ మెటీరియల్ అనే రెండు ముగింపులైన ఎంపికలున్నాయి.90హెర్జ్ డిస్ప్లే రెడ్‌మి ఏ 3 ఒక పెద్ద 17.04సెంమీ ఎల్‌సీడీ డాట్ డ్రాప్ డిస్ప్లే 1650బయ720రిజల్యూషన్ ని కలిగి ఉంది.కార్నింగ్ గొరిల్లా గ్లాస్ 3రక్షణను కలిగిఉంది. ఇందులో డ్యుఐ డిమ్మెన్సిటీ టెక్నాలజీ ని ఉంచగా ఎటువంటి వెలుగు పరిస్థితులలో అయినా సౌకర్యవంతమైన వీక్షణ,8 ఎంపీ ఏఐ డ్యూయల్ కెమెరాసెటప్‌ను కలిగివుంది. అద్భుతమైన 1080పిక్సెల్ రిజల్యూషన్‌తో పాటు టైమ్ లాప్స్ ఫీచర్‌తో వీడియో రికార్డింగ్ లో కూడా చేసుకోవచ్చు ఆలివ్‌గ్రీన్,లేక్ బ్లూ,మిడ్‌నైట్ బ్లాక్ వర్ణాలలో అమెజాన్,ఎంఐ.షాప్‌కార్ట్,ఎంఐ హోమ్స్ ఇతర షావోమి రిటైల్ భాగస్వాముల లభిస్తుంది.

# మృతిని కుటుంబ సభ్యులకు వైఎస్ఆర్ బీమా అందజేసిన ఎంపీ ఎంవివి



విశాఖపట్నం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

విశాఖ తూర్పు నియోజకవర్గం స్థానిక జీవీఎంసీ 19వ వార్డు పాత జాలరి పేట ప్రాంతానికి చెందిన వాడమొదలు కాసులు జీవీల అనాయ రోగ్యం కారణంగా మృతి చెందారు.ఈ సంద ర్భంగా గురువారం విశాఖ ఎంపీ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ చొరవతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వై ఎస్ ఆర్ బీమా 10వేల ఆర్థిక సహాయాన్ని మృతుడు భార్య వాడమొదలు దుర్గకు మృతుని ఇంటికి వెళ్లి అందజేశారు.ఈకార్యక్రమంలో 19వ వార్డు వైఎస్సీ ఇంచార్జి సూరద వెంకటలక్ష్మీదాస్ వార్డు వైఎస్సీ అధ్యక్షుడు వాడమొదలు గణేష్ వార్డు మహిళా అధ్యక్షురాలు బెహరా వసంత, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# హెచ్‌పిసిఎల్ సంస్థలో చోరీ... 9మంది నిందితుల అరెస్టు

## 90శాతం చోరీ సొత్తు రికవరీ చేసిన మల్కాపురం పోలీసులు -మరింత లోతుగా దర్యాప్తు డిసిపి మొకా సత్తిబాబు

గాజువాక ఫిబ్రవరి15,ప్రభాతవార్త

హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ (విశాఖ రిఫైనరీ)లో సుమారు రూ.కోటి విలువైన ఎక్సేంజర్ ట్యూబ్ స్క్రేప్‌ను చోరీ చేసిన 9మంది నిందుతులను మల్కాపురం పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.గురువారం మ ల్కాపురం పోలీస్టేషన్ లో ఏర్పాటు చేసిన మిడియా సమావేశంలో జోన్-2 డిసిపి మొకా సత్తిబాబు తెలిపిన వివరాలు....జనవరి 29వ తేదీన హెచ్‌పిసియల్ యార్డ్‌లో ఉన్న రూ.కోటి విలువైన ఎక్సేంజర్ ట్యూబ్ స్క్రేప్‌ను సంస్థలో పనిచేస్తున్న సిఐఎస్ఎఫ్ కానిస్టేబుల్ పిల్లి ప్రశాంత్ సహకారంతో స్క్రేప్ కొట్టు యజమాని పిల్లి శివకుమార్ దొంగతనంగా ఒక వ్యాన్ ద్వారా బయటకు తరలించారు. అక్కడనుంచి నకిలీ డాక్యుమెంట్సు ద్వారా హైదారాబాద్ కు చెందిన గామా ద్వారా ముంబాయిలో ఉన్న గులాం రసూల్ కి రూ. 83లక్షలకు అమ్మెసారు.ఈ ఘటనపై హెచ్‌పిసియల్ సంస్థ అధికారి ధీర్ వీర్ విక్రమ్ సింగ్ చేసిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టామని ఈ ఘటనలో సంబంధం ఉన్న 9మంది నిందుతులు సిఐఎస్ఎఫ్ కానిస్టేబుల్ పిల్లి ప్రశాంత్, తుక్కువ్యాపారి పిల్లి శివకుమార్,రత్నాల లోకేష్, దింగి వాయునందన్‌రెడ్డి, యలమంచిలి పెంటారావు, క్రేన్ అపరేటర్ యశ్వంత్ కుమార్,లారీ డ్రైవర్ జితేందర్ పర్మద్ లను, ఫేక్ డాక్యుమెంట్స్ చేసిన కపిలే శ్యామ్ చెత్రి ఆగర్వాల్, శ్రీ జ్యూవెలర్స్ షాపు యజమాని బండారు రాజ్‌కుమార్ అరెస్టు చేసినట్లు తెలిపారు.ోరీ సొత్తును 90శాతం రూ.77లక్షల 13వేలును రికవరీ చేసామని,ఇందులో రూ.55లక్షలను శ్రీ జ్యూవెలర్స్ షాపు యజమాని బండారు రాజ్‌కుమార్, పూర్ణమార్కెట్‌కు చెందిన చిట్టిబోయిన రాముల ద్వారా బదిలీ చేయడం అయిందని, మిగిలిన రూ.20లక్షలు బ్యాంక్ ద్వారా, క్యాష్ ద్వారా ఆగర్వాల్ నుంచి తీసుకొవడం జరిగిందని తెలిపారు.ఇప్పటివరకు రికవరీ సొమ్ముతో పాటు ఒక లారీ,ఒక క్రేన్‌ను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. మరింత లోతుగా దర్యాప్తు చేపడుతున్నామని,ఈ కేసుకు సంబంధించినవారు ఎంతటివారినైన ఉపేక్షించేదిలేదని డిసిపి మొకా సత్తిబాబు తెలిపారు. ఈ మీడియా సమావేశంలో హార్బర్ ఎసీపీ మోజేస్‌పాల్,మల్కాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ సన్యాసినాయుడు,ఎస్సై దేవుడమ్మ,సిబ్బంది శ్రీహరి,సతీష్,అన్నాజీ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రీయ వయోశ్రీయోజన వృద్దులకు ఉద్దేశించిన పథకం

## బిపిఎల్ పరిధిలోకి వచ్చే వృద్ధుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పథకం రూపొందించాము

## కేంద్ర మంత్రి పర్షోత్తమ్ రూపాల కామెంట్స్



విశాఖపట్నం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

రాష్ట్రీయ వయోశ్రీయోజన వృద్దులకు ఉద్దేశించిన పథకం...అని బిపిఎల్ పరిధిలోకి వ చ్చే వృద్ధుల ఆరోగ్యాన్ని దృష్టిలో వుంచుకుని ప ధకం రూపొందించాము అని కేంద్ర మంత్రి ప ర్షోత్తమ్ రూపాల అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారన్నారు. వృద్ధులకు వున్న అవసరాలు తీర్చాల్సిన అవసరం వుందన్నారు.అభివృద్ధి ఫలాలను ప్రతి ఒక్కరికీ చేరాలన్నదే మా లక్ష్యం అని తెలిపారు సం వేదన్ శీల సర్కార్ సెన్సిటివ్ వర్గాలకు మేలు చేసే సర్కార్ మాది.ఎద్దలకు గౌర వించుకోవడం మన సంప్రదాయం పిల్లలను పెద్దలు ఒకటే వారిపట్ల శ్రద్ధ చూపడం ఎంతో అవసరం రాష్ట్రాల మద్యఎలం టి బేధభావం లేకుండా సంక్షేమ పథకాలు అందిస్తున్నారు.అందుకు అందరూ మోడీ మద్దతు ఇవ్వాలి డైరెక్ట బెనిఫిట్ ట్రాన్స్ ఫర్ కింద 30లక్షల కోట్లు నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో వేశాము అని తెలిపారు.

# వంశీకృష్ణ యాదవ్‌పై తప్పుడు ప్రచారాలు చేయద్దు

## హెచ్చరించిన రాజుగౌడ్ యాత

విశాఖపట్నం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

నిరంతరం బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలుస్తున్న జనసేన నాయకులు వంశీకృష్ణ యాదవ్ పై తప్పుడు ప్రచారాలు చేయద్దు అని,ఉత్తరాంధ్ర రాష్ట్రీయ సమితి వ్యవస్థపక అధ్యక్షుడు రాజు గౌడ్ యాత ఒక ప్రకటనలో హెచ్చరించారు. నిరుపేదలకు అండగా నిరంతరం ప్రజల మద్య ఉంటూ బడుగు బలహీన వర్గాల సంక్షేమానిఇ నిరంతరం శ్రమిస్తున్న ఏకైక వ్యక్తి వంశీ అని, అనేక సంవత్సరాలుగా విశాఖ నగర అభివృద్ధికి కృషిచేస్తున్న వ్యక్తి వంశీ అని అటువంటి మంచి వ్యక్తి మీద నిందారోపణలు చేస్తే సహించేది లేదని తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో విశాఖపట్నానికి చెందిన బడుగు బలహీన వర్గాలకు చెందిన యువత, పేదలు, మహిళలు వృద్ధులు అందరూ వంశీకృష్ణ యాదవ్ నేతృత్వంలో జనసేన టిడిప కూటమికి పూర్తిగా మద్దతునివ్వడానికి సిద్ధంగా ఉన్నారని, వందశాతం ఆ కూటమిని గెలిపించుకుంటామని ప్రకటనలో రాజు గౌడ్ తెలిపారు.

# విద్యార్థులు అత్యున్నత లక్ష్యానికి చేరుకోవడానికి కృషి చేయాలి

జగదాంబ, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త



విద్యార్థులు అత్యున్నతమైన లక్ష్యానికి చేరు కోవడానికి కృషి చేయాలని ఆంధ్రా యూనివర్శిటి వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ పివిజిడి ప్రసాదరెడ్డి పేరొ ్కన్నారు.గురువారం ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అనైడెడ్ సూకల్స్ మేనేజ్మెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం స్టూడెంట్ ఎన్రిచ్మెంట్ ప్రోగ్రాంను ఆంధ్రవిశ్వకళాపరిథ్ కాన్వొ కేషన్ హాల్లో 2024 పదోతరగతి పరీక్షలకు హాజరౌతున్న విద్యార్థులకోసం ఏర్పాట చేసిన సదస్సులో టెన్త్ పరీక్ష రాసే విధానంపై అపోహలు తొలగించి భయాన్ని విడనాడేటట్టుగా అవగాహన కల్పిచే శగా ప్రైవేట్ పాఠశాలలకుచెందిన 3000 మంది విద్యార్థులందరికి ఉపయోగపడే అవగాహ సద స్సు నిర్వహించారు. ప్రతి విద్యార్థి చక్కని లక్ష్యంతో ముందుకు వెళ్లాలన్నారు.విద్యార్థి దశ ఎంతో విలు వైనదని, ఎంతో ప్రాముఖ్యత తెలిపి విద్యార్థలందరూ భావిభారత పౌరులుగా, పారిశ్రామికవేత్తలుగా ఎదగాలన్నారు. గత 13 సంవత్సరాలుగా ద్యార్థులకోసం చేపడుతున్న సెప్ కార్యక్రమాలను ప్రశంసించారు. విశాఖ జిల్లా విద్యాశాఖాధికారి ఎల్.చంద్రకళ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతశిఖరాలను అది ఎంతో కృషిచేసి చదువుతున్న సంస్థకు, తల్లిదండ్రులకు మంచి పే రుతేవాలన్నారు.విశాఖ జిల్లా 60 ప్రైవేట పాఠశాలలకు చెందిన మూడు వేల మంది విద్యార్థుల ు,ఉపాధ్యాయులు పాల్గొన్నారే. ంస్థ అధ్యక్షులు డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు సారథ్యంవహించగా, ప్రధానకార్యదర్శి ఎంవివి సత్యనారా యణ, ోశాధికారి ఎంవిరావు, వివిధ పాఠశాలల కర స్పాండెంట్‌సలు పాల్గొన్నారు.ప్రముఖ ఆధ్యా త్మి కవేత్త ఎంవిరాజశేఖ్ స్వాగత వచనాలతో ప్రారంభమైన ఈ సభ యు.సురేష్‌కుమార్‌వందన సమర్పణతో ముగిసింది..

# అన్ని వర్గాల సంక్షేమమే సింహాద్రి ఎన్టీపీసీ లక్ష్యం

## సింహాద్రి ఎన్టీపీసీ ప్రాజెక్ట్ హెడ్ సంజయ్ కుమార్ సిన్హా

అగనంపూడి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త




సింహాద్రి ఎన్టీపీసీ సమీప గ్రామాల లో ఉంటున్న అన్ని వర్గాల సంక్షేమమే తమ లక్ష ్యంగా పనిచేస్తున్నామని సింహాద్రి ఎన్టీపీసీ ప్రాజెక్టు హెడ్ సంజయ్‌కుమార్ సిన్హా అన్నారు. గురువారం సింహాద్రి ఎన్టీపీసీ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై పరవాడలో ఒక ప్రైవేటు హోటల్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సింహాద్రి ప్రాజెక్టు హెడ్ సంజయ్‌కుమార్ సిన్హా మా ట్లాడుతూ తమ ప్రాజెక్టు సిఎస్ఆర్ నిధులతో సమీప గ్రామాల అభివృద్ధికి ఆ యా గ్రామాల సర్పంచులు కార్పొరేటర్లు ఇతర ప్రజాప్రతినిధుల సూచనలు మేరకే అనేక కార్యక్రమాలు చేపట్టామని పూర్తి చేస ్తన్నామని అన్నారు. ప్రధానంగా సమీప గ్రామాల్లో కాలుష్య నివారణకు అనేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. తమ ప్రాజెక్టు ద్వారా యువతకు వివిధ విభాగాల్లో శిక్షణ కా ర్యక్రమాలు నిర్వహించామని మ హిళలకు కూడా ఉపాధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి వారికి అం డగా నిలిచామని మహిళలకు కూడా ఉపాది శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఇటీవల కాలంలో యు వతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రధానంగా పోస్ట్ డిప్లమో ప్లాస్టిక్ టెక్నాలజీలో శిక్షణ ఇచ్చి వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా చర్యలు తీసుకున్నామని అన్నారు.పాఠశాల విద్యార్థులు మె రుగైన ప్రతిభ కన బరుస్తున్న బాలికలకు ప్రత్యేక విద్యా అవకాశాలు కల్పించి వారి ఉన్నతకు కృషి చేసు_న్నామన్నారుఎన్టీపిసి సింహాద్రి ద్వారా అమలు జరుగుతున్న సంక్షేమకార్యక్రమాలు అభివృద్ధి కార్య క్ర మాలపై సమావేశంలో ఎన్టిపిసి ఉన్నతాధికారులు పిఆర్వో అఖిలేష్ త్రిపాటి తదితరులు పాల్గొన్నారు.

# యాక్సిలేటర్ సీజన్‌త్రీ విజేతలుగా మిరానాటాయ్స్, అవిమీ హెర్బల్,పెర్ఫోరా

జగదాంబ, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

అమెజాన్ ఇండియా ఈరోజు మిరానా టాయ్స్,అవిమీ హెర్బల్, పెర్ఫోరాని అమెజాన్ గ్లోబల్‌సెల్లింగ్‌ప్రొపెల్ స్టార్ట్ అప్ యాక్సిలరేటరీ (ప్రొవెల్ యాక్సిలరేటర్)' సీజన్3 విజేతలుగా ప్రకటించింది.విజేలు అమెజాన్ ఉండిగ్రాంట్‌గా డాలర్ 100కే పొందారు. మిరానా టాయ్స్,యాప్ నియంత్రిత ఆగ్మెంటెడ్ రియాలిటీ గేమ్‌ల ద్వారా డిజిటల్ ,ఫిజికల ్పన్ని మిళితం చేస్తుంది, విన్నూత్నమైన స్మార్ట్‌టాయ్‌ల శ్రేణిని అందిస్తుంది. అవిమీ హెర్బల్,85 ఏళ్ళరాధా కృష్ణచౌదరి,రఫ్ నానాజీ చే స్థాపించబడింది.ఇది ఆయుర్వేతంలో పాతుకుపోయినహెయిర్ కేర్ సొల్యూషన్ బ్రాండ్, ఇదిరోజువారీ జుటుటసమస్యలకు రథవంతమైన, శతాబ్దాల నాటి నివారణలను అందిస్తుంది. ఎడబుల య్యాస్ యాక్టివేట్‌క్రెడిట్‌లలో డాలర్ ఒక మిలియన్ (సంచిత) అందుకున్నారు.కార్యక్రమంలో భాగంగా 8వారాల యాక్సిలరేటర్‌ను కలిగి ఉంది.

# రూ.2.50 కోట్లు బిటి రహదారి పనులకు శంకుస్థాపన : రెండు పంచాయతీల మధ్య తీరిన రహదారితో అనుసంధానం



## ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి పంచాయతీ జెడ్డంగి నుండి సింగంపల్లి వరకూ రూ.2.50 కోట్లు వ్యయంతో ఉపాధిహామీ నిధులు ద్వారా గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ పర్యవేక్షణలో చేపట్టే బిటి రహదారి పనులకు గురువారం శంకుస్థాపన కార్యక్రమాన్ని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి ప్రారంబించారు. జెడ్డంగి సర్పంచ్ కొంగర మురళీకృష్ణ అద్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే ధనలక్ష్మి మాట్లాడుతూ గతంలో చిన్నయ్యపాలెం గ్రామానికి వర్షాకాలంలో రావాలంటే నరకాన్ని చూడటం జరిగేదన్నారు. తాను పలుసార్లు వచ్చిన సందర్భాల్లో ప్రజలు



విజ్ఞాపనపై ఈరహదారికి మోక్షం ఇప్పుడు కలుగుతుందన్నారు. మండల వైసిపి కన్వీనరు శింగిరెడ్డి రామకృష్ణ మాట్లాడుతూ చిన్నయ్యపాలెం ఒక్క గ్రామానికి 13 సంక్షేమ పథకాలు ద్వారా 511 మంది లబ్ధిదారులకు రూ.26470,000 లబ్ది చేకూరిందని అన్నారు. గ్రామాల్లో వివిధ గ్రాంట్లు ద్వారా వేసిన సిసిరోడ్లకు వెల్లడించారు.నాడు నేడు పథకంలో చిన్నయ్యపాలెం పాఠశాలలను రూ.16 లక్షలుతో అభివృద్ధి చేయడం జరిగిందని రామకృష్ణ అన్నారు. ఎన్నికలకు ముందు వచ్చి ఆర్భాటాలు చేసేవారు చాలా మంది ఉంటారని వారి మాయమాటలుఎమ్మవద్దని రామకృష్ణ సూచించారు.అనంతరం ఇదే గ్రామంలో పివిటిజిలకు జన్‌మన్ పథకంలో మంజూరైన ఇళ్ళ పనులకు ఎమ్మెల్యే పూజలను చేసి ప్రారంబించారు.ఇంటి నిర్మాణానికి ప్రభుత్వ ఇచ్చే నగదు వివరాలను లబ్ధిదారులకు ఎమ్మెల్యే వివరించారు.చిన్నయ్యపాలెం మీదుగా సింగంపల్లి గ్రామం వరకూ ఎమ్మెల్యే పర్యటించారు.ఆగ్రామంలో తంటికొండ సర్పంచ్ ఆగూరి సుబ్బలక్ష్మి అద్యక్షతన కార్యక్రమం జరిగింది, నూతనంగా మంజూరైన రోడ్డు వివరాలను ఎమ్మెల్యే వివరించారు. అక్కడ జనమన్ పథకంలో మంజూరైన ఇళ్ళ పనులకు ఎమ్మెల్యే పూజలను చేసారు. ఈకార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ,యంపిపి గోము వెంకటలక్ష్మి, జిల్లా వైసిపి కార్యదర్శి దాట్ల వెంకటేష్‌రాజు,మండల వైస్‌యంపిపిజుర్రా రాజేశ్వరి, మండల కోఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, సర్పంచులు కొంగర మురళీకృష్ణ,సవిరాల చంద్రుడు, దాసరి నాగేశ్వరరావు, ఆగూరి సుబ్బలక్ష్మి,మిరియాల గణిలక్ష్మి,ఉపసర్పంచ్ లోతా దుర్గ,యంపిటిసి కానెం అచ్చియ్యమ్మ, వైసిపి నాయకులు నాగులపల్లి కుశరాజు,జుర్రా జాన్‌బాబు,శింగిరెడ్డి రవి,బదిరెడ్డి శ్రీధర్,కనిగిరి దుర్గాప్రసాద్,చింతలపూడి వెంకటరమణ,కనిగిరివీరబాబు,కానెం బాబ్జీ,లవుడు బాబూరావు,చీడెం తమ్మారావు,దొంగర శ్రీనివాస్,కుడుముల రాజబాబు,డిఇ గౌతమి,ఏఇ యాళ్ళ వీరభద్రరావు,హౌసింగ్ డిఇ,యం.వి.నరసింహారావు,ఇన్‌చార్జి ఏఇ వెంకటరాజు,వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీని వాస్, విఆర్వోనానాజీ,వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు, రాజవొమ్మంగి సిఐ సన్యాసినాయుడు ఆద్వర్యంలో అడిషినల్ ఎస్ఐ జాన్‌కుమార్ పర్యవేక్షణలో పోలీసులు విధులను నిర్వహించారు.

# రాజవొమ్మంగి మండలపరిషత్‌లో ఎన్నికల నియమావళిపై శిక్షణ



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

రాబోయే ఎన్నికల్లో గ్రామ స్థాయి,మండలస్థాయి కమిటీలు పాటించాల్సి నియమావళిపై అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలపరిషత్ కార్యాలయంలలో గురువారం శిక్షణా కార్యక్రమం యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు అద్యక్షతన జరిగింది.ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన తరువాత ప్లేక్స్, బ్యానర్లు తొలగింపు చేయాలన్నారు.ఎన్నికల్లో మద్యం,నగదు పంపిణీ నేరమని యంపిడిఓ తెలిపారు. ఎన్నికల ప్రచారానికి ముందు మైక్ వినియోగించడానికి అనుమతులు తప్పనిసరిగా పొందాలన్నారు. ప్రతీ రోజూ ఉదయం 6గంటలు తరువాత నుండి మైక్ ప్రచారం సాగించి రాత్రి 10 గంటలు లోపు నిలుపుదల చేయాలన్నారు.పలు అంశాలను యంపిడిఓ వివరించారు. గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శి,విఆర్వో,మహిళా పోలీసు కమిటీగా ఉంటారన్నారు. మండలస్థాయిలో తహశీల్దారు,యంపిడిఓ,ఎస్ఐలు కమిటీగా కొనసాగుతాయన్నారు. ఎన్నికల నిబంధనలు ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో యంపిడిఓయల్.యాదగిరేశ్వరరావు, విఆర్వోలు,పంచాయతీకార్యదర్శులు,సచివాలయ కార్యదర్శులు,సచివాలయమహిళాపోలీసులు ఎల్గొన్నారు.

# నేడు అంగన్వాడీ పోస్టు భర్తీకి ఇంటర్వ్యూలు : సిడిపిఓ ఎల్.దేవమణి

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలంలో బడదనాంపల్లి అంగన్వాడీ హెల్పరు పోస్టు భర్తీకి 16 తేదీన రంపచోడవరం సబ్‌కలెక్టర్‌కార్యాలయంలో ఇంటర్వ్యూలను నిర్వహిస్తున్నట్లు రాజవొమ్మ ంగి సిడిపిఓ యల్.దేవమణి తెలిపారు. శుక్రవారం ఉదయం తొమ్మిది గంటలకు దరకాస్తు చేసుకున్న ఐదుగురు అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిపికెట్లుతో ఇంటర్వ్యూకు హాజరు కావాలని సిడిపిఓ తెలియజేస్తున్నారు.

# వేసవిలో సాగు పెరిగిన బర్లీ, పొగాకు



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలంలో వేసవిలో బర్లీపొగాకు సాగుపై రైతులు ఆశక్తిని కనబర్చుతున్నారు. సీజనులో మండల మంతా కలిపి 300 ఎకరాల్లో సాగు చేస్తున్నారు. ప్రస్తుతం 600 ఎకరాల్లో బర్లీ పొగాకు నాట్లు పడి ఎదుగుదల దశలో ఉంది.ఈఏడాది కిలోరూ.150లు ధరతో కొనుగోళ్ళు జరిగాయి. వేసవిలో మామిడి,జీడిమామిడి, కొద్దిగా వరి మినహా మిగతా పంటలు సాగు చేయరు.బర్లీపొగాకు పంటకు జంతువులు,పశువులు బెడద ఉండదు.ఎకరానికి రూ.40 వేలు సాగు పెట్టుబడి అవుతుంది.ఎకరానికి సాధారణంగా 500 కిలోలు,నీటి వసతి ఉంటే 800 కిలోలు పొగాకు పంట దిగుబడికి వస్తుంది.ఎకరానికి టన్నుకు లక్షా 50 వేలు ఆదాయం వస్తుంది. జీవనోపాధి బాగుంటుందని రైతులు అంటున్నారు,పొగాకు పంట ఎదుగుదల దశలో కోతుల నుండి కాపాడుకోవాలి .

# రూ.3లక్షలు రివాల్వింగ్ ఫండ్‌తో ఆర్ధికాభివృద్ధి చెందాలి : సిసి గౌరమ్మ

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త




అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం మారేడుబాక పంచాయతీ గ్రామంలో గురువారం గ్రామసమైఖ్య సమావేశం జరిగింది. ఈసందర్భ ంగా సిసిగౌరమ్మ మాట్లాడుతూ ఏపియం ఆది నారాయణ ఆదేశాలుతో గ్రామసమైఖ్యలో గల 10 మంది సభ్యులకు రూ.3లక్షలు రివాల్వింగ్ పండ్ వచ్చిందన్నారు.ఒక్కో మహిళకు రూ.30 వేలు వంతున వచ్చిన ఈరుణాన్ని ఆర్ధికాభివృద్ధి సాదించడానికి వినియోగించాలన్నారు. ఈకార్యక్రమంలో సిసి గౌరమ్మ, విఓ ఓబి చిట్టోజు సెక్రటరీ లీలావతి, విఓఏ పాతగొలుసుల రమేష్‌బాబు. చిన్న సంఘాల లీడర్లు,సభ్యులు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఎర్రంపాడు ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమంలో 43 మందికి వైద్యసేవలు

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం ఎర్రంపాడు గ్రామంలో గురువారం రాజవొమ్మంగి పిహెచ్‌సి డా.సుష్మ ఆద్వర్యంలో ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమంజరిగింది. 43 మందికి డా.సుష్మ వైద్యపరీక్షలను చేసి మందులను ఇచ్చారు. గర్భవతులు,బాలింతలు తీసుకోవాల్సి న ఆరోగ్య జాగ్రత్తలను డా.సుష్మ వివరించారు. ఈకార్యక్రమంలో డా.సుష్మ, వాచ్‌వి రమాబాయి, వాల్త్‌అసిస్టెంట్ సాగిన లక్ష్మయ్య, 104 డిఇఓ శ్రీనివాస్, ఎఎన్ఎమ్ కృష్ణవేణి, అంగన్వాడీ వర్కరు కె.అరుణకుమారి, పైలెట్ శివకనకరాజు,నేడు తంటికొండలో ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం రాజవొమ్మంగి మండలం తంటికొండ గ్రామంలో 16 తేదీ శుక్రవారం ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం జరుగుతుందని రాజవొమ్మంగి పిహెచ్‌సి డా.సుష్మ తెలిపారు. అనారోగ్య సమస్యతో సతమతం అయ్యేవారు ఈకార్యక్రమం వద్దకు వచ్చి వైద్యపరీక్షలను చేయించుకుని మందులను తీసుకోవాలన్నారు.వైద్యాధికారులు పరీక్షలు లేకుండా మందులను వాడటం మంచిపద్ధతి కాదని డా.సుష్మ తెలియజేస్తున్నారు.

# కుక్కలదాడిలో గాయపడిన చుక్కల దుప్పి మృతి : దహన సంస్కారాలు



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

అల్లూరిజిల్లా రాజవొమ్మంగి పంచాయతీ అప్పలరాజుపేట గ్రా మంలో బుధవారం కుక్కలదాడిలో మూడు నెలలు చుక్కల దుప్పితీ వ్రంగా గాయపడగా, అటవీ సిబ్బంది సూచనలుతో పశువైద్య సహా యకులు వైద్యసేవలను అందించారు. గురువారం ఈదుప్పి చని పోయింది.సబ్‌డిఎఫ్ఓరామారావు పర్యవేక్షణలో వై.రామవరం పశువై ద్యులు డా. వీరేంద్ర పోస్టుమార్టమ్‌ను నిర్వహించారు.అట వీ శాఖ కార్యాలయ ఆవరణలో దుప్పి మృ త దే హానికి దహన సంస్కారాలను చేసారు.ఈకా ర్య క్రమంలో సబ్‌డిఎఫ్ఓ రామారావు,డా, వీరేంద్ర, సెక్షన్ ఆఫీసరు రాము,పంచాయతీ గ్రేడ్.5 కార్యదర్శి శివప్రసాద్, విఆర్వో భూ లక్ష్మి ,బీ ట్ ఆఫీసరు యం. సూర్యప్రసాద్, బడదనాంపల్లి సచివాలయ పశు వైద్య సహాయకులు నిమ్మల ఏసు బాబు,సిబ్బంది మధు, బేస్ క్యాంపు సిబ్బంది పాల్గొన్నారు.



## డయల్ యువర్ సీపీకి 12 కాల్స్

### కాలర్స్‌తో మాట్లాడిన డీసీపీ-1 మణికంఠ చందోలు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త



విశాఖ నగర పోలీస్ కమిషనరేట్‌లో పోలీస్ కమిషనర్ రవి శంకర్ ఆదేశాల మేరకు డీసీపీ-1 వి.ఎన్. మణికంఠ చందోలు డయల్ యువర్ సీపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర డీసీపీ-1 0891-2523408 నెంబర్ ద్వారా అందుబాటులో ఉండి 12 మంది కాలర్స్‌తో ఫోన్ మాట్లాడి, తమ సమస్యలను తెలుసుకొన్నారు. అనంతరం సంబంధిత అధికారులతో తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, సమస్యకు సంబంధించి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకొని ఫిర్యాదిదారుల సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. కాలర్స్ ఇచ్చిన ఫిర్యాధులలో భూ వివాదాలు, భార్యభర్తల గొడవలు, సివిల్ కేసులు, వ్యాపారం కోసం నగదు ఇచ్చి మోసపోయిన వారు, నగర ట్రాఫిక్ సమస్యలు సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి. అలాగే వృద్దుల ఫిర్యాదుల కోసం అదనంగా 30 నిమిషాలు కేటాయించారు. ఈ మేరకు పద్మనాభంకి చెందిన 65 ఏళ్ల వృద్దుడు తమ కుటుంబ సభ్యులతో కలిసి గత 50 ఏళ్లుగా నివసిస్తున్నాననీ, ప్రస్తుతం ఇల్లు కాళీ చేసి స్థలము వారికీ అప్పగించాలని గొడవ చేస్తున్నారని న్యాయం చెయ్యమని ఫిర్యాదు చేశారు. పాండు రంగపురంకి చెందిన 77 ఏళ్ల వ్యక్తి తన పిర్యాదుపై మూడవ పట్టణ పోలీసులు ఛార్జ్ షీట్ వేయాలని ఫిర్యాదు చేశారు. చినవాల్తేరుకు చెందిన 75 ఏళ్ల వ్యక్తి 18 ఎకరాల స్థలం కి రెవిన్యూ అధికారులు అది గవర్నమెంట్ స్థలం కాదని ధృవీకరించిన తర్వాత 240 మంది ఆ స్థలం కొనుక్కొని ఇల్లు కట్టుకున్నామనీ, ప్రస్తుతం అవి చెల్లవని అధికారులు ఇబ్బంది పెడుతున్నారని ఫిర్యాదు చేశారు. పోలీస్ కమిషనర్ ఆదేశాలతో డీసీపీ-1 ఫిర్యాదులను పూర్తిగా పరిశీలించి వాటిని నిర్ణీత కాలంలో పరిష్కరించే దిశగా తగు ఆదేశాలను జారీ చేశారు.గడిచిన ఫిబ్రవరి 1న జరిగిన డయల్ యువర్ సి.పి కార్యక్రమానికి 8 ఫిర్యాదులు రాగా, వాటిలో ట్రాఫిక్ సమస్యలకు సంబంధించి రాష్ డ్రైవింగ్, రాంగ్ రూట్‌లో వస్తూ ట్రాఫిక్‌కు అంతరాయం కలగిస్తున్నారని, ఫుట్‌పాత్‌లు ఆక్రమించి దుకాణాలు నడుపుతున్నారని వచ్చిన ఫిర్యాదులకు ఏ.సి.పి స్థాయి అధికారితో దర్యాప్తు చేయించి, ఆయా ప్రాంతాలను ప్రత్యేకముగా సందర్శించి, ప్రత్యామ్నాయ మార్గాలపై పలు ఆదేశాలు జారీ చేసి ఫిర్యాధులను పరిష్కరించారు. గత డయల్ యువర్ సి.పి కార్యక్రమానికి వచ్చిన 8 ఫిర్యాదులకు గాను మొత్తం 8 ఫిర్యాదులు పరిష్కారం చేశారు. డయల్ యువర్ సి.పి కార్యక్రమానికి ఫిర్యాదు చేయాల్సిన వాళ్ళు 0891-2523408 నంబరుకు కాల్ చేసి నేరుగా తమ సమస్యలను నగర పోలీస్ కమిషనర్ డా.ఏ.రవిశంకర్‌కి తెలియజేయవచ్చని అధికారులు తెలిపారు. అదేవిధంగా సిపికి వాట్సాప్ ద్వారా ఫొటోస్, వీడియోస్‌తో కూడిన ఫిర్యాధులు 9493336633 నంబరుకు ఇవ్వవచ్చన్నారు. అలాగే ప్రతీ సోమవారం జరిగే స్పందన కార్యక్రమం ద్వారా కూడా ప్రజలు పోలీస్ కమిషనర్‌కి ఫిర్యాదులు ఇవ్వవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జి-సెక్షన్ సూపరింటెండెంట్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఐదు లీటర్ల నాటు సారాతో ఒక వ్యక్తి అరెస్టు

గొలుగొండ, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

అమ్మపేట గ్రామంలో నాటు సారా అమ్ముతున్న ఒక వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు గొలుగొండ ఎస్సై కృష్ణారావు తెలిపారు. అమ్మపేట గ్రామానికి చెందిన చుక్కల సత్తిబాబు వద్ద 5లీటర్ల నాటసారాతో పట్టుగా సారాతో పాటు వ్యక్తిని అదుపులకు తీసుకున్నామన్నారు. కేసు నమోదు చేసి రిమాండ్‌కి తరలించామని ఎస్సీ తెలిపారు. కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## నడుపూరులో వికసిత భారత్ సంకల్ప యాత్ర

గాజువాక, ఫిబ్రవరి 15,ప్రభాతవార్త



నడుపూరు కూడలిలో జీవీఎంసి ఆధ్వర్యంలో వికసిత భారత్ సంకల్ప యాత్ర సభ జరిగింది. ముఖ్య అతిథిగా గాజువాక నియోజకవర్గ కన్వీనర్ కరణం రెడ్డి నరసింగరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేవీఎన్ఆర్ మాట్లాడుతూ ప్రధాని మోదీ తొమ్మిదింన్నర యేళ్లలో పేదల కోసం పిఎం స్వనిధి, ముద్ర యోజన, పిఎం విశ్వకర్మ, ఆయుస్మాన్ భారత్, ఉజ్వల యోజన, ఆవాస్ యోజన వంటి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని ప్రజలు వాటిని ఉప యోగించుకొని ఆర్థికంగా స్థిరపడాలని అన్నారు. రోడ్డు, రైల్వే, పోర్టులు, విమానయాన రంగాలను అభివృద్ధి చేసారని అన్నారు లబ్ధిదారులకు ఆయుస్మాన్ కార్డులు వంట గ్యాస్ కనెక్షన్లు ఉచితంగా అందజేసారు. వార్డు అధ్యక్షులు జిలకర్ర రమణ, డా.రమేష్ బాబు, జివియంసి అధికారులు సూర్యనారాయణ, మెడికల్ ఆఫీషర్ సత్యనారాయణ, భువనేశ్వరి, రంజిత్, పోస్టల్ ఆఫీషర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బాధితున్ని ఆదుకుంటామని మోసం చేసిన కరోమండల్ సంస్థపై చర్యలు తీసుకోవాలి

### వైకాపా నగర ప్రధాన కార్యదర్శి సరగడం పత్నిరావు



గాజువాక, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

కొరోమండల్ సంస్థలో విధులు నిర్వహిస్తూ ప్రమాద బారిన పడిన బాధితుడు గురువారం తన కుటుంబ సభ్యులతో వైకాపా నగర ప్రధాన కార్యదర్శి సరగడం పత్నిరావును కలిసి తన ఆవేదనను వ్యక్తం చేశారు. పాటి మేధ సత్తిరాజు అనే వ్యక్తి 60వ వార్డు అశోక్‌నగర్‌లో నివాసం ఉంటూ కోరమండల్ కంపెనీలో ఒప్పంద కార్మికుడిగా కాంట్రాక్టర్ వద్ద పనులు నిర్వర్తించేవాడు. గత సంవత్సరం తన విధుల్లో భాగంగా పనులు నిర్వర్తిస్తుండగా ప్రమాదవశాత్తు పైనుంచి కిందకు జారి పడిపోవడంతో తలకు పెద్ద గాయం తగలడంతో ఆయన అపస్మారక స్థితిలోకి వెళ్ళాడు. వెంటనే కంపెనీ యాజమాన్యం ఆసుపత్రికి తరలించి చికిత్స చేయడం జరిగింది. చికిత్స అనంతరం బాధితుడు సత్తిరాజుకు ఎడమ చేయి పక్షవాతం నోరు మాటలు రాక పడిపోవడంతో పాటు ఒక కన్ను కూడా పూర్తిగా దెబ్బతిని చూడలేని పరిస్థితిలో ఉండగా అదే సమయంలో కోరమండల్ యాజమాన్యం సత్తిరాజుకు అతి తక్కువ నష్టపరిహారం చెల్లించి చేతులు దులుపుకోవడం జరిగిందని ప్రతినెల పింఛన్ కూడా ఇస్తానని కోరమండల్ యాజమాన్యం ఒప్పుకుందని సంవత్సరం కావచ్చిన కానీ ఇంతవరకు పింఛన్ ఇవ్వకపోగా కనీసం అర్హత తగ్గ ఉద్యోగ భద్రత కూడా కల్పించలేదని తన కుటుంబం ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నామని బాధిత కుటుంబ సభ్యులు సరగడం పత్నీ రావుకు తమ ఆవేదనను తెలియజేశారు. దీనికి సరగడం పత్నీరావు సానుకూలంగా స్పందిస్తూ కంపెనీ యాజమాన్యంతో చర్చలు జరిపి తగు న్యాయం చేస్తామని బాధిత కుటుంబానికి హామీ ఇవ్వగా గతంలో జరిగిన సంఘటనలో మరణించిన వారికి అప్పటి రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కోటి రూపాయల ప్రకటించారని, ఈరోజు ఆ కుటుంబాలు ఎంతో ఆర్థికంగా స్థిరపడ్డారని అదేవిధంగా హెచ్‌పీసీఎల్ కోరమండల్ ఫ్లోరైడ్ తదితర యాజమాన్యాల బాధితులకు సరైన నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా స్థానిక యువకుల ఉద్యోగ ఉపాధి కల్పించాలని అలాకాని పక్షంలో స్థానిక నిరుద్యోగ యువత వైపు నిలిచి నిరాహార దీక్షకు దిగుతానని ఆయన హెచ్చరించారు.

## సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన సర్పంచ్

గూడెం కొత్తవీధి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం పెదవలస పంచాయితీలో మద్దిల వీధి గ్రామంలో సుమారు రూ.60 లక్షల అంచనా వ్యయంతో ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ద్వారా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను స్థానిక సర్పంచ్ పాంగి కృష్ణపండి, వైస్ ఎంపీపీ సప్పగడ్డ ఆనంద్ కొట్టురికాయ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కంకిపాటి సోములమ్మ, దేశెట్టి రాంబాబు, మండల కో-కన్వీనర్ రమేష్, వైసిపి సీనియర్ నాయకులు కంకిపాటి శ్రీరాములు, పాల్గొన్నారు.

## శంకర్ ఫౌండేషన్ కాలేజీలో విద్య పూర్తిచేసిన వారికి ఉద్యోగ అవకాశాలు

పీఎం పాలెం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త



అభిరుచి, సామాజిక, ఆర్థిక నేపథ్యం ఆధారంగా అభ్యర్థులను జాగ్రత్తగా ఎంపిక చేసిన విశాఖపట్నం లోని శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి నాయుడు తోట విద్యార్థులకు మూడేళ్ల బీఎస్సీ (ఆప్టోమెట్రీ) కోర్సును విజయవంతంగా అందించింది. ఆసుపత్రిలో ఇంటర్న్‌షిప్ తర్వాత కార్పొరేట్ విజన్ భాగస్వామ్యంలో వారిని నియమించుకుంది. సమాజానికి సేవ చేయడానికి, వారి జీవన నాణ్యతను పెంచడానికి ఆసుపత్రి నిబద్ధతను ఇది చూపిస్తుంది. ఈ సందర్భంగా జీఎం (అడ్మిన్ అండ్ ఆపరేషన్స్) కె.రాధాకృష్ణన్ మాట్లాడుతూ వారి జీవన నాణ్యతను పెంపొందించే లక్ష్యంతో, సమాజానికి సేవ చేయడానికి మరిన్ని అవకాశాలను అందించడానికి జాబ్ ఓరియెంటెడ్ కోర్సులను అందించడానికి శంకర్ ఫౌండేషన్ మరింత ప్రాధాన్యత ఇవ్వాలని భావిస్తోంది. విద్యార్థులు సొంతంగా నిలబడేలా జాబ్ ఓరియెంటెడ్ కోర్సులను ఎంచుకోవాలని సూచించారు. స్కూల్ ఆఫ్ ఆప్టోమెట్రీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.కృష్ణప్రసాద్ మాట్లాడుతూ పాఠశాలలో అందిస్తున్న ఆప్టోమెట్రీలో డిగ్రీ, డిప్లొమా కోర్సులను వివరిస్తూ విద్యార్థులు నేర్చుకోవడంపై దృష్టి సారించాలని, అనుభవంతో సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఏ ఆస్పత్రిలోనైనా ప్రవేశం పొందవచ్చని ప్రొఫెషనల్ కోర్సుల గురించి డీజీఎం వి.రమేష్‌కుమార్ మాట్లాడారు. బీఎస్సీ (ఆప్టోమెట్రీ) పూర్తి చేసిన ఎనిమిది మంది (ఏడుగురు బాలికలు, ఒక అబ్బాయి) విద్యార్థులకు శంకర్ ఫౌండేషన్ నేపాలించడం ప్రముఖులు ఆఫర్‌లెటర్లు అందజేశారు. మేనేజర్ (హెచ్ఆర్) ఎం.శివప్రసాద్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కె.వినోద్‌కుమార్ సీనియర్ మేనేజర్ ట్రైనింగ్ డిపార్ట్మెంట్ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించారు. అలేఖ్య, అధ్యాపకులు,స్వాగత పలికారు. మౌనిక, దుర్గా ఫ్యాకల్టీ ఆఫ్ఆప్టోమెట్రీ పాల్గొన్నారు.

## నేటి స్పందన రద్దు

పాడేరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

ఈ నెల 16వ తేదీ శుక్రవారం పాడేరులో జరగనున్న జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం కొన్ని పరిపాలనా పరమైన కారణాల వల్ల రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. స్పందన కార్యక్రమానికి వినతులు అందించదలచిన ప్రజలు గమనించి స్పందనకు రావద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## నూతన పిఎసిఎస్ చైర్మన్లను సన్మానించిన సంస్థ ప్రతినిధులు

### ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటా బాధ్యతతో అప్పగించిన పదవికి న్యాయం చేస్తా : జీకేవీధి పిఎసిఎస్ చైర్మన్ వంతల అరుణ్ కుమార్



గూడెంకొత్తవీధి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ తనపై నమ్మకంతో బాధ్యతతో అప్పగించిన పిఎసిఎస్ చైర్మన్ పదవికి న్యాయం చేకూరుస్తారని సంస్థ అభివృద్ధికి తోడ్పాటునందిస్తానని జీకేవీధి మండల పిఎసిఎస్ చైర్మన్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వంతల అరుణ్‌కుమార్ అన్నారు. గురువారం విశాఖపట్నంలో సంస్థ ప్రతినిధులు నూతనంగా పిఎసిఎస్ చైర్మన్లుగా బాధ్యతలు చేపట్టిన జీకేవీధి పిఎసిఎస్ చైర్మన్ వంతల అరుణకుమార్, చింతపల్లి పిఎసిఎస్ చైర్మన్ మోరి రవి, పాడేరు పిఎసిఎస్ చైర్మన్ సత్యవతిలను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు వల్లినగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

పీఎం పాలెం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

ఈనెల 16న శుక్రవారం ఉదయం 9 నుండి మధ్యాహ్నం 3గంటల వరకు మధురవాడ సబ్‌స్టేషన్ నందు గల 11కెవి రేవళ్లపాలెం ఫీడర్‌పై మరమ్మత్తుల దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలుపుదల చేయబడునని వల్లినగర్, మధురవాడ హైస్కూల్ ఏరియా, రేవాళ్ళపాలెం విలేజ్, రేవాళ్ళపాలెం పోలీస్ స్టేషన్, ఉజ్వల హాస్పిటల్, భాస్కర్ నగర్, మొదలైన ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని పోలాకి శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, ఆపరేషన్ జోన్-3, విశాఖపట్నం తెలిపారు. శుక్రవారం 16న ఉదయం 9గం.ల నుండి సాయంత్రం 3గం.ల వరకు,11కెవి, రాంపురం ఫీడర్, నిర్వహణ, చెట్ల నరికివేత పనినిచేపట్టాలని ప్రతిపాదించబడింది. ఈ కింది ప్రాంతాలైన ప్రసాద్ నగర్, శ్రమశక్తి నగర్, 3.4. లాస్ట్ బస్సు స్టాప్, బంగారమ్మ కాలనీ, సత్య నగర్, ఏరియా చినముసిడివాడ, మొదలైన ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని ఆయన తెలిపారు.

## నాగులాపల్లిలో 17 నుంచి 19 వరకు రాష్ట్ర, జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు


### 19న మాజీ ఎంపీ పెతకంశెట్టి అప్పలనరసింహం 88వ జయంతి నాగులాపల్లిలో నారా లోకేష్ యువగళం విజయోత్సవ కప్-2024 : మండల తెదేపా అధ్యక్షుడు దొడ్డి శ్రీనువాసరావు

మునగపాక, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త



మండలంలో నాగులాపల్లి గ్రామంలో ఈ నెల 17వ తేదీ నుండి 19 వరకు రాష్ట్ర, జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు జరగనున్నాయని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దొడ్డి శ్రీనువాసరావు తెలిపారు. వాటికి సంబంధించిన వివరాలను నాగులాపల్లి తెదేపా క్యాంప్ కార్యాలయంలో శ్రీనివాసరావు గురువారం వెల్లడించారు. నారా లోకేష్ యువగళం విజయోత్సవ కప్-2024 పేరిట స్వర్గీయ పెతకంశెట్టి అప్పల నరసింహం 88వ జయంతోత్సవం సందర్భంగా కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దానిలో భాగంగా రాష్ట్ర స్థాయిలో మహిళలు, జిల్లా స్థాయిలో పురుషులు వేర్వేరు విభాగాలుగా క్రీడాకారులు ఆడనున్నారని తెలిపారు. ఈ నెల 17,18,19 తేదీల్లో సాయంత్రం 5 గంటలు నుంచి పోటీలు మొదలవుతాయని చెప్పారు.మేట్ పై ఫ్లడ్ లైట్ వెలుగుల్లో పోటీలు జరగనున్నాయని తెలిపారు. 17వ తేదీ సాయంత్రం 5 గంటలకు క్రీడా మైదానం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. అప్పలనరసింహం పేరుతో ఏటా ఎదో ఒక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో తెదేపా నాయకులు శరగడం యోగి నాగేశ్వరావు, పెతకంశెట్టి రాజు నాయుడు, ఉప సర్పంచ్ జి.గోవింద రాజులు, పొలమర శెట్టి మురళి తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలలో డిజిటల్ తరగతులు ప్రారంభం



హుకుంపేట, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

ప్రస్తుత పోటీ పరీక్షలకు దీటుగా గ్రంథాలయాలలో డిజిటల్ తరగతుల పరిజ్ఞానం ద్వార యువత అపారమైన మేధాశక్తి పొందవచ్చునని కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో గ్రంథాలయాన్ని నీతి అయోగ్ స్వచ్ఛంద సంస్థ నిధులు రూ.5.50లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టి విద్యార్థుల కోసం డిజిటల్ తరగతులను ఏర్పాటు చేపట్టారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాలను ఆధునికంగా మార్చి డిజిటల్ తరగతులు ఎన్నో రకాల పోటీ పరీక్షల కోసం పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నేటి విద్యార్థులు ఈ తరగతులు వినియోగించుకోవాలని యువకులు పోటీ పరీక్షల కోసం సిద్ధం కావాలని ఆయన కోరారు. కలెక్టర్ సుమీత్ కుమార్ బదిలీపై వెళ్లటంతో స్థానిక పాత్రికేయుల బృందం సభ్యులు కలెక్టర్‌కు దుశ్శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఎంపీడీవో స్టాఫ్, ట్రైబల్ వెల్ఫేర్, ఐసిడిఎస్ అగ్రికల్చర్ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వాళ్లతో పాటు పలు శాఖల అధికారులు, బూర్జ ఎంపీటీసీ మజ్జి హరినాయకులు వీడ్కోలు తెలుపుతూ సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజుబాబు, ఎంపీడీవో వెంకటరావు, ట్రైబల్ వెల్ఫేర్ జేఈ కె.ధృవ కుమార్, వెటర్నరీ డా.కె.చరణ్, గ్రంథాలయ అధికారిణి మానస, ఏటిడబ్ల్యూఓ రజిని, పాల్గొన్నారు.

## పార్టీకి భారంగా మారుతున్న బొడ్డేడ

మునగపాక, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

అధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ పార్టీకి భారంగా మారుతున్నారా? అంటే అవుననే పార్టీ వర్గాలు అంటున్నాయి. అనకాపల్లి జిల్లాలో పార్టీని అభివృద్ధి చేస్తాడనే నమ్మకంతో యువకుడైనా ప్రసాద్‌కు పార్టీ పగ్గాలు కట్టబెట్టారు. పార్టీ బలోపేతం పక్కన పెడితే ఈ ఎన్నికల్లో బరిలోకి దిగుతున్న అభ్యర్థులు మాత్రం బొడ్డేడను చూసి కలవరపడుతున్నారు. పార్టీ అధ్యక్షుడిని అనే విషయం మరిచి ఇంకా వర్గపోరును పెంచి పోషిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. సొంత నియోజకవర్గమైన యలమంచిలిలో పరిస్థితులు ఇందుకు అద్దం పడుతున్నాయి. నియోజకవర్గంలో ఎమ్మెల్యే కన్నబాబు, బొడ్డేడ వర్గాలు నేటికీ ఎడముఖం, పెడముఖంగానే ఉన్నారు. ఆరునెలల క్రితం ఈ ఇద్దరినీ పార్టీ అధినేత కలిపినప్పటికీ పరిస్థితిలో మార్పు లేదు. తనకు ఈసారి సీటు దక్కుతుందని భావించి ఎవరికి టిక్కెట్ వచ్చినా పార్టీని గెలుపించుకుందామంటూ ఆవేశంగా ప్రకటనలు చేశారు. ఇపుడు కన్నబాబుకు టిక్కెట్ ఖరారు కావడంతో ఖంగుతిని ముఖం చాటేసి తిరుగుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల తన అనుచరులతో సమావేశం ఏర్పాటు చేసి ఎమ్మెల్యే తనను పట్టించుకోవడంలేదని, తిడుతున్నారని కనుక నేను వేరే నియోజకవర్గం వెళ్లి అక్కడి అభ్యర్థి గెలుపుకు కృషి చేస్తానని, మీదారి మీరు చూసుకోండి అంటూ సొంత మనుషులకే ఝలక్ ఇచ్చారు. చోడవరం పరిస్థితి ఇంచుమించుగా ఇంతే. బొడ్డేడ తన గెలుపుకు కృషి చేస్తారనే నమ్మకం తనకు లేదని ఎమ్మెల్యే ధర్మశ్రీ అంటున్నట్లు సమాచారం. అనకాపల్లిలో రాజకీయాలకు కొత్త అయిన భరత్‌ను తీసుకువచ్చి గాలికి వదిలేసారనే విమర్శలు ఇప్పటికే ఉన్నాయి. అనకాపల్లిలో సీనియర్ రాజకీయ వేత్తలైన దాడి వీరభద్రరావు, కొణతాల రామకృష్ణ, పీలా గోవింద వంటి ప్రముఖులను భరత్ ఢీ కొనగలరా? యలమంచిలి, అనకాపల్లి నియోజకవర్గాలు వదిలిపెట్టి పాయకరావుపేటలో అభ్యర్థి విజయానికి ఈయన పని చేస్తారట. పోనీ అక్కడ పార్టీలో ఉన్న వర్గపోరును చక్కదిద్దారా అంటే అదీ లేదు. పార్టీ ప్రకటించిన జోగులుకు మద్దతు ఇచ్చే ప్రశక్తి లేదంటూ ఒక వర్గం రోడ్డున పడింది. మరి ఈ జిల్లా అధ్యక్షుడు ఎక్కడ ఉన్నట్లు? ఏం చేస్తున్నట్టు? అని పార్టీ వర్గాలలో గుసగుసలు వినిపిస్తున్నాయి.


## ప్రణాళికాయుతంగా ఎన్నికల ఏర్పాట్లు : జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి

అనకాపల్లి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

రానున్న పార్లమెంటు అసెంబ్లీ ఎన్నికల సజావుగా జరిపించేందుకు అధికారులందరూ ప్రణాళికా యుక్తంగా పనిచేయాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి ఆదేశించారు. గురువారం తన చాంబర్లో జిల్లా పోలీసు సూపరింటెండెంట్ కె.వి.మురళీకృష్ణతో కలిసి జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో ఎన్నికల కమిషన్ నిబంధనలను అనుసరించి నిర్వహించాలన్నారు. పై అధికారుల నుండి వచ్చే ఆదేశాలను అనుసరించి తు.చ. తప్పకుండా ఆచరించాలన్నారు. ముందుగా జిల్లాలోని అధికారులను వారు పనిచేసే శాఖ నిబద్ధతలను బట్టి టీం లుగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వీరందరికీ 16వ తేదీన శిక్షణా తరగతులు నిర్వహిస్తామన్నారు. ఎన్నికలకు అవసరమైన ఏర్పాట్లు, కమాండ్ కంట్రోల్ సెంటర్, వీడియోవీవింగ్, ఫ్లయింగ్ స్క్వాడ్స్, అకౌంటెంటింగ్, మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్, వీడియో సర్వేలన్స్, ఎక్స్పెండిచర్ అబ్జర్వర్స్, మొదలైన విభాగాలను ఏర్పాటు చేయాలన్నారు. పోలీస్ సూపరింటెండెంట్ కె.వి.మురళీకృష్ణ మాట్లాడుతూ ఎన్నికలకు అవసరమైన బందోబస్తును ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎన్నికల విధులలో ఉన్న వారందరూ నిబంధనల మేరకు తప్పక నడుచుకోవలసి ఉంటుందని చెప్పారు. ఎటువంటి అనుమానాలకు ఆస్కారమీయకుండా పక్కాగా విధులు నిర్వహించవలసి ఉంటుందన్నారు. అడిషనల్ ఎస్పీ బి.విజయభాస్కర్, ముఖ్య ప్రణాళిక అధికారి జి.రామారావు, లీడ్ బ్యాంకు మేనేజర్ సత్యనారాయణ మత్స్యశాఖ డిడి ప్రసాద్, జిల్లా సహకార అధికారి కిరణ్ కుమారి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రామ్మూర్తి, డిటి రవికుమార్ పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి ముందుకొచ్చిన బండారు కుటుంబీకులు

నక్కపల్లి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త



మండల కేంద్రమైన నక్కపల్లి పట్నంలోని జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న చేనేత కాలనీ వద్ద ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించబడుతున్న శ్రీ విఘ్నేశ్వర ఆలయ ధ్వజస్తంభ నిర్మాణానికి నక్కపల్లి గ్రామంలో బండారుపేటకి చెందిన బండారు కుటుంబీకులు ముందుకు వచ్చారు. స్వర్గీయ బండారు కన్నారావు, పాపాయమ్మ దంపతులు వారి కుమారులు వీరబాబు, రాము, నరసిం హులు, కుమార్తె కుమారిలు ముందుకు వచ్చారు. ప్రధానమైన ధ్వజస్తంభ నిర్మాణం గాను రూ. 2,50,000 నగదును కుటుంబ సభ్యులు సొసైటీ అధ్యక్షులు గిడుతూరి నాగబాబు, గిడుతూరి బాబ్జి, గిడుతూరి శ్రీను, గిడుతూరి వెంకట్రావు, గిడుతూరి వెంకటరమణ, బండారు లక్ష్మి, గొడుగుల బంగారాజు, గిడుతూరి ఈశ్వరరావుల సమక్షంలో ఆలయ కమిటీ చైర్మన్ బద్రి, మామిడి వరహాల బాబు, మహేష్, త్రిమూర్తులు, రాజాబాబు, వెంకటరమణ, రాధాకృష్ణలకు ఆలయ ప్రాంగణంలో గురువారం అందజేశారు. ఈ విధంగా నిర్మాణానికి ముందుకు వచ్చిన బండారు కుటుంబీకులను కమిటీ సభ్యులు అభినందించారు.

### నిర్వాసితుల సమస్యలు పరిష్కారం చూపకుండా

## శంఖుస్థాపన చేయడం ఎంతవరకు న్యాయం.... నిర్వాసితులు ఆవేదన

నక్కపల్లి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త



ప్రతీ సెంటు భూమికి పరిహారం... ప్రతీ నిర్వాశితులకు ప్యాకేజీ ఎజెండాగా ఉమ్మడిగా పోరాటం చేయాలని గురువారం రాజయ్యపేటలో జరిగిన సమావేశంలో నిర్వాసితులు, గ్రామాల ప్రజాప్రతినిధులు, సర్పంచులు నిర్ణయించారు. ఈ సమావేశంలో నక్కపల్లి మండలంలో ఏపిఐఐసి వారు కోస్టల్ కారిడార్ ఏర్పాటుకు సేకరించిన భూములలో స్టార్టప్ ఏరియా కొరకు బుధవారం బుధవారం అనకాపల్లి కలెక్టర్ కార్యాలయంలో శంఖుస్థాపన చేయడం ఎంత వరకు న్యాయమని వైజాగ్ చెన్నై ఇండస్ట్రీల్ కారిడార్ నిర్వాశితుల అధికారులను గురువారం రాజయ్యపేటలో జరిగిన నిర్వాసితుల సమావేశంలో మూకుమ్మడిగా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారందరూ మాట్లాడుతూ ఇక్కడ భూములు కోల్పోయిన రైతులకు, కూలీలకు, దళితులకు, మత్స్యకారులకు, భూములకు, చెట్లుకు పూర్తి స్థాయిలో పరిహారం,ప్యాకేజీ ఇవ్వకుండానే బుధవారం అనకాపల్లి జిల్లా కలెక్టర్, ఏపిఐఐసి అధికారులు శంఖుస్థాపన చేశారంటే వీరు నిర్వాశితులను ఎంత మోసం చేస్తున్నారో అర్థం అవుతుందన్నారు. మండలంలో నెలకొల్పే పరిశ్రమలకు అనకాపల్లిలో శంఖుస్థాపన చేయడం చూస్తుంటే నక్కపల్లి ప్రాంతంలో రైతాంగాన్ని, కూలీలను, దళితులను, మత్స్యకారును మోసం చేయడమే ఇందుకు నిదర్శనం అన్నారు. పరిశ్రమలు నెలకొల్పడం ఎంత ముఖ్యమో ఇక్కడ భూములు కోల్పోయిన రైతులకు, దళితులకు, మత్స్యకారులకు ప్యాకేజీ ఇవ్వడం కూడా అంతే ముఖ్యం అని వాపోయారు. ఒక వైపు సమస్యలు పరిష్కారం చేస్తామని గ్రామ సభలు జరిపి, సమస్యలపై వినతి పత్రాలు తీసుకుంటూ, అవి పరిష్కారం చూపకుండా శంఖుస్థాపన చేయడం సరైన పద్ధతి కాదని ముక్తకంఠంతో ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్ నిర్వాసితులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి సమస్యలు తెలుసుకుని పరిష్కారం చేయాలని కోరారు శంఖుస్థాపనలు చేసి నిర్వాశితులను అన్యాయం చేసే ధోరణి అధికారులు మానుకోవాలని అన్నారు. రైతులకు, కూలీలకు, దళితులకు, మత్స్యకారులకు చట్టం ప్రకారం ఇవ్వవలసిన పూర్తి స్థాయిలో పరిహారం ప్యాకేజీ ఇచ్చిన తర్వాత మాత్రమే పనులు చేయాలని అప్పటి వరకు ఏ విధమైన పనులు చేపట్టవద్దని కోరారు.నక్కపల్లి మండలం జెడ్పీటీసీ జీ.కాసులమ్మ, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, బుచ్చిరాజు పేట, అమలాపురం గ్రామ సర్పంచ్‌లు కాళ్ళ శ్రీనివాసరావు, పెదపూడి శంకర్రావు, నాయకులు పి గంగ రాజు, పి.సత్తయ్య, ఆర్.గోవింద్, పి.తాతీలు, ఎం.బాబ్జీ, జీ.గబ్బర్‌సింగ్, వి.శివ, ఎం.మహేష్ బాబు, జీ.సోమేశ్వరరావు, ఎస్.అప్పలరాజు, పి.నాగరాజు, బి.అప్పలరాజు, సిహెచ్ సోమేష్, ఎం.రాంబాబు, పి.కోదండ పాల్గొన్నారు.

## పట్టువదలని బట్టి విక్రమార్కుల్లా వారి ప్రయత్నాలు...

### స్పందించిన అధికారులు... మెరక గ్రామాలకు తీరనున్న విద్యుత్ సమస్య...



నక్కపల్లి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

మండలంలోని కీలకమైన 18 మేరక గ్రామాలకు ఎప్పటినుంచో సమస్యగా ఉన్న విద్యుత్ సరఫరా సమస్య కొద్ది రోజుల్లో తీరని ఉన్నది పట్టు వదలని బట్టి విక్రమార్కుల్లాగా రాష్ట్ర కార్పు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ తన సోదరుడు, ప్రస్తుత ఆ గ్రామ ఎంపీటీసీ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీలు కలిసి ఈ సమస్య పరిష్కారానికై వైకాపా రీజినల్ కో-ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి వద్ద నుంచి మొదలుపెట్టి చివరకు విజయవాడ సౌత్ సెంట్రల్ రైల్వే సీనియర్ డిఇఇ సురేష్‌బాబు వరకు పరుగులు పెట్టారు. ప్రధానంగా మండలంలోని గొడిచర్ల సబ్ స్టేషన్ నుంచి ఈ 18 మేరకు గ్రామాలకు విద్యుత్ సరఫరా జరగాల్సి ఉంది కానీ మధ్యలో రైల్వే లైన్స్ ఉండడం వల్ల సాధ్యం కావడం లేదు. వేంపాడు సబ్టేషన్ నుంచి చిన్నదొడ్డుగళ్ళు మీదుగా ఈ మెరక గ్రామాలకు విద్యుత్ సరఫరా జరగడం వలన నిత్యములో- వోల్టే సమస్య వెంటాడటం మే కాకుండా వారమేసి రోజులు సరఫరా నిలిచిపోయే విషయం తెలిసినదే..! దీన్నే విధంగానైనా సాధించాలనే ఉద్దేశంతో వైకాపా రీజినల్ కో-ఆర్డినేటర్, రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో దానికి అవసరమైన నిధులకు సంబంధించి ట్రాన్స్కో అధికారులతో మాట్లాడి వారిని సిద్ధం చేశారు. ఇదిలా ఉండగా రైల్వే అధికారులతో మాట్లాడితే గాని ఈ సమస్య పరిష్కారం కాదని భావించిన వీసం రామకృష్ణ, నానాజీలు సుబ్బారెడ్డి సూచనల మేరకు విజయవాడ సౌత్ సెంట్రల్ డిఈఈ సురేష్‌బాబును విజయవాడలోని తన కార్యాలయంలో సంబంధిత మండల ఎలక్ట్రికల్ అసిస్టెంట్ ఇంజనీర్ కృష్ణ వెంటబెట్టుకొని కలిశారు. ఏ విధంగా ఈ మెరక గ్రామాలకు విద్యుత్ సరఫరా విషయంలో పనులు చేయవచ్చుననేది ఆయనతో మాట్లాడించారు. ఈ మేరకు రైల్వే క్రాసింగ్ అనుమతులు విషయమై ఆయనతో మాట్లాడారు. టెక్నికల్ సిబ్బందితో మాట్లాడించి పరిష్కారాన్ని కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు రామకృష్ణ, నానాజీలు స్థానిక విలేకరులకు తెలిపారు. ఈ విద్యుత్ సమస్య తీరడం వలన 18 గ్రామాల ప్రజలు సంతోషంగా ఉంటారని ఆశతోని సహకరిస్తున్న అధికారులను కలవడం జరుగుతుందని వారు పెద్దఎత్తున స్పందిస్తున్నారని అన్నారు.

## వాలంటీర్ల సేవలు ప్రజలకు ఎంతో ఉపయోగకరం

### జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

అనకాపల్లి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

జిల్లాలో వాలంటీర్లు అందిస్తున్న సేవలు మూలంగా లబ్ధిదారులందరూ సకాలంలో పథకాలను పొందగలుగుతున్నారని జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి ప్రశంసించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వాలంటీర్ల పురస్కార ప్రధానోత్సవంలో ఆయన జిల్లాలోని ఏడు నియోజకవర్గాలకు చెందిన 9223 మంది వాలంటీర్లను సేవా వజ్ర, సేవా రత్న, సేవామిత్ర అవార్డులతో సత్కరించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అవినీతికి ఆస్కారం లేకుండా కుల, మత, వర్గ, ప్రాంతం, పార్టీలకు అతీతంగా వివిధ సంక్షేమ పథకాలను అమలు చేయడంలో ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధులుగా ఉంటున్న వాలంటీర్లను సన్మానించడం ఆనందంగా ఉందన్నారు. గ్రామ వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి మంజుల వాణి మాట్లాడుతూ వాలంటీర్ల పనితీరు. కుటుంబాలు వ్యక్తం చేసిన సంతృప్తి, గడపగడపకూ మన ప్రభుత్వ కార్యక్రమాల్లో వాలంటీర్ల హాజరు శాతం, ప్రతినెలా ఒకటో తేదీన 100 శాతం పింఛన్ పంపిణీ, లబ్ధిదారుల గుర్తింపు మొదలైన అర్హతలను ప్రమాణాలుగా తీసుకోవడం జరిగిందని తెలిపారు. సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర అనే మూడు రకాల అవార్డులకు అనకాపల్లి జిల్లాలో 9223 మంది వాలంటీర్లను సన్మానానికి ఎంపిక చేశామని తద్వారా సేవా వజ్ర 33 మందికి రూ.45,000 చొప్పున రూ.14,85,000, సేవారత్న 135 మందికి రూ.30,000 చొప్పున రూ. .40,50,000, సేవా మిత్ర కింద 9055 మందికి రూ.15,000 చొప్పున రూ.13,58,25,000లు మొత్తం 9223 మందికి రూ.14 కోట్ల 13 లక్షల 60 వేలు చెక్కును అందజేస్తున్నట్లు చెప్పారు. మరో 10 రోజుల్లో అన్ని నియోజకవర్గాల్లో ప్రజాప్రతినిధుల సమక్షంలో వాలంటీర్ల సన్మాన కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు. అంతకుముందు గుంటూరు జిల్లా ఫిరంగిపురంలో ముఖ్యమంత్రి జగన్ చేతుల మీదుగా వాలంటీర్ల సన్మాన కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారాన్ని అందరూ చూశారు.ఈ కార్యక్రమంలో గవర కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్, డిఆర్డిఏ పిడి శశిదేవి, డిఎల్‌డిఓ అరుణశ్రీ, అనకాపల్లి ఎంపీపీ జి.సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## 108లో మహిళ ప్రసవం

### చాకచక్యంగా వ్యవహరించిన 108 సిబ్బంది.. తల్లి బిడ్డ క్షేమం



ఎస్.రాయవరం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

మండలంలోని గుర్రాజుపేట గ్రామానికి చెందిన ఎస్. నాగమణి అనే 9 నెలల గర్భవతి పురిటి నొప్పులు ప్రారంభం కావడంతో 108 కాల్ సెంటర్‌కి ఫోన్ చేయగా పాయకరావుపేట 108 సిబ్బంది గుర్రాజుపేట చేరుకొని 108 వాహనంలో అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో పురిటినొప్పులు ఎక్కువ కావడంతో 108లో ఈఎమ్టి శ్రీనివాస్ తన అనుభవాన్ని ఉపయోగించి చాకచక్యంగా వ్యవహరించి 108 వాహనంలోనే డెలివరీ చేశారు. అనంతరం ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరిశీలించి తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నట్లు తెలిపారు. విధి నిర్వహణలో చాకచక్యంగా వ్యవహరించిన ఈఎమ్టి శ్రీనివాసరావు ఇతర సిబ్బందిని పలువురు అభినందించారు.

## నేడు బాల వినాయకుని 13వ వార్షికోత్సవం... ఘనంగా ఏర్పాట్లు

నక్కపల్లి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త



నక్కపల్లి పట్టణంలో గల గాంధీ నగర్ కాలనీ ఉన్న శ్రీ బాల వినాయక స్వామి 13వ వార్షికోత్సవ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ ఏర్పాటు చేసింది. ఈ మేరకు గురువారం సాయంత్రం పట్నంలోని తిరువీధి ఉత్సవాన్ని చిన్న పల్లకిలో స్వామివారి నుంచి ఘనంగా వందలాది భక్తులను నిర్వహించారు. శుక్రవారం పూజా కార్యక్రమం అనంతరం ఆలయ ప్రాంగణంలో భారీ ఎత్తున అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

## జెఈఈ పరీక్షల్లో ప్రతిభ కనబరచిన ఈఎంఆర్ఎస్ విద్యార్థులు



పాడేరు/పెదబయలు,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త

పెదబయలు ముంచింగిపుట్టు ఏకలవ్య నోడల్ పాఠశాల కళాశాలకు చెందిన విద్యార్థినిలు జెఈఈ మెయిన్స్‌లో 2024 సంవత్సరానికి గాను 13 మంది విద్యార్థులు పరీక్షల్లో హాజరు కాగా ముగ్గురు విద్యార్థినిలు ప్రతిభ కనబరిచరని ప్రిన్సిపాల్ పి.కేశవరావు గురువారం స్థానిక విలేకరులకు తెలిపారు. వారిలో పెదబయలు మండలానికి చెందిన సీకరి పంచాయితీలకే శంకర్‌రావు కుమార్తె ఉమా మహేశ్వరీ, గడుగుపల్లి గ్రామానికి చెందిన కొర్ర బుట్టనా కుమార్తె అఖిల రోగుల పేట గ్రామానికి చెందిన జూంబు నూకరాజు కుమార్తె సౌజన్యలు జెఈఈ అడ్వాండ్ పరీక్షల్లో ప్రతిభ కనభరిచ్చారని తెలిపారు. ప్రతిభ కనబరచిన విద్యార్థినిలకు అభినందనలు తెలిపారు.

## ఐద్వా జాతీయ కార్యవర్గ సమావేశాలను జయప్రదం చేయండి..



అరకులోయ, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

విశాఖపట్నంలో ఈ నెల 23 నుండి 25 వరకు జరిగే ఐద్వా జాతీయ కార్యవర్గ సమావేశాలను జయప్రదం చేయాలని ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యులు వివి జయ, ఆదివాసి గిరిజన మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.హైమావతి, జిల్లా అధ్యక్షులు టి.కౌసల్య కోరారు. గురువారం విలేకరులతో వారు మాట్లాడుతూ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం దేశవ్యాప్తంగా మహిళా పరిరక్షణకు, మహిళా అభ్యున్నతికి, స్త్రీ పురుష సమానత్వానికై కృషి చేస్తుందన్నారు. 1981లో ప్రజాస్వామ్యం, సమానత్వం, స్త్రీ విముక్తి నినాదంతో ఏర్పడిందని, అనేక నేపథ్యంలో ఈ నెల 23, 24, 25 తేదీల్లో జాతీయ సమావేశాలకు విశాఖ వేదిక కావడం హర్షించదగ్గ విషయంఅని అన్నారు. మహిళా అభ్యున్నతి కోరుకునే శ్రేయోభిలాషులందరూ ఆర్థిక, హార్థిక సహాయ సహకారాలు అందించవలసిందిగా కోరారు. మహిళపై హింస ప్రపంచవ్యాప్తంగా ప్రతి ముగ్గురు మహిళలలో ఒక మహిళ హింసకు గురి అవుతుందని చెప్పారు. భారతదేశంలో 2021లో 3,71, 503 కేసుల నమోదు కాగా 2022లో 4,28,278 కేసులు నమోదయ్యాయని, రోజుకు 86 అత్యాచారాలు జరుగుతున్నాయని, వరకట్నం హత్యలు, కుల దృహంకార హత్యలు, రోజురోజుకీ ఎక్కువ అవుతున్నాయని తెలిపారు. ఆడ పిల్లలకు విద్య, ఉద్యోగాలు అందుబాటులో లేకుండా సమానత్వం ఎలా సాధ్యమని ప్రశ్నించారు. మహిళలకు సామాజికంగా ఆర్థికంగా, రాజకీయంగా పురుషులతో పాటు సమాన అవకాశాలు కల్పించినప్పుడే అణిచివేత అంతమవుతుందని తెలియజేశారు. 76 సంవత్సరాల స్వతంత్ర భారతావనిలో ఆజాది కా అమృత ఉత్సవాలు జరుపుకుంటున్న నేపథ్యంలో సగ భాగంగా ఉన్న స్త్రీలకు ఒరిగేదేమీ లేదన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో రాష్ట్రంలో నిరుద్యోగం పేదరికం నిరక్షరాస్త కరువుతో అల్లాడిపోతున్నారని చెప్పారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని నీరుగారుస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారన్నారు. మహిళా రక్షణ కోసం, మహిళా హక్కుల కోసం చేయి చేయి కలిపి స్త్రీ సమానత్వానికై అందరం ఏకమవుదామని పిలుపునిచ్చారు. ఐద్వాలో చేరుదాం, చేర్పిద్దామన్నారు. విశాఖలో జరుగుతున్నటువంటి ఐద్వా జాతీయ కార్యవర్గ సమావేశాలు సందర్భంగా ఫిబ్రవరి 27వ తేదీన అరకులో జరుగు సెమినార్‌కు జాతీయ నాయకులు తపస్సీ ప్రహరాజ్ హాజరవుతున్నారని చెప్పారు. ఈ సెమినార్‌కు విద్యార్థులు, యువకులు, కార్మికులు, శ్రామిక మహిళలు, అభ్యుదయ వాదులు, మేధావులు, సామాజిక అభివృద్ధి కాంక్షించే ప్రతి ఒక్కరూ తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో అరుకు మండల అధ్యక్ష కార్యదర్శులు భాగ్యవతి శశికళ అనంతగిరి మండలం అధ్యక్ష, కార్యదర్శులు దేవుడమ్మ, కాసులమ్మ, డుంబ్రిగూడ అధ్యక్ష, కార్యదర్శులు కుమారి, కుసుమ అన్ని మండలాలకు చెందిన మహిళలు పాల్గొన్నారు.

## 17న స్కూల్ అసిస్టెంట్లు పదోన్నతలపై సర్టిఫికేట్స్ వెరిఫికేషన్ : డిడీ కొండలరావు

పాడేరు,ఫిబ్రవరి15,ప్రభాతవార్త

గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గల ఆశ్రమ పాఠశాల, జి.పి.ఎస్ పాఠశాలల్లో విధులు నిర్వర్తిస్తున్న ఎస్.జి.టి.లు, తత్సమాన అర్హత గల ఉపాధ్యాయులకు స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతలు కల్పించుట కొరకు ఫైనల్ సీనియారిటి లిస్టును ప్రధానోపాధ్యాయుల ద్వారా పంపించటం జరిగిందని పాడేరు గిరిజన సంక్షేమశాఖ ఉప సంచాలకులు ఐ.కొండలరావు గురువారం పేర్కొన్నారు. తదానుగుణంగా పదోన్నతలు ఇచ్చుటకు గాను అర్హత కలిగి యున్న ఉపాధ్యాయులు అందరికి సర్టిఫికేట్స్ వెరిపికేషన్ చేయవలసి ఉందన్నారు. కావున సదరు అర్హత గల ఉపాధ్యాయులు ఈ నెల 17వ తేది ఉదయం 10గం.కు పాడేరు ఉప సంచాలకులు(గి.సం.) కార్యాలయంలో సర్టిఫికేట్స్ వెరిఫికేషన్ చేయించుకొ నుటకు గాను సంబంధిత ఒరిజినల్ సర్టిఫికేట్స్‌తో హాజరు కావలసిందిగా డిడి కొండలరావు సూచించారు.

## మంత్రి గుడివాడ అమర్‌కి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే, వైఎస్ఆర్సిపి అరకు పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

పాడేరు,ఫిబ్రవరి15, ప్రభాతవార్త



రాష్ట్ర భారీ పరిశ్రమలు, ఐటి శాఖ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి విశాఖ జిల్లా డిప్యూటీ రీజినల్ కోఆర్డినేటర్ గుడివాడ అమర్నాథ్‌ని మిందిలోని ఆయన స్వగృహం వద్ద పాడేరు శాసనసభ్యులు ఆ పార్టీ అరకు పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్ప గుచ్చం అందజేసి శుభాభినందనలు తెలిపారు. పార్టీ డిప్యూటీ రీజనల్ కో–ఆర్డినేటర్‌గా నియమించిన తర్వాత తొలిసారిగా భాగ్యలక్ష్మి మంత్రి అమర్‌ని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అరకు పార్లమెంట్ నియోజకవర్గంలో తాజాగా భాగ్యలక్ష్మిని పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్తగా ప్రకటించిన తర్వాత పార్వతీపురం, పాలకొండ, కురుపాం నియోజకవర్గాల్లో శాసనసభ్యులను మర్యాదపూర్వకంగా కలిసి వచ్చారు. దానికి సంబంధించిన వివరాలను ఆ నియోజకవర్గాల పార్టీ పరిస్థితిని అమర్‌కు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి వివరించారు. అమర్‌ని కలిసిన వారిలో చింతపల్లి ఎంపీపీ కోరాబు అనూషదేవి పాల్గొన్నారు.

## భోజనాలు, వర్కర్ల బిల్లులు రూ.72 లక్షల పైబడి బిల్లును చెల్లించని రాష్ట్ర ప్రభుత్వం

### దిక్కుతోచని డ్వాక్రా సంఘాలు -బ్యాంకులకు వడ్డీ కూడా కట్టని పరిస్థితి -అప్పులు పాలైన డ్వాక్రా సంఘాలు -2019 నుండి చెల్లించని వైనం -పాడేరులో యువజన శిక్షణ కేంద్రం బంద్ -ఉపాధి కోసం గిరిజన యువతకు వలసలు తప్పని పరిస్థితి?


పాడేరు, ఫిబ్రవరి15, ప్రభాతవార్త




గిరిజన ప్రాంతాల్లో యువతకు తప్పు దారులు పట్టకుండా 2014లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన ప్రాంతాల్లో మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో గిరిజన యువత మావోయిస్టులకు ప్రభావితం కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా కోట్ల రూపాయలు వెచ్చించి పాడేరు ఐటీడీఏ పరిధిలో 5 ఐదు యువజన శిక్షణ కేంద్రాలు పాడేరు, చింతపల్లి, అరకు, పెదబయలు, వేపగుంటలలో అన్ని వసతులతో కూడిన సదుపాయాలు కల్పించిన దిశగా అప్పటి రాష్ట్ర ప్రభుత్వం గిరిజన యువతి యువతకు ఉపాధి కల్పించాలని, మావోయిస్టుల ప్రభావితం కాకుండా, ఈ ఐదు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేశారు. 2014 నుండి 2018 వరకు సజావుగా సాగిన శిక్షణ కేంద్రాలు 2019 తరువాత కోవిడ్ కారణంగా పూర్తిగా మూత పడ్డాయి అనంతరం కొన్నిరోజుల తర్వాత ఆయా శిక్షణ కేంద్రాల్లో భోజనాలు పెట్టి డ్వాక్రా మహిళలకు బ్యాంకు నుండి అప్పులు చేసి శిక్షణ పొందిన వారికి భోజనాలను పెట్టారు. అప్పటికే భోజన బిల్లులు పాడేరు ఐటీడీఏకి సమర్పించినా కోవిడ్‌లో బిల్లులు మూలన పెట్టారు. ఐటీడీఏ అధికారులు, 2021 వరకు కోవిడ్ తగ్గుముఖం పట్టాక ఐటీడీఏ అనుమతితో కొన్ని నెలలు కోవిడ్ ముందు కోవిడ్ తర్వాత శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. పాడేరు, అరకు, చింతపల్లి, వేపగుంట, పెదబయలు వైటీసీలలో 2019, 2021 వరకు బకాయిలు ఐటీడీఏ అధికారులు బిల్లులు సకాలంలో సమర్పించినా ఐటీడీఏ వారు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ విజయవాడ కార్యాలయానికి పంపినా అక్కడ నిధులు కొరత కారణంగా బిల్లును ఇప్పటి వరకు బిల్లుల మంజూరు కాలేదు. గతంలో పాడేరు ఐటీడీఏ నుండి భోజనాల బిల్లులు మూడు నెలలకు ఒకసారి ఐటీడీఏ నుండి ఇచ్చే వారు, పాడేరు ఐటీడీఏ ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ వారు డిఎస్సీ, పోలీసు, ఆర్మీ, డైవింగ్, బ్యూటీ బ్యాగ్స్, హోటల్ మేనేజ్మెంట్, బ్యూటీషన్, కుట్టు మిషన్, అల్లికలు, కంప్యూటర్, సెక్యూరిటీ, తదితర కోర్సుల్లో శిక్షణ ఇచ్చారు. పోలీసు శాఖ ఐటీడీఏ ఏపీఎస్ఎస్‌డిసి, సంయుక్తంగా శిక్షణ కార్యక్రమాలు పోలీసు, ఆర్మీ సివిల్‌లో కూడ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు, ఎన్ని కోర్సుల్లో శిక్షణలు ఇచ్చినా, భోజనాలను పెట్టిన వారికి బిల్లులు ఇంత వరకు వైటీసీలకు చెందిన బిల్లులు చెల్లింపు చెయ్యలేదు. పాడేరులో రాజీవ్ గాంధీ డ్వాక్రా సంఘం, అరకులో జాన్సీ డ్వాక్రా, చింతపల్లిలో మోదకొండమ్మ తదితరులు భోజనాలను పెట్టారు. అతి తక్కువ ధరకు మూడు పూటలా టిఫిన్, మధ్యాహ్నం, రాత్రి, స్నాక్స్‌తో రూ.100 చొప్పున ఒక్కరికి భోజనాలను పెట్టారు. రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేషన్ నిర్వీర్యం చేసింది. కార్పొరేషన్‌లో నిధులు లేక ప్రభుత్వం ఇప్పటి వరకు డ్వాక్రా సంఘాలకు బకాయిలు చెల్లింపులు చదయ్యకపోవడంతో దిక్కుతోచని స్థితిలో వారు ఉన్నారు. బ్యాంకు బాకీలు, బ్యాంకు అధికారులతో, కిరాణా, బియ్యం పాలు, కూరగాయలు వాళ్లకు డబ్బులు చెల్లించాలని వత్తిడులు వారి వత్తిడితో ఆర్థిక ఇబ్బందులతో డ్వాక్రా మహిళలకు ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు ఐటీడీఏకి స్పందనలో, జిల్లా కలెక్టర్కు విన్నవించినా బిల్లు మంజూరుకి నోచుకోలేదు, ఈ మేరకు, జిల్లా కలెక్టర్ చొరవతో ఈ నెల ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి పూర్తి బకాయిలు చెల్లింపు చేయాలని ఏపీ ఎస్ఎస్‌డిసి ఎండీకి మాట్లాడగా బిల్లు బకాయిలు పూర్తి నివేదిక ఇవ్వాలని కోరగా జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు పాడేరు ప్రాజెక్టు అధికారి సంబంధిత ఏపీ ఎస్ఎస్ డిసి ఎండీ కార్యాలయం నుండి పూర్తిస్థాయిలో వివరాలను తెప్పించుకుని వైటీసీలో పనిచేస్తున్న వర్కర్స్‌కి డ్వాక్రా సంఘాల భోజనాల బిల్లును మళ్ళీ ఐటీడీఏ ద్వారా విజయవాడ ఏపిఎస్ఎస్‌డిసికి లిఖితపూర్వకంగా బిల్లు మంజూరు చెయ్యాలని నివేదిక పంపారు. ఈ నెల 1న పంపినా ఇప్పటి వరకు ఏ విధమైన సందేశం లేదని డ్వాక్రా సంఘాల ఆవేదన చెందుతున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో తమ బిల్లుల ఇకనైనా సంబంధించిన అధికారులు చొరవ చూపి తమకు రావలసిన లక్షల రూపాయలలో ఉన్న మొత్తం చెల్లింపు చేయాలని జిల్లా కలెక్టర్‌ని వారు కోరుతున్నారు.

## దేవుపల్లి సంపూర్ణంకు ఘన సత్కారం

గాజువాక, ఫిబ్రవరి 15,ప్రభాతవార్త



ఏపి థియోలాజికల్ యూనివర్సిటీ ఉదా చిల్డ్రన్ ఆడిటోరియం నందు దేవుపల్లి సంపూర్ణంకు డాక్టరేట్ ఇన్ మినిస్టరీ అవార్డు ఇచ్చినందుకు గాను గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి సంపూర్ణంను గురువారం ఘనంగా సత్కరించారు. గాజువాక బీసీ రోడ్డు ఎమ్మెల్యే నివాసం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాగిరెడ్డి మాట్లాడుతూ భవిష్యత్ లో కూడా సమాజానికి, సంఘానికి సేవ చేయాలని సంఘం పాస్టర్లకు, దళిత క్రిస్టియన్లకు, పేద,బడుగు, బలహీన వర్గాల వారికి అండ, దండలుగా, ఉండి బాధ్యతగా పని చేయాలని కోరారు. రాష్ట్ర వైఎస్సార్ పార్టీ ప్రధాన కార్యదర్శి మారడపూడి పరదేశీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వైఎస్సార్ పార్టీ యూత్ నాయకులు వై.మస్తాన్రావు, కార్పొరేటర్లు తిప్పల వంశీరెడ్డి, భూపతిరాజు సుజాత, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మల్లుదొర మనవడు బోడి దొరకు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, జెడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర పరామర్శ



పాడేరు,ఫిబ్రవరి15,ప్రభాతవార్త

స్వతంత్ర సమరయోధులు మల్లు దొర మనవడు బోడి దొరను విశాఖ కేజీహెచ్‌లో ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి గురువారం పరామర్శించారు. మోతాదుకు మించి బీపీ మాత్రలు వాడడంతో అనారోగ్యానికి గురైన బోడి దొరను చికిత్స నిమిత్తం కేజీహెచ్‌లో చేర్చారు. ఆయనను గురువారం భాగ్యలక్ష్మి, సుభద్ర పరామర్శించి ఆరోగ్య పరిస్థితి ఆరా తీశారు. ఆయనకు మెరుగైన సేవలు అందించాలని వైద్యులను కోరారు. వారికి ఆర్థిక సాయం అందజేశారు.

### రోడ్డు ప్రమాద బాధితులకు పరామర్శ...

చింతపల్లి మండలం మారుమూల గ్రామాలైన సంపంగిపుట్టు వేమనపల్లి మధ్యలో సోమవారం రాత్రి జీపు అదుపుతప్పి బోల్తాపడ్డ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ వంచల దుర్గానికి చెందిన బోనంకి భవానిని భాగ్యలక్ష్మి జల్లిపల్లి సుభద్ర సంయుక్తంగా పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకుని మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఇదే క్రమంలో జి.మాడుగుల మండలం కులవరపాడుకు చెందిన కొర్ర చిట్టిబాబు ఇటీవల హైవే నిర్మాణ పనుల్లో నిమగ్నమై ఉన్నప్పుడు చెట్టు తనపై పడడంతో తీవ్రంగా గాయపడ్డాడు. అతను కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్నారు. అతన్ని భాగ్యలక్ష్మి, సుభద్ర పరామర్శించి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు.

## దేశవ్యాప్త సమ్మె-గ్రామీణ ప్రాంత బంద్‌కు సంపూర్ణ మద్దతు

### ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.బాలదేవ్

పాడేరు,ఫిబ్రవరి15, ప్రభాతవార్త



దేశవ్యాప్తంగా 11 కేంద్ర కార్మిక సంఘాలు 555 రైతు సంఘాలు తమ డిమాండ్లను పరిష్కారం చేయాలని కోరుతూ ఈనెల 16న దేశవ్యాప్త సమ్మె గ్రామీణ ప్రాంత బంద్‌కు ఆదివాసి గిరిజన సంఘం అల్లూరి సీతారామరాజు జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేసి కార్మికులు రైతులు చేస్తున్న పోరాటంలో ప్రత్యక్షంగా ఆదివాసులు పాల్గొని విజయవంతం చేయాలని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు కార్యదర్శులు ఎస్ ధర్మాన పడాల్ పి.బాలదేవ్ పిలుపునిచ్చారు. ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.బాలదేవ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులు చట్టాలు ఒక్కొక్కటి రద్దు చేస్తూ 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా మార్చి బడా పెట్టుబడిదారులకు కార్పొరేట్ సంస్థలకు ప్రభుత్వ రంగ సంస్థలు అప్పగిస్తుందని కార్పొరేట్ల సేవలో తరిస్తూ కార్మిక వర్గానికి అన్యాయం చేస్తున్నారని కనీస వేతనం, ఉద్యోగ భద్రత కార్మికులకు లేకుండా చేస్తున్నారని దేశానికి బువ్వ పెడుతున్న రైతన్నలకు నట్టేట ముంచుతున్నారని రైతులు పండించే పంటకు కనీసం మద్దతు ధర కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం లేదని కొనుగోలు కేంద్రాలు, కోల్డ్ స్టోరేజీలు, ఏర్పాటు చేయాలని పోరాటాలు చేస్తున్న రైతన్నలకు బిజెపి ప్రభుత్వం నిర్బంధంతో బల ప్రయోగం చేసి కేసులు పెట్టి హింసిస్తుందని లాఠీచార్జి చేసి బాష్పవాయువు ప్రయోగించి రైతులపై ఉక్కు పాదం మోపుతున్నరని కార్మిక, రైతుల సమస్యలు పరిష్కారం చేయాలని దేశవ్యాప్తంగా జరుగుతున్న కార్మిక సమ్మె గ్రామీణ బంధుకు ఆదివాసి గిరిజన సంఘం సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ ప్రత్యక్ష పోరాటంలో పాల్గొంటుందని ఈ పోరాటంలో ఆదివాసులు పాల్గొని విజయవంతం చేయాలని ఆదివాసి ప్రాంతంలో ఆదివాసులు సేకరిస్తున్న అటవీ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర ఇవ్వాలని చింతపండు రూ.60 కొనుగోలు చేయాలని పసుపు రూ.200 పిప్పలు రూ.300 కొనుగోలు చేయాలని సంతల్లో దళారీల మోసాలు అరికట్టాలని జిసిసి ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్ చేసింది.

## ఆశా కార్యకర్తలుగా గుర్తించాలి: పాడేరు ఐటీడీఏ ఎదుట దీక్ష

పాడేరు,ఫిబ్రవరి15,ప్రభాతవార్త




తమను ఆశ కార్యకర్తలుగా గుర్తించాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పాడేరు ఐటిడిఏ గేటు ముందు కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ 2వ రోజు దీక్ష చేపట్టారు. వీరిదీక్షకు సిఐటియు మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎల్.సుందర్ రావు మాట్లాడుతూ ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు ఎస్.గంగరాజు మాట్లాడుతూ కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ సమస్యల పట్ల గతంలో అనేకమార్లు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు వినతిపత్రం అందజేస్తున్న తెలియజేసినప్పటికీ కనీసం పట్టించుకోన్న పాపం పోలేదని, కావున వారి సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని అయన డిమాండ్ చేశారు. అందులో భాగంగానే ఐటిడిఏ గేటు వద్ద సామూహిక నిరాహార దీక్ష చేపట్టడం జరిగిందని అన్నారు.కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను ఆశా కార్యకర్తలుగా గుర్తించి రూ రూ.10 వేల వేతనం చెల్లించాలని, ఆశా కార్మికులకు ఇస్తున్నటువంటి రాయితులని వర్తింప జేస్తూ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేయశారు.లేని పక్షాన వారికి సంపూర్ణ మద్దతు నిస్తూ పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ కమ్యూనిటీ హెల్త్ వర్కర్ సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి ఆశా కార్యకర్తలుగా గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి ఆశా జిల్లా ప్రధాన కార్యదర్శి వై.మంగమ్మ, అధ్యక్షులు పి దాసమ్మ జిల్లా కమిటీ సభ్యులు పార్వతమ్మ కాంతమ్మ మోదకొండ, బేబీ రాణి, పద్మ, శేషులతో పాటు పాడేరు, హుకుంపేట, చింతపల్లి, గూడెం, కొయ్యురు మండలాల నుండి పాల్గొన్నారు.

## ఉడ్‌పేట జివిఎంసి ప్రాథమిక పాఠశాలలో జిల్లా స్థాయి ఎగ్జిబిషన్



యలమంచిలి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

అనకాపల్లి పట్టణంలో ఉడ్‌పేట జివిఎంసి ప్రాథ మిక పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి ఇన్‌స్పైర్ మానాక్ జిల్లా స్థాయి ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ ఎగ్జిబిషన్లో యలమంచిలి మండలం జంపపాలెం విద్యార్థి ముత్యాల నాగశివ తయారు చేసి, ప్రదర్శించిన ఎగ్జిబిట్ ఎంపిక చేశారు. నాగశివ ప్రదర్శించిన ప్రమాదాల నివారణకు గాను రైల్వే ప్లాట్ ఫామ్ ఆటో ఎక్స్‌టెన్షన్ అనే ప్రదర్శన ఈ పోటీలో గెలుపొందింది. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి వెంకట లక్ష్మమ్మ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. జిల్లా నుండి రాష్ట్ర స్థాయి ప్రదర్శనకు గాను మొత్తం 13 ప్రాజెక్టులు మన జిల్లా నుండి రాష్ట్రస్థాయికి ఎంపిక చేశారు. ఈ ప్రదర్శనలో విద్యార్థులు ముత్యాల నాగశివ, బల్లా వెంకటేష్, ఉపాధ్యాయులు కొయిలాడ రమణ అప్పలనాయుడు పాల్గొన్నారు. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీ, గ్రామ పెద్దలు అభినందించారు.

## మున్సిపల్ అధికారుల తీరుపై పలు విమర్శలు....

యలమంచిలి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త



యలమంచిలి పట్టణంలో పాత రహదారి మున్సిపల్ కార్యాలయం ఎదురుగా రోడ్డుకి ఆనుకుని మొక్కలు నాటుతున్నారు. కనీసం వాహనాలు రాకపోకలు జరిగినప్పుడు పాదాచార్యులు రోడ్డు పక్కగా నడుస్తారు అటువంటి అవకాశం కూడా లేదు. దీంతో ఇక్కడ మొక్కలు నాటడంపై పలువురు విమర్శలు చేస్తున్నారు. మున్సిపల్ అధికారులు ఎవరైనా షాపు వారు రోడ్డు ముందుగా వస్తే వెంటనే తొలగించే కార్యక్రమం చేపడతారు. కానీ స్వయంగా మున్సిపల్ అధికారులు మున్సిపల్ కార్యాలయం ముందు రోడ్డు మొక్కలు నాటడం ఎంతవరకు సమంజసమని పలువురు ప్రశ్నిస్తున్నారు దీనిపై మున్సిపల్ డిఈ వీరయ్యను వివరణ అడగా తమకు సంబంధం లేదని తమ పరివేక్షణలో టెండర్లు కూడా పిలవలేదని ఈ మొక్కలు నాటే బాధ్యత మాది కాదని చెబుతున్నారు. మరీ ఇంత దారుణంగా రోడ్డు కానుకొని మొక్కలు నాటే కార్యక్రమం మరి ఏ అధికారి చేపట్టారు తెలియాల్సి ఉంది.

## నూతన ఎంపీడీవోను మర్యాదపూర్వకంగా కలిసిన గుండాల ఎంపిటిసి, సర్పంచ్..



ఎటపాక, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

ఎటపాక నూతన ఎంపీడీవో ఎం.మురళీకృష్ణను గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, పురుషోత్తపట్నం సర్పంచ్, బుద్ధ ఆది నారాయణ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శుభాకంక్షలు తెలిపారు.

## ప్రభుత్వం ఇచ్చిన హామీలకు జీఓలు ఇవ్వాలి: సీఐటీయూ డిమాండ్

నర్సీపట్నం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త



సమ్మె నేపథ్యంలో మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలకు వెంటనే జీఓలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గురువారం నర్సీపట్నం పాత మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు మాట్లాడుతూ మున్సిపల్ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులు 2023 డిసెంబరు 26 నుండి జనవరి 12వ తేదీ వరకు తమ సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేశారన్నారు. దీనికి స్పందించిన ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలు మినిట్స్ ఇచ్చి కొన్నింటికి మాత్రమే జీఓలు ఇచ్చి మిగులు వాటికి జీఓ ఇవ్వలేదన్నారు. అలాగే ఇంజనీరింగ్, ఇతర కార్మికల సమస్యల పరిష్కారం చేయలేదన్నారు. సమ్మె కాలం వేతనంకు సమాన రోజులు పని చేయాలని పెట్టిన షరతును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు కుపరాల రాజు, రమణ, కుమారు, ప్రసాద్ తదితర్లు పాల్గొన్నారు.

## మిలాన్ ఏర్పాట్లను పరిశీలించిన పలు శాఖల అధికారులు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో ఈ నెల ఫిబ్రవరి 19 నుండి 27వ తేదీ వరకు రెండు ఫేజ్‌లుగా బీచ్‌రోడ్‌లో నిర్వహించనున్న మిలాన్–2024 సందర్భంగా పలు శాఖల ఉన్నతాధికారులు కలిసి మిలాన్ జరుగు ప్రదేశాలను ప్రత్యక్షముగా సందర్శించి, ఏర్పాట్లు జరుగుతున్న విధానాన్ని పరిశీలించారు. పోలీసు, నేవీ, రెవెన్యూ, జి.వి.ఎం.సి, ఆర్ అండ్ బి ఇతర సంబంధిత శాఖలకు చెందిన ఉన్నతాధికారులు గురువారం బీచ్ రోడ్‌ను సందర్శించి, మిలాన్–2024 జరుగు ప్రాంతాన్ని, ప్రధాన స్టేజ్ ప్లాన్‌ను, మొత్తం బీచ్‌రోడ్డు నందు ఏర్పాటు చేయనున్న భద్రతను, వీక్షకుల గ్యాలరీలను, బ్యారికేడింగ్లను ఇతర భద్రతా, నిర్వహణ ఏర్పాట్లను ప్రత్యక్షముగా అన్ని శాఖలు సమన్వయంతో పరిశీలించారు. ఈ సందర్శనలో జాయింట్ సీ.పీ కే.ఫక్కీరప్ప కాగినెల్లి, జి.వి.ఎం.సి కమీషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ, డి.సి.పి–1 వి.ఎన్.మణికంఠ చందోలు, జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాధన్, డి.సి.పి–2 ఎం.సత్తిబాబు, నేవీ ఉన్నతాధికారులు, నగర పోలీసు ఉన్నతాధికారులు ఇతర శాఖల అధికారులూ పాల్గొన్నారు.

## నర్సీపట్నం డిఎస్పీగా వెంకటరామయ్య బాధ్యతలు

నర్సీపట్నం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త



నర్సీపట్నం డిఎస్పీగా వెంకటరామయ్య గురువారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఆయన కర్నూలు జిల్లా ఆళ్లగడ్డ ప్రాంతం నుంచి బదిలీపై నర్సీపట్నం వచ్చారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు ఆయనకు స్వాగతం పలికారు. ఇంతవరకు నర్సీపట్నంలో ఏఎస్పీగా పని చేసిన అధిరాజ్ సింగ్ రాణా పదోన్నతిపై విశాఖపట్నం బదిలీ అయ్యారు. బాధ్యతలు చేపట్టిన వెంకటరామయ్య విలేకర్లతో మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు సిబ్బంది సమన్వయంతో పని చేస్తానని పేర్కొన్నారు.

## నాగాపురంలో రామాలయం పునర్నిర్మాణంకు శంకుస్థాపన

గొలుగొండ, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త



నాగాపురం గ్రామంలో రామాలయ పునర్నిర్మాణంకు శంకుస్థాపన కార్యక్రమం గురువారం ఉదయం జరిగింది. సర్పంచ్ ఎలమంచిలి రఘురామచంద్రరావు ఆధ్వర్యంలో రామాలయం పునర్నిర్మాణ పనులు చేపట్టారు. గురువారం ఉదయం యలమంచిలి శ్రీనివాస వెంకట రమణారావు, రాజరాజేశ్వరి దంపతుల చేతులమీదుగా శంకుస్థాపన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పురాతన రామాలయంలో తొలగించి ఆ అలయ ప్రాంగణంలోనే సుమారు 20 లక్షలు అంచనా వ్యాయాయంతో పనులు చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు. ఇందులో భాగంగా గురువారం ఉదయం 8.56 గంటలకు పనులకు గ్రామస్తుల సమక్షంలోనే శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ యలమంచిలి రఘురామ చంద్రరావు మాట్లాడుతూ పాత ఆలయం పురాతనమైనది కావడంతో శిథిలావస్థకు చేరుకుందన్నారు. ఇటీవలే తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నూతన ఆలయాలు నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నారని మా గ్రామం నుండి కూడా దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు. 10 లక్షల మంజూరు అయిందని వీటికి దాతల సహకారం కూడా తీసుకొని గ్రామ ప్రజలందరికీ అనువుగా ఉండే విధంగా నూతన ఆలయాన్ని నిర్మిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ముఖ్య నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు నాణ్యమైన భోజనం..



హుకుంపేట, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెను ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఎంపిపి కూడా రాజుబాబు అ న్నారు. గురువారం మండలంలోని పెదగరువు ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత బాలికల పాఠశాలలో ఆయన ఆకా శ్మికంగా సందర్శించారు. ఈ నేపథ్యంలో పాఠశాలలో విద్యార్థులకు విద్యా అభ్యాసం చేయించారు. పాఠశాలలో సమస్యలపై ఆరా తీశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మధ్యాహ్నం భోజనంలో మెను పాటించక పోవడం,నాణ్యమైన భోజనాన్ని అందించక పోవడంతో ఆయన పాఠశాల వార్డన్, హెచ్ఎంలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అనం తరం పాఠశాలలో రోజు భోజనం సక్రమంగా అందిస్తున్నారో లేదో విద్యార్థులకు అడిగి తెలుసుకోగా వారనికి మూడు రోజులు గుడ్లు పెట్టవలసి ఉండగా వారానికి ఒక్కసారి మాత్రమే గుడ్లు పెడుతున్నారని, పెరుగు, పాలు, చక్కిలి, చికేన్ కనీసం వారానికి ఒక్కసారి కూడా పెట్టటం లేదని, నాణ్యమైన భోజనం అందించటం లేదని విద్యార్థులు చెప్పడంతో ఆయన ఉపాధ్యా యులపై సీరియస్ అయ్యారు. ప్రభుత్వం అందిస్తున్న మెను సక్రమంగా అమలు చేయలని లేదంటే సహించేది లేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండల సభ్యులు విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మగ్గం వర్క్‌లో మహిళలకు ఉచిత శిక్షణ

గాజువాక, ఫిబ్రవరి 15,ప్రభాతవార్త



జీవీఎంసీ 58వ వార్డ్ ములగడ గ్రామంలోని కరోమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ కంపెనీ వారి సౌజన్యంతో, స్కిల్ డెవలప్మెంట్ లో భాగముగా ఇక్క లెర్నింగ్ ఫౌండేషన్ వారి భాగస్వామ్యంతో మహిళలకు మగ్గం వర్క్ ములగడ కమ్యూనిటీ హాల్ నందు సుమారు 32 మహిళలకు, ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. సుమారుగా 30 పని దినములు ఉచిత శిక్షణ ఇవ్వబడును. దీని వలన మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారు ఈ కార్యక్రమంనకు కరోమండల్ లేడీస్ అసోసియేషన్ సభ్యులు,ముఖ్య అతిథిగా డీజీఎం (హెచ్ ఆర్ )రెడ్డిపల్లి శ్రీనివాసరావు, అధికారులు కె శ్రీకాంత్, ఎస్. వెంకట రమణ, ఇహెచ్ఎస్ అధికారులు, ములగడ గ్రామ పెద్దలు, ధర్మాల వేణు గోపాల రెడ్డి, గురుబిల్లి రామ చంద్ర రెడ్డి, పట్నాల నారాయణ రెడ్డి, ఇక్క లెర్నింగ్ ఫౌండేషన్ కిషోర్ వారి బృందం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సీతం గర్ల్స్ హాస్టల్‌లో వసంత పంచమి వేడుకలు




మాధవధార, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

స్థానిక సీతం ఇంజనీరింగ్ కళాశాలలో వసంత పంచమిని పురస్కరించుకొని 200 మంది విద్యార్థినులు పూజాకార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణరావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామమూర్తి పాల్గొనిహా విద్యార్థులకు వసంత పంచమి విశిష్ఠతను వివరిస్తూ, వసంతం అంటే అందరికీ ఎనలేని ఆనందాన్ని ఇచ్చేదని, ఇదే రోజున పవిత్రమైన గ్రంథాలను సరస్వతీ దేవి విగ్రహం దగ్గర ఉంచి ప్రత్యేక పూజలు చేస్తారని, వసంత పంచమి రోజున సరస్వతీదేవి జన్మించిందని తెలిపారు. అందుకే ఈరోజున సరస్వతీ దేవికి ప్రత్యేక పూజలు చేయడం వల్ల ఆ తల్లి అనుగ్రహం పొందొచ్చని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ శశిభూషణ్ రావు మాట్లాడుతూ, ప్రస్తుత నేపథ్యంలో నైతిక విలువలు మరుగున పడిపోతున్నాయని వాటిని పునరుద్ధరించాల్సిన అవసరం వుందని, ప్రేమ పేరుతో యువతి యువకులు తప్పు దారిన పడుతున్నారని, వారు దీనిని అర్థం చేసుకోవాలని తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను గౌరవించి వారి సహాయ పహారాలతో వారి జీవితానికి లక్ష్యాలను, గమ్యాలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. సందర్భంగా విద్యార్థులు ప్రేమ వివాహం వలన వచ్చే, జరిగే కష్ట నష్టాల గురించి చర్చించుకున్నారు. విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించి, విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ వార్డెన్ కెప్టెన్ సత్యవేణి, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## స్థానిక నాయకులతో వార్డు వాలెంటర్లు సమీక్ష సమావేశం

### పాల్గొన్న జి.వి.ఎం.సి.డిప్యూటీ ఫ్లోర్ లీడర్ 49వ వార్డు అల్లు శంకర రావు

మాధవధార, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త



49వ వార్డు1086281 సచివాలయం పరిధిలో జి.వి.ఎం.సి. డిప్యూటీ ఫ్లోర్ లీడర్, వార్డు కార్పొరేటర్ అల్లు శంకర రావు అధ్యకతన వార్డు వాలెంటర్లలు, స్థానిక నాయకులతో సమీక్ష సమావేశం జరిపారు. సచివాలయ పరిధిల వాలెంటర్ల క్లస్టర్‌లో అభివృద్ధి, సంక్షేమ పథకాలు, ప్రజా సమస్యలపై విషయ సేకరణ వాలెంటర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ అల్లు శంకర రావు మాట్లాడుతూ రాష్ట్ర నెడ్ క్యాబ్ చైర్మన్ ఉత్తర సమన్వయ కర్త కె.కె.రాజు సహకారంతో వార్డులో అభివృద్ధి, మౌళిక వసతులు, త్వరతగతిన పూర్తి చేయడం జరిగిందని సచివాలయ పరిధిలో అర్హత కలిగివున్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేవిధంగా స్థానిక వాలెటంర్లు సేవలందించాలని, అర్హత వుండి కొన్ని టెక్నికల్ కారణాల వలన సంక్షేమ పథకాలు కొల్పోయిన వారి సమస్యలను సంబంధిత అధికారుల ద్వారా పరిష్కారించే విధంగా సచివాలయ సెక్రటరీలకు తెలియపరిచి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర భట్ట రాజుల డెవలప్మెంట్ డైరెక్టర్ ఎన్.రవికుమారు, విశాఖ ఎం.సి.డైరెక్టర్ ఐ.రవికుమార్, వార్డు సినియర్ నాయకులు జనపరెడ్డి వెంకటరావు, గ్రామ పెద్ద శ్రీ రాములు, సచివాలయం కన్వీనృ పల్లా చైతన్న, వార్డు సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాజు, వాలెంటర్లలు తదితరులు పాల్గొన్నారు.

16-2pg7exHMNWJQE.qxd:16-2pg7exHMNWJQE.qxd 1/1/02 7:42 AM Page 1



# జగన్ ప్రభుత్వానికి ఓటు ద్వారా బుద్ధి చెబుదాం.. నారా భువనేశ్వరి

## మహిళలంతా స్వయం శక్తితో ఎదగాలి



**మడకశిర టౌన్, ఫిబ్రవరి 15 ప్రభతవార్త** రాబోతున్న ఎన్నికల కురుక్షేత్రంలో ఓటే ప్రజల ఆయుధమని తెలుగుదేశం అధినేత చంద్రబాబు సతీమణి భువనేశ్వరి అన్నారు. ఓటర్ల జాబితాలో పేర్లు గల్లంతై పోతున్నాయని ప్రతి ఒక్కరు తమ ఓటును పరిశీలించుకోవాలని సూచించారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించడం కోసం అందరూ ఓటుతో సిద్ధం కావాలని నారా భువనేశ్వరి పిలుపునిచ్చారు. చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసినప్పుడు ప్రజలు చూసిన అభిమానాన్ని ఊపిరి ఉన్నంత వరకు మర్చిపోనని పేర్కొన్నారు. మడకశిర నియోజకవర్గంలోని గుడిబండ మండలం దిన్నె హట్టిలో మృతి చెందిన టిడిపి కార్యకర్త ముత్తప్ప కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. మూడు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. మడకశిర నియోజకవర్గంలో రైతులు, రైతుకూలీ పని చేసే మహిళలతో భువనేశ్వరి నిర్వహించిన ముఖాముఖికి పెద్ద ఎత్తున స్పందన వచ్చింది. రాష్ట్ర తేదేపా ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి మహిళలు, పెద్ద ఎత్తున తరలివచ్చారు. రైతులు, మహిళలు నియోజకవర్గంలో పరిశ్రమలు లేక ఏ విధంగా నష్టపోతున్నారో తనకు బాగా తెలుసని భువనేశ్వరి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహిళలకు భువనేశ్వరి గుండె నిండా దైర్యం నింపారు. చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుతో గుండెపోటుతో మృతి చెందిన నలుగురు టిడిపి కార్యకర్తల కుటుంబాలను భువనేశ్వరి పరామర్శించారు. ఒక్కో కుటుంబానికి మూడు లక్షల రూపాయల ఆర్థిక సహాయం చెక్కును ఆమె అందించారు. అనంతరం నారా భువనేశ్వరి గురువారం మడకశిర నియోజకవర్గం గుడిబండ మండలం దిన్నె హట్టి గుండెపోటుతో మృతి చెందిన టిడిపి కార్యకర్త ముత్తప్ప కుటుంబంను పరామర్శించి ఆ కుటుంబానికి మూడు లక్షల రూపాయల చెక్కును ఆమె అందజేశారు. అనంతరం పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్‌లో నారా భువనేశ్వరికి స్వాగతం పలుకుతూ గతంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో భీమా మిత్రులుగా విధులు నిర్వర్తించిన ఐదు మండలాల లతా రాణి, పూర్ణిమ తదితరులతో కలిసి సిపిఐ పార్టీ ఇన్‌చార్జ్ పవిత్ర భీమా మిత్రల డిమాండ్ల వినతిపత్రాన్ని నారా భువనేశ్వరికు అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా అధ్యక్షుడు పార్థసారధి, రాష్ట్ర తేదేపా ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, మాజీ పరిటాల సునీత, మడకశిర నియోజకవర్గం అబ్జర్వర్ పార్థసారధిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌మూర్తి, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి రాధాకృష్ణ, పట్టణ మండల కన్వీనర్లు మద్దనకుంటప్ప, దాసిరెడ్డి కుమారస్వామి, లక్ష్మినారాయణ, మనోహర్, సత్యసాయి జిల్లా మైనార్టీ అధ్యక్షులు భక్తర్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మంజునాథ్, జిల్లా కురుబ సంఘం అధ్యక్షులు గోవిందప్ప, నాయిబ్రాహ్మణ జిల్లా అధ్యక్షుడు రామాంజినేయులు, కౌన్సిలర్లు రాజా, శ్రీనివాసులు, హనుమంత ఉమాశంకర్, కళ్లుమరి సర్పంచు నాగరాజు, రామాంజినేయులు, మాజీ సర్పంచు చంద్రప్ప, సీనియర్ నాయకులు ఓబులేసు, మాధవరాజు, రామాంజినేయులు, మాజీ సర్పంచు చంద్రప్ప, సీనియర్ నాయకులు ఓబులేసు, మాధవరాజు, డాక్టర్ కృష్ణమూర్తి, మాజీ సర్పంచు జైపాల్, మహిళలు నాయకులు, కార్యకర్తలు, యువత తదితరులు పాల్గొన్నారు.

## వీణ వాద్య కచేరీలు దేశవ్యాప్తంగా జరగాలి

**- 50మంది కళాకారులతో 12 గంటల నిర్విరామ కచేరి జ్ఞానసరస్వతికి నీరాజనం**



**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 15, ప్రభాత'వార్త'** దేశవ్యాప్తంగా శాస్త్రీయ సంగీతానికి పట్టుగొమ్మలుగా నిలిచే వీణా వాద్య కచేరీలు జరగాలని స్టార్ హాస్పటల్స్ ఛీఫ్ లివర్ ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్ డా వై రాఘవేంద్రరావు అభిలషించారు. గురువారం విజయవాడలో 50 మంది కళాకారులతో 12 గంటలపాటు నిర్విరామంగా జ్ఞానప్రదాయిని శ్రీ సరస్వతి మాత జన్మదినం వసంత పంచమి సందర్భంగా జరిగిన వీణా కచేరిలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రపంచీకరణ నేపథ్యంలో పాశ్చాత్య ప్రభావం అన్ని రంగాల్లో ఎక్కువవుతుందని శాస్త్రీయ సంగీత పరిరక్షణకోసం ఇటువంటి కచేరీలు దేశవ్యాప్తంగా జరిపితే కర్నాటక సంగీతం విశిష్టతను, శాస్త్రీయ సంగీతంలోని గొప్పదనాన్ని రాబోయే తరాలకు అందించవచ్చన్నారు. సంగీత విద్వాంసులు కెఎస్ గోవిందరాజన్, మోదుమూడి సుధాకర్, సుబ్బరాయ ఫల్గుణ్, సివి రావులు ప్రసంగిస్తూ ఈ వీణా కచేరిలతో జ్ఞానప్రదాయిని సరస్వతిమాతకు నీరాజనాలందించడం శుభపరిణామమన్నారు. శ్రీ సుబ్రహ్మణ మహతి సంగీత సమితి ఆధ్వర్యంలో అష్టమ వార్షి అఖండ కచ్ఛపి మహోత్సవం సందర్భంగా ఉదయం 7,45 నుండి సాయంత్రం 7.45 వరకు ఘంటశాల సంగీత కళాశాల కళావేదికపై గురువారం జరిగిన వీణా కచేరితో కళాకారులు ఆహుతుల మన్ననలందుకున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని 50 మంది వైణిక విద్వాంసులు అమ్మవారికి వీణా కచేరితో నీరాజనాలందించారు. సుప్రసిద్ధ వైణికవిద్వాంసులు వాసా కృష్ణమూర్తి, ఈమని శంకరశాస్త్రి, సంగమేశ్వరశాస్త్రి, పప్పు సోమేశ్వరరావు, అయ్యగారి సోమేశ్వరరావు, డా సి చిట్టిబాబులను స్మరిస్తూ పొట్లూరి భారతీ కుమారి, ఘంటశాల వేంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల ల సౌజన్యంతో జరిగిన ఈ ఉత్సవంలో కెఎస్ గోవిందరాజన్, అయ్యగారి సత్యప్రసాద్, చిట్టాకార్తిక్, కొండా శశిధర్, విష్ణు గౌరీ శంకరశాస్త్రి తదితర ప్రముఖ వైణికులు పాల్గొని తమ వీణానాదంతో ఆహుతులనలరించగా పారుపల్లి సుబ్బరాయ ఫల్గుణ్, ఫణిభూషణ్, హరిబాబు, నగధరరావు, హనుమంతరావు తదితరులు ఇతర వాయిద్యాలతో సహరించారు.

## 17కోట్ల రూపాయల మంచినీటి బిల్లులు మంజూరు

**కుప్పం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త** కుప్పం నియోజకవర్గంలో ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరా చేసిన వైఎస్సార్సీ నేతలు, కార్యకర్తల నిరీక్షణకు తెరపడింది. గురువారం ఉదయం నుంచే వారి బ్యాంకుఖాతాల్లో మంచినీటి బిల్లుల నగదు జమ అయినట్లు ఫోన్లకు మెసేజ్‌లు రావడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయింది. బిల్లుల నగదు మంజూరు కావడంతో వారంతా బ్యాంకులకు పరుగులు తీశారు. కుప్పం నియోజకవర్గానికి సంబంధించి 17 కోట్లు, పలమనేరు నియోజకవర్గానికి సంబంధించి సుమారు 14 కోట్ల మేర మంచినీటి బిల్లులను ప్రభుత్వం మంజూరు చేసింది. దాదాపు నాలుగేళ్ల కాలంగా గ్రామాల్లో ట్యాంకర్లతో నీటి సరఫరా చేసిన వైఎస్సార్సీ నేతలు, కార్యకర్తలు బిల్లుల కోసం పడిగాపులు కాశారు. ఇటీవల వి.కోటలో మం త్రి పెద్దిరెడ్డి కాన్వాయ్‌ను అడ్డుకోవడం, నాలుగు రోజుల క్రిందట కుప్పం ఆర్‌డబ్ల్యుఎస్ కార్యాలయానికి తాళాలు వేసి వైఎస్సార్సీ నేతలు, కార్యకర్తలు నిరసన తెలిపిన విషయం విదితమే. గురువారం వీరికి ప్రభుత్వం నుంచి తీపికబురు అందడంతో ఆనందం వ్యక్తం చేశారు. మంచినీటి బిల్లుల సమస్య తీరడంతో పార్టీ ముఖ్య నేతలు ఊపిరి పీల్చుకున్నారు. కాగా కుప్పం నియోజకవర్గానికి బిల్లులు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చొరవతో మంజూరైనట్లు తెలిపారు.

# రాష్ట్రంలో క్షీణించిన శాంతి భద్రతలు: టిడిపి


**- ఎర్రచందనం స్మగ్లింగ్ చేస్తున్న అధికార పార్టీనేతలు - గవర్నర్‌కు టిడిపి నేతల ఫిర్యాదు**

**అమరావతి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని టిడిపి నేతలు గవర్నర్ అబ్దుల్ నజీర్‌నుకలిసి ఫిర్యాదుచేశారు.. నేరాలను ప్రేరేపిస్తూ,నేరస్థులనువైకాపా పాలకులు కంటికి రెప్పలా కాపాడుతున్నారని గవర్నర్‌కుఫిర్యాదుచేశారు.. పోలీసు వ్యవస్థను ఉపయోగించుకుంటూ ప్రతిపక్షాలు ప్రశ్నించరకుండా చూసుకుంటోందన్నారు. శేషాచలం అడవుల్లోనే దొరికే అరుదైన ఎర్రచందనంను ప్రభుత్వమే స్మగ్లర్లలో సంబంధాలు పెట్టుకుని మాఫియాను ప్రేరేపిస్తుందని వారు ఆరోపించారు.. వైకాపా నేతల ఎర్రచందనం అక్రమ రవాణాకు అదుపులేకుండా పోతోందన్నారు. ఎర్రచందనం స్మగ్లింగ్‌ను అడ్డుకున్న అన్నమయ్య జిల్లా చిన్నపల్లెగ్రామానికి చెందిన ఏఆర్ కానిస్టేబుల్ కె.గణేష్‌ను సైతంఎర్రం చందనం మాఫియా కారుతోగుద్దిచంపారని నేతలుతెలిపారు.. ఎర్రచందనం స్మగ్లరైన విజయనందరెడ్డిని ఎపిఎస్ ఆర్టీసీ వైస్‌చైర్మన్‌గా నియమించటమే కాకుండా రానున్న ఎనినకల్లో చిత్తూరు నుంచి బరిలోకి దింపేందుకు అధికారపార్టీ ఆలోచిస్తుందని అన్నారు. వైకాపా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రాష్ట్రం లో క్రైమ్ రేటు అధికంగా ఉందన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడి, ఎర్రచందనం మాఫియాకు బలైన కె.గణేష్ కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని గవర్నర్‌ను కోరారు. గవర్నర్‌ను కలిసినవారిలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు, విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దెరామ్మోహనరావు, టిడిపి జాతీయ అధికారప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్‌ఉన్నారు.



# సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలకు అధికారిక గుర్తింపు సంతోషకరం

**- రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్‌నాయక్**



**అనంతపురం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త బ్యూరో** సంత్ శ్రీసేవాలాల్ మహారాజ్ జయంతి మహోత్సవాలను అధికారికంగా గుర్తించి ప్రభుత్వం జీవో ఇవ్వడం ఎంతో సంతోషకరమని, ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి బంజారా జాతి తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్‌నాయక్ పేర్కొన్నారు. గురువారం అనంతపురంనగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో రాష్ట్ర ఎస్టీ కమీషన్ సభ్యులు వడిత్యా శంకర్‌నాయక్ పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు మాట్లాడుతూ.. సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి మహోత్సవాలను జిల్లా పండుగగా గుర్తిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆశీస్సులతో, ప్రభుత్వ పెద్దల సహకారంతో ఈ నెల 13వ తేదిన జీవో విడుదల చేయడం జరిగిందన్నారు. గుత్తి మండలం సేవాగడ్‌లో అంగరంగ వైభవంగా మూడు రోజులపాటు జయంతి ఉత్సవాలు ట్రస్టు న ఇర్వహకులు, జిల్లా అధికార యంత్రాంగం సహకారంతో ఎంతో గొప్పగా జరిగాయన్నారు. దేశానికి స్వాతంత్ర్య వచ్చాక ఎన్నో ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చాయని, రాష్ట్రంలోని, దేశంలోని 15 కోట్ల మంది బంజారాలు ఆరాధ్యదైవమైన సేవాలాల్ మహారాజ్ సేవా గడ్‌లో 285 సంవత్సరాల ముందు ఈ ర్పఅంతంలో పుట్టారని, సంచరించారని, బంజారా జాతి జాగృతి, ఆత్మగౌరవం, సంఘటితం కోసం దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో తిరుగుతూ ప్రజల్ని చైతన్యవంతం చేశారని చరిత్ర చెబుతోందన్నారు. రాష్ట్రప్రభుత్వం అధికారికంగా సేవాలాల్ మహారాజ్ జయంతినినిర్వహించేందుకు గుర్తించడం పట్ల ఎ ంతో సంతోషంగా ఉందన్నారు. సేవా గడ్ నిర్వహించిన సేవా లాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల్లో రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి కె.ఉషాశ్రీ చరణ్, స్థానిక ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి, జిల్లా పరిషత్ సీఈఓ వైఖోమ్ విధియా దేవి, డిటిడబ్ల్యూఓ తదితరులు పాల్గొన్నారన్నారు. ఈ రోజు సేవా లాల్ మహారాజ్ జయంతి చిన్న కార్యక్రమంలో మొదలైందని, రాబోయే రోజుల్లో రాష్ట్ర నలుమూలల ఈ కార్యక్రమం అధికారికంగా జరగడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆశీస్సులు గిరిజన జాతి మీద, బంజారా, లంబాడి, సుగాలి సోదరుల మీద మెండుగా ఉంటుందని ఆశిస్తున్నామన్నారు. సేవాఘడ్‌లో అభివృద్ధి పనుల కోసం నిధులు అవసరమవుతాయని ట్రస్ట్ సభ్యులు కోరడం జరిగిందని, ఈ విషయం రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని, జీవో నామ్స్ ప్రకారం నిధులు తీసుకువచ్చేందుకు తాము ప్రయత్నిస్తామన్నారు. సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తూ జీవో జారీ చేయడం పట్ల గిరిజన సంఘాల నాయకులు, బంజారా జాతి పెద్దలు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి గిరిజన బంజారా సంఘం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు.

## కాంగ్రెస్‌లో చేరిన నీలం మధు

పటాన్‌చెరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త: ఎన్ఎంఆర్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు యువనేత నీలం మధు ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. గాంధీ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి దీపా దాస్ మున్షి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి మధును కాంగ్రెస్ పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. గాంధీ భవన్‌కి బయలుదేరే ముందు చిట్కుల్ లోని మల్లిఖార్జున స్వామి దేవాలయంలో నీలం మధు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# పేద, మధ్యతరగతి విద్యార్థులకు ప్రభుత్వం మరో అద్భుత అవకాశం

## ఈ -లెర్నింగ్ ప్లాట్‌ఫాం 'ఎడెక్స్'ల మధ్య ఒప్పందం



**విజయవాడ,ఫిబ్రవరి15,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం విద్యారంగంలో మరో అడుగు ముందుకు వేసింది.పేద,సామాన్య మధ్యతరగతి విద్యార్థులు సైతం అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు అందించే కోర్సులను ఉచితంగా చదివేందుకు వీలు కల్పించింది. ప్రముఖ ఆన్‌లైన్ కోర్సుల సంస్థ "ఎడెక్స్"తో ఏపీ ప్రభుత్వం, ప్రపంచ స్థాయి వర్సిటీ కోర్సులను అందించే ప్రముఖ ఈ -లెర్నింగ్ ప్లాట్‌ఫాం " ఎడెక్స్"ల మధ్య ఒప్పందం కుదిరింది.టీచింగ్, లెర్నింగ్ కోసం కొత్త టెక్నాలజీ,బోధనా విధానాలను ఎడెక్స్,రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ సంయుక్త రూపొందించాయి.,రాష్ట్రంలోని 12 లక్షల మందికిపైగా విద్యార్థుల వరల్డ్ క్లాస్ వర్సిటీలు,ఇతర విద్యాసంస్థలు అందించే 2,000+ఎడెక్స్‌స ఆన్‌లైన్ కోర్సులను రెగ్యూలర్ కోర్సులతో పాటు ఉచితంగా చదువుకుని, సర్టిఫికెట్లు పొందే అవకాశం ఉంది. ప్రపంచంలో అత్యున్నత స్థాయి విశ్వవిద్యా లయాలు, సంస్థలకు చెందిన అత్యుత్తమ అధ్యాపకులతో రాష్ట్ర విద్యార్థులకు బోధన అందించనున్నారు. హార్వర్డ్.ఎంఐటీ.,ఆన్సర్డ్.కేంబ్రిడ్జి సహాభా అత్యుత్తమ వర్సిటీల నుంచి ఆ కోర్సుల సర్టిఫికెట్లు, క్రెడిట్లు జారీ కానున్నాయి,ఈ ఆన్‌లైన్ కోర్సుల చేయడం వల్ల రాష్ట్ర విద్యార్థులకు మంచి వేతనాలతో జాతీయ,అంతర్జాతీయ ఉద్యోగ,ఉపాధి అవకాశాలు పెరుగాయి.మన రాష్ట్రంలోని 12లక్షల మందికి ఎడెక్స్ ఒప్పందంతో ప్రయోజనాలు కలిగిస్తాయన్నారు.ప్రపంచంలో అనుహ్యాంగా మారుతున్న శాస్త్ర, సాంకేతిక రంగాలతో పాటు సామాజిక, సాంఘికశాస్త్రాలకు సంబంధించి వివిధ సబ్జెక్టులను మన విద్యార్థులు ఉచితంగా నేర్చుకునే అవకాశం, కోర్సులో ఎక్కువ వర్టికల్స్ పెట్టడం ద్వారా విద్యార్ధి తనకు కావాల్సిన వర్టికల్స్ చదువుకునే వీలు కలుగుతుంది. విదేశాలకు వెళ్ళి అక్కడి మేటి కాలేజీల్లో చదువుకోలురి ఎంతో మంది విద్యార్థులు హార్వర్డ్స్, ఎంఐటీ, ఆక్స్ఫర్ట్,కేంబ్రిడ్జి, యుఎ ి బర్కిలీ, లండన్ స్కూల్ ఆఫ్ ఏకనామిక్స్ వంటి ప్రపంచ ప్రసిద్ధి చెందిన విశ్వవిద్యాలయాలు రూపొందించిన కోర్సులను సులభంగా నేర్చుకునే వెసులుబాటు,ఆ విశ్వవిద్యాలయం వారే ఆ సబ్జెక్టులకు ఆన్‌లైన్‌లో పరీక్షలు నిర్వహించి సర్టిఫికెట్లు ఇస్తారు.ఆ క్రెడిట్స్ మన కరిక్యూమ్లో భాగమవుతాయి.తద్వారా మన పిల్లలు గ్లోబల్ స్టూడెంట్‌గా ఎదుగుతారు.ప్రొఫెషనల్. సంప్రదాయ డిగ్రీ విద్యలో లోటుపాట్లును సరిచేసి స్కిల్ ఓరియెంటెడ్ కోర్సులను అందించడం ద్వారా నైపుణ్యం కలిగిన మానవ వనరుల అభివృద్ధి,విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు అవసరమైన శిక్షణ, అభ్యసనా నైపుణ్యాలను అందించేందు ఎడెక్స్ సహకారం అందిస్తోంది.

## దివిస్ అరబిందోతో అంతరించనున్న మత్స్య సంపద

**- మత్స్యకార కుటుంబాలను ఆదుకోవాలి**

**- ఒంటిమామిడిలో మత్స్యకారుల రిలే నిరాహార దీక్షలు**

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** దివిస్ అరబిందో ఫార్మా కంపెనీల వల్ల మత్స్య సంపద నశించి పోతుందని దీనిపై ఆధారపడి జీవిస్తున్న మత్స్యకారుల కుటుంబాలను కంపెనీలు ఆదుకోవాలని మత్స్యకారులు కోరారు. తొండంగి మండలం ఒంటిమామిడి గ్రామంలో మత్స్యకారులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మత్స్యకారులు మాట్లాడుతూ గంగమ్మను నమ్ముకుని ఏళ్ల తరబడి సముద్ర వేట జీవనోపాధిగా ఆధారపడి బ్రతుకుతున్నామని, తీర ప్రాంతంలో ప్రత్యక్షంగానూ పరోక్షంగానూ ఇతర ప్రాంతాలను వచ్చే కార్మికులు, వ్యాపారస్థులు రోజుకు 2వేల కుటుంబాలు బ్రతుకుతున్నాయని, అరబిందో దివిస్ ఫార్మా షూటి కంపెనీల వలన ఈ కంపెనీలు వేసిన పైప్‌లైన్ ద్వారా వచ్చే కెమికల్ వ్యర్థాల వలన మరియు నూతనంగా నిర్మిస్తున్న సి పోర్ట్ వలన కంపెనీల వల్ల జీవనోపాధి పరిస్థితి కనిపిస్తుందని, మత్స్యకారులకు వేరే ఆధారం లేదని వాపోయారు. రేషన్‌కార్డు ఉన్న ప్రతీ కుటుంబానికి జీవనభృతి కింద నెలకు రూ.15వేల రూపాయలు శాశ్వతంగా ఇవ్వాలని, ప్రతీ కుటుంబానికి ఉద్యోగం కల్పించాలని తెప్పలు బోట్లో ఉన్న వారికి నష్ట పరిహారం ఇవ్వాలని, మండలంలో ఉండే ప్రతీ మత్స్యకార కుటుంబానికి రూ.10లక్షలు విలువ చేసే హెల్త్ కార్డు ఇవ్వాలని మత్స్యకారులు ఉండే గ్రామంలో విద్య, వైద్యం , తాగునీరు , వీధిరోడ్లు, కరెంటు, పార్కులు అభివృద్ధి పరచాలని వారు కోరారు. అనంతరం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ రైతు సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి పేకేటి హరికృష్ణ నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో చొక్కా అప్పారావు, కొడ వెంకటరమణ, చొక్కా కాశీ విశ్వేశ్వరరావు, సూరుడు రాంబాబు, చొక్కా బుల్లబ్బాయి, కోడ అప్పలరాజు, అధిక సంఖ్యలో మత్స్యకార కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## జగ్గయ్యపేటలో గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా 150 అడుగుల ఎత్తుతో భారీ జాతీయ జెండా నేడు ఆవిష్కరణ

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణం నుండి కోదాడకు పోవు రహదారిలో విష్ణుప్రియ నగర్ వద్ద ఈనెల 16వ తేదీ ఉదయం గం.11లకు రాష్ట్ర గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్ 150 అడుగుల ఎత్తుతో భారీ జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు. రాష్ట్ర గవర్నర్‌తో ఒక జాతీయ కార్యక్రమాన్ని జగ్గయ్యపేటలో నిర్వహించటం ఇదే ప్రథమం కాగా జాతీయజెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ, టిటిడి పాలకవర్గ సభ్యులు సామినేని ఉదయభాను, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైఎస్ఆర్‌సిపి యువనేత సామినేని వెంకటకృష్ణప్రసాద్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు. గురువారం జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, నందిగామ ఆర్డీఓ సాయిబాబు జగ్గయ్యపేటకు విచ్చేసి జెండా ఆవిష్కరణకు చేసిన ఏరా ్పట్లు పరిశీలించారు. ఈసందర్భంగా విప్ ఉదయభాను, మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర జిల్లా కలెక్టర్‌తో చర్చించారు. విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారి (ఎన్‌హెచ్-65) నుండి ఆంధ్రప్రదేశ్‌లోకి అడుగు పెట్టటంతోనే దేశభక్తిని ప్రబోధిస్తూ ఆహ్వానం పలుకురీతిలో భారీ జాతీయ జెండా కనువిందు చేయనున్నదనేది పాఠకులకు విదితమే. రూ60 లక్షల నిధులతో దాదాపు 1.50 ఎకరాల స్థలంలో 150 అడుగుల ఎత్తులో భారీ జాతీయ జెండాను ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా విప్ ఉదయభాను మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో రెండవ అతిపెద్ద జాతీయ జెండాను జగ్గయ్యపేటలో ఏర్పాటుచేసుకోవటం సంతోషం కలిగిస్తుందన్నారు. పట్టణ సుందరీకరణ కార్యక్రమంలో భాగంగా ఈబృహత్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. విజయవాడ ఎంపి కేశినేని శ్రీనివాస్ (నాని) కూడా ఈకార్యక్రమానికి హాజరవుతారన్నారు. కాగా ఈకార్యక్రమాల్లో కెడిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్, కౌన్సిలర్ గింజుపల్లి వెంకట్రామయ్య,విజయవాడ దుర్గామాత ఆలయ ట్రస్టీ నంబూరి రవి, సచివాలయ కన్వీనర్ గింజుపల్లి కృష్ణ, సలాది సూరిబాబు తదితర నాయకులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు అవిరళ కృషి

**-కేంద్ర మత్స్య, పశుసంవర్ధక , డెయిరీ శాఖ మంత్రి పురుషోత్తం రూపాల**

**విశాఖపట్నం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త** దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆవిరళకృషి చేస్తున్నాయని కేంద్ర మత ్స్యపశుసంవర్ధక డెయిరీ శాఖ మంత్రి పర్షోత్తం రూపాల పేర్కొన్నారు. ఎ డి ఐ పి పథకం కింద గురువారం విశాఖలోని కైలాసపురం డీఎల్బీగ్రౌండు లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో సామాజిక అధికారిత శిబిర్ పేరుతో నిర్వహించిన దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఎంపీ జీవీఎతల్ నర్శింహారావు విభిన్న ప్రతిభావంతులు హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఎండీ కుమార్‌రాజా, జిల్లా జాయింట్ కలెక ్టర్ కె మయూర్ అశోక్,ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి జిల్లాలోని దివ్యాంగులకు అందజేశారు. రూ. 2.25కోట్లతో 2,925 పరికరాలను ఆలింకో సంస్థ ఆధ్వర్యంలో తయారు చేయగా 1,589 మంది దివా ్యంగులు అధికారుల చేతుల మీదుగా గురువారం జరిగిన కార్యక్రమంలో అందుకున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజా ప్రతినిధులకు అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ విజన్, సున్నిత మనస్తత్వం కారణంగానే దివ్యాంగులకు ఇంత స్థాయిలో మంచి జరుగుతుందని అన్నారు. ప్రజల సుకాలు దుఖా ్లలు గురించి బాగా తెలిసిన వ్యక్తి రాజుగా ఉండటం మనందరి అదృష్టం గా పేర్కొన్నారు. పేదల కోసం చేసే మంచి పని ఏదైనా విస్తృత ప్రచారం కల్పించాలని ప్రసార మాధ ్యమాలనుద్దేశించి అన్నారు. అంగవైకల్యం అనేది కోరుకుంటే వచ్చింది కాదని, దురదృష్టాం వల్ల వచ్చిందని దివ్యాంగుల పట్ల మనమంతా గౌరవ మర్యాదలతో నడుచుకోవాలని రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నర్శింహారావు సూచించారు. దివ్యాంగులకు సంబంధించిన కార్యక్రమం విశాఖలో నిర్వహిస్తున్నామని చెప్పాగానే కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సానుకూలంగా స్పందించారని సహకారం అందించారని గుర్తు చేశారు. వారి ఆమెదంతో రాష్ట్ర జిల్లా యంత్రాంగం సమాయంతో దివా ్యంగుల సమస్యలు అవసరాలు తెలుసుకున్నామని చెప్పారు. ఈ మేరకు 1,589మందికి రూ.2.25కోట్ల తో 2,925 ఉపకరణాలను తయారు చేయించామని జీవీఎల్ వివరించారు. దివ్యాంగులు అనే పదం వచ్చిందని పేర్కొన్నారు. రెండు దఫాల భాజాపా పాలనలో సుమారు 45లక్షల మంది దివ్యాంగులకు ఉపకరణాలు అందించామని వచ్చే ఐదేళ్ళలో మరొక 50లక్షల మందికి పరికరాలు అందజేస్తామని జీవీఎల్ చెప్పారు. రైల్వేస్టేషన్లు, ఎయిర్‌పోర్టలలో చేపట్టే ప్రతి పనినీ దివ్యాంగులను దృష్టి లో ఉంచుకునే చేపడుతున్నామన్నారు.




రాజకీయపార్టీల ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తున్న ఎన్నికల రాష్ట్రప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా

## రాజకీయ ప్రకటనలకు ముందస్తు అనుమతి తప్పనిసరి : రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి మీనా

**విజయవాడ(గన్నవరం), ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** రానున్న ఎన్నికల్లో రాజకీయపార్టీలు ఎలక్ట్రానిక్ మీడియాలో ఎన్నికల ప్రకటనలకు ఎంసిఎంసి కమిటీ నుండి ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని రాష్ట్రప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్‌మీనా రాజకీయపార్టీలను ఆదేశించారు. రాజకీయపార్టీల ఎన్నికల ప్రకటనలపై గురువారం మధ్యాహ్నం మీనా రాజకీయపార్టీల ప్రతినిధులతో సమావేశం అయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో ప్రకటనలకు రాష్ట్రకమిటీ ఆమోదం పొందాలని, జిల్లాస్థాయిలో ప్రకటనలకు జిల్లా ఎంసిఎంసి కమిటీ నుండి ముందస్తు అనుమతి తీసుకోవాలని స్పష్టం చేసారు. రాజకీయ ప్రకటనలు ప్రసారం చేసే తేదీకి కనీసం మూడురోజుల ముందుగా రిజిష్ట్రర్ అయిన రాజకీయపార్టీలు కమిటీకి ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ధరఖాస్తును పరిశీలించిన కమిటీ రెండురోజుల్లో నిర్ణయం తీసుకుంటుందన్నారు. రాజకీయ ప్రకటనల అంశంలో ఎన్నికల కమీషన్ నియమ నిభందనలను అన్ని రాజకీయపార్టీలు పాటించాలని కోరారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఎంసిఎంసి కమిటీ సభ్యులు అడిషనల్ సీఈఓ కోటేశ్వరరావు, దూరదర్శన్ కేంద్రం విజయవాడ రీజినల్ న్యూస్ యూనిట్ డిప్యూటి డైరెక్టర్ జి.కొండలరావు, పీఐబి మీడియా కమ్యూనికేషన్ ఆఫీసర్ టి.హెన్రీరాజ్, జాయింట్ సీఈఓ వెంకటేశ్వరరావు, కమిటీ కన్వీనర్ మల్లిబాబు, రాష్ట్రంలోని ప్రధాన పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రభుత్వకార్యక్రమాలు జయప్రదం చేయటంలో మహిళాసంఘాల కీలకపాత్ర

**గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ముఖ్యకార్యదర్శి రాజశేఖర్**



**గన్నవరం(కృష్ణా), ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతం చేయటంలో మహిళాసంఘాల కీలకపాత్ర పోషిస్తున్నాయని రాష్ట్రపంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ ప్రత్యేక ముఖ్యకార్యదర్శి బి.రాజశేఖర్ అన్నారు. కృష్ణాజిల్లా కేంద్రమైన మచిలీపట్నం కలెక్టరేట్ ఆవరణలో రూ. 5కోట్లఖర్చుతో నిర్మించనున్న శిక్షణాసాంకేతిక అభివృద్ధి కేంద్రం, జిల్లాసమాఖ్య భవనాల నిర్మాణానికి గురువారం జిల్లాకలెక్టర్ పి.రాజబాబుతో కలిసి రాజశేఖర్ శంకుస్థాపన చేసారు. ఈసందర్భంగా జరిగిన సభలో మహిళాసంఘాలను ఉద్దేశించి రాజశేఖర్ ప్రసంగిస్తూ మన రాష్ట్రంలో 2000 సంవత్సరంలో ప్రారంభమైన మహిళాసంఘాలు రోజురోజుకీ అభివృద్ధి చెందుతూ బలోపేతం అయ్యాయన్నారు. మహిళాసంఘాలు పొదుపు చేయటం, రుణాలు తీసుకోవటం తీసుకున్న రుణాలను సక్రమంగా చెల్లిస్తున్నారని కొనియాడారు. మన దేశంలో బా ్యంకులు మంజూరు చేస్తున్న రుణాలలో మన రాష్ట్ర స్వయం సహాయకసంఘాలు 30శాతం బాగస్వామ్యంతో పాటు బ్యాంకు రుణాలు రూ. 20లక్షల వరకు తీసుకుంటున్నారని వివరించారు. రుణాల చెల్లింపులు 99శాతం ఉందని ఇలాంటి వ్యవస్థ ఇతర రాష్ట్రాల్లోనూ, ఇతర దేశాల్లోనూ లేదని తెలిపారు. జిల్లాకలెక్టర్ రాజబాబు మాట్లాడుతూ కలెక్టరేట్‌లో అధికారిక సమావేశాలు, అవగాహనా సదస్సులో నిర్వహించేందుకు రాష్ట్రసెర్ప్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా అందుబాటులో ఉన్న డిఆర్‌డిఏ నిధులు, కలెక్టర్ నిధులు మొత్తం రూ.5కోట్ల వ్యయంతో ఈభవనాలు నిర్మిస్తున్నట్లు చెప్పారు.

# మరో రెండు నెలల్లో తెదేపా అధికారంలోకి రానుంది : నారా లోకేష్

## రాబోయే ఎన్నికల్లో వైసీపీ కనుమరుగవ్వనుంది : మాజీ మంత్రి కోండ్రు -శంఖారావం సభకు భారీ సంఖ్యలో పోటెత్తిన జనసందోహం





రాజాం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్‌చార్జ్ కోండ్రు మురళీమోహన్ ఆధ్వర్యంలో జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అధ్యక్షతన పూరించిన శంఖారావం కార్యక్రమం బహిరంగ సభ రాజాం, పాలకొండ రోడ్డులో నిర్వహించారు. ముందుగా లోకేష్‌తో కలిసి కోండ్రు స్వర్గీయ ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో లోకేష్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ కేబినెట్ మంత్రులను అర్ధరాత్రి లేపి అడిగితే వారి శాఖలే వారికి తెలియని స్థితిలో ఉన్నారని విమర్శలు గుప్పించారు. దేశంలోనే చెత్త కేబినేట్‌గా జగన్ కేబినేట్‌కు అవార్డు ఇవ్వచ్చని ఎద్దేవా చేశారు. నాకు క్లాస్‌మేట్స్ ఉంటే సీఎం జగన్‌కు జైల్‌మేట్స్ ఉన్నారని విమర్శించారు. అవినీతిపై చర్చకు నేను సిద్ధం మీరు సిద్ధమా అని సీఎం జగన్మోహన్‌రెడ్డికి లోకేష్ సవాల్ విసిరారు. మాజీ మంత్రి కోండ్రు మురళీమోహన్ మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయన్నారు. రాష్ట్రంలో చేసిన అభివృద్ధి ఇది అని చెప్పుకోలేని దుస్థితిలో వైసీపీ నేతలు ఉన్నారన్నారు. బటన్ నొక్కుడు పేరుతో హడావుడి చేస్తూ ధరలు, పన్నుల బాదుడు, చార్జీల మోతతో పేదల గొంతు నొక్కుతున్నారని, ఇలాంటి జగన్‌రెడ్డిని రాష్ట్రం నుంచి తరిమినప్పుడే రాష్ట్రాభివృద్ధి సాకారమవుతుందన్నారు. కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా సాధించి పరిశ్రమలు తెచ్చి పెద్దఎత్తున ఉద్యోగాలిస్తామని చెప్పి మాయమాటలతో నిరుద్యోగులను నట్టేట ముంచారన్నారు. యువతరానికి పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించాలంటే అది ఒక్క యువనాయకుడు నారా లోకేష్‌తోనే సాధ్యమని అన్నారు. ఎన్నికల ముందు పాదయాత్రలో ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టారని అన్నారు. ఏటా జాబ్ కేలండర్ ప్రకటిస్తామని రెండు లక్షల 30వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామన్న సీఎం జగన్ మాట తప్పి మడం తిప్పారన్నారు. శంఖారావం సభకు వేల సంఖ్యలో పాల్గొన్న తెదేపా నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, యువతీ యువకులకు, మహిళలకు జనసేన నాయకులకు, జన సైనికులకు కోండ్రు కృతజ్ఞతలు తెలిపారు. సభ ముగింపు అనంతరం వైసీపీ నుంచి తెదేపాలోకి భారీగా చేరికలు జరిగాయి. జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వారికి పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. తెదేపా గెలుపుకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. పెనుబాక గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చీడి జగన్నాధం, పొట్నూరు గోపి, బండి లక్ష్మీనారాయణ, చీడీ గోపి, బింగి రమణ, సంతకవిటి మండలం గొల్లవలస గ్రామానికి చెందిన కొప్పల ఉమామహేష్, మద్దూరుపేట గ్రామానికి చెందిన వావిలపల్లి మహేష్, రాజాం పట్టణానికి చెందిన మాజీ డీజీ సీనియర్ వైసీపీ నాయకులు కుప్పిలి శ్రీనివాసరావు, పోలిశెట్టి రాము, లంకలపల్లి అప్పన్న, గార్లంకి బాబు, కెంబులు రాంబాబు, పిడుగు సురేష్, గంధవరపు చిరంజీవి, మాడుగుల కుమార్, వెంపటాపు సుగుణ, కె.అంజి తదితర కుటుంబాలు చేరారు.

## ఆత్మ విశ్వాసంతో విజయాలు సాధించాలి

### వైకల్యాలను అధిగమించాలి... అంధత్వం అడ్డంకి కాదు-హెచ్ఎం భరద్వాజ్‌తో ప్రత్యేక అవగాహన కార్యక్రమం



ఆముదాలవలస, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

మనిషి జీవితంలో ముఖ్యమైనవి ఒకటి పుట్టినరోజైతే రెండవది మనల్ని మనం తెలుసుకున్న రోజు అని శ్రీకాకుళం జెడ్పీ ఉన్నతపాఠశాల హెచ్ఎం దూసి సూర్యవిజయ భరద్వాజ అన్నారు. మనల్ని మనం మార్చుకోవడం ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించగలమని విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల సరుబుజ్జిలిలో ప్రత్యేక కార్యక్రమంలో భరద్వాజ మాట్లాడారు. జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్షల్లో మంచి మార్కులు సాధించడం, జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవడం అనే అంశాలపై జరిగిన అవగాహన కార్యక్రమానికి భరద్వాజ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తాను ఏడవ ఏటనే కంటిచూపును కోల్పోయానని, తల్లిని ఒంటరి చేసి కన్నతండ్రి వెళ్లిపోయినప్పటికీ తాను కృంగిపోకుండా విజయం సాధించగలిగానని విద్యార్థులకు స్ఫూర్తి కలిగించారు. జీవితంలో ఎదురయ్యే కష్టాలను అవకాశాలుగా మలచుకోవాలని సూచించారు. తాను అంధుడనైనప్పటికి ఎంతో మంది విద్యార్థులకు విద్య ద్వారా వెలుగులు నింపుతున్నానని అన్నారు. సక్సెస్‌ఫుల్ జీవితమే పక్కవాడికి వెలుగవుతుందని, విద్యార్థులు బర్నింగ్ డిజైర్‌తో పాజిటివ్ మైండ్ కలిగి ఏకాగ్రతతో మనసుపెట్టి చదవాలని పిలుపునిచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ రాబిల్లి భూషణరావు మాట్లాడుతూ విద్యార్థులు విజయావకాశాలను అందిపుచ్చుకోవాలని అన్నారు. ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం అధికారి రమేష్ సాహు మాట్లాడుతూ భరద్వాజ మాస్టారు సేవా కార్యక్రమాల్లో కూడా ముందుంటారని అన్నారు. లాస ఫౌండేషన్ ద్వారా కోట్ల రూపాయలు విలువైన కార్యక్రమాలను అందించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎం.నాగేంద్ర, డి.రామకృష్ణ, లైబ్రేరియన్ ఆకెళ్ల రామారావు, శ్రీనివాసరావు, వినోద్ రాజు, విజయ, సంగీత, విజయ్, గౌతమి, తారా చంద్, సీనియర్ అసిస్టెంట్ కె.కమలాకర్, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

## కొత్తవలసలో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం

ఆమదాలవలస, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



ఆమదాలవలస మండలం కొత్తవలస గ్రామంలో ఆర్‌బిఐ ఆదేశాల మేరకు యూనియన్ బ్యాంక్ సౌజన్యంతో ఎస్ఎస్‌టి వారి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం జరిగింది. సైబర్ మోసాల కోసం టోల్‌ఫ్రీ నెంబరు 1930,రిజర్వ్ బ్యాంక్ ఇంటిగ్రేటెడ్ అంబుడ్స్‌మన్ టోల్‌ఫ్రీ నెంబర్ 14448 నెంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తవలస క్లస్టర్ సీసీ ఈవి రమణ, ఎఫ్ఇఒ సీసీ వై.రామప్పడు, ఎం.చంద్రరావు, విఒఎ గురుగుబెల్లి భారతి, సిబ్బంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని సిఎఫ్ఎల్ సిబ్బంది సిహెచ్.వెంకటేష్ (చిన్నూ), రామారావు నిర్వహించారు.

## నియోజకవర్గ అభివృద్ధిపై సమీక్షకు సిద్ధం


ఆముదాలవలస, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు, ఈ ఐదేళ్లలో వైకాపా పాలనలో ఆముదాలవలస నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిపై సమీక్షించేందుకు తాము సిద్ధమని, చర్చించేందుకు స్థలం నిర్ణయించాలని తెలుగుదేశం పార్టీ నేతలు సవాల్ విసిరారు. గురువారం పార్టీ కార్యాలయంలో విలేకర్లతో తమ్మినేని విద్యాసాగర్ మాట్లాడుతూ నాడు పంచాయతీరాజ్ మంత్రిగా లోకేష్ రూ.205 కోట్లతో నియోజకవర్గంలో 44 రోడ్లను వేయించారని, వైకాపా అధికారం చేపట్టిన తర్వాత ఆర్అండ్‌బి సంస్థకు బదలాయించి మెయింటైన్ చేయవచ్చని చెప్పుకోవడం ఆ పార్టీకే చెల్లిందన్నారు. లోకేష్ శంఖారావంపై విమర్శలు చేయడాన్ని తప్పుబట్టారు. కేవలం టీడీపీ సాధికారత సభ్యులు 6,300 మంది ఉన్నామని, వారికి సరిపడేకళ్యాణ మండపాలు లేవు గనుక బహిరంగంగా తమ కార్యకర్తలు చర్చించుకుంటున్నామని, అయినప్పటికీ 15వేల మంది టీడీపీ కుటుంబ సభ్యులు హాజరై జయప్రదం చేశారని, అది మింగుడుపడని వైకాపా విమర్శలు చేయడం తగదన్నారు. పెనుబర్తి, దళ్లవలసలో రోడ్డు వేయలదేని విమర్శించే వైకాపా తొగరాం సర్పంచ్‌గా, నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఉండి దిబ్బలపేట, ఇసుకలపేట, నారిపేట హేమ్లెట్ గ్రామాలకు ఎందుకు రోడ్లు వేయలేదని నిలదీశారు. చంద్రబాబును విమర్శించే స్థాయి వారికి లేదని, రాజకీయ నాయకుడిగా తీర్చిదిద్దింది ఎవరో ఆత్మ విమర్శ చేసుకోవాలని సూచించారు. విలేకర్ల సమావేశంలో బోర గోవిందరావు, మొదలవలస రమేష్, నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

## హేబిటేట్ మరియు రికార్డ్స్ ఆఫ్ రైట్స్‌పై అవగాహన

పాతపట్నం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



పాతపట్నం మండలం శోభ పంచాయతీ పరిధిలో గల కరడాసింగి గ్రామంలో వెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో అటవీ హక్కుల చట్టం 2006 ప్రాప్తికి హేబిటేట్ మరియు రికార్డ్స్ ఆఫ్ రైట్స్ (నివాస మరియు హక్కుల రికార్డులు)పై అవగాహన కల్పించారు. హేబిటేట్ హక్కు పొందితే కలిగే లాభాలు గురించి, పొందిన వ్యక్తి గత హక్కుల రికార్డ్స్ ఆఫ్ రైట్స్ అంటే పుస్తకాల్లో నమోదు చేయాలి, రికార్డ్స్ ఆఫ్ రైట్స్ పొందితే కలిగే ఉపయోగాలు గురించి అవగాహన కల్పించడం జరిగింది. గ్రామ బౌండరీ పరిధిలో ఉన్న భూమిలో ఉన్న ఉమ్మడి ఆస్తులుపైన హక్కు పొందాలని, సెక్షన్ 3(1) హెచ్ ప్రాప్తికి ఫారెస్ట్ గ్రామాన్ని రెవెన్యూ గ్రామంగా మార్చుకునే హక్కు, సెక్షన్ 3(1)ఇ ప్రాప్తికి హేబిటేట్ హక్కు సెక్షన్ 3(1)సి ప్రాప్తికి అటవీ చిల్లర ఫలసాయంపై హక్కు, సెక్షన్ 3(1) డి ప్రాప్తికి పశువులు మేపుకునే స్థలంపై మరియు చేపలు పట్టుకునే హక్కుపైన అవగాహన కల్పించడం జరిగింది. ఈ శిక్షణలో కరడా, శింగి, కొమ్మలగూడ, గులిమి శింగి గూడ, లక్ష్మిగూడ, బెన్నాడు గూడ, బూర్జగూడ, చింతగూడ మరియు రెంగూడ గ్రామాల నుంచి 74 మంది పాల్గొన్నారు. రిసోర్స్ పర్సన్‌గా ఎ.చిరంజీవిరావు, ఏరియా కోఆర్డినేటర్ నాగరాజు, సమన్వయకర్త జి.జగన్నాథం, మొబలైజర్ సవర కామేశ్వరరావు, కొత్తూరు వెలుగు అసోసియేషన్ సిబ్బందితో ఈ శిక్షణ నిర్వహించడం జరిగింది.

## జోన్2 స్కూల్ లెవల్ గ్రిగ్స్ పోటీల్లో సత్తా చూపిన కొరసవాడ పాఠశాల విద్యార్థులు

పాతపట్నం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



జోన్ 2 స్కూల్ లెవల్ గ్రిగ్స్ డివిజనల్ స్థాయి పోటీలు టెక్కలిలో జరిగాయి. ఈ ఆటలలో జెడ్పీహెచ్ఎస్ కొరసవాడ పాఠశాల నుంచి వివిధ ఆటల విభాగాల్లో కబడ్డీ, షాట్‌ఫుట్, 300, 1500 మీటర్ల రన్నింగ్, ట్రిబుల్ జంప్, లాంగ్‌జంప్, హైజంప్ మొదలైన విభాగాల్లో 17 మంది విద్యార్థులు విజయం సాధించారు. వీరికి హెచ్ఎం బి.సింహాచలం, డివిఎస్ఆర్‌వి మహాలక్ష్మి, ఎం.రామారావు, పీడీ జె.కృష్ణ, సిబ్బంది అభినందనలు తెలిపారు.

## ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో ఇరువురికి గాయాలు

ఆముదాలవలస, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో ఇరువురు వ్యక్తులకు తీవ్ర గాయాలైనట్లు 108 సిబ్బంది తెలిపారు. గురువారం సాయంత్రం ఆముదాలవలసలో అండర్ టన్నెల్ వద్ద ఎదురెదురుగా వస్తున్న వాహనాలు ఢీకొనడంతో ఒరిస్సాకు చెందిన దీపక్‌నాయక్, మున్సిపాలిటీలోని మన్నయ్యపేటకు చెందిన దుర్గారావులకు తీవ్ర గాయాలైనట్లు 108 సిబ్బంది దుర్గారావు, చిన్నారావులు తెలిపారు. వీరిని శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రికి 108లో తరలించారు.

## కొనకేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న సాయిరాజ్

కంచిలి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



కంచిలి మండలం కొన్నాయిపుట్టుగ గ్రామంలో వెలసియున్న శ్రీశ్రీశ్రీ మాకొనకేశ్వరి 40వ వార్షికోత్సవం సందర్భంగా మాజీ శాసనసభ్యులు పిరియా సాయిరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ పైల దేవదాసురెడ్డి, సర్పంచ్ ప్రతినిధి భైరవిసాహు, గ్రామపెద్దలు, కమిటీ సభ్యులు తదితరులున్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన సబ్‌కలెక్టర్

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాలను టెక్కలి సబ్‌కల్టెర్ నూరుల్ కమర్ గురువారం పరిశీలించారు. సంతబొమ్మాళి ఆదర్శ పాఠశాల, ఉన్నతపాఠశాల సచివాలయం పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఓటర్ల జాబితాలో తప్పులను సరి చేయాలని అలాగే డెత్‌లను డబుల్ ఎంట్రీలను తొలగించాలని సిబ్బందికి ఆదేశించారు. వలసపోయిన వారు ఓటరు జాబితాలో ఉంటే డోర్‌టుడోర్ వెళ్లి పరిశీలించి జాబితాలో నుంచి వెంటనే తొలగించాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ పరిశీలనలో ఆయన వెంట రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ చంద్రమౌళి, వీఆర్వో రమేష్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## గృహనిర్మాణాలను వేగవంతం చేయండి

బూర్జ, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



గృహ లబ్ధిదారులు గృహనిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా హౌసింగ్ ప్రాజెక్ట్ అధికారి గణపతిరావు సూచించారు. గురువారం పెదలంకాం,వావాం గ్రామాల్లో ఆయన గృహనిర్మానాలను హౌసింగ్ లేఅవు ట్‌లను పరిశీలించారు. అనంతరం లబ్ధిదారులతో మాట్లాడుతూ ప్రభుత్వం గృహ నిర్మాణాల కోసం లబ్ధిదారులకు ఎన్నోఅవకాశాలను కల్పిస్తుం దన్నారు. ఈ అవకాశాలను లబ్ధిదారులు సది ్వనియోగం చేసుకోవాలని కోరారు. లబ్ధిదారులకు గృహనిర్మాణాల్లో బిల్లుల చెల్లింపులో ఎటువంటి ఇ బ్బందులు ఉన్నా తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. అనంతరం స్థానిక హౌసింగ్ కార్యాలయంలో హౌసింగ్ ఏఈ కొరికాన లక్ష్మినారాయణతో మాట్లాడారు. గృహాలు మంజూరు అయినప్పటికీ అంతవరకు పనులు చేపట్టని వారి వివరాలను నమోదు చేసినట్లయితే వారి స్థానంలో వేరొకరికి అవకాశం కల్పించాలన్నారు.అలాగే లబ్ధిదారులకు మరుగుదొడ్ల నిర్మాణంపై అవగాహన కల్పించాలని చెప్పారు. వీటిని పూర్తి చేయవల్సిన బాధ్యత హౌసింగ్ సిబ్బందిపై ఉందన్నారు. ఆయనతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు మండలంలో విద్యుత్‌కు అంతరాయం

వీరఘట్టం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

వీరఘట్టం ఉపకేంద్రం పరిధిలో ఈ నెల 16వ తేదీ శుక్రవారం విద్యుత్‌కు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి.జి.కె.మూర్తి గురువారం విలేకర్లకు తెలిపారు. వీరఘట్టం ఉపకేంద్రం నిర్వహణ పనులు మరియు 33 కెవి వీరఘట్టం ఫీడర్‌కి దగ్గరగా ఉన్న చెట్లు కొమ్మలు తొలగింపు, కొత్త 33 కెవి స్విచ్ వేయడం జరుగుతుందన్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపి వేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ విషయంలో విద్యుత్ వినియోగదారులు తమకు సహకరించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

## ఉత్తమ వలంటీర్ల సేవా పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమాలు

కంచిలి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

ఈ నెల 16 నుంచి 22 వరకు ప్రతి ఏటా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఉత్తమ వలంటీర్ల సేవా పురస్కారాలు ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఈ నెల 16వ తేదీన జాడుపూడి, మకరాంపురం, కేశరపడ, అంపురం సచివాలయాలు, 17వ తేదీన డీజీపురం, పోలేరు, కుంబరినౌగాం, ముండల సచివాలయాలు, 19వ తేదీన బొగాబెణి, పురుషోత్తపురం, కొల్లూరు, మఠంసరియాపల్లి సచివాలయాలు, 20వ తేదీన బూరగాం, జలంత్రకోట, గోకర్ణపురం సచివాలయాలు, 21వ తేదీన కంచిలి1, కంచిలి 2, పెద్దశ్రీరాంపురం సచివాలయాలు, 22వ తేదీన తలతంపర1, తలతంపర 2, మండపల్లి, కొక్కిలిపుట్టుగ గ్రామ సచివాలయాల పరిధిలో ఈ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



## పర నింద-ఆత్మ స్తుతి..!.

శ్రీకాకుళం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త ప్రతినిధి

ఉత్తరాంధ్రాను దోచుకుంటున్న మూడు కుటుంబాలను తరిమి కొట్టాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపునిచ్చారు. రెండు నెలల్లో టీడీపీ-జనసేన అధికారంలోకి రావడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు. గురువారం ఎచ్చెర్లలో జరిగిన శంఖారావం సభలో ఆయన మాట్లాడుతూ ఎప్పటిలాగానే పరనింద-ఆత్మస్తుతి తీరుగా వ్యవహరించారు. అన్ని సభల్లో చెప్పినట్టే ఇక్కడ కూడా అదే వల్లె వేశారు. కొత్తగా చెప్పిందేమీ కనిపించలేదు...వినిపించలేదు..2024 ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకి కరెంట్ పోవాలని ఆయన ఆకాంక్షించారు. రోజూ ఎంతో మంది రోడ్డు ప్రమాదాల్లో మృత్యువాత పడుతున్నా జగన్ సర్కార్ పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఇలాంటి రోడ్లపై ఎందుకు ప్రయాణించలేకపోతున్నావని ఆయన ఈ సందర్భంగా జగన్‌ని ప్రశ్నించారు. ఇచ్ఛాపురం నుంచి ఎచ్చెర్ల వరకూ ఏం చెప్పారో అదే ఆయన ఈ సభలో కూడా చెప్పుకొచ్చారు. ఇంతన్నాడోయ్.. అంతన్నాడోయ్...ట్రైపులో చెప్పిందే చెప్పి హామీల వర్షం కురిపించి, పర నింద-ఆత్మ స్తుతితో మరిపించి.. సభను ముగించారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కిమిడి కళా వెంకట్రావుతో పాటు టీడీపీ-జనసేన నాయకులు, కార్యకర్తలు కూడా ఈ సభలో పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమానికి ప్రాధాన్యం : ఎమ్మెల్యే రెడ్డి శాంతి

హిరమండలం/పాతపట్నం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



రాష్ట్ర రోడ్ల అభివృద్ధి, రాష్ట్ర ప్రజలు సంక్షేమం, ప్రజాశ్రేయస్సు, విద్య, వైద్యం, రైతుల శ్రేయస్సు, మహిళల శ్రేయస్సు, పథకాలు ఇలా అన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డితోనే సాధ్యమని పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యురాలు రెడ్డి శాంతి అన్నారు. గురువారం పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యురాలు రెడ్డి శాంతి సోద గ్రామంలో రూ.200.00లక్షలతో స్టేట్ డెవలప్‌మెంట్ స్కీం నిధులతో చేపట్టిన కిమిడి-రుగడ రహదారి అభివృద్ధిపనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శాంతి మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధి ఇంకా కొనసాగాలన్నా మళ్లీ మళ్లీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సోద సర్పంచ్ ఎ.పార్వతి, గోళ్ల సుధాకరరావు, జెసిఎస్ మండల కన్వీనర్ ఎ.సూర్యం, వైస్ ఎంపీపీ ఎస్.ప్రదీప్,సర్పంచ్ ప్రతినిధులు తూలుగుప్రవీణ్, గేదెల సూర్యం,సర్పంచ్ ఎస్.ఆనందరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు,కార్యకర్తలు,ఆర్అండ్‌బి శాఖ డీఈ సాగర్,జెఈఈ బి.గోపాలరావు పాల్గొన్నారు.

## జోన్2 గ్రిగ్స్ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు ఉపాధ్యాయ సిబ్బంది అభినందనలు

కొత్తూరు, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



టెక్కలి జెడ్పీ హైస్కూల్‌లో ఇటీవల టెక్కలి, పాతపట్నం నియోజకవర్గాల స్థాయి గ్రిగ్స్ మీట్ అంతర పాఠశాలల స్థాయి పోటీలలో పాల్గొని విజయ ఢంకా మోగించిన కడుము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులను, ఆ పాఠశాల హెచ్ఎం గొర్లె తిరుమలరావు అభినందించారు. ఈ సందర్భంగా తిరుమలరావు మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో రాణించినచో మానసిక, శారీరక వికాసం సాధించగలరని అన్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు జన్ని చిన్నయ్య మాట్లాడుతూ నాయకత్వ లక్షణాలను, పోటీతత్వాన్ని సే ్నహభావాన్ని, క్రమశిక్షణలను ఈ ఆటలాడే ప్రక్రియనందు అలవర్చుకోవచ్చని అన్నారు. బాలికల విభాగంలో వాలీబాల్, కబడ్డీ, బ్యాడ్మింటన్ మూడు విభాగాల్లో ఈ పాఠశాల విద్యార్థులు ప్రథమస్థాయిని సాధించారు. 100 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో బి.హిమబిందు, వి.లహరి, లాంగ్‌జంప్ పోటీల్లో ద్వితీయ విజేతగా బి.హిమబిందు, షార్ట్‌పుట్ పోటీలలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో బి.హిమబిందు, కె.సోనియా, డిస్క్‌త్రో పోటీలలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో బి.సుశ్మిత, బి.పూజలు, పరుగు పోటీలలో ప్రథమస్థానంలో బి.హిమబిందు గెలుచుకున్నారు. జూనియర్ బాలుర విభాగంలో 1500 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ విజేతగా కె.చందు, 4 ఇన్‌టు 100 రిలే పరుగు పందెంలో తృతీయ స్థానంలో బి.అభి, హేమంత్, దేవా, ధనుంజయలు గెలుపొందారు. సీనియర్స్ బాలుర విభాగంలో షాట్‌పుట్ పోటీల్లో ప్రథమ విజేతగా వి.కుణాకర్, బాలికల జూనియర్ నాలుగు వందల మీటర్ల పరుగు పందెం విభాగంలో కె.సోనియా ద్వితీయ స్థానంలో, డిస్క్‌త్రో పోటీలలో ద్వితీయ విజేతగా వి.కరుణాకర్, 1500 మీటర్లు పరుగు పందెంలో తృతీయ స్థానాన్ని ఎల్.తరుణ్‌లు గెలపొందారు. మిక్కిలి చిత్తశుద్ధితో కూడిన కఠోర సాధన చేసి విజేతలుగా నిలిచిన వీరంతా పాఠశాలకు గర్వకారణంగా నిలిచారని ప్రధానోపాధ్యాయులు గొర్లె తిరుమలరావు, వ్యాయామ ఉపాధ్యాయులు జన్ని చిన్నయ్య, ఉపాధ్యాయ, బోధనేతర సిబ్బంది కొనియాడారు. వ్యక్తిగత ఛాంపియన్ షిప్‌ను ఈ పాఠశాల విద్యార్థిని బి.హిమబిందు సాధించడం ఆల్‌రౌండ్ చాంపియన్‌షిప్‌ను కడుము జిల్లా పరిషత్ ఉన్నత పాఠవాల సాధించడం టెక్కలి డివిజన్‌కే గర్వకారణమని పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ బూరాడ రమేష్, వైస్‌చైర్మన్ భూపతి లక్ష్మీ తదితరులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం గొర్లె తిరుమలరావు, ఉపాధ్యాయులు తూతిక సురేష్, దార జ్యోతి, పెయ్యల రాజశేఖరం, బండారు గాయత్రి, వల్లూరు లక్ష్మునాయుడు, శివకల శ్రీవాణి, బత్తుల వినీల, పడాల సునీల్, జన్ని చిన్నయ్య, కుదమ తిరుమలరావు, ముదిల శంకరరావు, కింజరాపు నిర్మలాదేవి, బోనెల కిరణ్‌కుమార్, గేదెల వెంకట భాస్కరావు, గుంటు చంద్రం, వై.నరేంద్రకుమార్, రవికుమార్ మహాపాత్రో, సస్మితాపాడి, సింగంశెట్టి మురళీకృష్ణ పాల్గొన్నారు.

## అందరి అభిమాని 'పేరాడ'

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



జిల్లాలోనే వైసీపీ కేడర్ అందరి అభిమానాలు పొందిన వ్యక్తి శ్రీకాకుళం వైసీపీ పార్లమెంట్ నియోజకవర్గం ఇన్‌చార్జ్, రాష్ట్ర కళింగ కార్పోరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ అని చెప్పక తప్పదు. సామాన్య కార్యకర్తల నుంచి మంత్రుల వరకు సౌమ్యుడిగా, స్నేహశీలిగా పేరుపొందారు. నందిగాం మండలం కనితూరు గ్రామంలో ఒక సాధారణ కుటుంబంలో జన్మించిన పేరాడ రాజకీయంగా అంచెలంచెలుగా ఎదిగారు. 2019లో టెక్కలి నియోజకవర్గం నుంచి టీడీపీకి చెందిన అప్పటి మంత్రిపైన శాసనసభ్యునిగా పోటీ చేసి ఓటమి పొందారు. జిల్లాలో వైసీపీ శాసనసభ్యుడు, శాసనమండలి సభ్యులు, మంత్రులతో అత్యంత సన్నిహిత సంబంధాలు కలిగిన వ్యక్తిగా గుర్తింపు పొందారు. స్వర్గీయ బొడ్డేపల్లి రాజగోపాలరావు జయంతి ఉత్సవాలు ప్రభుత్వపరంగా జరిపించేందుకు ఈయన కీలకపాత్ర పోషించారు. అటు నుంచి జిల్లాలోని పలు ప్రాంతాల్లో బొడ్డేపల్లి రాజగోపాలరావు విగ్రహాలు ఆవిష్కరించబడ్డాయి. అలాగే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జల్లెడ పట్టి శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పజెప్పడం జరిగింది. జిల్లాకు చెందిన మంత్రులు ధర్మాన ప్రసాదరావు, డాక్టర్ సీదిరి అప్పలరాజు, నరసన్నపేట శాసనసభ్యుడు ధర్మాన కృష్ణదాసు, ఎంఎల్‌సి దువ్వాడ శ్రీనివాస్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, సాయిరాజ్, ఎంఎల్‌సి నర్తు రామారావుతో పాటు జిల్లాకు చెందిన శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులతో వివాద రహితుడుగా గుర్తింపు ఉంది. ఈయన జన్మదినం నేడు శుక్రవారం రథసప్తమి రోజు జరుపుకోనున్నారు. ఆహ్వాన కమిటీ ద్వారా జిల్లాలోని వైసీపీ శ్రేణులందరికీ ఆహ్వానాలు ఇవ్వడం జరిగింది. భారీ ఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చి పేరాడకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయనున్నారు. కోటబొమ్మాళి మండలం నుంచి కీలక నేతలైన ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావు, సీనియర్ నాయకులు అన్నెపు రామారావు, పేరాడ వెంకటరావు, కళింగ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, మండల ఉపాధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు నూక సత్యరాజు, మండల జెసిఎస్ కన్వీనర్ గడ్డవలస నాగభూషణరావు, కోటబొమ్మాళి సర్పంచ్ కాళ్ల సంజీవరావు, మండల విప్ బొడ్డు అప్పన్న తన అభిమాన నాయకునికి శుభాకాంక్షలు తెలియజేసేందుకు సిద్ధమయ్యారు. మండలంలోని వైఎస్సార్ సీపీ శ్రేణులంతా శుభాకాంక్షలు చెప్పేందుకు శుక్రవారం తరలి వెళ్లనున్నారు.

**CHANGE OF NAME & DOB**

I, **Chandrasekharam Andala,** my Army No.15326381P, Rank : HAV, now serving in Indian Army R/at D.No.1-5, Kotturu Village, Tallabhadra Post, Mandasa Taluka, Srikakulam Dist., Andhra Pradesh State, Pin : 532243, my wife name **A. MOHINI** and also DOB **13-05-1986** which is wrong to **ANDALA MOHINI** and DOB **01-01-1989** which is correct. Vide affidavit No.86AA321213.

# ఓటిటిలోకి 'భామా కలాపం'

ఆహా స్టూడియోస్‌తో కలిసి బాపినీడు, సుధీర్ ఈదర అసోసియేషన్ డ్రీమ్ ఫార్మల్స్ భామా కలాపం2 నిర్మించారు. ప్రియమణి ప్రధానపాత్రలో నటించిన ఈచిత్రంలో సీరత్‌కపూర్, శరణ్య , రఘు ముఖర్జీ, బ్రహ్మాజీ నటిస్తున్నారు.. ఈచిత్రానికి అభిమన్యు తడిమేటి దర్శకత్వం వహించారు. ఈచిత్రం భామాకలాపం 2 . ఫిబ్రవరి 12న ఆహాలో స్ట్రీమింగ్ కానుంది.. ఈక్రమంలో యూనిట్ మీడియాతో మాట్లాడింది... ప్రియమణి మాట్లాడుతూ, భామా కలాపం 2లో అన్ని డబుల్ ఉంటాయన్నారు.. ఎక్కువథ్రిల్స్ , ట్విస్టులు ఉంటాయన్నారు.. అంతేకాకుండా ఈ సారి



కస్త్రా డేంజరస్‌గా కూడ ఉంటుందన్నారు.. అదేంతో తెలుసుకోవాలంటే సినిమానుచూడాలన్నారు. మా దర్శకుడు అభిమన్యుతో రెండో సినిమా చేస్తున్నానని అన్నారు. ఆయన తక్కువగా మాట్లాడతారన్నారు.. కానీ పనిని అద్భుతంగా చేస్తారన్నారు.. ప్రతి పాత్రకు ఇంపార్టెన్స్ ఉంటుందని తెలిపారు. దీపక్ మా అందరినీ బాగా చూపించారని, హౌస్‌వైఫ్ అంటే అన్ని బాధ్యతలను నిర్వర్తిస్తుందన్నారు. మహిళతలచుకుంటే ఏమైనా సాధించగలరు అని అనాననరు. ఫిబ్రవరి 16న ఆహాలో స్ట్రీమింగ్ కానుందని తెలిపారు. ప్రేక్షకులు మా చిత్రాన్ని చూసి ఆదరించాలని అన్నారు. దర్శకుడు అభిమన్యు మాట్లాడుతూ, టీజర్, ట్రైలర్‌కుమంచి స్పందన వచ్చిందన్నారు.. సినిమాను కూడా అలాగే ఆదరిస్తారని కోరుకుంటున్నానని తెలిపారు. కార్యక్రమంలో సీరత్‌కపూర్, నటి శరణ్య, ఆహా బిజినెస్ హెడ్ వాసు, ఎడిటర్ విప్లవ్, ఆర్ట్‌డైరెక్టర్ కిరణ్ తదితరులు మాట్లాడారు.

# సుధీర్‌బాబు 'హరోం హర'


హీరో సుధీర్‌బాబు పాన్‌ఇండియా చిత్రం హరోం హర.. విడుదలకు సిద్ధమైంది.. సెహరి ఫేమ్ జ్ఞానసాగర్ ద్వారక దర్శ కత్వంలో ఎస్‌ఎస్‌సిబ్యానర్‌పై సుమంత్ జినాయుడు నిర్మిం చారు. ఈచిత్రం సుధీర్ బాబును మునుపెన్నడూ లేని ఇంటెన్స్ అవతార్‌లో ప్రజెంట్ చేస్తోం ది. ఇప్పటికే విడుదలైన టీజర్ ఆకట్టు కుంది.. మేకర్స్ ఇపుడు ఫస్ట్‌సింగిల్, హరోం హర విడుదల చేయటం ద్వారా మ్యూజిక్ ప్రమోషన్స్‌ను స్టార్ట్‌చేశారు.. చైతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తు న్నారు. ఇది



ఓ ఫెరోషి యస్ హీరో అద్భుత కథ అని మేకర్స్ తెలిపారు. కళ్యాణ్ చక్రవర్తి త్రిపురనేని ఈపాటను పవర్‌ఫుల్ లిరిక్స్ రాశారు. అనురాగ్‌కులకర్ణి డైనమిక్ వాయిస్ అందిం చారు.. చిత్తూరు జిల్లా కుప్పంలో 1989నాటి నేప థ్యంలో ఈచిత్రం ఉంటుం దని మేకర్స్ తెలిపారు.. కుప్పంయాసలో సుధీర్‌బాబు డైలాగులుచెప్పారు. . భారీ బడ్జెట్‌తో రూపొందుతోంది.. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఈ సినిమాను విడుదల చేయనున్నారు.

# 'పద్మ వ్యూహంలో చక్రధారి' టైటిల్

ప్రవీణ్ రాజ్‌కుమార్ హీరోగా, శశి కాటిక్కో, అషురెడ్డి కీలకపాత్రల్లో సంజయ్‌రెడ్డి బంగారపు దర్శకత్వంలో ఓయూనిక్ ప్యూర్ లవ్ ఎమోషనల్ డ్రామా రూపొందుతోంది... కెఓ రామరాజు నిర్మిస్తున్నారు. ఈచిత్రానికి పద్మవ్యూహంలో చక్రధారి' అనే టైటిల్ పెట్టారు. ఈసందర్భంగా టైటిల్ లాంచ్ ఈవెంట్ నిర్వహించారు.. ముఖ్యఅతిథి దర్శకుడు శ్రీరామ్ ఆదిత్య మాట్లాడుతూ, పద్మవ్యూహంలో చక్రధారి టైటిల్ , పోస్టర్ చాలా ఆసక్తికరంగా ఉన్నాయన్నారు. ప్రవీణ్



రాజ్‌కుమార్, ఆషురెడ్డి, శశికా టిక్కో తదితరులు నటిస్తున్నారని తెలిపారు.. ఈసినిమా కచ్చితంగా మంచి విజయం సాధిస్తుందనే నమ్మకం ఉందన్నారు. దర్శకుడు మాట్లాడుతూ, టైటిల్ యూనిక్‌గా ఉందన్నారు. కంటెంట్ కూడ భిన్నంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ప్రవీణ్‌రాజ్‌కుమార్, చిత్ర దర్శకఉడు సంజయ్‌రఎనడ్డి, శశికా, ఆషురెడ్డి, దర్శకుడు వీరశంకర్, మధునందన్ తదితరులు మాట్లాడారు.



న్యూ ఫొటో లుక్: శ్రియాశరణ్

# సంపూర్ణేష్ బాబు 'బంగారు గుడ్డు'


బర్నింగ్ స్టార్ సంపూర్ణేష్‌బాబు హీరోగా గోపీనాథ్ నారాయణమూర్తి దర్శకత్వంలో న్యూ నార్మల్ ఫిల్మ్ ఫ్యాక్టరీ , పీవీఎస్ గరుడవేగ లాంటి సూపర్‌హిట్ అందించిన జ్యోస్టార్ ఎంటర్‌ప్రైజెస్ బ్యానర్లపై కేఎం ఇలంచెజియన్, ఎం, కోటేశ్వరరాజు తెలుగు, తమిల, ద్విభాష చిత్రాన్ని నిర్మిస్తు న్నారు... హోల్సమ్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈచిత్రానికి బంగారు గుడ్డు అనే క్యాచి టైటిల్‌పెట్టారు.. మంచి భావోద్వేగాలతో కూడిన వినోదంతో రూపొందుతున్న ఈచిత్రం ఫస్ట్‌లుక్, టైటిల్ పోస్టర్‌ను వాలంటెన్స్‌డే సందర్భంగా రిలీజ్ చేశారు.. ఫస్ట్‌లుక్ పోస్టర్‌చాలా క్యూరియాసిటీని



పెంచింది.. వాలంటైన్స్‌డే రోజున టైటిల్ లుక్‌ను ఎందుకు విడుదలచేశామో సినిమా చూసినపుడే ప్రేక్షకులకు అర్ధమవుతుందని దర్శకుడు తెలపిఆరు. సంపూర్ణేష్‌బాబుతోపాటు కామెడీ కాదల్ రోబో శంక్, సురభి శుక్లా, మొట్టై రాజేందర్, చరణ్‌రాజ్, దువ్వాసి మోహన్, సురేఖవాణి కీలకపాత్రల్లో నటిస్తున్నారు. అలనాటి హీరోయిన్ కిరణ్, సంగీత దర్శకడు షమీర్ టాండన్ ట్యూన్‌చేసిన అద్భుతమైన డ్యాన్స్ నెంబర్‌తోరీఎంట్రీ ఇస్తున్నారు.

# శివకార్తికేయన్ చిత్రం ప్రారంభం

శివకార్తికేయన్ హీరోగా, ఏఆర్ మురుగదాస్ దర్శకత్వంలో శ్రీలక్ష్మీ మూవీస్ పాన్‌ఇండియా స్థాయిలో భారీగా నిర్మిస్తున్న చిత్రం పూజా కార్యక్రమాలతో ప్రారంబమైంది.. తెలుగు, తమిళ్‌లో రూపొందు తోంది.. ఈచిత్రం షూటింగ్ ప్రారంభమైంది.. అనేక బ్లాక్‌బస్టర్ చిత్రాలను అందించిన ఏఆర్‌మురుగదాస్ దర్శకత్వంలో టాప్ లీడ్ యాక్టర్ శివకార్తికేయన్ హీరోగా రాబోయే యాక్షన్





చిత్రమిది..షూటింగ్‌ను ప్రారంభించినట్టు మేకర్స్ తెలిపారు. దర్శకుడు ఏఆర్ మురుగదాస్ తన పాపులర్ టెల్లింగ్ స్టయిల్‌లో యూనిక్ సెట్టింగ్‌తో ఈచిత్రాన్ని రూపొందించాలని ప్లాన్ చేస్తున్నారు. హీరో శివకార్తికేయన్ కెరీర్‌లో ఇది బిగ్గెస్ట్ మూవీ అని అన్నారు.. కన్నడ నటి రుక్మిణి వసంత్ ఈచిత్రంతో హీరోయిన్‌గా నటించనునానసరు. శ్రీలక్ష్మీ మూవీస్ సంస్థ పాన్‌ఇండియా స్థాయిలో భారీస్థాయిలో ఈచిత్రాన్ని నిర్మిస్తోంది.. అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు.

# బెర్లిన్ ఫిల్మ్‌ఫెస్టివల్‌లో ఇండియన్ సినిమా తరపున బన్నీ ప్రాతినిధ్యం



ఇటీవల పుష్ప మూవీలో ఉత్తమ నటనకు ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ జాతీయ పురస్కారంకు ఎంపికైన సంగతి తెలిసిందే.. భారతదేశంలో సినీ రంగంలో అత్యున్నత పురస్కారంగా భావించే ఈ ఉత్తమనటుడి పుర స్కారం అందుకున్న ఏకైక తెలుగు హీరో అల్లు అర్జున్.. అయితే తాజాగా ఐకాన్‌స్టార్ అరుదైన గౌరవం పొందారు.. అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే బెర్లిన్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఇండియన్ సినిమా తరపున ప్రాతినిధ్యం వహించే అవకాశం అల్లు అర్జున్‌కు దక్కింది.. ఈ సందర్భంగా ఆయన బెర్లిన్ 74వ ఇంటర్నేషనల్ ఫిల్మ్‌ఫెస్టివల్‌లో పాల్గొనేందుకు జర్మనీకి పయనమయ్యారు. పుష్ప చిత్రంతో ఆయన ప్రతిభ ప్రపంచమంతటా గురినతంచిన సంగతి తెలిసిందే.. ఆగస్టు 15న ఈచిత్రం విడుదల

# పుల్వామా అమరవీరులకు నివాళి

మెగాప్రిన్స్ వరుణ్‌తేజ్ మోస్ట్ అవైటెడ్ ఎయిర్‌ఫోర్స్ యాక్షనర్ 'ఆపరేషన్ వాలెంటైన్'.. చిత్ర బృందం పుల్వామా స్మారక ప్రదేశాన్ని సందర్శించింది.. 2019 ఫిబ్రవరి 14న జమ్మూ,శ్రీనగర్ జాతీయ రహదారిపై భారత భద్రతా సిబ్బందిని తీసుకెళుతున్న వాహనాల కాన్వాయ్‌పై జరిగిన ఉగ్రదాడిలో 40 మంది సిఆర్పీఎఫ్ జవాన్లు అమరులయ్యారు.. ఉగ్రదాడిలో అమరులైన జవాన్లకు వరుణ్‌తేజ్, చిత్రయూనిట్ ఘనంగా నివాళులర్పించారు. ఆపరేషన్ వాలెంటైన్ భారతదేశం వైమానిక దళ ధైర్యసాహసాలు, త్యాగాల స్ఫూర్తితో నిజమైన సంఘటనల ప్రేరణతోరూపొందించారు. ఇది దేశభక్తి, ఎడ్జ్ ఆఫ్ ది సీట్ థ్రిల్లర్ అని మేకర్స్ తెలిపారు.. మన వైమానిక దళ వీరుల అసమా



న్యమైన స్ఫూర్తిని,పోరాటాన్ని, భయంకరమైన వైమానిక దాడుల్లోఎదుర్కొన్న సవాళ్లను అద్భుతంగా రూపొందిస్తున్నారు. శక్తిప్రతాప్‌సింగ్ హడా దర్శకత్వం వహిస్తునాననరు. సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, సందీప్ ముద్దా రినైసన్స్ పిక్చర్స్ నిర్మించారు.. గాడ్‌బ్లెస్ ఎంటర్‌టైన్‌మెంట్ (వకీల్ ఖాన్), నందకుమార్ అబ్బినేని సహనిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఈచిత్రం మార్చి 1న తెలుగు, హిందీ భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.

# సిద్ధు జొన్నలగడ్డ 'టిల్లు స్క్వేర్' ముచ్చట్లు

స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ డీజే టిల్లు చిత్రంతో సంచలన బ్లాక్‌బస్టర్ అందుకున్నాడు.. అలాగే ఈసినిమాలో ఆయన పోషించిన టిల్లు పాత్ర యువతలో కల్ట్ ఫాలోయింగ్‌ను సంపాదించుకుంది.. టిల్లుగా సిద్ధు జొన్నలగడ్డ పంచిన వినోదాన్ని ప్రేక్షకులు తేలికగా మర్చిపోలేరు.. టిల్లు మాటలు, చేష్టలుప్రేక్షకుల హృదయాల్లోచెరగని ముద్ర వేశాయి.. డీజే టిల్లులో సిద్ధు పలికిన అట్లుంటది మనతోని' వంటి పలు మాటలు, టిల్లు అభిమానులతోపాటు సామాన్యుల్లో రోజువారీ సంభాషణలుగానూ మారిపోయాయి.. ఇపుడు దీనికి సీక్వెల్‌ను రూపొందించాలని



యూనిట్ నిర్ణయించుకుంది. అదే టిల్లు స్క్వేర్... ఈసినిమా ప్రకటన వచ్చినప్పటి నుంచి టిల్లుని అతనిచేష్టలను తిరిగి వెండితెరపై చూడటం కోసంప్రేక్షకులు ఆస్తిగా ఎదురుచూస్తున్నారు. ఇటీవల హైదరాబాద్‌లో శ్రీరాములు థియేటర్‌లో టిల్లు స్క్వేర్ ట్రైలర్‌ను విడుదల చేశారు..ఇందులో అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటించింది.. ఈచిత్రంతో ఆమె పక్కింటి అమ్మాయిలా ఉంటుందనే తన ఆన్‌స్క్రీన్ ఇమేజ్‌ను మార్చుకోవాలనినిర్ణయించుకుంది.. అనుపమ పరమేశ్వరన్ లుక్స్‌తో పాటు ఆమె బాడీ లాంగ్వేజ్ , సిద్ధుతో ఆమె కెమిస్ట్రీ ఈ ట్రైలర్‌లో హైలెట్‌గానిలిచాయి.. మల్లిక్‌రామ్‌చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు... ఈచిత్రం మార్చి 29న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.

## సంక్షేమమే లక్ష్యంగా జగనన్న పాలన : కడుబండి

శృంగవరపుకోట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో మంచి పరిపాలన అందిస్తున్నారని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాస రావు తెలిపారు. గురువారం మండలంలోని రేవళ్లపాలెం గ్రామంలో గ్రామ సందర్శన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే కడుబండి కొట్టాం గ్రామంలో కోటమ్మతల్లి అమ్మవారిని దర్శించుకుని అనంతరం రేవళ్లపాలెం గ్రామ సందర్శనలో పాల్గొని మాట్లాడారు. ఈ నాలుగున్నరేళ్ళ పేదల ప్రజల సంక్షేమం, అభివృద్దే లక్ష్యంగా జగనన్న మంచి పాలన అందించారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం జగనన్న నవరత్నాలు అమలు చేశారని గడపగడపకి మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా గడపగడపకి వచ్చి మీ మీ సమస్యలు తెలుసుకుని రోడ్లు వేయడం, నాడునేడు కింద కార్పొరేట్ స్కూల్‌కి దీటుగా ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చేశామన్నారు. ఆదేవిధంగా రేవళ్లపాలెం గ్రామంలో జరిగిన మంచి పనులపై ఆయన వివరించారు. రానున్న ఎన్నికల్లో మళ్ళీ జగనన్న ఆశీర్వదించాలని మళ్ళీ ముఖ్యమంత్రిగా మన జగనన్నను గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఫోక్ అండ్ కల్చరల్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, ఎస్.కోట మండల పార్టీ అధ్యక్షుడు మోపాడ కుమార్, వైస్ ఎంపిపి పినిశెట్టి వెంకటరమణ, ఎస్.కోట పట్టణ అధ్యక్షుడు రెహమాన్, పోతనాపల్లి సర్పంచ్ కూనిరెడ్డి వెంకటరావు, కొట్టాం శానాపతి చంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి

శృంగవరపుకోట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



మహిళలు ఆర్థికంగా ఇంకా ఎంతో ఎదగాలని రాష్ట్ర టీడీపీ పార్టీ కార్యదర్శి గొంపకృష్ణ తెలిపారు. గురువారం ఎస్.కోటలోని గొంపకృష్ణ నివాసం వద్ద ఉన్న టీడీపీ పార్టీ కార్యాలయంలో గొంపకృష్ణ విద్యా సంకల్పం కార్యక్రమంలో భాగంగా మహిళలకు ఉచితంగా బ్యూటీషియన్, టైలరింగ్ కోర్సుల శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గొంపకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. మున్ముందు మహిళలు ఇంకా ఆర్థిక ప్రగతిని సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విశాఖ టీడీపీ పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు ఆర్.చంద్రశేఖర్, మండల టీడీపీ కార్యదర్శి జుత్తాడ రామ సత్యం, కొత్తవలస మండల టీడీపీ అధ్యక్షుడు గొంపల్లి రాము, జామి మండల టీడీపీ అధ్యక్షుడు లగుడు రవికుమార్, వేపాడ మండల టీడీపీ అధ్యక్షుడు, నియోజకవర్గ టీడీపీ మహిళ అధ్యక్షురాలు గుమ్మడి భారతి, నియోజకవర్గ నాయకులు రెడ్డి పైడిబాబు, జె.ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్‌ని పప్పు అని ఎప్పుడూ అనలేదు : డిప్యూటీ సీఎం

సాలూరు, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



కనీసం సర్పంచ్‌గా కూడా గెలవలేని నారా లోకేష్ అడ్డదారిలో పదవులు పొంది ఏం మాట్లాడాలో తెలియని పరిస్థితిలో ఉన్నాడని డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర ఆక్షేపించారు. నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగా, డిప్యూటీ సీఎంగా ఉన్న తనను లోకేష్ విమర్శించడం చాలా విడ్డూరంగా ఉందని ఆయనన్నారు. సాలూరులో జరిగిన శంఖారావం సభలో లోకేష్ తనపై చేసిన వ్యాఖ్యలపై రాజన్నదొర తీవ్రంగా స్పందించారు. ఈమేరకు గురువారం తన క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఘాటైన విమర్శలు చేశారు. గతంలో టీడీపీ అండ్‌కోని, చంద్రబాబుని, లోకేష్‌ని, తిట్టిపోయడంతో పాటు రాష్ట్రం వీళ్ల వలనే నాశనం అయ్యిందని విమర్శించిన పవన్ కల్యాణ్ కాళ్ళు పట్టుకోవడానికి, అన్నా అని ఆయన్ని పిలవడానికి నీకు సిగ్గు లజ్జ ఉందా అని లోకేష్‌ను ప్రశ్నించారు. తన పెన్‌లో ఇంకు ఉందో లేదో అని నీకెలా తెలుసునని కూడా ఆయన ప్రశ్నించారు. 2014 టీడీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉన్నప్పుడు సాలూరు నియోజకవర్గంలో ఏం అభివృద్ధి చేశారో చూపెట్టాలని, ఇప్పుడు వైసీపీ ప్రభుత్వంలో సీఎం జగన్ చేసిన అభివృద్ధి ఏంటో చూపెడతామని దమ్ము ధైర్యం ఉంటే నారా లోకేష్‌బాబు చర్చకు సిద్దమా మేము సిద్దంగా ఉన్నామని సవాల్ విసిరారు. పుర అధ్యక్షురాలు ఈశ్వరమ్మ, అధ్యక్షుడు అప్పలనాయుడు, జరజాపు సూరిబాబు, గిరి రఘు, రాపాక మాధవరావు, గొర్లె వెంకటరావు, దండి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నేడు రామతీర్ధానికి టిడిపి జాతీయ నాయకుడు నారా లోకేష్

**ఉదయం 10 గంటలకు శంఖారావం సభ -ఏర్పాట్లు పూర్తి చేసిన నాయకులు**

నెల్లిమర్ల, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదరి ్శ నారా లోకేష్ శంఖారావం సభ ఈ నెల 16వ తేదీ శుక్రవారం మండలంలోని రామతీర్థంలో జరుగు నున్నది. ఇందుకు రామతీర్థం సమీపం లోని ఓ రియల్ ఎస్టేట్ వెంచర్ స్థలాన్ని పార్టీ నాయకులు ఎంపిక చేసి సభా ఏర్పాట్లును పూర్తి చేశారు. టిడిపి నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగా ర్రాజు, పార్టీ సీనియర్ నాయకుడు, ఇచ్చాపురం నియోజక వర్గ పరిశీలకుడు సువ్వాడ రవిశేఖర్ సభా వేదిక ఏర్పాట్లును పర్యవేక్షించారు. శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల నియోజక వర్గంలో శంఖారావం సభను ముగించుకుని నారా లోకేష్ రామతీర్ధం సభా స్థలం వద్దకు గురువారం రాత్రి చేరుకుంటారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు ఈ సభ జరుగునున్నది. సుమారు 8 వేల మందిని ఈ సభకు నెల్లిమర్ల నియోజక వర్గం లోని నెల్లిమర్ల, డెంకాడ, పూసపాటిరేగ, భోగాపురం మండలాల నుంచి సమీకరించాలని నాయకులు నిర్ణయించారు.

### శంఖారావం సభకు తరలిరావాలి....

రామతీర్ధంలో శుక్రవారం జరుగునున్న శంఖారావం సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు, సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్ పిలుపునిచ్చారు. సభా వేదిక వద్ద గురువారం నెల్లిమర్ల మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన నాయకులతో సమావేశం నిర్వహించారు.పార్టీ మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బంగార్రాజు, రవిశేఖర్ మాట్లాడారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామతీర్ధం సభను సక్సెస్ చేయాల్సిన బాధ్యత పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఉందని అన్నారు. శుక్రవారం ఉదయం 8 గంటలకే పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని అన్నారు. ఈ సమావేశంలో రవిశేఖర్, ఆనంద్‌లతో పాటు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మహంతి చిన్నంనాయుడు, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, నగర పంచాయితీ కమిటి అధ్యక్షురాలు బయిరెడ్డి లీలావతి, ప్రధాన కార్యదర్శి అవనాపు సత్యనారాయణ, క్లస్టర్ ఇన్‌చార్జ్ అట్టాడ శ్రీధర్ (బుజ్జి),ఎస్‌సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, జిల్లా మహిళా విభాగం అధికార ప్రతినిధి కింతాడ కళావతి, రైతు విభాగం నాయకులు తాడ్డి సత్యనారాయణ, బొంతు వెంకటరమణ, ప్రొఫెషనల్స్ వింగ్ జిల్లా అధ్యక్షుడు కాళ్ల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### మూడు రాజధానుల పేరిట

# జగన్ సర్కార్ మూడు ముక్కలాట

**చీపురుపల్లి శంఖారావం సభలో నారా లోకేష్**



గరివిడి (చీపురుపల్లి), ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

మూడు రాజధానుల పేరిట మూడు ముక్కలాట ఆడుకున్న జగన్మోహన్‌రెడ్డి ఉత్తరాంధ్రను ముగ్గురు నాయకులకు అప్పగించి దోచుకున్నారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆరోపించారు. ఉత్తరాంధ్రను బొత్స సత్యనారాయణ, వైవి సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డికి అప్పగించారని, ఈ ముగ్గురూ ఉత్తరాంధ్రాలో పెద్ద ఎత్తున అవినీతికి పాలపడుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. గురువారం చీపురుపల్లిలో జరిగిన శంఖారావం సభలో లోకేష్ మాట్లాడుతూ ఉత్తరాంధ్రకు జగన్మోహన్‌రెడ్డి చేసింది పీకింది ఏమీలేదని ఎద్దేవా చేశారు. ఉత్తరాంధ్రలో భూకబ్జాలు చేశారు తప్ప అభివృద్ధి చేయలేదన్నారు. అభివృద్ధిపై తాను చర్చకు సిద్ధమని లోకేష్ సవాల్ చేశారు. జిల్లాకు క్యాన్సర్ గడ్డలా బొత్స సత్యనారాయణ కుటుంబం తయారైందని, ఓటుతో బొత్స కుటుంబానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఉత్తరాంధ్ర సమస్యలపై ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్ పార్లమెంటులో ఒక్కసారి కూడా గళం విప్పలేదని విమర్శించారు. చీపురుపల్లిలో రైల్వే వంతెన నిర్మించలేని ఎంపి ఎందుకని ప్రశ్నించారు. పనికిరాని నేలలో సెంటు భూమి పేదలకు ఇచ్చిన వైకాపా నాయకులు ఏడు వేల కోట్లు కుంభకోణానికి పాలడ్డారని, స్థలాలు లెవెల్ చేసే నెపంతో 220 కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. తాము అధికారంలోకి వస్తే తోటపల్లి పూర్తి చేస్తాం, ఫెర్రోఅల్లాయిస్ పరిశ్రమ తెరిపిస్తామన్నారు. ఇంటింటికి వెళ్ళి సూపర్ సిక్స్ పథకాలు ఐదు రోజుల్లో అందివ్వాలని కోరారు. సజ్జల రామకృష్ణారెడ్డి దొంగ ఓట్ల ఎక్కించడంలో సిద్ధహస్తుడని విమర్శించారు. చీపురుపల్లి టీడీపీ ఇన్‌ఛార్జ్ కిమిడి నాగార్జున మాట్లాడుతూ సంక్షేమం పేరిట జగన్ ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. సీఎం జగన్ తాడేపల్లి కొంప వదిలి బయటకు రావడం లేదని, ఐదుగురు సామంతరాజులతో రాష్ట్రాన్ని నడిపిస్తున్నారని ఘాటైన వ్యాఖ్యలు చేశారు. రామతీర్ధంలో రాముడి తల ఏమైందని ప్రశ్నిస్తే కళా వెంకట్రావు, అచ్చెన్నాయుడిపై కేసులు బనాయించారని తూర్పారబట్టారు. జగన్ చేతికి అధికారం ఇవ్వడం వలన రాష్ట్రం ఇరవయ్యేళ్ళు వెనక్కి వెళ్ళిపోయిందన్నారు.మంత్రి బొత్స సత్యనారాయణను మించిన అవినీతి పరుడు ఈ రాష్ట్రంలోనే లేడని ఆరోపించారు. మద్యం సిండికేట్ నడిపిన మంత్రి బొత్స మంత్రిగా ఈ ప్రాంతానికి చేసిందేమీ లేదని విమర్శించారు. ఒక వేళ చేసుంటే ఈ నాలుగున్నరేళ్ళలో చీపురుపల్లి నియోజకవర్గానికి ఏం చేశారో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రెగ్యులర్ కౌన్సెలింగ్ అయిన తర్వాత నిబంధనలు ఉల్లంఘించి టీచర్ల బదిలీలు ఎలా చేశారో సమాధానం చెప్పాలని నిలదీశారు.లోకేష్ స్ఫూర్తితో విదేశాల నుంచి వచ్చిన తాను చీపురుపల్లి ప్రాంతానికి సేవ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని, తనకో అవకాశం ఇవ్వాలని నాగార్జున ఈ సందర్భంగా కోరారు. మాజీ మంత్రి కిమిడి మృణాళిని,మాజీ ఎమ్మెల్యే గద్దే బాబూరావు, టీడీపీ నాయకుడు కోట్ల సుగుణాకరరావు, జనసేన నాయకురాలు లోకం మాధవితో పాటు పలువురు టీడీపీ-జనసేన నాయకులు, కార్యకర్తలు కూడా సభలో పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం పనులపై అవగాహన

రామభద్రపురం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



ఉపాధిహామీ పథకంలో ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం కనీస వేతనం ఎలా పొందాలో పనుల్లో నాణ్యత పరిమాణాలపై మండల ఉపాధి హామీ పథకం సహాయ పథక సంచాలకుడు జి.త్రినాధరావు వేతనదారులకు అవగాహన కల్పించారు. గురువారం ఉదయం స్థానిక మండల పరిధిలో నాయకుడువలస గ్రామ పంచాయతీలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన వేతనదారుల హాజరు మస్తర్లను పరిశీలించి డిజిటల్ మస్తర్ల విధానాన్ని మేట్ల ద్వారా ఆప్‌లోడ్ చేసి ప్ర క్రియను పరిశీలించాచరు. ఈ కార్యక్రమంలో స్థానిక క్షేత్ర సహాయకుడు మేట్లు వేతనదారులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

## నేను ప్రజాసేవకు వచ్చా : బోనెల విజయ్‌చంద్ర

పార్వతీపురం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



నేను ప్రజాసేవ చేయటానికి రాజకీయాలకు వచ్చానని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బోనెల విజయచంద్ర అన్నారు. అంతేగాని స్థానిక ఎమ్మెల్యే జోగారావులాగా దోచుకోవడానికి గాని వ్యాపారం చేయడానికి రాలేదన్నారు. ఎమ్మెల్యే జోగారావు అవినీతి అక్రమాలను ఎదదిరించేందుకు సంసిద్ధమేనని అనానరు. నీకు ధైర్యం ఉంటే రా ప్రజా క్షేత్రంలోనే తేల్చుకుందామన్నారు. నీవు ఎంతటి అవినీతిపరుడు ఈ నియోజకవర్గ ప్రజలకు అందరికీ తెలుసునన్నారు. మచ్చలేని మాపై బురద జల్లాలని చూస్తే ఊరుకునేది లేదనానఉ. మా మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్, మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులపై నిందారోపణలు చేస్తే సహించేది లేదన్నారు. పత్రికా ముఖంగా ఎమ్మెల్యే జోగరావుకి తన సూటిగా ప్రశ్నిస్తున్నానని చెరువులు భూములు కబ్జాలు చేసి దోచుకున్నది నువ్వు కాదా అని ప్రశ్నించారు. పార్వతీపురంలో ఉన్న ప్రతి బందని నీ అనుచరులతో కబ్జా చేయించావు నియోజకవర్గంలో ఉన్న ఏ ప్రభుత్వ భూమిని నువ్వు విడిచి పెట్టలేదు ఏఅధికారంతో ప్రభుత్వం ఇచ్చే పట్టాలకు నీవు సంతకాలు చేస్తావని మండి పడ్డారు. మీ జగనన్నను మించిన దోపిడీ చేస్తున్నావన్నారు. నీకు ధైర్యముంటే ప్రజల సమక్షంలోనే ఎవరు ఎంతటి అవినీతికి పాల్పడ్డారో తేల్చుకుందామన్నారు. నీవు మాట్లాడే మాటలకు ఆధారాలు లేవు, కానీ మేము మాట్లాడే ప్రతి మాటకి ఆధారాలతో సహ చూపిస్తామన్నారు. అలా చూపిస్తే నీ పదవికి రాజీరామాకు సిద్ధమా అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు గొట్టాపు వెంకట్‌నాయుడు, వారనాల సీతారాం, బోను చంటి, మజ్జి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోనూరు ఉన్నత పాఠశాల ల్యాబ్ భవన నిర్మాణానికి శంకుస్థాపన

గరివిడి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



మండలంలోని కోనూరు ఉన్నత పాఠశాలలో 15 లక్షల వ్యయంతో నిర్మించనున్న ల్యాబ్ భవన నిర్మాణానికి గురువారం సర్పంచ్ బూడు శ్రీరాములునాయుడు భూమి పూజ చేశారు. కేంద్ర ప్రభుత్వం నిధులతో నిర్మిస్తున్న భవన నిర్మాణానికి శ్రీరాములునాయుడు శాస్త్రోక్తంగా పూజలు చేసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ ప్రజానీకం పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలపై సీతారామ చంద్రస్వామి ఆశీస్సులు ఉండాలి : సిరిసహస్ర

విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



సీతారాముని కరుణా కటాక్షాలు జిల్లా ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు మజ్జి సిరిసహస్ర ఆకాంక్షించారు. గురువారం కొత్తవలస మండలం గులివిందాడ గ్రామంలో నూతన ఆలయంలో జరిగిన విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్, వైఎస్సార్ సిపి డిప్యూటీ రీజనల్ కోఆర్డినేటర్ మజ్జి శ్రీనివాసరావు కుమార్తె సిరిసహస్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె సీతారామస్వాములకు పట్టు వస్త్రాలు, పసుపుకుంకుమలు సమర్పించారు. ఆలయ కమిటీ సభ్యులు సాదరంగా స్వాగతం పలికి ఆమె చేత ప్రత్యేక పూజలు చేయించారు. తదనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని అన్ని వర్గాల వారు సుఖసంతోషాలతో ఉండాలని ఆశీర్వదించమని శ్రీరామ చంద్రప్రభువుని కోరినట్లు ఆమె ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గులివిందాడ గ్రామ పెద్దలు, గ్రామ యువత, ఆలయ కమిటీ సభ్యులు, జాకేర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన మండల నూతన కమిటీ ఏర్పాటు



మక్కువ, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

మక్కువ జనసేనపార్టీ అధ్యక్షులను జిల్లా ఇన్‌చార్జి లోకం మాధవి, సాలూరు నియోజకవర్గ సమన్వయకర్త గేదెల రిషివర్ధన ఆధ్వర్యంలో నియమించారు. నియోజకవర్గంలో నాలుగు మండలాల ఉండగా సాలూరు, పాచిపెంట, మెంటాడ మండల కమిటీలు ఇంతకు ముందే ప్రకటించగా గురువారం మక్కువ మండలం కమిటీ విడుదల చేశారు. మక్కువ మండలంలో ఒకరు అధ్యక్షులు ఇద్దరు ఉపాధ్యక్షులతో పాటు 16 మంది కమిటీ సభ్యుల పేర్లను ప్రకటించారు. వారి వివరాలు మండల అధ్యక్షుడు గేదెల రిషివర్ధన్, ఉపాధ్యక్షుడు వెంపడాపు సుగుణేశ్వరరావు గొట్టాపు వెంకటేష్ ప్రధాన కార్యదర్శులుగా బోను పాపారావు, సింగనాపూరి బంగార్రాజు, నరేష్, కార్యదర్శులుగా సాలాపు జగదీష్, అల్లు శంకరరావు, వి.వినోద్ కుమార్, వంగపండు మధు, రౌతు విశ్వేశ్వరరావు, అలజంగి వసంత్‌కుమార్, రౌతు మణికంఠ సామంతల అప్పలనాయుడు, కేత రాంబాబు, మండంగి సంజీవ, షేక్ రహీం, దుర్గాప్రసాద్ పేర్లను ప్రకటించారు. వీరితో పాటు పోగ్రాం కమిటీ విభాగంలో నియిమితులయ్యారు. ప్రచార కమిటీలో భాగంగా అల్లు శంకర్, కర్రి వినోద్‌ను నియమించారు. అలాగే ఎస్.సి సెల్ కోఆర్డినేటర్, ప్రింట్ మీడియా కోఆర్డినేటర్‌గా సింగనాపురి బంగార్రాజును నియమించగా ఎస్టీ సెల్ కోఆర్డినేటర్‌గా బోను పాపారావు యాదవ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ అలజంగి వసంత్‌కుమార్‌ను నియమించారు. కమిటీ సభ్యులతో జిల్లా ఇన్‌చార్జి లోకం మాధవి మాట్లాడుతూ మక్కువ మండలంలో జనసేన పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్ళి పార్టీ మరింత బలోపేతం చేయాలని ఆమె తెలపారు.

## శంఖారావం కాదు సునకారావం : ఎమ్మెల్యే అలజంగి జోగారావు

పార్వతీపురం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త




తన సమావేశానికి జనాలు రాలేదన్న ప్రెస్‌స్టేషన్‌లో నోటికి వచ్చిన మాటలు తనపై కానీ తమ అదినాయకుడిపై కానీ మాట్లాడితే చూస్తూ ఊరుకునేది లేదంటూ స్థానిక వైసిపి ఎమ్మెల్యే జోగారావు నారా లోకేష్ మాటలపై ఘాటుగా స్పందించారు. స్థానిక వైసిపి కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నారా లోకేష్ అవగాహన లేని మాటలు మాట్లాడుతున్నారని తనపై చేసిన ఏ ఒక్క ఆరోపణని ఆయన నిరూపించిన తాను తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానన్నారు. పులివెంద మాధవి తన వెనుక ఉన్న నలుపుని తాను తెలుసుకోకుండా ఇన్‌చార్జి బోనెల విజయ్‌చంద్ర, మాజీ ఎమ్మెల్సీ మాజీ ఎమ్మెల్యే రాసిన స్క్రిప్ట్‌ను చదవడం కాదని నిజాలు తెలుసుకుని మాట్లాడాలన్నారు. ఇది విజయ్‌చంద్ర ఒకప్పుడు నర్సిపురం ప్రెసిడెంట్ తన తండ్రికి ఇవ్వాలని తన కాళ్లవేళ్ల పడిన మాట నిజమా కాదా అని ప్రశ్నించారు. అలాగే ఎమ్మెల్సీప తన ఇల్లు ఏ స్థలంలో కట్టుకున్నారో చూడాలి చూసుకోవాలని, కొమరాడ మండలంలో 80 ఎకరాలు, గరుగుబిల ఇల మండలం ఇనాం భూములు అక్రమించిన మాట వాస్తవ కాదా అన్నారు. మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు చిన్న లెటర్ కావాలన్న డబ్బులు వసూలు చేసిన మాట వాస్తవం కాదా ఈ తప్పులనీ తనకున్న వాళ్ల దగ్గర ఉంచుకుని తనపై నిందలు వేయడం సరికాదన్నారు. అభివద్ధి మీద సమీక్ష జరిపిఏ తాను దానికి సిద్ధమంటూ వైసిపి హయాంలో అభివృద్ధి జరిగిందా తెలుగుదేశం హయాంలో అభివృద్ధి జరిగిందా అన్న చర్చకు తాను సిద్ధమేనని దమ్ముంటే టీడీపీ వాళ్లు రావాలని అన్నారు. ఇదే ఇన్‌చార్జి స్వచ్ఛంద సంస్థ పేరు చెప్పుకుని మోసం చేసి డబ్బులు పట్టుకుని వచ్చేసిన సంగతి తెలియదా ఆ సంస్థ వాళ్లు సాక్ష్యాలతో సహ వచ్చి ఆయనపై ఆరోపణ చేయలేదా అన్నారు.












## పెద్దంపేటలో నూతన రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



బలిజిపేట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

మండలంలో గురువారం నాడు, పెద్దింపేట గ్రామంలో రైతుభరోసా కేంద్రం నూతన భవనాన్ని ఘనంగా ఎమ్మెల్యే అలజంగి జోగారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర, ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో రైతుల శ్రేయస్సునే పరమావధిగా భావించి రైతన్నను రారాజుగా చేసేందుకు అవసరమైన ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకురావడం జరిగిందని రైతన్నకు అండగా నిలిచి వారికి చేదోడు వాదోడుగా ఉండాలనే ఉద్దేశ్యంతో దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతి సచివాలయ కేంద్రంలోనూ రైతుభరోసా కేంద్రాన్ని ఏర్పాటు చేసి వాటి ద్వారా రైతులకు విత్తనం నుంచి పంట ఎరువులు, భూసార పరీక్షలు, ఆఖరికి పండించిన పంట అమ్ముకోవడం వరకు ప్రతీది కూడా రైతుభరోసా కేంద్రాల ద్వా్రా నిర్వమించి రైతన్నలు పంపిడించే పంటను లాభసాటిగా ఉండేలా చూడటం మద్దతు ధర ప్రకటించడం కూడా జరుగుతుందన్నారు. 23.94 లక్షల రూపాయల ఉపాధిహామీ పథకం నిధులతో నూతనంగా నిర్మించిన రైతుభరోసా కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రైతుల నిర్దేశించి తెలియజేయడంతో పాటు ప్రజలకు అంకితం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల జడ్పీటీసీ అలజంగి రవికుమార్, ఎంపిపి గుడివాడ నాగమణి, వైస్ ఎంపిపి వెలిది సాయిరాం, మండల పార్టీ అధ్యక్షుడు పాలవలస మురళీకృష్ణ, ఎంపిటిసి ముదిలి సాంబమూర్తి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, వైసిసి సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# ఖతార్ ఓపెన్‌నుంచి రఫెల్ నాదల్ ఔట్!



**దోహా:** ఖతార్ ఓపెన్ 2024 టోర్నీనుంచి టెన్నిస్ స్టార్ రఫెల్‌నాదల్ వైదొలిగాడు. తొడకండరాల గాయాలు తిరగబెట్టడంతో స్వదేశంలో చికిత్స తీసుకుంటున్న నాదల్ ఖతార్ ఓపెన్‌నుంచి వైదొలుగుతున్నట్లు వెల్లడించాడు. ఈ స్పెయిన్ టెన్నిస్ బుల్ ఈ ఏడాది జరిగే ప్యారిస్ ఒలింపిక్స్, ఫ్రెంచ్ ఓపెన్ లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. కార్లోస్ అల్కరాజ్‌తోజరిగే ఎగ్జిబిషన్ మ్యాచ్‌తోనే నాదల్ కోర్టులోకి వస్తాడని అంచనా. ఇండియన్ వెల్స్, కాలిఫోర్నియాలోజరిగే 1000 టోర్నమెంట్‌లోనూ రఫా ఆడే ఛాన్స్ ఉంది. లాస్‌వెగాస్‌లోజరిగే ఎగ్జిబిషన్ మ్యాచ్‌కోసం ప్రాక్టీస్ చేస్తున్నా.
ఆ తర్వాత ఇండియన్ వెల్స్ టోర్నీలోనూ పాల్గొంటా. తన ఫోకస్‌మొత్తం రొలాండ్‌గరోస్ మీదే ఉందని, ప్యారిస్ ఒలింపిక్స్‌లోనూ ఆడతానని అన్నాడు. దోహాలో ఖతార్‌ఓపెన్ ఈనెల 19నుంచి ప్రారంభం అవుతున్నది. కాగా ఈ టోర్నీనుంచి తప్పుకుంటున్నట్లు నాదల్ ప్రకటించడంతో ఫ్యాన్స్‌కు నిరాశకలిగింది.



# తొలిరోజు రాణించిన భారత్ బ్యాటర్లు

## ఐదు వికెట్ల నష్టానికి 326 పరుగులతో టీమిండియా

**రాజ్‌కోట్:** ఇంగ్లండ్‌తో సొంతగడ్డపై జరుగుతున్న ఐదు టెస్టులసిరీస్‌లో భాగంగా మూడో టెస్టులో టీమిండియా బ్యాటర్లు రాణించారు. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్‌చేసిన భారత్ కెప్టెన్ రోహిత్‌శర్మ 131, రవీంద్రజడేజా 110 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచారు. డెబ్యూ ప్లేయర్‌సర్ఫరాజ్‌ఖాన్ 66 బంతుల్లో 62 పరుగులతోరాణించారు. దీనితో తొలిరోజు ఆటముగిసే సమయానికి భారత్‌ఐదు వికెట్లనష్టానికి 326 పరుగులుచేసింది. తొలి ఇన్నింగ్స్‌లో మెరుగైన స్థితిలో నిలిచింది. టాస్‌గెలిచిన భారత్ 33 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయింది. ఈ సిరీస్‌లో పరుగుల వేటలో వెనకబడినరోహిత్‌మూడో టెస్టులో విజృంభించాడు. ఆల్‌రౌండర్‌రవీంద్రజడేజా బ్యాటింగ్ ఆర్డరులో ముందు కొచ్చాడు. ఈ నరకమంలో రోహిత్ జడేజాలు జట్టును ఆదుకున్నారు. నాలుగో వికెట్‌కు 204 పరుగులుజోడించారు. 131వద్ద రోహిత్‌ఔట్ కావడంతో జంట వీడింది. ఈదశలో రవీంద్రజడేజాకు జతకలిసి డెబ్యూప్లేయర్ సరనపరాజ్‌ఖాన్‌ధాటిగాచేసాడు. బజ్‌బాల్ టీమ్‌పై బజ్‌బాల్ తరహాలోనే బ్యాటింగ్‌చేసాడు. వంద స్ట్రైక్‌రేటుతో పరుగులు రాబట్టాడు. రాకరాక వచ్చిన అవకాశం సద్వినియోగంచేసుకుంటూ అర్ధసెంచరీపూరినతచేసాడు. ఈ క్రమంలోసమన్వయలోపంతో 62 పరుగులుచేసిన అనంతరం రనౌట్ అయ్యాడు. ముఖ్యంగా సర్ఫరాజ్‌ఖాన్ ఇంగ్లండ్ బౌలర్లపై ఎదురుదాడిచేసాడు. వన్డే తరహాలోనే పరుగులు సాధించాడు. జడేజాతోకలిసి ఐదో వికెట్‌కు 77పరుగుల భాగస్వామ్యం నిరినమంచాడు. ఈక్రమంలో రోహిత్ తీవ్ర లసహనంతో డగౌట్‌లో తన క్యాప్‌ణు విసిరికొట్టిన దృశ్యాలువ ఐరల్ అయ్యాయి. రెండో టెస్టులో డబుల్‌సెంచరీచేసిన యశస్విజైస్వాల్ పదిపరుగులేచేసాడు. దూకుడుగానే ఇన్నింగ్స్‌ప్రారంభించినా మార్క్‌వుడ్ పేస్‌కు స్లిప్‌లో దొరికిపోయాడు. తర్వాత వచ్చిన గిల్ వికెట్‌కీపర్‌కు క్యాచ్ ఇచ్చి ఔట్ అయ్యాడు. రజత్‌పటీదార్ కూడా ఐదుపరుగులే చేసి క్రీజులో నిలవలేకపోయాడు. టామ్ హార్ట్‌లీ వేసిన బంతిని అంచనావేయడంలో విఫలం అయి మిడాఫ్‌లో డకౌట్‌అయ్యాడు. కాగా ఈటెస్టుల రవీంద్రజడేజా 3వేల పరుగులుపూరినతచేసాడు. సొంతమైదానంర ఆజ్‌కోట్‌లో జడేజా ఫస్ట్‌క్లాస్‌నరకికెట్‌లో మొత్తం 12 మానయచ్‌ల్లో 1564 పరుగులుచేసాడు. వీటిలో ఆరు సెంచరీలున్నాయి. అరంగేట్రం టెస్టులోనే శరవేగంగా అర్ధశతకం సాధించిన మూడో భారత బ్యాటర్ సర్ఫరాజ్‌ఖాన్. ఆతడు 48 బంతుల్లోనే సాధించాడు. యువరాజ్ హార్దిక్ పాండ్యాలు ఖాన్‌కుముందున్నారు.

# హ్యారిస్‌రవూఫ్‌పై పీసీబీ వేటు!



**కరాచి:** పాకిస్థాన్ స్టార్‌పేసర్ హ్యారిస్ రవూఫ్‌పై ఆదేశ క్రికెట్‌బోర్డు పీసీబీ కఠిన చర్యలు తీసుకుంది. ఆతని సెంట్రల్ కాంట్రాక్టును రద్దుచేసింది. గత ఏడాది ఆసీస్ పర్యటననుంచి ఉద్దేశపూర్వకంగా తప్పుకోవడంతో ఈచర్యలు తీసుకుంది. ఆసీస్ పర్యటననుంచి చివరినిమిషంలో రవూఫ్ తప్పుకున్నాడు. ఎలాంటి ఫిట్‌నెస్‌సమస్యలు లేకపోయినా ఉద్దేశ్యపూర్వకంగానే ఆసీస్ పర్యటనకు వెళ్లలేదు. ఆ సమయంలో పాకిస్థాన్ క్రికెట్‌బోర్డు మెడికల్‌టీమ్ హ్యారిస్‌రవూఫ్ పూర్తి ఫిట్‌గా ఉన్నట్లు బోర్డుకు నివేదికిచ్చింది. అయితేరవూఫ్ ఇచ్చిన వివరణపై సంతృప్తిచెందని పీసీబి రవూఫ్ కాంట్రాక్టునరద్దుచేయడంతోపాటు జూన్ 30 వరకూ ఎలాంటి విదేశీ టి20 లీగ్స్ ఆడకుండా నిషేధం విధించింది. పాకిస్థాన్ జట్టు తరపున ఆడటమే ఎలాంటి క్రికెటర్‌కయినా గౌరవం. పాకిస్థాన్ టెస్ట్ టీమ్‌నుంచి ఉద్దేశ్యపూర్వకంగా తప్పుకోవడంతోపాటు సరైన వివరణ ఇవ్వకపోవడం సెంట్రల్‌కాంట్రాక్టు నిబంధనలకు విరుద్ధం. ఆసీస్‌రనయటనలో పాకిస్థాన్ దారుణంగా విఫలం అయింది. మూడు టెస్టుల సిరీస్‌లో 0-3తో ఓడియిన పాకిస్తాన్ టి20 సిరీస్‌ను 1-4తో కోల్పోయింది. పాకిస్థాన్ టీమ్ డైరెక్టర్‌మాజీనరకికెటర్ మహ్మద్ హాఫీజ్‌ను నియమించింది. ఇన్నాళ్లు డైరెక్టర్‌గా సేవలందించిన మిక్కీ ఆర్థర్ స్థానాన్ని మహ్మద్ హాపీజ్‌తో భర్తీచేసింది.

# సర్ఫరాజ్‌ఖాన్ అర్ధసెంచరీకి తండ్రి సంబరం!

**రాజ్‌కోట్:** టీమిండియా యువబ్యాటర్ సర్ఫరాజ్‌ఖాన్ కొత్త రికార్డుసాధించాడు. అరంగేట్రమ్యాచ్‌లోనే అత్యంత వేగంగా అర్ధసెంచరీ నమోదుచేసిన తొలి భారత బ్యాటర్‌గా చరిత్రకెక్కాడు. ఇంగ్లండ్‌తోరాజ్‌కోట్ వేదికగా జరుగుతున్న మ్యాచ్‌తో అంతర్జాతీయ క్రికెట్‌లోకి వచ్చిన సర్ఫరాజ్‌ఖాన్ 48 బంతుల్లోనే అర్ధసెంచరీ సాధించాడు. టెస్టుల్లో భారత్‌తరపున 48 బంతుల్లో పాండ్యా అర్ధసెంచరీసాధించగా ఆతని రికార్డును సర్ఫరాజ్‌ఖాన్‌సమంచేసాడు. టీమ్ హార్ట్‌లీ బౌలింగ్‌లోసిక్స్‌తోపాటు సింగిల్‌తీసి అర్ధసెంచరీ అందుకున్న సర్ఫరాజ్‌ఖాన్ తన తండ్రివైపుచూస్తూ సంబరాలుచేసుకున్నాడు. మ్యాచ్‌కు సర్ఫరాజ్ తండ్రితోపాటు ఆతని సతీమణి హాజరయింది. సర్ఫరాజ్ అర్ధశతకంతో ఈ ఇద్దరూ ఎగిరి గంతేసారు. భారత ఆటగాళ్లు సైతం స్టాండింగ్ ఒవేషన్ ఇస్తూ సర్ఫరాజ్‌ను అభినందించారు. స్వేచ్ఛగా షాట్లు ఆడిన సర్ఫరాజ్‌ఖాన్‌సెంచరీ దిశగా సాగాడు. రవీంద్రజడేజా తప్పిదం కారణంగా సర్ఫరాజ్‌ఖాన్ రనౌట్ అయ్యాడు. ఆతని శతకంకోసం తన వికెట్‌ను త్యాగంచేసాడు. సర్ఫరాజ్ ఔట్ కావడంపై ఆతడి తండ్రితోపాటు కెప్టెన్ రోహిత్‌శర్మలు తీవ్ర కలవరం వ్యక్తంచేసారు. రోహిత్ అయితే తన క్యాప్‌నునేలకేసి కొట్టాడు.





# ముకేష్, సిరాజ్‌లను రిలీజ్‌చేసిన బిసిసిఐ

**రాజ్‌కోట్:** టీమిండియానుంచి యువ ఫాస్ట్‌బౌలర్‌ముకేశ్‌కుమార్‌ను భారత జట్టునుంచి విడుదలచేస్తున్నట్లు బిసిసిఐ వెల్లడించింది. రాజ్‌కోట్ వేదికగా భారత్ వర్సెస్ ఇంగ్లండ్ మ్యాచ్ టాస్‌పడిన కాసేపటికే ఈనిర్ణయాన్ని ప్రకటించింది. రంజీట్రోఫీలో ఆతడు బెంగాల్ జట్టు తరపున బరిలోకి దిగుతున్నట్లు వెల్లడించింది. అయితే 23నుంచి రాంచీలో జరిగే నాలుగో టెస్టుకు ముకేష్ టీమిండియాతో చేరతాడని వెల్లడించింది. రంజీట్రోఫీలో బెంగాల్ జట్టుకు ఆతడు అందుబాటులో ఉంటాడని తర్వాత జరిగే రాంచీ టెస్టుకు ఆతడు తిరిగి టీమిండియాలోచేరతాడని బిసిసిఐ ట్వీట్‌చేసింది. రెండో టెస్టుపడిన కాసేపటికే మహ్మద్ సిరాజ్‌ను కూడా జట్టునుంచి విడుదలచేస్తున్నట్లు బిసిసిఐ వెల్లడించింది. సిరాజ్ పరంగా పనిభారం తగ్గించి విశ్రాంతి ఇచ్చినట్లు తెలిపింది. కానీ ముకేష్‌కుమార్‌ను రంజీలో పాల్గొనాలని విడుదలచేసింది. వైజాగ్ టెస్టులో ఆడినమ ఉకేష్ ఒక్క వికెట్ తీసాడు. తొలి ఇన్నింగ్స్‌లో ఏడు ఓవర్లువేసిన ఆతడు 44 పరుగులు ఇచ్చి నిరాశపరిచాడు. కానీ రెండో ఇన్నింగ్స్‌లో ఐదు ఓ వర్లలో 26 పరుగులిచ్చి ఒక వికెట్‌తీసి పర్వాలేదనిపించాడు.

# గుండెపోటుతో పాక్ టెన్నిస్‌స్టార్‌మృతి



**కరాచి:** పాకిస్థాన్ టెన్నిస్ సంచలనం జైనబ్ ఆలీ నఖ్వీ గుండెపోటుతో మృతిచెందింది. ఆమె తన సొంత ఇంట్లోనే మరణించిందని వైదునయలు తెలిపారు. 23 ఏళ్ల జైనబ్ ఇటీవలే ఐటిఎఫ్‌టోర్నమెంట్‌కోసం ఇస్లామాబాద్‌లోన తన ఇంటివద్దనే సిద్ధం అవుతోంది. ప్రాక్టీస్ అనంతరం స్నానంచేయడానికి బాత్‌రూమ్‌కి వెళ్లింది. అక్కడే జైనబ్‌కు ఛాతీలో నొప్పి రావడంతో ఆమె అక్కడికక్కడే కుప్పకూలింది. వెంటనే ఆమెకుటుంబసభ్యులు ఆమెను ఆసుపత్రికి తీసుకెళ్లారు. కానీ అప్పటికే జైనబ్ గుండెపోటుతోమృతిచెందినట్లు వైదునయలు తెలిపారు. దాంతో టెన్నిస్‌లో ఉన్నతశిఖరాలు అధిరోహించాలనుకున్న జైనబ్‌జీవితం విషాదంగా ముగిసిపోయింది. బంధువులు స్నేహితులతోపాటు క్రీడాభిమానులను ఆమె మరణం కలవరపరిచింది. పాక్ టెన్నిస్‌సమాఖ్య తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తంచేసింది. ఇస్లామాబాద్‌లోజరిగే ఐటిఎఫ్ 30 టోర్నమెంట్‌కు జైనబ్‌పేరుపెట్టాలనినిర్ణయించింది. తండ్రినిచూసి పెరిగినజైనబ్ ఆరేళ్ల వయసులోనే రాకెట్‌పట్టింది. హార్ట్‌కోర్టులో ఆడటమంటే ఆమెకు ఎంతో ఇష్టం జూనియర్‌స్థాయిలో జైనబ్ ఎకునకవగా సింగిల్స్‌మాత్రమే ఆడింది. పలు జాతీయ అంతర్జాతీయ టోర్నీల్లో ఆమె పాల్గొంది. ఎటిఎఫ్ అండ్14, సూపర్‌సిరీస్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో గెలిచింది.

# మార్చి 2 ఎన్ఎస్ఇలో స్పెషల్ ట్రేడింగ్..

**ముంబై, ఫిబ్రవరి 15:** మారుతున్న కాలానికి అనుగుణంగా స్టాక్ మార్కెట్లలో పెట్టుబడి పెట్టేవారి సంఖ్య యేటా పెరుగుతూ వస్తోంది. అందుకు తగినవిధంగా సెబి సహా ఎక్ఛేంజీలు పలు నిర్ణయాలు తీసుకుంటూ ఉంటాయి. తాజాగా నేషనల్ స్టాక్ ఎక్ఛేంజ్ కీలక డెసిషన్ తీసుకుంది. మార్చి 2న ప్రత్యేక లైవ్ ట్రేడింగ్ సెషన్‌ను నిర్వహిస్తున్నట్లు నేషనల్ స్టాక్ ఎక్ఛేంజ్ (ఎన్ఎస్ఇ) ప్రకటించింది. మార్కెట్ మౌలిక సదుపాయాలను తనిఖీ చేయడం, బలోపేతం చేయడం లక్ష్యంగా దీనిని చేపడుతున్నట్లు పేర్కొంది. మొదటి ట్రేడింగ్ సెషన్ ఉదయం 9:15 నుంచి 10 గంటల వరకు, రెండవ సెషన్ ఉదయం 11:30 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు కొనసాగనున్నట్లు తెలిపింది. 'ఈక్విటీ, ఈక్విటీ డెరివేటివ్స్ సెగ్మెంట్లలో మార్చి 2, 2024 శనివారం నాడు ట్రేడింగ్ జరపబడుతుంది. ప్రైమరీ సైట్ నుంచి డిజాస్టర్ రికవరీ సైట్‌కి ఎక్ఛేంజ్ ఇంట్రాడే స్విచ్ ఓవర్‌తో ప్రత్యేక లైవ్ ట్రేడింగ్ సెషన్‌ను నిర్వహిస్తున్నాం. సభ్యులందరూ దీనిని గమనించవలసిందిగా కోరుతున్నాం' అని ఎన్ఎస్ఇ తన సర్క్యులర్‌లో పేర్కొంది. అన్ని




సెక్యూరిటీలు గరిష్ఠంగా 5శాతం బ్యాండ్‌ను కలిగి ఉంటాయని ఎక్ఛేంజ్ తెలిపింది. క్లోజ్-ఎండ్ మ్యూచువల్ ఫండ్స్ 5 శాతం ధర బ్యాండ్‌ను కలిగి ఉండగా, అన్ని ఫ్యూచర్స్ కాంట్రాక్టులు 5శాతం రోజువారీ నిర్వహణ పరిధితో పనిచేస్తాయని వెల్లడించింది. ఆ రోజున సెక్యూరిటీలు లేదా ఫ్యూచర్స్ కాంట్రాక్టుల ఫ్లెక్సింగ్ వర్తించదని స్పష్టం చేసింది. జనవరి 20న ఎన్ఎస్ఇ, బిఎస్ఇ ప్రత్యేక ట్రేడింగ్ సెషన్‌ను ప్రకటించాయి. అయితే రెండురోజుల తర్వాత రామ మందిర ప్రతిష్ఠాపన సందర్భంగా జనవరి 22న స్టాక్ ఎక్ఛేంజీలకు సెలవు దినంగా ప్రకటించబడడంతో అది కాస్తా పూర్తి ట్రేడింగ్ సెషన్‌గా మారింది. ఏదైనా ఊహించని సంఘటన ఎదురైతే మార్కెట్ మౌలిక సదుపాయాల సంస్థల సంసిద్ధతను అంచనా వేయడం ఈ సెషన్ ఉద్దేశమని ఎన్ఎస్ఇ తెలిపింది.

# జర్మనీ కంటే దిగజారిన జపాన్ జిడిపి

**టోక్యో, ఫిబ్రవరి 15:** ప్రపంచంలోని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో జపాన్ నాలుగో స్థానానికి పడిపోయింది. గురువారం విడుదల చేసిన గణాంకాల ప్రకారం, ఆ దేశ జిడిపి 2023లో జర్మనీ కంటే తక్కువగా ఉంది. గత యేడాది జపాన్ నామమాత్రపు జిడిపి 4.2 లక్షల కోట్ల డాలర్లుగా నమోదైంది. అదే సమయంలో జర్మనీది 4.4 లక్షల కోట్ల డాలర్లుగా ఉంది. అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికంలో జపాన్ వాస్తవిక జిడిపి వృద్ధిలో వార్షిక ప్రాతిపదికన 0.4 శాతం క్షీణత నమోదైంది. త్రైమాసికం వారీగా చూస్తే 0.1శాతం కుంగింది. నామమాత్రపు జిడిపిని ప్రస్తుత ధరల వద్ద, వాస్తవిక జిడిపిని స్థిర ధరల ఆధారంగా లెక్కిస్తారు. దేశంలో వృద్ధుల సంఖ్య పెరగడం, పిల్లల సంఖ్య తగ్గడం వల్ల జపాన్ ఆర్థిక వ్యవస్థ క్రమంగా దాని పోటీతత్వాన్ని, ఉత్పాదకతను ఎలా కోల్పోతుందో తాజా గణాంకాలు సూచిస్తున్నాయని విశ్లేషకులు తెలిపారు. 2010లో జపాన్ తన రెండో స్థానాన్ని చైనాకు సమర్పించుకుంది. జపాన్, జర్మనీ రెండూ గణనీయమైన ఉత్పాదకతతో బలమైన చిన్న,మధ్యతరహా వ్యాపారాల ద్వారా



తమ ఆర్థిక వ్యవస్థలను నిర్మించుకున్నాయి. యూరో, ద్రవ్యోల్బణం నేపథ్యంలో జపాన్‌తో పోలిస్తే జర్మనీ పటిష్ట ఆర్థిక పునాదులను వేసుకుంది. బలహీనమైన 'యెన్' కూడా టోక్యోకు ప్రతికూలంగా మారింది. బలహీనపడుతున్న ఆ దేశ స్థితిని, ప్రపంచంలో కోల్పోతున్న ఉనికిని తాజా గణాంకాలు తెలియచేస్తున్నాయని టోక్యో విశ్వవిద్యాలయ అర్థశాస్త్ర ప్రొఫెసర్ టెత్సుజీ ఒకజాకీ అన్నారు. ఇటీవలి వరకు తమ దేశ వాహన తయారీ రంగం శక్తిమంతంగా ఉండేదన్నారు. విద్యుత్తు వాహనాల రాకతో అదీ ప్రశ్నార్థకంగామారిందన్నారు. వర్థమాన, అభివృద్ధి చెందిన దేశాల మధ్య అంతరం తగ్గుతోందని ఒకజాకీ అభిప్రాయపడ్డారు. కొన్నేళ్లలో జిడిపి పరంగా జపాన్‌ను భారత్ దాటేయడం నిశ్చయమన్నారు. దేశ శ్రామిక శక్తి కొరతను అధిగమించడానికి వలస విధానం ఒక మార్గమని సూచించారు. కానీ తమ దేశం మాత్రం విదేశీ కార్మికులను అనుమతించడం లేదన్నారు. దీంతో వైవిధ్యంలేని, వివక్షాపూరిత దేశంగా విమర్శలు ఎదుర్కొంటోందని తెలిపారు. రోబోలను పెద్దఎత్తున రంగంలోకి దించడం మరో మార్గమన్నారు. కానీ ఇప్పటి వరకు ఆ దిశగా చేసిన ప్రయత్నాలు సంపూర్ణ ఫలితాలివ్వలేదని వివరించారు.

# వాణిజ్యం

## వాణిజ్యలోటు 17.49 బిలియన్ డాలర్లు


**ముంబై, ఫిబ్రవరి 15:** వాణిజ్య ఎగుమతులు, దిగుమతుల్లో తేడాలను పరిశీలించిన కేంద్ర వాణిజ్యశాఖ జనవరి నెల వాణిజ్యలోటు 17.49 బిలియన్ డాలర్లుగా ప్రకటించింది. ఏప్రిల్ జనవరి మధ్య కాలంలో ఈ ఆర్థిక సంవత్సరంలోనే ఎగుమతులు 4.89శాతం దిగజారి 353.92 బిలియన్ డాలర్లకు చేరాయి. దిగుమతులు కూడా 6.71శాతం క్షీణించి 561.12 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. వాణిజ్య శాఖ కార్యదర్శి సునీల్ బర్త్వాల్ మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో నెలకొన్న అనిశ్చితి పరిస్థితులవల్లనే కొంతమేర ఎగుమతి దిగుమతుల్లో హెచ్చుతగ్గులున్నాయని, అయినాకూడా సానుకూలమైన వృద్ధిని సాధించామని చెప్పారు. జనవరిలో ఎగుమతులపరంగా చూస్తే ఒక్కనెలలోనే 3.12శాతంపెరిగి 36.92 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. అలాగే దిగుమతులు కూడా జనవరి నెలలో 3శాతం క్షీణించి 54.41 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు వెల్లడి అయింది. ఎర్రసముద్రం సంక్షోభం, పైరేట్ల దాడులు, అగ్రరాజ్యాల్లో ఆర్థిక సంక్షోభం, వివిధ ఉత్పత్తుల్లో ధరలు పడిపోవడం కూడా ఇందుకు కారణం అయింది. ఎగ్జిమ్ బ్యాంకు, ఇసిజిసి సంస్థలు తమతమ బీమా రేట్లను పెంచవద్దని, ప్రీమియమ్‌లు కూడా పెంచవద్దని సూచించి నట్లు సునీల్ తెలిపారు. ఎర్రసముద్రం సంక్షోభం ఎగుమతిదారులపై ఉండకూడదనే లక్ష్యంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

## హెచ్‌డిఎఫ్‌సిలో వాటాలు పెంచిన ఫండ్స్!

**ముంబై, ఫిబ్రవరి 15:** హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకులో ఫండ్స్ సంస్థలు పెట్టుబడులు పెంచాయి. మొత్తం 13,850 కోట్ల విలువైన వాటాలను కొనుగోలు చేసాయి. డిసెంబరు త్రైమాసికంలో సుమారు 1.53 కోట్ల షేర్లను విక్రయించిన తర్వాత ఈ నిధులతో జనవరిలో 8.83 కోట్ల హెచ్‌డిఎఫ్‌సీ మ్యూచువల్ ఫండ్ 16.2 కోట్ల షేర్లు అంటే 23,686కోట్లు, ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ మ్యూచువల్‌ఫండ్ 13.69 కోట్ల షేర్లతో 19,990 కోట్లతో తర్వాత స్థానాల్లో ఉన్నాయి. ఇతర ప్రధాన హోల్డర్లలో యుటిఐ మ్యూచువల్‌ఫండ్ నిప్పన్ ఇండియా మ్యూచువల్ ఫండ్, కోటక్ మహీంద్ర మ్యూచువల్‌ఫండ్, మిరే అసెట్ మ్యూచువల్‌ఫండ్ సంస్థలు పెట్టుబడులు పెట్టాయి. జనవరి 2024 నాటికి మ్యూచువల్ ఫండ్స్ దాదాపు 136.26కోట్ల హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు షేర్లుకలిగి ఉన్నాయి. ఇది డిసెంబరు 2023లో 127.44 కోట్లుగా ఉండేది. ఈ కాలంలో ఈషేర్ల విలువ రూ.218 లక్షల కోట్ల నుంచి 1.99 లక్షల కోట్లకు తగ్గిందని ప్రైమ్‌డే బేస్ డేటా వెల్లడించింది.

# పేటిఎంపై ఇడి దర్యాప్తు షురూ!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:** పేటిఎంకు చెందిన పలువురు సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ గురువారం విచారించినట్లు తెలిసింది. ఆర్‌బిఐ ఆంక్షల నేపథ్యంలో వారి నుంచి కొన్ని పత్రాలను కూడా స్వాధీనం చేసుకున్నట్లు ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న అధికారి ఒకరు వెల్లడించారు. ఇటీవలి ఆర్‌బిఐ ఆంక్షల నేపథ్యంలో కంపెనీపై విచారణ ప్రారంభించాలా, వద్దా అనే అంశాన్ని ఈ పత్రాలను పరిశీలించి ఇడి నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. ఫెమా చట్టంలోని నిబంధనలను ఏమైనా ఉల్లంఘించారేమో అని ఆరా తీస్తున్నట్లు చెప్పారు. ప్రశ్నిస్తున్న సమయంలోనే పేటిఎం అధికారుల నుంచి కొన్ని పత్రాలను తీసుకున్న ఇడి, మరికొంత సమాచారాన్ని అడిగినట్లు సదరు వర్గాలు వెల్లడించాయి. ఇప్పటి వరకైతే ఎలాంటి అవకతవకలను గుర్తించలేదని తెలిపారు. ఒకవేళ ఏమైనా కనుగొంటే మాత్రం వెంటనే కేసు నమోదు చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. మరోవైపు ఆంక్షలకు సంబంధించిన నివేదికను ఇవ్వాల్సిందిగా ఆర్‌బిఐని ఇడి, ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్ యూనిట్ గత వారం కోరిన విషయం విదితమే.




పేటిఎం పేమెంట్స్ బ్యాంకు లిమిటెడ్‌పై ఆర్‌బిఐ ఆంక్షలు విధించిన విషయం విదితమే. 2024 ఫిబ్రవరి 29 నుంచి డిపాజిట్లను స్వీకరించొద్దని ఆదేశించింది. వినియోగదార్ల ఖాతాలు, ప్రీ పెయిడ్ ఇన్‌స్ట్రుమెంట్‌లు, వాలెట్‌లు, ఫాస్ట్‌ట్యాగ్‌లు, నేషనల్ కామన్ మొబిలిటీ కార్డులు తదితరాల్లో క్రెడిట్ లావాదేవీలు లేదా టాప్‌అప్‌లు కూడా చేయొద్దని తెలిపింది.

# 4వేల మందికి సిస్కో ఝలక్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:** టెక్ సంస్థల్లో ఉద్యోగ కోతలు కొనసాగుతున్నాయి. గతేడాది మాంద్యం భయాలతో వేలాది మంది ఉద్యోగులను తొలగించిన ఆయా సంస్థలు, ఇప్పుడు ఏఐని అందిపుచ్చుకునే క్రమంలో ఉద్వాసనలు మొదలుపెట్టాయి. కొత్త యేడాదిలో ఇప్పటికే అనేక కంపెనీలు లేఆఫ్‌లు ప్రకటించాయి. ఈ జాబితాలో అమెరికాకు చెందిన ప్రముఖ నెట్‌వర్కింగ్ సంస్థ సిస్కో సిస్టమ్స్ కూడా చేరింది. కంప్యూటర్ నెట్‌వర్కింగ్ ఎక్విప్‌మెంట్‌లను తయారుచేసే ఈ కంపెనీ ప్రపంచవ్యాప్తంగా 4వేల మందిని తొలగించాలని నిర్ణయించింది. 2023 నాటికి సిస్కోలో 85వేల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఇందులో 5శాతం ఉద్యోగులను తొలగించాలని కంపెనీ తాజాగా నిర్ణయించింది. టెల్కో, కేబుల్ సర్వీస్ ప్రొవైడర్ల నుంచి ఆశించిన స్థాయి డిమాండ్ లేకపోవడంతో కంపెనీ ఈ నిర్ణయం తీసుకుంది. మరోవైపు వార్షిక ఆదాయ వృద్ధి అంచనాలను గతంలో 53.8-55 బిలియన్ డాలర్ల నుంచి 51.5-52.5 బిలియన్ డాలర్లకు తగ్గించింది. దీంతో వ్యయ నియంత్రణ చర్యలు మొదలుపెట్టింది. ఓ వైపు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై దృష్టిసారించిన ఈ కంపెనీ, ఎన్‌విడియాతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ క్రమంలో ఉదోగుల సంఖ్యను తగ్గించుకోవాలని కంపెనీ నిర్ణయానికి రావడం విశేషం.

# మూడోరోజూ లాభాలే..

**ముంబై, ఫిబ్రవరి 15:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం కూడా లాభాల్లో ముగిసాయి. సెన్సెక్స్ ఉదయం 72,061.47 పాయింట్ల లాభాల్లో ప్రారంభమై, చివరికి 227.55 పాయింట్లు పెరిగి 72,050.38 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 70.70 పాయింట్లు పెరిగి 21,910.75 పాయింట్ల వద్ద నిలిచింది. మహీంద్రా అండ్ మహీంద్రా, ఎన్‌టిపిసి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. యాక్సిస్



బ్యాంకు, ఐటిసి, హిందుస్థాన్ యూనిలీవర్, నెస్లే ఇండియా, సన్‌ఫార్మా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.04గా ఉంది. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ 81.24 వద్ద కొనసాగింది. ఔన్సు బంగారం ధర 2007.90 వద్ద ట్రేడవుతోంది. పేటిఎం షేర్లలో అమ్మకాలు కొనసాగాయి. గురువారం కూడా కంపెనీ షేర్లు మరో 5శాతం క్షీణించి 325.05 రూపాయల వద్ద నిలిచింది.

# ఉద్యోగులకు షాకిచ్చిన హెచ్‌సిఎల్..

**ముంబై, ఫిబ్రవరి 15:** సాఫ్ట్‌వేర్ సేవల సంస్థ హెచ్‌సిఎల్‌టెక్ ఉద్యోగులను వారానికి మూడు రోజులు కార్యాలయానికి రిపోర్టు చేయాలని స్పష్టం చేసింది. ఒకవేళ ఆఫీస్‌కు వెళ్లకుంటే ఫిబ్రవరి 19 నుంచి క్రమశిక్షణా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించింది. ఇప్పటికే టిసిఎస్, ఇన్ఫోసిస్ కూడా తన ఉద్యోగులను కార్యాలయాలకు రావాలని ఆదేశించింది. ఇప్పుడు ఈ జాబితాలో భారతదేశలోని మూడవ అతిపెద్ద ఐటి కంపెనీ హెచ్‌సిఎల్ టెక్ చేరింది. వారానికి మూడు రోజులు ఆఫీసు నుంచి పని చేయాలని ఆదేశించింది. 'అందరు డిఎఫ్ఎస్ ఉద్యోగులు, వారి బ్యాండ్‌తో సంబంధం లేకుండా వారానికి కనీసం మూడు రోజులు వారు పనిచేస్తున్న హెచ్‌సిఎల్ టెక్ కార్యాలయాలకు వెళ్లి పని చేయాల్సి ఉంటుంది' హెచ్‌సిఎల్‌టెక్ వికాస్ శర్మ, గ్లోబల్ హెడ్-పీపుల్ ఫంక్షన్ డిఎఫ్ఎస్ ఫిబ్రవరి 14 నాటి ఇ-మెయిల్‌లో చెప్పినట్లు తెలుస్తోంది. కంపెనీ హైబ్రిడ్ వర్క్ మోడల్‌ను అనుసరిస్తుందన్నారు. ఇందులో ఉద్యోగులు వారంలో మూడురోజులు ఆఫీసునుంచి పనిచేయాల్సి ఉంటుందని హెచ్‌సిఎల్ టెక్ ప్రతినిధి తెలిపారు. 'హెచ్‌ఆర్ సమావేశాలలో ఉద్యోగులు వారానికి మూడు రోజులు ఆఫీసుకు రిపోర్ట్‌చేయకపోతే జీతం




లేకుండా సెలవు ఇస్తామని మేనేజ్‌మెంట్ హెచ్చరిస్తోంది' తెలిపారు. ఉత్పాకదకతను నిశితంగా పరిశీలిస్తున్నామని, కనీసం ఎనిమిది గంటల ల్యాప్‌టాప్ యాక్టివిటీని నిర్వహించాలని ఉద్యోగులను కోరినట్లు తెలుస్తోంది. హెచ్‌సిఎల్‌టెక్ సీనియర్ మేనేజర్లు, నాయకత్వ బృందం ఇప్పటికే హైబ్రిట్ మోడ్‌కు మారిందని, వారానికి కనీసం మూడు రోజులుకార్యాలయానికి వస్తున్నారని మెయిల్‌లో వివరించారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.